ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
14-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 14 పేజీలు: 16 వెల: 6.50

## సిఎం జగన్ రేపు కర్నూలు, గుంటూరు జిల్లాల పర్యటన
2లో

## జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల సత్తా








మంగళవారం ఉద్యోగుల సంఘం నాయకులతో చర్చలు జరుపుతున్న మంత్రివర్గ ఉపసంఘం

# ఉద్యోగ సంఘాలతో సఫలంకాని చర్చలు

### నేటి నుంచి ఆందోళన కొనసాగుతుందన్న నేతలు, 27న ఛలో విజయవాడ

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ ఉద్యోగసంఘాల నేతలతో ప్రభుత్వ చర్చలు సఫలీకృతం కాలేదు. ఉద్యోగులు కీలకంగా డిమాండ్ చేసిన ఐఆర్ పెంపు తదితరంశాలపై ఏపీ ప్రభుత్వం, ఉద్యోగుల నడమ స్పష్టత రాలేదని ఏపీ విద్యాశాఖా మంత్రి, మంత్రివర్గ ఉప కమిటీ సభ్యుడు బొత్స సత్యనారాయణ తెలిపారు. ఉద్యోగుల సమస్యల్లో అధికభాగం అమలుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. పీఆర్సీకి కమిటీవేసిన సమయంలో వేతనంలో ఐఆర్ పెంపు అంశాన్ని సాంకేతికంగా పరిశీలించాల్సి ఉందన్నారు. ఉద్యోగులు,ప్రభుత్వ మధ్య చర్చలు సానుకూలరీతిలో సాగాయి. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అంశాలు, పెండింగ్ సమస్యలపై సోమవారం వెలగపూడిలోని రాష్ట్రసచివాలయంలో పాంప్లాయిస్ యూనియన్స్‌తో మంత్రివర్గ ఉపసంఘం >>2

## అతిపెద్ద హిందూదేవాలయం నేడు ప్రారంభించనున్న ప్రధాని
2లో

# ఆడుదాం ఆంధ్రా.. సక్సెస్

### రికార్డు స్థాయిలో పాల్గొన్న 25.40 లక్షల మంది క్రీడాకారులు
### సత్తా ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికితీసాం
### ఎంపికైన 14 మంది క్రీడాకారులకు అత్యున్నత శిక్షణ
### ఆడుదాం ఆంధ్రతో 37 కోట్ల స్పోర్ట్ కిట్ల పంపిణీ
### విజేతలకు 12.21కోట్ల విలువైన బహుమతులు అందజేత
### ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి


మంగళవారం విశాఖలో ఆడుదాం ఆంధ్రా పోటీల్లో విజేతలకు ట్రోఫీని అందచేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి రోజా

**విశాఖసిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ఆడుదాం ఆంధ్ర ..ఆరోగ్యం , వ్యాయామం పట్ల అవగాహన పెరగడం చాలా అవసరం అనేది దీని ముఖ్య ఉద్దేశ్యం అని, మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ ఇస్తే వారు జాతీయస్థాయి క్రీడాకారులుగా తయారౌతారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ఉత్సవం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం డాక్టర్ వైఎస్సార్ అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్‌లో గ్రాండ్ ఫైనల్స్‌కు సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ఎవరూ ఎప్పుడూ ఊహించని పద్ధతిలో మట్టిలోని మాణిక్యాలను గుర్తించి వారిని సానపట్టి శిక్షణ ఇస్తే వారిని మనం జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో ఇంకా ఎక్కువగా మన ఆంధ్రరాష్ట్ర పిల్లలను పరిచయం చేయగలుగుతామని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ ఇటువంటి 5 రకాల క్రీడల్లో గత 47 రోజులుగా గ్రామ స్థాయి నుంచి ప్రోత్సహించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. 25.40లక్షల మంది క్రీడాకారులు గ్రామ స్థాయి నుంచి పాల్గొన్నారని 3.30 లక్షల పోటీలు గ్రామ వార్డు స్థాయిలో జరిగాయని ఆయన తెలియజేశారు. 1.24 లక్షల పోటీలు మండల స్థాయిలో 7346 పోటీలు నియోజకవర్గస్థాయిలో 1731 పోటీలు జిల్లా స్థాయిలో 260 మ్యాచ్‌లు రాష్ట్ర స్థాయిలో నిర్వహించామని చెప్పారు. ఈ రోజు ఫైనల్స్ ముగించుకొని ఈ విశాఖలో ఉత్తరాంధ్రలో మన కోడి రామమూర్తి గడ్డమీద సగర్వంగా ముగింపు సమావేశాలు నిర్వహిస్తూన్నామని దాదాపు 37 కోట్ల కిట్లు గ్రామ స్థాయి నుంచి పోటీ పడుతున్న పిల్లలందరికీ కిట్లు అందజేశామని తెలియజేశారు. 12.21కోట్ల బహుమతులు పోటీలో పాల్గొన్నవారికి అందజేశామని చెన్నై సూపర్ >>2




E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP. Black glass on the vehicle is due to lighting effect.
MARUTI SUZUKI AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.
*Terms & Conditions apply. Offers applicable on selected models. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only. Gold Coin Offer Applicable on Swift and Wagon R till 29th February 2023.

14-2pg2exHMNWJQE.qxd:p:14-2pg2exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1



# జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల సత్తా

## తెలంగాణ నుంచి ఏడుగురు.. ఏపీ నుంచి ముగ్గురికి 100 పర్సంటైల్ స్కోర్ ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టీఏ ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుది విడత పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీ ల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2024 తొలి విడత పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. పరీక్షను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఫైనల్ కీని సోమవారం విడుదల చేయగా.. ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. పేపర్-1 బీఈ, బీటెక్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 23 మంది విద్యార్థులు 100 శాతం పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. వారిలో 10మంది విద్యార్థులు తెలుగు విద్యార్థులున్నారు. తెలంగాణకు చెందిన వారు ఏడు మంది విద్యార్థులుండగా.. ఏపీకి చెందిన వారు ముగ్గురు ఉన్నారు. జనరల్ ఈడబ్ల్యూఎస్ విభాగంలోనూ తెలంగాణకు చెందిన శ్రీసూర్య వర్మ దాట్ల, దొరిసాల శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు విద్యార్థులు 99.999పర్సంటైల్ ఎన్‌టీఏ స్కోర్‌ను సాధించారు. అలాగే ఎస్‌టీ విభాగంలో జగన్నాథమ్ మోహిత్ 99.999 పర్సంటైల్ ఎన్‌టీఏస్కోర్‌నుసాధించాడు. పిడబ్ల్యూడీ విభాగంలోనూ తెలంగాణకి చెందిన చుంచికల శ్రీచరణ్ 99.987పర్సంటైల్ స్కోర్‌ను సాధించాడు. జేఈఈ మెయిన్ తొలివిడతకు సంబంధించిన పరీక్షలు జనవరి 27, 29, 30, 31, ఫిబ్రవరి 1 వరకు బీఈ, బీటెక్ పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలు దేశవ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన విషయం తెలిసిందే. జేఈఈ మెయిన్ తొలివిడత పేపర్-1కి సంబంధించిన ఫైనల్ ఆన్సర్‌కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సోమవారం విడుదల చేసింది. జేఈఈ మెయిన్ మొదటి సెషన్-1 పరీక్షకు దేశంలో 12,21,624 దరఖాస్తు చేసుకోగా.. వారిలో 11,70,048 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొదటి విడత పరీక్షకు బాలురు 8,20,678 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 7,88,234 మంది హాజరయ్యారు. బాలికలు 4,00,937 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,81,808 మంది పరీక్షకు హాజరయ్యారు. థర్డ్ జెండర్ వారు 9 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 6 మంది పరీక్షకు హాజరయ్యారు. తుది విడతకు సంబంధించిన దరఖాస్తులను ఇప్పటికే ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. మార్చి 9 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుది విడత జేఈఈ మెయిన్ పరీక్షలు జరగనున్నాయి. తొలి విడత పరీక్షలు రాసిన విద్యార్థులు.. తుది విడతకు సైతం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. తుది విడత పరీక్షలు ముగిసిన తరువాత ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. అయితే రెండు పరీక్షలు రాయని వారికి ఏ పరీక్షకు హాజరవుతారో.. ఆ పరీక్షలో వచ్చిన స్కోర్‌నే పరిగణనలోకి తీసుకుంటారు.

100 శాతం ఎన్‌టీఏ పర్సంటైల్ స్కోర్ సాధించిన తెలుగు విద్యార్థుల వివరాలు..

**ఏపీకి చెందిన విద్యార్థులు..**

1. షేక్ సూరజ్
2. తోట సాయి కార్తీక్
3. అన్నారెడ్డి వెంకట తనీష్ రెడ్డి

**తెలంగాణకు చెందిన విద్యార్థులు**

1. రిషి శేఖర్ శుక్లా
2. రోషన్ సాయి పబ్బ
3. ముత్తవరపు అనూప్
4. హుందేకర్ విధిత్
5. వెంకట సాయి తేజ మాదినేని
6. శ్రీయాసస్ మోహన్ కల్లూరి
7. తవ్వ దినేష్‌రెడ్డి



మంగళవారం విశాఖలో ఆడుదాం ఆంధ్రా ముంగిపు కారక్రమంలో నక్రీడాకారులతో సీఎం జగన్

# ఆడుదాం ఆంధ్రా.. సక్సెస్

>> ఆటలకు సంబంధించిన ప్రో కబడ్డీ, బ్లాక్ హాక్స్ , వాలీబాల్, ఏపీ ఖోఖో అసోషియేషన్ ,ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారంతా 14 మందిని దత్తత తీసుకుని మరింత శిక్షణ ఇచ్చే దిశగా అడుగులు వేస్తామన్నారు. ఈరోజు మనం చేసిన అడుగు ప్రతి ఏడాది జరుగుతుందన్నారు. సచివాలయ పరిధి నుంచి క్రీడలను ప్రోత్సాహిస్తూ, వ్యాయమానికి సంబంధించిన వ్యాల్యూను, ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను మరింతగా ముందుకు తీసుకువెళ్తామన్నారు. వీటి వల్ల మరింత ప్రోత్సాహం ఆటలకు జరగాలన్నారు. మన పిల్లలకు మరింత మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నానని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ , రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రోజా , ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ,మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాలతో సఫలంకాని చర్చలు

>> బేటీని నిర్వహించింది. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో పెండింగ్‌లో అన్ని సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఉద్యో గ సంఘాలు ఆందోళన సన్నద్ధమయ్యాయి. ఉద్యోగులకు ఐఆర్‌పెంపు, డీఎ బకాయిలు, సరండర్ లీవ్‌తో సహా, రిటైర్ట్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ట్ అయిన వెంటనే బెనిపిట్స్‌పై ప్రభుత్వ ఉద్యోగులు సుదీర్ఘకాలం నుంచి ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నారు. ఇక సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనకు దిగుతామంటున్నారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన దశల వారి చేపట్టి ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఇందుకు సంబంధించి ప్రత్యక్ష కార్యచరణను వెల్లడించాయి. ఈ నెల 14 నుంచి ప్రత్యక్ష ఆందోళనకు రెడీ అవుతున్నట్లు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి(జెఏసీ) ప్రభుత్వానికి ఒకరకంగా అల్టిమేటమ్ జారీ చేసింది. ఈ నెల15,16తేదిల్లో భోజన విరామంలో ఆందోళనలు, 17న ర్యాలీలు, 20న కలెక్టరేట్లు దగ్గర ధర్నాలు చేయనున్నట్లు వెల్లడించారు. ఉద్యోగ సంఘాల నేతలు, అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల27నచలో విజయవాడకు సిద్దమని ప్రకటించారు. ప్రభుత్వంతో చర్చలు మంచి వాతావరణంలో జరిగాయని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మీడియాకు తెలిపారు. డీఏ బకాయిలు, మధ్యంతర భృతిఒ అంశాలపై చర్చించామన్నారు. పీఆర్సీ బకాయిలపై గతంలో షెడ్యూల్ ఇచ్చారని తెలిపారు. ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చర్చలంశాలపై మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత బకాయిపడిందో తెలిసిందన్నారు. ప్రభుత్వంతో చర్చలు మంచి వాతావరణంలో జరిగాయని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మీడియాకు తెలిపారు. డీఏ బకాయిలు, మధ్యంతర భృతిఒఅంశాలపై చర్చించామన్నారు. పీఆర్సీ బకాయిలపై గతంలో షెడ్యూల్ ఇచ్చారని తెలిపారు. ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చర్చలంశాలపై మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత బకాయిపడిందో తెలిసిందన్నారు. ఏపీజెఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ కమిటీ సమావేశం ఉద్యోగులను నిరుత్సాహ పరిచిందన్నారు. ఈ నెల14న నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల ఆందోళనచేపడ తారన్నారు. ఈ నెల 27న ఛలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందన్నారు.

```
SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:13/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 319517
2nd Prize Rs.7000/- 70632
3rd Prize Rs.3500/-
01613 18635 27658 40470 42624
55646 59663 72411 74883 93668
4th Prize Rs.200/-
0162 2784 2927 3192 5019 5645 5655
6694 8071 8542
5th Prize Rs.100/-
1044 1437 3162 3310 3482 3776 4293
5058 5347 9257
6th Prize Rs.50/-
0039 1820 3005 5061 6273 8283 9485
0222 1951 3089 5066 6304 8284 9518
0331 2101 3108 5180 6343 8437 9572
0365 2240 3230 5481 6467 8554 9628
0535 2277 3262 5558 6772 8684 9679
0566 2621 3617 5626 6904 8835 9777
0753 2645 3676 5653 7152 8862 9823
0761 2652 3805 5942 7154 8923 9896
1090 2667 4091 5943 7485 8957 9903
1373 2683 4187 5983 7682 8973 9916
1426 2714 4196 6051 7686 9068
1460 2754 4270 6062 7939 9179
1536 2775 4324 6127 7994 9261
1675 2797 4656 6162 8048 9341
1726 2895 4675 6222 8206 9484

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 441171
2nd Prize Rs.7000/- 45915
3rd Prize Rs.3500/-
15101 37943 39449 39599 40172
67841 73036 92816 93863 99460
4th Prize Rs.200/-
0222 2648 3379 4076 4802 5473 5808
7966 8481 9655
5th Prize Rs.100/-
0471 1201 2455 2554 2863 3041 3113
3781 5430 5846
6th Prize Rs.50/-
0070 1434 2569 3896 5438 7049 9138
0190 1438 2612 3967 5464 7059 9181
0235 1513 2726 4039 5698 7076 9360
0246 1528 2781 4086 5700 7207 9441
0404 1702 2814 4129 5892 7209 9448
0463 1844 2838 4434 5995 7338 9490
0547 1939 3005 4510 6079 7494 9784
0649 1945 3061 4568 6105 7497 9785
0661 1979 3128 4625 6136 7834 9865
0979 1990 3213 4938 6159 7872 9973
1121 2142 3343 4953 6328 8112
1246 2147 3383 4976 6330 8114
1248 2226 3512 5221 6383 8543
1320 2389 3561 5261 6837 8596
1414 2498 3669 5386 6964 9003
```

```
ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:13/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 978686
2nd Prize Rs.7000/- 08577
3rd Prize Rs.3500/-
01048 35480 41460 65568 70262
71918 72144 80664 93456 96117
4th Prize Rs.200/-
1067 1342 1689 2276 2712 3142 3251
3742 6570 7024
5th Prize Rs.100/-
1268 2165 3103 4813 4960 5231 5451
5656 6188 8813
6th Prize Rs.50/-
0074 1933 3477 4361 5441 7288 8545
0393 2119 3495 4370 5543 7353 8630
0450 2219 3507 4434 5547 7544 8666
0574 2408 3539 4526 5640 7560 8783
0603 2492 3585 4608 5686 7714 8829
0653 2644 3623 4779 5691 7798 9077
0734 2868 3633 4820 5869 7899 9305
0951 2929 3642 4882 6337 8084 9349
0963 2936 3736 4920 6340 8148 9429
1041 3166 3820 5188 6431 8155 9806
1137 3183 3870 5201 6496 8158
1488 3207 3883 5211 6729 8183
1735 3396 3981 5262 6991 8345
1884 3449 4017 5364 7053 8418
1900 3469 4124 5387 7256 8542

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 547399
2nd Prize Rs.7000/- 89260
3rd Prize Rs.3500/-
06529 13718 19597 22175 35177
38222 48596 58398 73663 84659
4th Prize Rs.200/-
0129 1313 1687 2566 2814 4445 5158
5344 8133 9359
5th Prize Rs.100/-
0005 0024 1870 1947 3268 5095 9228
9743 9812 9866
6th Prize Rs.50/-
0107 1441 3063 4715 5994 7900 9235
0140 1536 3110 4733 6025 7972 9358
0266 1606 3129 4791 6168 8029 9399
0292 1742 3283 5004 6188 8094 9451
0579 2049 3417 5035 6223 8152 9607
0592 2078 3660 5242 6288 8183 9663
0627 2188 3799 5307 6356 8255 9682
0633 2203 4005 5598 6498 8444 9797
0651 2307 4174 5606 6688 8499 9858
0656 2491 4225 5619 6808 8705 9948
0719 2535 4320 5701 6840 8949
0961 2654 4322 5768 7236 8969
1033 2699 4337 5778 7321 8991
1230 2705 4401 5871 7461 9109
1238 2784 4510 5907 7766 9163
```

```
THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:13/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 136322
2nd Prize Rs.7000/- 37396
3rd Prize Rs.3500/-
06411 12401 13377 33478 55084
56698 72596 75075 80666 82901
4th Prize Rs.200/-
0902 2753 2886 2953 3270 5864 6264
6367 6483 9326
5th Prize Rs.100/-
0060 1717 3109 3647 4944 7222 8093
8835 9189 9248
6th Prize Rs.50/-
0121 1198 2342 4591 6848 7718 9139
0131 1237 2550 4719 6953 7822 9145
0208 1282 2629 4752 6997 8177 9173
0280 1423 2861 4880 7043 8246 9213
0324 1430 3281 4923 7094 8324 9323
0440 1654 3700 5105 7121 8406 9412
0461 1672 3733 5116 7150 8489 9567
0465 1711 3769 5333 7157 8493 9753
0596 1765 3889 5480 7179 8634 9883
0780 1836 3955 5640 7241 8775 9984
0827 1897 3995 5731 7295 8831
0895 2056 3996 5832 7349 8915
0918 2090 4019 5846 7648 8942
0947 2158 4245 5937 7652 8965
1159 2198 4487 6078 7708 9028

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 824459
2nd Prize Rs.7000/- 84849
3rd Prize Rs.3500/-
04326 07522 08407 17634 50738
61808 69833 76559 80057 94286
4th Prize Rs.200/-
0769 1741 2072 3443 4038 5682 6189
6931 7211 7606
5th Prize Rs.100/-
0203 1107 1142 2676 7691 8749 9218
9289 9378 9465
6th Prize Rs.50/-
0162 1924 3053 4463 5729 6768 9024
0216 1935 3105 4485 5777 6787 9104
0383 2018 3344 4726 5824 6799 9225
0536 2210 3369 4783 5999 7282 9338
0650 2215 3397 4827 6030 7831 9339
0719 2354 3603 4883 6070 7858 9698
0885 2475 3659 4908 6135 7880 9756
0973 2490 3749 4934 6155 7905 9795
0976 2570 3794 5099 6196 7947 9942
1039 2720 3940 5193 6234 7956 9996
1061 2731 4085 5268 6325 8152
1100 2909 4150 5388 6381 8265
1191 2951 4250 5580 6439 8449
1504 2966 4312 5665 6515 8525
1821 3049 4392 5717 6540 8933
```

```
NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:13/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 233385
2nd Prize Rs.7000/- 51690
3rd Prize Rs.3500/-
03648 06853 23061 23890 51462
58842 61564 63612 69951 84083
4th Prize Rs.200/-
0770 0926 3594 5069 5176 5782 6064
6588 7778 8432
5th Prize Rs.100/-
1194 1644 2778 3134 4295 4555 5354
6918 9591 9648
6th Prize Rs.50/-
0023 1874 3344 5115 6258 7823 9316
0160 1940 3369 5268 6341 8037 9317
0440 1990 3397 5431 6487 8059 9380
0458 2007 3427 5550 6580 8113 9521
0522 2437 3448 5589 6584 8141 9564
0685 2464 3537 5645 6599 8154 9685
0863 2622 3685 5754 6751 8249 9695
1066 2767 3743 5785 6933 8498 9749
1115 2794 3847 5797 7006 8545 9934
1219 2907 3929 5822 7179 8625 9935
1597 2925 4189 5924 7300 8776
1686 3096 4803 6108 7387 8838
1785 3211 4836 6124 7430 8888
1833 3238 4984 6194 7750 8993
1857 3323 5107 6219 7792 9221

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 719386
2nd Prize Rs.7000/- 21930
3rd Prize Rs.3500/-
08536 14739 18354 39617 48231
59331 60619 74729 88944 92194
4th Prize Rs.200/-
0057 0600 0755 3268 3328 3957 4797
5001 6177 7663
5th Prize Rs.100/-
0098 0594 1125 2504 2667 7425 7580
8344 8819 9570
6th Prize Rs.50/-
0127 1383 3399 4540 6025 7265 9047
0142 1420 3476 4649 6231 7638 9085
0233 1509 3573 4707 6283 7699 9229
0294 1680 3575 4735 6365 7919 9234
0596 1716 3595 4814 6386 7967 9274
0632 1717 3726 4933 6523 8004 9592
0729 1753 3799 5081 6529 8148 9813
0774 1996 3924 5106 6657 8396 9831
0863 2332 3967 5174 6690 8514 9864
0899 2355 4024 5178 6734 8679 9892
0986 2361 4070 5197 6793 8702
1204 2396 4285 5285 6852 8840
1256 2760 4361 5860 6853 8890
1359 2858 4415 5942 6998 8962
1381 2984 4468 6024 7204 8987
```

```
KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:13/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 638540
2nd Prize Rs.7000/- 53572
3rd Prize Rs.3500/-
19140 24262 26608 28428 60602
63409 69132 79379 93748 94064
4th Prize Rs.200/-
2463 4207 5399 6182 6307 6959 7763
8108 9619 9620
5th Prize Rs.100/-
3867 4381 4663 4850 4993 6043 6251
8092 8889 9225
6th Prize Rs.50/-
0004 1630 3452 4399 5602 6462 8498
0112 1638 3453 4516 5676 6539 8695
0445 1657 3477 4532 5678 6789 8750
0448 2177 3486 4617 5698 6792 8827
0643 2224 3490 4619 5709 6838 9033
0783 2394 3506 4679 5839 6925 9400
0971 2476 3537 4681 5935 6970 9573
1027 2569 3709 4700 6031 7152 9709
1132 2879 3726 4728 6042 7192 9765
1137 2892 3837 4780 6044 7492 9942
1213 3105 3838 4822 6067 7568
1304 3164 3843 5186 6072 7671
1313 3274 3896 5259 6203 7715
1447 3358 4315 5389 6211 8178
1495 3423 4396 5583 6450 8276

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 836219
2nd Prize Rs.7000/- 53735
3rd Prize Rs.3500/-
12105 12139 14583 21758 77649
81012 81312 83956 84799 98452
4th Prize Rs.200/-
0867 1035 1155 1360 2571 3424 6534
6981 9554 9748
5th Prize Rs.100/-
1694 1782 2516 3880 4325 4592 4674
6765 8742 9101
6th Prize Rs.50/-
0118 1764 3197 4771 6482 7687 8828
0225 1811 3299 5064 6520 7947 8839
0444 1843 3639 5691 6805 8027 8874
0712 1977 3663 5750 6838 8161 9142
0733 1990 4054 5799 6841 8298 9250
0825 2002 4186 5820 6931 8389 9341
0877 2290 4300 5951 6972 8395 9384
1228 2363 4303 5978 7060 8414 9655
1277 2398 4328 6014 7171 8478 9669
1324 2467 4359 6027 7310 8514 9800
1634 2570 4384 6166 7326 8642
1656 2628 4403 6299 7424 8645
1662 2651 4469 6300 7425 8671
1711 2847 4615 6451 7442 8693
1721 2937 4638 6464 7491 8721
```

```
SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:13/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 169135
2nd Prize Rs.7000/- 71116
3rd Prize Rs.3500/-
14707 25676 36962 47428 58603
69532 71686 82627 93149 93603
4th Prize Rs.200/-
1400 1881 2751 3363 3633 4154 7333
7524 8989 9337
5th Prize Rs.100/-
1059 1316 2856 5246 7058 7227 7749
8137 8287 8292
6th Prize Rs.50/-
0054 1190 2670 3898 5618 7254 9346
0079 1212 2681 4161 5731 7325 9373
0083 1714 2819 4173 5778 7484 9481
0293 1745 2975 4192 5928 7494 9513
0442 1820 2980 4262 5945 7812 9550
0562 1848 2997 4370 5961 8007 9645
0581 1931 3058 4505 5988 8053 9723
0597 1945 3163 4557 6048 8381 9922
0680 1951 3183 4708 6446 8604 9953
0744 2305 3254 4872 6622 8621 9959
0759 2311 3352 4905 6661 8690
0769 2443 3353 4972 6682 8860
0929 2506 3468 5110 6952 8916
0966 2555 3789 5165 7043 8991
1070 2665 3842 5575 7251 9211

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 824817
2nd Prize Rs.7000/- 68146
3rd Prize Rs.3500/-
13686 24542 35787 46803 57607
68987 79662 81319 81994 92829
4th Prize Rs.200/-
0687 1055 1757 2055 3345 3725 4100
5511 7126 8405
5th Prize Rs.100/-
0576 1629 3532 4102 4522 5597 5924
6558 7548 9542
6th Prize Rs.50/-
0162 1236 2290 3943 5619 7782 8775
0228 1238 2538 4035 5628 7853 8827
0371 1364 2628 4109 5702 7860 8935
0431 1390 2726 4123 5907 7874 9146
0669 1403 2864 4392 6040 8015 9356
0703 1640 2936 4435 6276 8117 9700
0867 1660 2980 4465 6348 8159 9790
0956 1675 3117 4502 6387 8168 9870
1000 1760 3237 4681 6436 8171 9891
1001 1984 3307 5052 6547 8197 9938
1020 2089 3557 5175 6706 8259
1090 2111 3558 5252 6793 8368
1130 2176 3592 5257 6986 8398
1162 2208 3729 5424 7267 8420
1180 2218 3855 5603 7605 8458
```



# ప్రపంచంలో మూడో అతిపెద్ద హిందూ దేవాలయం నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**అబూదాబి, ఫిబ్రవరి 13:** ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయాన్ని ప్రధానిమోడీ యునైటెడ్ ఎమిరేట్స్‌లో పారంభిస్తున్నారు. స్వామినారాయణ్‌సంస్థాన్ ట్రస్టు నిర్మించిన ఈ హిందూ దేవాలయాన్ని ప్రధానిమోడీ బుధవారం ప్రారంభించనున్నారు. సుమారు 700 కోట్ల వ్యయంతో ఈ హిందూ దేవాలయం నిర్మించారు. ప్రధాన దేవాలయంలో స్వామినారాయణ్, అక్షర్‌పురుషోత్తమ్, రాధాకృష్ణ, రామాసీత, లక్ష్మణ, హనుమాన్, శివపార్వతి, గణేశ, కార్తికేయ, పద్మావతి వెంకటేశ్వర, జగన్నాథ్, అయ్యప్పదేవుళ్ల విగ్రహాలున్నాయి. 27 ఎకరాల విస్తీర్ణంలో లబూ మురీఖాహ్‌వద్ద ఈ దేవాలయం నిర్మించారు. షేక్‌జాయేద్ హైవేపైనే అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మధ్యప్రాచ్యంలో మొట్టమొదటి సాంప్రదాయక హిందూ దేవాలయంగా ఈ మందిరం నిలుస్తోంది. 1997లోఒ బిఎపిఎస్ హిందూ మందిర్‌పనులు సంస్థప్రముఖ్ స్వామి మహరాజ్ యుఎఇ పర్యటనలో అంకురార్పణ జరిగింది. 2015లోనే యుఎఇ ప్రభుత్వం మందిర నిర్మాణానికి భూమిని కేటాయించింది. 2018 ఫిబ్రవరిలో బిఎపిఎస్ ప్రతినిధులు షేక్‌మొహ్మద్‌ను, భారత ప్రధాన మంత్రిని అధ్యక్షభవనంలో కలిసారు. ఆ తర్వాత 2018 ఫిబ్రవరి 11వ తేదీ భూమిపూజతో మందిర పనులుప్రారంభం అయ్యాయి. ఈ మందిరం 108 అడుగుల ఎత్తు, 262 అడుగుల పొడవు ఉంటుంది. 180 అడుగుల వెడల్పుతో నిర్మించారు. వివిధ మందిరాలకు డోమ్‌లు, ఏడు శిఖరాలు కూడా ఉన్నాయి. 402 పిల్లర్లు ఉన్నాయి. భారత్‌కు చెందిన శిల్పకళా నిపుణులు చెక్కిన విధంగా ఈమందిరం నిరానమణంజరిగింది. 25వేల ఘనపురాయిని విని యోగించారు. ప్రధానిమోడీ తన రెండురోజుల పర్యటనలో అబూదాబిలోను, దుబాయిలోను ఉంటున్న ప్రవాస భారతీయులనుద్దేశించి ప్రసంగిస్తారు. అలాగే దుబాయిలోనే జరిగే ప్రపంచ అంతర్‌ప్రభుత్వాల సదస్సులో గౌరవ అతిథిగా మోడీ హాజరవుతారు. ప్రధానిహోదా లో మోడీ యుఎఇని సందర్శించడం ఇది ఏడోసారి. దుబాయ్ అధ్యక్షుడు షేక్‌మహ్మద "బిన్ జాయేద్‌తోపాటు ఇతర ఉపాధ్య క్షులతో కూడా సమావేశం అవుతారు.

# రేపు సీఎం జగన్ కర్నూలు,గుంటూరు జిల్లాల్లో పర్యటన

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** సీఎం శ్రీ వైఎస్ జగన్ ఈ నెల 15న కర్నూలు, గుంటూరు జిల్లాల్లో పర్యటించనున్నారు. కర్నూలులో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడి వివాహానికి హాజరుకానున్న సీఎం, గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో వలంటీర్ల అభినందన సభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి కర్నూలు చేరుకుంటారు, అక్కడ బళ్ళారి రోడ్‌లోనే ఫంక్షన్ హాల్‌లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడి వివాహానికి హాజరుకానున్న సీఎం, అనంతరం మధ్యాహ్నాం తాడేపల్లి చేరుకుంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2.40గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి ఫిరంగిపురంమండలం రేపూడిలో వలంటీర్లు అభినందనసభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి అనంతరం తాడేపల్లి చేరుకుంటారు.

# సీఎం నివాసం ముట్టడికి ఎబివిపి యత్నం, ఉద్రిక్తత

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో 25వేల టీచరు పోస్టులు భర్తీ చేసే విధంగా మెగా డీఎస్సీ ప్రకటించాలంటూ ఏబీవీపీ కార్యకర్తలు మంగళవారం తాడేపల్లిలో సీఎం జగన్ నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం చేసారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మినీ డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ కావాలి అనే నినాదంతో వారు ఛలో తాడేపల్లి పేరిట ఆందోళనకుదిగారు. ఈ సందర్భంగా వారు నిరుద్యోగులను సీఎం జగన్ మోసం చేశారని వారు మండిపడ్డారు. సీఎం నివాసం ముట్టడి సందర్భంగా విద్యార్థి నేతలు ఒక్కసారిగా దూసుకువచ్చారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. వారిని అక్కడ్నించి మండళగిరి పీఎస్ కు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. పలువురు విద్యార్థ నేతలు పోలీసులకు దొరక్కుండా తప్పించుకున్నారు. దొరికిన వాళ్లను ఓ వాహనం లోకి ఎక్కించితరలించారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఈ ముట్టడి యత్నంలో పాల్గొన్న విద్యార్థి నేతలను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లుకు తరలించారు. తమ ఆందోళన క్రమంలో పోలీసులుదుర్మార్గంగా వ్యవహరించారని విద్యార్థి సంఘ నాయకులు ఆరోపించారు. పోలీసుల దాడిలో పలువురు విద్యార్థి నేతలకు గాయాలైనట్టు వారు వెల్లడించారు. ఇందుకు సీఎం జగన్ బాధ్యత వహించాలన్నారు.

# కృష్ణా ట్రిబ్యునల్ విధి విధానాలపై విచారణ మార్చి13కు వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ కోసం కృష్ణా ట్రిబ్యునల్-2కు విధివిధా నాలను ప్రతిపాదిస్తూ కేంద్ర ప్రభుత్వం గత అక్టోబరులో ఇచ్చిన నోటిఫికేషన్‌ను నూతన విధానాలపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈ నోటిఫికేషన్‌ను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మార్చి 13కు వాయిదా వేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కేవీ విశ్వనాధన్‌లతో కూడిన ధర్మాసనం ఈఉత్తర్వులు ఇచ్చింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌లో ట్రిబ్యునల్-2 నూతన విధివిధానాలను తీవ్రంగా ఆక్షేపించింది. ఈనిబంధనలు మన రాష్ట్ర ప్రయోజనాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఏపీ ప్రభుత్వం తన పిటిషన్‌లో స్పష్టం చేసింది.



# జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో తిరుమల విద్యార్థుల జయకేతనం

## తిరుమల చైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనవరి నెలలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని తిరుమల ఐఐటి అండ్‌మెడికల్ అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా అత్యుత్తమ ఫలితాలు సాధించారని తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ముగ్గురు విద్యార్థులు యు.సుధీర్, ఎన్.యశ్వంత్, ఎం.జివి మహేష్ 99.99 పర్సంటైల్ సాధించారని, 99.90 పర్సంటైల్ పైన 14 మంది, 99.0 పర్సంటైల్ పైన 158 మంది, 98పర్సంటైల్ పైన 282 మంది, 95 పర్సంటైల్ పైన 606 మంది, 90 పర్సంటైల్ పైన 1022 మంది సాధించారని ఆయన తెలిపారు. 950 మంది పైన విద్యార్థులు తమపర్సంటైల్ స్కోరులతో ఎన్ఐటి మరియు ఐఐఐటిలలో సీట్లు సాధించగలరని తిరుమలరావు తెలిపారు. అత్యుత్తమ స్కోర్లను సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# సౌరవిద్యుత్‌కు భారీ ప్రోత్సాహకాలు

## పీఎం సూర్యఘర్ బిజిలివిముక్త్ పథకంప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో సౌరవిద్యుత్‌నుప్రోత్సహించడంతోపాటు సుస్థిర ప్రగతిని సాధించేందుకుప్రధాని మోడీ మంగళవారం కొత్త పథకాన్ని ప్రారంభించారు. పిఎంసూర్యఘర్‌ముఫ్త్ బిజిలి యోజన పథకం ప్రారంబిస్తూ దీనివల్ల కోటి కుటుంబాలకు 300 యూనిట్లవరకూ మేలు జరుగుతుందని ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు సుమారు 75 వేల కోట్లు అవసరం అవుతాయని కూడా ప్రకటించారు. సుస్థిర అభివృద్ధి, ప్రజల జీవనశైలిలో సులభతర మార్పులు తెచ్చేందుకుగాను పిఎం సూర్యఘర్‌ముఫ్త్‌బిజిలి యోజన పథకం ప్రారంభిస్తున్నామని, ఈ పథకం కింద 75 వేలకోట్లు వ్యయంచేస్తున్నట్లుతెలిపారు. అంతేకాకుండా ఈపథకంద్వారా 300 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్తును ప్రతినెలా కోటి కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఆశాజనకంగా సబ్సిడీలు కూడా ఇందుకు సంబంధించి నేరుగాప్రజల బ్యాంకు ఖాతాలకే జమ అవుతాయని, అంతేకాకుండా అత్యంత తక్కువ వడ్డీకే బానయంకురుణాలుకూడా అందుతాయని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈపథకం వల్ల ఎవ్వరికీ వ్యయభారం ఉండదని మోడీ అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 14-02-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
పంచమి మ.12.10, రేవతి ఉ.10.42
వ.తె.5.38-7.09
దు.మ.12.07-12.53, ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.9.30-10.10
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మిథునం :** పనులలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. దైవదర్శనం.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఉద్యోగులకు అనుకూలంగా ఉంది.

**సింహం :** ఆరోగ్యం, వాహనాల విషయాల్లో నిర్లక్ష్యం తగదు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కన్య :** ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగా వుంటాయి. పనుల్లో జాప్యం జరుగుతుంది.

**తుల :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**ధనుస్సు :** దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. భూ, గృహ యోగాలు పొందుతారు.

**మకరం :** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది. వాహనయోగం.

**కుంభం :** ముఖ్య నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకొంటారు. వస్తు కొనుగోలు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు, స్వల్ప స్థాన చలనం వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# 18న రాప్తాడులో జరిగే సిద్ధం సభలో ఎన్నికల మేనిఫెస్టో విడుదల

**- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో**
అనంతపురం జిల్లా రాప్తాడులో ఈనెల 18వ తేది రాయలసీమ జిల్లాల పార్టీ క్యాడర్‌తో సిద్ధం సభను భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని, ఈ సభలో రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులకు అనుసరించాల్సిన వ్యూహాంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిశా నిర్దేశం చేయనున్నాడని రాష్ట్ర విద్యుత్ అటవీ భూ గర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఈ సభలో ఎన్నికల మేనిఫెస్టోను కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించి ప్రజలకు ఏం చేయబోతున్నారు అన్నది ప్రకటిస్తారని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో టిడిపి పతనం మొదలైందని, తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాలు చర్చ చూస్తే రాష్ట్రం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏం పాటుపడ్డాడు అన్నది తేటతెల్లమవుతుంది అన్నారు. మంగళవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎం టూర్ కోఆర్డినేటర్ తలసిల రఘురాం, జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర వైసీపీ నేతలతో కలిసి రాప్తాడు వద్ద ఆటోనగర్ ప్రాంతంలో సిద్దం సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. రాయలసీమ జిల్లాల సిద్దం సభ ఈ నెల 18న రాప్తాడులో నిర్వహిస్తాం. ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయి. భారీగా పార్టీ క్యాడర్, నాయకులు ఈ కార్యక్రమంకు హాజరవుతారు. ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, ఎంపిలు ఈ సభను విజయవంతం చేయాలని కోరుతున్నాను అని మంత్రి వెల్లడించారు. సీఎం వైఎస్.జగన్ పట్టుదలతో రాష్ట్ర అవసరాల మేరకు పని చేస్తున్నారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంత నీరు నిలబెట్టారో, సీఎం వైఎస్ జగన్ దానికి రెట్టింపు నిలబెట్టారు. టిడిపి ఏమి చేసింది అని చెప్పుకునే పరిస్థితిలో కూడా లేదు. షర్మిల టిడిపి అజెండాలో భాగంగా పని చేస్తున్నారు అని మంత్రి ఆరోపించారు. అందరూ ఏకం అవుతారని మొదటి నుంచి చెప్తున్నాం. సీఎం వైఎస్.జగన్ ఎప్పుడూ సింగిల్ గానే వస్తారు. టిడిపి నమోదు చేసిన దొంగ ఓట్ల వల్ల గతంలో మేము కొన్ని సీట్లు ఓడిపోయాం.. మేము ఎలాంటి ఓటర్ నమోదులు చేయలేదు. అధికారులను బ్లాక్‌మెయిల్ చేసే లక్షణం టిడిపి అధినేత చంద్రబాబుది అని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశ:లో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, శంకర్‌నారాయణ, గుంతకల్లు వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యజయంతికి సప్తగిరులు సిద్ధం

- ఒకేరోజు ఏడువాహనాలపై శ్రీవారి కటాక్షం
-ప్రత్యేక దర్శనాలు రద్దు-15నుండి 17వరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ రద్దు

**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో 16వతేదీ శుక్రవారం సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగవైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు భక్తులకు దర్శనమివ్వనున్నాడు. ఈ సందర్భంగా



తిరుమల ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. దర్శన స్లాట్లను పాటించని భక్తులకు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. 16వతేదీ రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై మంగళవారం ఉదయం టిటిడి సివిఎస్‌ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికాగార్గ్, విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు ఆలయం ముందు, మాఢవీధులను పరిశీలించారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు. భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేశారు. కూల్‌పెయింటింగ్ వేశారు. ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు. గ్యాలరీల్లో వేచివున్న భక్తులకు నిరంతరాయంగా సాంబారు అన్నం, పెరుగుఅన్నం, పులిహోర,పొంగలి అన్నప్రసాదాలు, మజ్జిగ,టీ,కాఫీ, పాలు పంపిణీచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

**-ప్రత్యేక దర్శనాలు రద్దు:** 16వతేదీ శుక్రవారం కావడంతో శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అభిషేకసేవ నిర్వహించిన అనంతరం మిగిలిన అన్ని సేవలను రద్దుచేశారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 15వతేదీ నుండి 17వరకు తిరుపతిలోని కౌంటర్లలో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ల జారీని నిలుపుదలచేశారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం భక్తులు నిర్దేశించిన టైమ్‌స్లాట్లు పాటించలేని భక్తులు టోకెన్‌లేని భక్తులతో కలిపి వైకుంఠమ్ 2ద్వారా దర్శనానికి పంపుతారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

**- ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** శుక్రవారం తిరుమలలో ఏడువాహనసేవలు జరుగుతాయి. ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంత వాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నాన మహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో స్వామివారు అధిరోహించి ఊరేగనున్నారు.

# రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు యధాతధం

రైల్వేకి మాత్రమే రూ.100కోట్లు పెంపు
వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా

**ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ గౌరవాధ్యక్షుడు జస్టిస్ నాగార్జునరెడ్డి**



**తిరుపతిరూరల్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, రైల్వేకి మినహా విద్యుత్ ఛార్జీలు యధావిధంగానే ఉంటాయని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ గౌరవాధ్యక్షుడు జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రి సిటీ రెగ్యులేటరీ కమిషన్ 19వ రాష్ట్ర సలహా సంఘ (ఎస్‌ఎసి) సమావేశం మంగళవారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయములో జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్‌ఎసి గౌరవ అధ్యక్షుడు జస్టిస్ నాగా ర్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని మూడు విద్యుత్ డిస్కమ్‌లకు సంబంధించి 2023-2024 వార్షిక ఆదాయ నివేదికను సమర్పించినట్లు తెలిపారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరికమీషన్‌కు సండించినటారీఫ్, ఏ.పి.ట్రాన్స్‌కో,ట్రాన్స్ మిషన్ ప్రతిపాదనలను సమర్పించినట్లుతెలిపారు. జనవరి-29 నుండి ఫిబ్రవరి-01 వరకు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీపై బహిరంగ విచారణ చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రం నలుమూలు నుండి అభ్యంతరానుల, సూచనలను స్వీకరించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ 19వ రాష్ట్ర సలహా సంఘం (ఎస్‌ఎసి) సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు, అధికారులుపాల్గొని, విద్యుత్‌టారీఫ్‌లపైకులంకశంగాచర్చలుజరిపినట్లు తెలిపారు. 2024-2025 వార్షిక సంవత్సరములో రైల్వేకి మాత్రమే అదనంగా రూ.100 కోట్లు రుపాయాల విద్యుత్ చార్జీలు పెంచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజానీకంపై విద్యుత్ భారం ఉండదని, గతంలో ఉన్నవిధంగా విద్యుత్ ఛార్జీలు ఉంటాయే తప్ప, అదనంగా ఉండవని స్పష్టం చేసారు. రాష్ట్ర రైతాంగానికి నిరంతరాయంగా 9గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయా డిస్కమ్‌ల పరిధిలలో విద్యుత్ అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్యను పరిష్కరిస్తామనితెలిపారు. చట్టబద్దంగానేవిద్యుత్ ఛార్జీలు విధించడం జరుగు తుందని, ఇతరత్రాల పేరుతో అదనంగా ఛార్జీలు వసూలు చేయబడవన్నారు. ఈ సమావేశంలో రామ్‌సింగ్, పి.వెంకటరామారెడ్డి పాల్గొన్నారు.

# మంత్రాల నెపంతో తల్లి కొడుకుల దారుణ హత్య

**గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** మంత్రాల నెపంతో ఓ యువకుడు ఇద్దరిని పట్ట పగలే నడి రోడ్డుపై దారణంగా హత్య చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ సంఘటనలో మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన తల్లి కొడకులు ఆలకుంట సమ్మక్క (60), ఆలకుంట సమ్మయ్య (40) అక్కడికక్కడే మృతి చెందారు. బొల్లెపెల్లి గ్రామానికి చెందిన శివరాత్రి కుమారస్వామి అనే యువకుడు ఇనుప రాడ్‌తో వీరిపై దాడి చేసి కొట్టడంతో తీవ్ర గాయాలై వారు మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరిన స్థానికులు వెంటనే కుమారస్వామిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. తమ ఇంటి పక్కనే ఉండే సమ్మక్క కుటుంబం మంత్రాలు చేయడం వల్ల తన భార్య ఆరోగ్య పరిస్థితి బాగుండడం లేదంటూ నిందితుడు కుమారస్వామి గత కొన్ని సంవత్సరాలుగా వీరి వెంట పడుతున్నాడు. కుమారస్వామి నుండి తమకు ప్రాణహాని ఉందని ఇటీవల సమ్మక్క కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేసారు. కాగా మంగళవారం మరో మారు గూడూరు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి వస్తున్న సమ్మక్క కుటుంబ సభ్యులను బస్టాండ్ లో రోడ్డుపైనే అడ్డగించిన కుమారస్వామి వారిపై ఇనుపరాడ్‌తో దాడి చేసాడు. ఈ ఘటనలో సమ్మక్కతో పాటు ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

# శివరాత్రికి సన్నాహాలు: ప్రారంభోత్సవాలు, సంబరాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మహాశివరాత్రి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ప్రారంభోత్సవాలు సంబరాలకు శ్రీకారం చుట్టారు. అలాగే నియోజకవర్గంలో కూడా ప్రారంభోత్సవాల సందడి చోటు చేసుకుంది. వరుసగా ప్రారంభోత్సవాలు, భూమి పూజలు, శిలాఫలకాల సందడి చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో పలు ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తిలో కాపు సామాజిక వర్గానికి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ప్రజల్ని ఆకట్టుకునే రీతిలో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల వేళ ముందస్తు ప్రణాళికతో అడుగులు వేస్తున్నారు.

**దేవస్థానం సారధ్యంలో ప్రారంభోత్సవాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున మంగళవారం పలు ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నీలకంఠేశ్వరస్వామి ఆలయ ముఖ ద్వారాన్ని కొత్తగా ఏర్పాటు చేసారు. ఇక్కడే కొత్తగా వంట శాలను ఏర్పాటు చేసారు. దానిని ప్రారంభోత్సవం చేసారు.

అలాగే ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో నిరుపేదల కోసం నిర్మించిన కళ్యాణమండపాన్ని ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యుడు బబియ్యపుమధుసూధనరెడ్డి హాజరయ్యారు.

**రూ.2కోట్లతో పనులకు ప్రారంభోత్సవాలు:** చైర్మెన్ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బాధ్యతలు నిర్వహించిన తాను తన హయాంలో సుమారు రూ.వంద కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నిర్వహించినట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. మంగళవారం భరద్వాజతీర్థానికి వెళ్ళు దారిలో కొండను తొలచి రోడ్డును వెడల్పు చేసి రూ.1.3కోట్లతో సిమెంటు రోడ్డును నిర్మించా మన్నారు. దానిని నేడు ప్రారంభోత్సవం చేసి భరద్వాజతీర్థంలోని భరద్వాజేశ్వరుని ఆలయం అలాగే గంగా సదన్ సత్రాలకు చక్కటి రోడ్డు నిర్మించామన్నారు. దానికి ముందు సుమారు రూ.3.5కోట్లతో సిమెంటు రోడ్డును నిర్మించామని వివరించారు. ముత్యాలమ్మగుడి ఆవరణలోని నిరుపేదలకు ఉపయోగపడే కళ్యాణమండపంను ఆధునీకరించామన్నారు. రూ.38 లక్షలతో ఈ పనులు చేపట్టి పూర్తి చేసామన్నారు. అలాగే నీలకంఠేశ్వరస్వామి ముఖ ద్వారం రూ.14లక్షలతో వంటశాలను రూ.14లక్షలతో నిర్మించామని దానిని నేడు ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి ప్రారంభోత్సవం చేసినట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.

**అభివృద్ధికి బ్రాండ్ జగనన్న పాలన: ఎంఎల్‌ఏ** శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి బ్రాండ్ జగనన్న పాలన అని ఎంఎల్‌ఏ బియ్యపు



సిమెంటు రోడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

మదుసూధనరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన దేవస్థానం ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి మాట్లాడుతూ తాము బాధ్య తలు చేపట్టిన తరువాత దేవస్థానం సారధ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా గిరిప్రదక్షిణకు సంబంధించిన రోడ్డును రూ.23కోట్లతో చేపట్టామన్నారు. అలాగే స్వర ్ణముఖి అభివృద్ధికి చర్యలుతీసుకుంటున్నామ న్నారు. అలాగే ప్రాజెక్టు అభివృద్ధికి రూ.53కోట్లు నిధులు మంజూరు చేసామన్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఇఓ కె.యస్. రామారావు పర్యవేక్షణలో బోర్డు సభ్యులు లక్ష్మీ, సునీత, రమాప్రభ, మహేం ద్రరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, జయశ్యాం, మున్నా రాయల్, చింతామణి పాండు ఆలయాధికారులు ఇఇ నూకారత్నం, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేలో పలువురు అధికారుల బదలీలు

- ఆర్‌ఆర్‌బి చైర్మన్‌గా ఎన్.శ్రీనివాసరెడ్డి

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 13 ప్రభాతవార** రైల్వే శాఖలో వివిధ విభాగాలలో, వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉన్నతాధికారులకు స్థాన చలనం కల్పిస్తూ రైల్వే మంత్రి శాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం అర్బన్ ట్రాన్స్ పోర్ట్, హై స్పీడ్ డైరెక్టరేట్‌లో ప్రిన్సిపాల్ ఎగ్జికూ ్యటివ్ డైరెక్టర్‌గా పని చేస్తున్న అనూద్ గౌతంను పాటియాలలో కో మోటివ్ వర్ ్ౕస ప్రిన్సిపల్ సిఎంఇగా బదిలీ చేశారు. అలాగే లాతూరులోని మరాఠ్వాడా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ముఖ్య పరిపాలన అధికారిగా పని చేస్తున్న సిఎం రావును దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రిన్సిపాల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్‌గా నియమించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్‌కె జైన్‌ను నైరుతీ రైల్వే అదనపు జీఎంగా, దక్షిణ మధ్య రైల్వే జో న్‌లో మెకానికల్ క్యాడర్‌లో పని చేస్తున్న ఎ న్.సీతారాం ప్రసాద్‌ను లాతూరులోని మరాఠ్వాడా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ముఖ్య పరిపాలన అధికారిగా నియమించారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కార్యదర్శిగా పని చేస్తున్న ఎన్.శ్రీనివాసరెడ్డిని సికింద్రాబాద్ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్‌గా నియమించారు. ప్రస్తుతం గుంతకల్లు రైల్వే డివిజన్‌లో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ప్రభావతి గజలక్ష్మిను నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్‌లో సిఎంఎస్‌గా బదిలీ చేశారు. చెన్నైలోని ఐసిఎఫ్‌లో మెకానికల్ క్యాడర్‌లో ఎస్ఎ గ్రేడ్ హోదాలో పనిచేస్తున్న దిలీప్‌కుమార్‌ను దక్షిణ మ ధ్య రైల్వే విజయవాడ డివిజన్ అదనపు డిఆర్‌ఎంగా నియమించారు. అలాగే ఈశాన్య సరిహద్దు రైల్వే జోన్‌లో పని చేస్తున్న మనోజ్‌కుమార్ సింగ్‌ను కతిహార్ అదనపు డిఆర్‌ఎంగా తూర్పు తీర రైల్వే జోన్‌లో పని చేస్తున్న హరివిందర్ సింగ్‌ను సాంబల్పూర్ అదనపు డిఆర్‌ఎంగా, సదరన్ రైల్వే పని చేస్తున్న పికె.సెల్వన్‌ను తిరుచిరాపల్లి అదనపు డిఆర్‌ఎంలుగా నియమించారు.

# న్యాయవ్యవస్థలో వచ్చిన సంస్కరణలు ప్రజలను ప్రయోజనకరమే

**- న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి**

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా న్యాయవ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలుం టున్నాయని న్యాయ సేవాధికార సంస్థ కార్య నిర్వాహక అధ్యక్షులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి వ్యాఖ్యానించారు. న్యాయసేవాధికార వ్యవస్థ ద్వారా దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతున్నా యన్నారు. లోక్ అదాలత్‌లో కక్షిదారుల నడుమ పరస్పర అవగాహన, ఒప్పందం కలిగించి వివిధ కేసులను పరిష్కరించే అవకాశం ఉందన్నారు. సాధారణంగా సత్వరం పరిష్కరించదగిన అనేక కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్ పడుతున్నా యన్నారు. ఇటువంటి పరిసి తుల్లో న్యాయ సేవాధికార సంస్థ ప్రయోజనాలు అందరికి తెలి యాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని జిల్లా మండల న్యాయసేవాధికార సంస్థలు నిర్వహించిన కార్య క్రమాలను వివరిస్తూ ఏపీ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన న్యూస్ లెటర్ పుస్తకాన్ని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి న్యాయ సేవాధికారి సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి హైకోర్టులో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం అందించడం, న్యాయవిజ్ఞానం పెంచ డంలో ఈ సంస్థలు మరింత కృషి చేయాల న్నారు. ఈ న్యూస్ లెటరును ముద్రణా రూపంలో తేవడం మంచి ప్రయత్నం అన్నారు. ఇందువల న్యాయసేవాధికార సంస్థలు కోర్టు కక్షిదారులకు దీర్ఘకాలిక అపరిష్కృత కేసులను పరిష్క రించడంలో ఎంత ప్రయోజనం కలుగుతుంది.

# తిరుమల సమాచారం

## భక్తులు సాఫీగా మాఢవీధుల్లోకి వచ్చేలా చూడాలి

- ఏర్పాట్లు పరిశీలించిన ఎస్‌పి మల్లికాగర్గ్



**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి వైభవంగా జరగనున్న ఒకరోజు అర్ధబ్రహ్మోత్సవమ్ పర్వదినాన వాహనసేవలు వీక్షణకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికాగార్గ్ సూచించారు. భక్తులు మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి సాఫీగా చేరుకునేలా చూడాలని, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. మినీబ్రహ్మోత్సవమ్ పురస్కరించుకుని శుక్రవారం నాటి ఏర్పాట్లు, సౌకర్యాలపై మంగళవారం సాయంత్రం టిటిడి సివిఎస్‌ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికాగార్గ్, విఎస్‌ఒ నందకిశోర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, ఏవిఎస్‌ఒ సాయిగిరిధర్, విజిలెన్స్ సిబ్బందితో కలసి తిరుమలలో ఆలయ మాఢవీధులను పరిశీలించారు. వాహనసేవల వీక్షణకు భక్తులు గ్యాలరీల్లోకి వెళ్ళేందుకు తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు మార్గాలు సుగమంగా ఉండాలన్నారు.

## ప్రజలపై వెంకన్న ఆశీస్సులుండాలి

**- మాజీ సిఎస్ సుబ్రమణ్యం**



**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు తెలుగుప్రజలపై ఉండాలని మాజీ సిఎస్ ఎల్‌వి సుబ్రమణ్యం ఆకాంక్షించారు. మంగళ వారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమ లేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది :నారా భువనేశ్వరీ

మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్థిక సహాయం

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు పార్టీ ఎళ్ళ వేళలా అండగా ఉంటుందని నారా భువనేశ్వరీ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ చేపట్టిన నిజం గెలవాలి



కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సాగింది. ఉదయం శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకున్న ఆమెకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అటు పిమ్మట పుట్టపర్తి మండలంలోని నిడుమామిడి పంచాయతీ గాజులపల్లి గ్రామంలో అక్టోబర్ 1, 2023న చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన మునిమడుగు బాబాయ్య కుటుంబాన్ని పరామర్శించారు. దారి వెంబడి ఆమెకు మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామానికి చేరుకున్న ఆమె ఆయన కుటుంబాన్ని పరామర్శించి బాబయ్య చిత్రపటానికినివాళులర్పించారు. అనంతరం బాబయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్యకు రూ.3లక్షల చెక్కును అందజేశారు. అనంతరం ఓడిసి మండలంలోని గాజుకుంటపల్లి గ్రామంలో మృతి చెందిన రామచంద్ర కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును అందజేసి భవిష్యత్తులో టిడిపి పార్టీ అండదండగా ఉంటుందని మృతుల కుటుంబాలకు భరోసాను ఇచ్చారు. ఆ సందర్భంగా మృతుల కుటుంబీకులు భువనేశ్వరీని చూసి భావోద్వేగానికి గురయ్యారు. తదనానంతరం కదిరికి బయలుదేరి వెళ్ళారు. అక్కడ బిసి బాలికల హాస్టల్‌లో విద్యార్థులతో కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు. కదిరిలో మద్దె గళ్ళ ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబును చేయని నేరానికి వైసిపి ప్రభుత్వం అన్యాయంగా 53 రోజులు జైల్లో పెట్టిన సమయంలో నాకు, నా కుటుంబానికి పార్టీ కార్యకర్తలే ధైర్యం కల్పించారని, వారి రుణం తీర్చుకోలేనిదని భువనేశ్వరీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంబడి పుట్టపర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ మంత్రి పరిటాల సునీత, జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బండారు శ్రావణి, పాముదుర్తి సంగా సుధాకర్, పెనుకొండ సవితమ్మ, సామకోటి ఆదినారాయణ, బ్రాహ్మణపల్లి రామాంజినేయులు, పల్లపు జయచంద్రమోహన్, జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనా న్నరు.

# అడ్డదారుల వైఎస్సార్సీకి మంచిబుద్ధినివ్వు తల్లీ

**- దొంగ ఓట్ల సంస్కృతి లేకుండా చూడాలని టిడిపి నేతల మొక్కులు**



**తిరుపతి,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** దేశచరిత్రలోనే తిరుపతినియోజకవర్గంలో వైసిపి నేతలు, రెవెన్యూ,పోలీసు అధికారులు దొంగ ఓట్లకర్మాగారంగా తయారుచేశారని టిడిపి నేతలు మండిపడ్డారు. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా దొంగ ఓట్ల బాగోతంలో మొన్న ఐఏఎస్ అధికారి ,గత మున్సిపల్ కమిషనర్‌తోబాటు ఉప కమిషనర్, తాజాగా తిరుపతి జిల్లాలో ఇద్దరు సిఐలు, ఒక ఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్ సస్పెండ్ కావడం అక్రమాలకు పాల్పడినట్లు నిరూపితమైందన్నారు. వైసిపి నాయకులు అడ్డదారుల్లో నగరపాలకసంస్థ కౌన్సిల్ ఎన్నికలు, టౌన్‌బ్యాంకు ఎన్నికలు ఏకంగా తిరుపతి ఎంపి ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లతోనే గెలిచారన్నారు. ఎన్నికల కమిషన్‌ను కన్నుకప్పి, ఎన్నికల అధికారులను భయపెట్టి 34వేల వరకు దొంగ ఓట్లు వేయించుకున్నారంటే ఈ పాపం వైసిపి నేతలదేనన్నారు. నిజంగా ప్రజలకు అభివృద్ధిపనులు, మంచి చేసివుంటే సంక్షేమంతో ఓట్లు వేసుకోలేనివాళ్ళు దొంగ ఓట్లతో అధికారంలో ఉన్నారన్నారు. 2024లో జరిగే ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ తిరుపతిపై ప్రత్యేక దృష్టి పెట్టి, దొంగ ఓట్లకు చరమగీతం పాడాలని టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్, పులిగోరు మురళి, మబ్బుదేవనారాయణరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, బుల్లెట్‌రమణ, పుష్పావతియాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, వట్టికుంట చిన్నబాబు, శ్రీధర్‌వర్మ, కృష్ణయాదవ్, దంపూరి భాస్కర్, కోడూరు బాలసుబ్రమణ్యం, కంకణాల రజినీకాంత్‌నాయుడు, శంకర్, మహేశ్‌యాదవ్ తదితరులు మంగళవారం తిరుపతి తాతయ్యగుంటగంగమ్మ ఆలయంలో వేయికళ్ళ దుత్తలతో వేడుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
పత్రికా ప్రకటన
నెం.2698/2023-ఎ7, తేది: 08.02.2024
తేది: 25.01.2024న వార్త దినపత్రిక నందు ప్రచురితమైన అనకాపల్లి జీడిమామిడి తోటల వేలం పాటకుగాను యలమంచిలి రేంజ్ నందున చినతీవార్ల విఎస్ఎస్ జీడిమామిడి తోటకు తేది: 14.02.2024 మరియు 23.02.2024 యందు నిర్వహించు వేలం పాటల నుండి హైకోర్ట్, ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వుల మేరకు సదరువేలం పాట రద్దు చేయడమైనదని పత్రికాముఖంగా తెలియజేయడమైనది.
సం/-. జిల్లా అటవీశాఖాధికారి, అనకాపల్లి.
DIPR.No. 12969/CL/Advt/1/1/2022-23 తేదీ: 13.02.2024

వార్త

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.

-దావిన్సి

# సంక్షోభంలో యువజనం

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు, యువజనశక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలిస్తూ కోట్లాది రూపాయలు వారి సంక్షేమం, అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజు రోజుకు నిరుత్సాహం, పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు. ఉన్నత చదువులు అభ్యసించినవారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మిన హాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ పూర్తిచేసి గ్రామంలో రోజు వారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలోని కోట్లాదిమంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. నగరాలకు చేరుకొని అర్ధాకలితో జీవనం గడుపుతూ పోటీపరీక్షలకు తయారవుతూ ఉన్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉన్నది. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంగా, అర్ధాకలితో, అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరికల్లాంటి యువతీ యువకులు విదేశీ బాటపడుతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగు రాష్ట్రాలు మొదటి వరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందిస్తారనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మరోకపక్క నిరుద్యోగుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వయం ఉపాధి పథకాల కింద కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధశక్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్నవిజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని తెలియనివారు ఎవరూ లేరు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయవలసిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపై ఉందని సమాజాన్ని ముందుకు నడిపేది కొత్తమార్పులకు జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్నది నిర్వివాదాంశం. అభివృద్ధి, సామాజిక చైతన్యం, ప్రణాళిక వ్యూహాలతో కాగితాలపై కలాలవిన్యాసంతో సిద్ధించేవి కావని, పల్లెపల్లెల్లో, ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా సామాజికంగా, సంస్కృతికంగా యువజనులంతా కృషిచేస్తేనే జాతి ఉజ్వల భవిష్యత్తుకు సుసాధ్యమవుతుందని ఏనాటి నుంచో పాలకులు వక్కాణిస్తూనే ఉన్నారు. ఇలాంటి ఎన్నో ఉపన్యాసాలు వింటూనే ఉంటాం. ఆ ఉపన్యాసాలు చేస్తున్న ప్రకటనలు పరిశీలిస్తుంటే దేశంలో యువజన సంక్షేమం ఆచ్చెరువు గొలిపేలా పయనిస్తున్నది. ఇన్నికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా ఇంత నిరుత్సాహం, నిరాశానిస్పృహలు యువజనుల్లో ఎందుకు కలుగుతున్నాయనే అనుమానం రాక తప్పదు. అటు గ్రామాల్లోని యువత, ఇటు నగరాల్లోని యువత కుల, మత, వర్గ, బేధాలు అన్నవి లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోనే కాక వాస్తవాల్లోకి వెళ్లితే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. ఇవి పాలకులకు తెలియవని అంటే నమ్మశక్యం కాదు. అసలు యువజన సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటివి ఎందుకు నిరోధించలేకపోతున్నారు. ఫలితంగా ఎన్నో పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరడం లేదు. డబ్బు, పలుకుబడి ఉన్నవారికే దక్కుతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు అన్నీఇన్నీ కావు. రాజకీయ నాయకుల సిఫారసు లేఖలు, దళారుల దక్షిణలు లేకుండా మంజూరయ్యే అవకాశాలు లేకుండాపోయాయి. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఏ పథకాలైనా తీసుకోండి అందులో ఏ మేరకు అర్హులకుచేరాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. అటు ఉద్యోగాలు రాక, స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హులపాలవుతుంటే నిరాశా నిస్పృహలకులోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగాప్రభుత్వవైఖరిలో మార్పురావాలి. ఉద్యోగాల భర్తీకి సంబంధించి నిర్దిష్టమైన కాలపరిమితిలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి. యువజన సంక్షేమ కార్యక్రమాలు త్రికరణశుద్ధిగా వ్యవహరించాలి.

విజ్ఞానం సాధించువారు ధన్యులు. బంగారాన్ని సంపాదించడం కంటే విజ్ఞానం సంపాదించడం మంచిది.



రవీంద్రనాథ్ ఠాగూర్

రాపిడి లేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ పరిపూర్ణత పొందలేడు.



చార్లెస్ డీగాల్

# ఉమ్మడి పౌరస్మృతితో సమానావకాశాలు!

**బిజెపి ధీమా అంతా తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు. అం దుకు తగినట్లుగానే ఇండియా కూటమి కూడా రోజురోజుకు బలహీన పడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. వారి మధ్య ప్రజల సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణ క్షేత్రం నుండి తప్పుకుంటున్నారు. కాంగ్రెస్ యువనేత పర్య టన పేరుతో దూరదూరంగా తిరుగుతున్నాడు. ఇందుకు భిన్నంగా బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలో లోక్‌సభ ఎన్ని కలలోపే ఆ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమల నాథులు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నా రు. ఉమ్మడి పౌరస్మృతి మతమవరమైనది కాదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం.**

**డా. కోలాహలం రామ్‌కిషోం**

ఏది ఏమైనా 'ఉమ్మడి పౌరస్మృతి' అనే దానిని మన దేశంలో అమలు చేయాలి అనే బిజెపి చిరకాల వాంఛ సాకారమయ్యే దిశగా వడివడిగా దాని అడుగులు పడుతున్నాయి. బిజెపి ఎంతో కాలంగా కలలు కంటున్న ముఖ్యమైన లక్ష్యాలను గత పదేళ్లలో చాలావరకు నేర్చుకోగలిగింది. ముఖ్యంగా మొన్న అయోధ్యలో రామాలయం నిర్మాణం పూర్తికావడంతో బిజెపి మంచి జోరు మీద ఉంది. ఇప్పటికే కాశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి ఘనవిజయం సాధించింది. ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని బిజెపి ప్రభుత్వం ఉమ్మడి పౌరసంస్మృతిని ఆమోదిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ 'ఉమ్మడి పౌరస్మృతి' ఆమోదించిన తొలిరాష్ట్రంగా ఉత్తరాఖండ్ చరిత్రను సృష్టించింది. ఈ చట్టం ద్వారా స్త్రీ, పురుష బేధం లేకుండా అందరూ సమానులేనని రుజువు చేయడమే ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యం అని ప్రకటించింది. మానవజీవన ప్రయాణంలో కుటుంబ జీవితం ఒకప్రధాన ఘట్టం. దానిలో వివాహం, దత్తత మొదలైన పౌర జీవితాన్ని ప్రభావితం చేసే వ్యవహారాలలో ఈ'ఉమ్మడి పౌరస్మృతి' అనే చట్టం కీలకం కానున్నది. ఇప్పటికే ఈ తరహా చట్టాన్ని అమలు చేసేందుకు అస్సాం, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రత్యేక ఆసక్తిని చూపిస్తున్నాయి. ఇవి అన్నీ బిజెపి పాలిత రాష్ట్రాలే కావటంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా బిజెపి ఆధీనంలో ఉంది కనుక దీనిని అమలు చేయటంలో పెద్దగా ఆటంకాలు అంటూ ఏమీ ఎదురు కావు. ఈ చట్టం ప్రకారం 'సహజీవనం' సాగిస్తున్న జంటలు కూడా వెంటనే తమ బంధాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అనే నిబంధనను ఈ చట్టంలో చేర్చారు. ఒకవేళ ఎవరైనా అలా చేయించుకోకపోతే వారు చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు. మూడు నెలల పాటు సహజీవనం చేసిన జంట తమ డిక్లరేషన్ తప్పక ఇవ్వాల్సిందే. లేకపోతే వారికి మూడు నెలలు జైలు శిక్షపడుతుంది. ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లులో గిరిజనులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ సహజీవనం చేసుకున్నవారికి పుట్టిన పిల్లలకు, వారి సంతానానికి సమాన హక్కులు ఉంటాయి. ఈ చట్టం ద్వారా మహిళలకు రక్షణ లభిస్తుంది. ఇంతకు ముందు 'గోవా' ప్రాంతం పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పుడు ఇలాంటిచట్టం అమలులో ఉండేది. ఈ చట్టం అమలైతే బాల్యవివాహాలు రద్దు అవుతాయి. ఇప్పటికే అరేబియా, ఇండోనేషియా, అదర్బజాన్, జర్మనీ, జపాన్, మొదలైన దేశాల్లో కూడా ఇలాంటి చట్టం అమలులో ఉంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత మహిళలకు పూర్తి భద్రత లభిస్తుంది. ముఖ్యంగా, సహజీవనం పేరిట జరిగే మోసాలకు పరిష్కారం లభిస్తుంది. సహజీవనం అనే భావన, ఆచరణ కూడా సంప్రదాయ సమాజానికి ఆమోదయోగ్యం కాదు. కానీ పాశ్చాత్య దేశాల ప్రభావంతో వివాహం కాకుండా కొంతకాలం ఇష్టపూర్వకంగా సహజీవనం చేయటం కలతలు, విభేదాలు రాగానే వెంటనే విడిపోయి, ఎవరికి వారుస్వతంత్రంగా బ్రతకటం మామూలైపోయింది. ఈ నేపథ్యంలో ఎక్కువగా నలిగిపోతున్నది మహిళలు, వారికి కలిగిన సంతానం. సమాజ పరంగా అనేక అవమానాలను వారు ఎదుర్కొంటున్నారు. ఈ కష్టకాలంలో వారికి ఏ విధమైన చట్టపరమైన రక్షణ గానీ, తమ కుటుంబ బంధు మిత్రుల నుండి ఆదరణగానీ వారికి దొరకటం లేదు. ఇలాంటి సమస్యలతో సతమతం అయ్యే మహిళలకు ఈ





చట్టం రక్షణ కవచంలా పనిచేస్తుంది. అలాగే ముస్లీం సమాజంలో ఉన్న మహిళలు 'త్రిపుల్ తలాక్'తో అనేక వివక్షతలను ఎదుర్కొంటున్నారు. అందువల్ల త్రిపుల్ తలాక్ 'చట్టం రద్దు చేయటం ద్వారా మహిళల పట్ల వివక్షత లేకుండా చేశారు. ముస్లిం సంప్రదాయంలో ఇది మతపరమైన సమస్య మాత్రమే కాదు మొత్తంగా ముస్లీం మహిళల అందరిసామాజిక సమస్య ఇంతకాలం ఈ త్రిపుల్ తలాక్ అనేది పురుషులకు మాత్రమే ప్రయోజనకరంగా ఉండేది. ఎలాంటి లింగ వివక్షత ఉండరాదు. అని ఇప్పటికే అనేక మహిళా సంక్షేమ సంఘాలు దశాబ్దాలుగా దేశ విదేశాలలో పోరాటాలుచేశారు. అందుకే ముస్లీం మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశంలోనే 'త్రిపుల్ తలాక్'ను రద్దు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో ఇస్లామిక్ దేశాలలో కూడా మార్పులు చోటు చేసుకుని ఈవిధానాన్ని రద్దే చేశాయని ఆయన పార్లమెంట్లో బలంగా తెలిపారు. సమానత్వం అనేది భావనలోనే కాకుండా ఆచరణలో చూపినప్పుడే అది సార్థకమవుతుంది. భవిష్యత్తులో దేశంలో అన్నీ రాష్ట్రాల్లో కూడా ఈ చట్టం అమల్లోకి వస్తే లింగ సమానత్వం సాధించిన దేశంగా భారత్‌కుమంచి పేరు వస్తుంది. 'ఉమ్మడి పౌరస్మృతి'ని చాలా కాలం అనేక మంది అనేక కారణాలతో ఆచరణ సాధ్యం కాకుండా అడ్డుకుంటున్నారు. వారి ఉద్దేశ్యంలో 'ముస్లింల అంతర్గత మత సంప్రదాయాల్లో జోక్యం చేసుకోవడం ఎందుకు? వారి మనోభావాలను దెబ్బతీయటం ఎందుకు' అనే ధర్మసంకటంలో పడి ఇలాంటి భావాలను అడ్డుకుంటున్నారు. ఇప్పటికీ కొంతమంది అడ్డుకుంటున్నారు కూడా. దీనివల్ల మహిళలు నష్టపోతున్నారు. అనేక సమాన అవకాశాలూ, హక్కులను కోల్పోతున్నారు. మహిళలకు ఉద్యోగాల్లో, విశ్వ విద్యాలయంలో, విద్యాసంస్థల్లో ఇప్పటికే సమాన అవకాశాలు లభిస్తున్నాయి. వీటిని ఇంకా విస్తృతపరిచేందుకు 'ఉమ్మడి పౌరస్మృతి' ఎంతో ఉపయోగపడుతుంది. ఉత్తరాఖండ్‌లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఉమ్మడి పౌరస్మృతిపై ప్రజలకు వాగ్దానం చేసింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే వెంటనే ముఖ్యమంత్రి 'పుష్కర్‌సింగ్ దామి' ఈబిల్లు అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు రిటైర్ట్ న్యాయమూర్తి 'రంజనా పి.దేశాయ్' నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ రెండేళ్లపాటు కసరత్తు చేసింది. సంబంధిత వర్గాలతో అనేకసార్లు చర్చల తర్వాత ఆ కమిటీ తన సిఫారసులను ప్రభుత్వానికి అందజేసింది. ఈ సిఫారసుల్లో కుల, మతాలలో నిమిత్తం లేకుండా మహిళలందరికీ ఒకే తరహా చట్టాలు తీసుకుని రావడంతో తమపార్టీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, దేశమంతటా ఇలాంటి చట్టాన్ని తీసుకువస్తామని ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు ప్రజలకు వాగ్దానం చేయాలని నిర్ణయించుకున్నారు. రామాలయం నిర్మాణం సాకారం కావడంతో లోక్‌సభ ఎన్నికల్లో తమకిక తిరుగులేదనే ధీమాతో బిజెపి శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారు. ఉమ్మడి పౌరస్మృతిని కూడా సహకారం చేస్తామన్న వారి వాగ్దానాలను జనం నమ్మేందుకు వీలుంది. బిజెపి ధీమా అంతా తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు. అందుకు తగినట్లుగానే ఇండియా కూటమి కూడా రోజురోజుకు బలహీన పడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. వారి మధ్య ప్రజల సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణ క్షేత్రం నుండి తప్పుకుంటున్నారు. కాంగ్రెస్ యువనేత పర్యటన పేరుతో దూరదూరంగా తిరుగుతున్నాడు. ఇందుకు భిన్నంగా బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలో లోక్‌సభ ఎన్నికలలోపే ఆ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమల నాథులు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి పౌరస్మృతి మతమపరమైనది కాదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఇతర రాష్ట్రాలు కూడా ఈ చట్టాన్ని తెచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ●

# రసాయనిక ఎరువుల్లేని వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

**పులి రాజు**

వ్యవసాయంలో విషపూరితమైన క్రిమిసంహారక మందులను అధికంగా ఉపయోగించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమస్యలపై తీవ్రమైన ఆరోపణలు పెరిగాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా పురుగుమందుల వాడకంవల్ల మూడు మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. సంవత్సరానికి 20వేల మంది మరణిస్తున్నారని అంచనా వేసింది. సంతాన ఉత్పత్తి కూడా తగ్గుతుంది. ఈ పురుగుల మందు వలన ప్రజల ఆరోగ్యం, భూమి, పర్యావరణం దెబ్బతింటున్నాయి. ప్రపంచంలో పురుగుల మందుల ఉత్పత్తుల్లో అమెరికా, జపాన్, చైనా, భారతదేశం నాలుగో స్థానంలో ఉన్నాయి. పురుగల మందుల ఉత్పత్తుల్లో భవిష్యత్తులో భారతదేశం 'ద గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్'గా తయారయ్యే అవకాశంఉంది. ప్రభుత్వం భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 54,140 మెట్రిక్ టన్నుల పెస్టిసైడ్స్‌ను ఉపయోగిస్తున్నాం. మొదటిస్థానంలో మహారాష్ట్ర 13,175 మెట్రిక్ టన్స్, రెండోస్థానంలో పంజాబ్ 11,688 మెట్రిక్ టన్నుల పురుగుల మందులను ఉపయోగిస్తున్నారు. దేశంలో పెస్టిసైడ్స్ మూలంగా ప్రతి సంవత్సరం 42వేల కోట్లరూపాయల టర్నోవర్ అవుతున్నట్లు అంచనా. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి, పంటలను కాపాడే లక్ష్యంతో వ్యవసాయంలో పురుగుల మందులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలో ప్రభుత్వ ఆమోదం పొందిన 318 పురుగుమందుల కంపెనీలు ఉన్నాయి. ప్రపంచంలో ఒక హెక్టార్‌కు సగటున 500 గ్రాముల పురుగుల మందులు ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో ఒక హెక్టారుకు 381 గ్రాముల పురుగల మందులు వాడుతున్నాం. ప్రపంచ సగటుకంటే తక్కువ. ముఖ్యంగా కూరగాయల సాగు దాదాపు 13-14శాతం వరకు పురుగుమందులువాడతారు. మిరప, బెండకాయలో హెక్టారుకు 5.13 గ్రాముల పురుగుల మందును వాడుతున్నారు. దేశంలో రైతులు ఎక్కువగా నిరక్షరాస్యులు కావడంతో పురుగుల మందుల వాడకం దుకాణం యాజమానిపై ఆధారపడి వాడుతున్నారు. ఏ రోగానికి ఏ



మందుకొట్టాలో ఎంత మోతాదులో కొట్టాలో కూడా రైతులకు పెద్ద అవగాహనలేదు. పురుగుల బారిటనుండి పంటను రక్షించుకొని ఎక్కువ దిగుబడి రావాలని రైతులు పురుగుల మందు ఉపయోగిస్తున్నారు. విచక్షణారహిత వినియోగం పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా మానవులకు ఆరోగ్యానికికూడా హానికరం. హరిత విప్లవం ప్రారంభం అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధి కోసం వ్యవసాయ రసాయనాల విస్తృత వినియోగం. తత్ఫలితంగా దేశం ఆహారఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించింది. దేశంలో 234 పురుగుమందులలో 24 రకాల పెస్టిసైడ్స్ కేన్సర్ కారకాలుగా గుర్తించబడ్డాయి. కూరగాయలు, పండ్లలో క్రిమిసంహారక మందులను నిరంతరం ఉపయోగించడం వల్ల మానవ శరీరంలో ఈ పురుగుల మందుల రసాయనాలు పేరుకుపోయి, ఫలితంగా కేన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయి. దేశంలో ప్రజలు వారి ఆహారం ద్వారా ప్రతిరోజూ 0.5మిల్లీ గ్రాముల క్రిమిసంహారకాలను తీసుకుంటున్నారని 'నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కేన్సర్ ప్రీవెన్షన్ అండ్ రీసెర్చ్ సెంటర్' వెల్లడించింది. రాజీవ్‌గాంధీ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్, పరిశోధనా కేంద్రం భారతదేశంలో కేన్సర్‌కు మొదటి కారణం పొగాకు, రెండవ కారణం పురుగుల మందుల వాడకం అని ధ్రువీకరించింది. పురుగులమందులు, రసాయనిక ఎరువుల ఉపయోగంతో మెదడు, కాలేయ, చర్మం పునరుత్పత్తిని, పక్షుల జనాభా తగ్గడానికి దారితీస్తుంది. పక్షుల, జంతువుల మరణాలపై ప్రభావం చూపుతుంది. పురుగుల మందులు, రసాయనిక ఎరువులు వాడకం వల్ల భూమిలో రోజురోజుకు వానపాముల సంఖ్య తగ్గిపోవడంతో పంటల ఉత్పత్తి తగ్గుతుంది. క్రిమిసంహారకాలను, రసాయన ఎరువులను పొలాలకి ప్రయోగించినప్పుడు అది మొదట మట్టినికలుషితం చేస్తుంది. తర్వాత భూగర్భజలాలను కలుషితం చేస్తాయి. తాగే నీటిపైన ప్రభావంతో పుట్టే పిల్లలు వివిధ రకాల అంగవైకల్యంతో పుడతారు. నరాల సంబంధమైన వ్యాధులు కాలేయవ్యాధులు, కంటి సమస్యలు లాంటి అనేకరకాలైన వ్యాధులు వస్తాయి. కాబట్టి రైతులు అవసరం మేరకే పురుగుల మందులను, రసాయనిక ఎరువులను వాడాలి. పురుగుల మందులను రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని దానివల్ల వచ్చే నష్టాలను రైతులకు ప్రభుత్వాలు వివరించాలి. పురుగుల మందుల, రసాయనిక ఎరువుల కంపెనీలపైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. ●

# ప్రజావాక్కు



## ప్రతిభ చాటితే ప్రభుత్వ ఉద్యోగం

ఎట్టకేలకు ఎన్నికలఏడాదిలో ఎపిప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనోటిఫికేషన్ ద్వారా 6100 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 2280ఎస్జీటి, 2299స్కూల్ అసిస్టెంట్, 1264 టిజిటి, 215 పిజిటి, 42 ప్రిన్సిపల్ పోస్టులు ఉన్నాయి. మార్చి 15నుంచి 30వరకు నియామక పరీక్షలు నిర్వహించనున్నారు. బిఈడి చేసిన వారికి కూడా ఎస్జీటి పోస్టులకు అవకాశం కల్పించారు. ఎడ్యుకేషన్‌లో డిప్లమా, బ్యాచిలర్ డిగ్రీ చదివి ఏళ్ల తరబడి ప్రైవేట్ సంస్థలలో పనిచేస్తున్న వారికి ఈ నోటిఫికేషన్ ఉపయోగకరం. పదవి విరమణ వయస్సు 62ఏళ్లు కాబట్టి అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి 50 ఏళ్లకు పెంచి ఉండాల్సింది. పోటీ తీవ్రంగా ఉన్నందున కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాన్ని పొంది తమ కలలను నిజం చేసుకోవచ్చు. అప్రెంటిస్ విధానాన్ని తెర పైకి తేవడం బాధాకరం.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## అదనపు విద్యార్హతలు పరిగణనలోకి తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం త్వరలో నియమించబోయే లెక్చరర్, గురుకుల టీచర్, ఇతర నియామకాలలో నిర్ణయించిన విద్యార్హతలతోపాటుగా డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి ఉపాధ్యాయ శిక్షణ, బిఇడి, ఎపిసెట్ వంటి ఉన్నత విద్య అర్హతతోపాటుగా, నిరుద్యోగుల ఎంప్లాయిమెంట్ సీనియారిటీ, వయోపరిమితి, ఎస్సీ, ఎస్టీ, బిసి వికలాంగుల రిజర్వేషన్ విధానంలో రాష్ట్రప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

## ప్రశ్నార్థకంగా మహిళల భద్రత

ఈమధ్యకాలంలో కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒకవిధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తుంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమవుతుంది. ప్రతి ఒక్కరు మహిళలపై జరుగుతున్న అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మానప్రాణాలకు రక్షణగా నిలవాలి.

-బి.మధు, నంద్యాలజిల్లా

## సభా కాలాన్ని వృధా చేయకండి

ఇప్పుడు వేతకాల్సింది తప్పులు కాదు, చేయాల్సింది విమర్శలుకాదు. తెలంగాణ ప్రజలు ఆ సోయితో కాంగ్రెస్‌ని గెలిపించలేదు. మీరు మీకున్న ప్లానింగ్ ప్రాసెస్‌ని ముందు ఉంచండి అంతే కాని మీరు తప్పు చేశారు అంటే మీరు తప్పు చేశారు అని వాదులాడుకోవడానికి శాసనసభను వేదికగా చేసుకోవడం విచారకరం. గ్రావీటి ద్వారా కృష్ణనీళ్లు నల్గొండ మహబూబ్ నగర్‌కి ఎలా అందించొచ్చు ఆలోచించండి. తెలంగాణకు చిన్న నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. వాటిని ఏ విధంగా వాడుకలోకి తీసుకొని రావొచ్చు ఆలోచన చేయండి. అంతేకాని వాదులాడుకోవడం వల్లవచ్చే ఉపయోగం ఏమి లేదు. ఇవ్వాలా నీటి వనరులు తెలంగాణకి అందకపోతే ఎలా వరి ఇంత విస్తృతంగా పండేదికాదు. విద్యాసాగర్ రావు గారి కృషి ఫలితంగా గోదావరి బేసిన్‌లో రావలసిన 79 శాతం వాటాను తెలంగాణ ఇవ్వాలా వాడుకుంటుంది. అదే బచావత్ ఆర్డర్ ప్రకారం 68 శాతంవాటా సాధించాలిసరే. కనీసంలో కనీసం 50 శాతం నీళ్లు అయినా సాధించాలి.

-భారత అవినాష్, హనుమకొండ

## నిరాటంకంగా కొనసాగించాలి

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులకు పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరిక ఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-కె.నారాయణ రావు, నల్గొండజిల్లా

## శబ్దకాలుష్యాన్ని నివారించాలి


మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒక వైపు ప్రకృతిసృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, ఫ్యాక్టరీలో ఉత్పత్తి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాల సైలెన్సర్లరోద, ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

# ఓట్లలూటీతో ప్రజాస్వామ్యం ఖూనీ

**జె.జె.సి.పి. బాబూరావు**

అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు నోట్లు, ఓట్లు, సీట్లు అనే ధోరణిలో ఎన్నికలు నిర్వహించబడుతున్న తరుణంలో నేడు ఏ ఎన్నికలు కూడా న్యాయంగా జరుగుతున్న దాఖలాలు కనిపించడం లేదు అనే విమర్శలు సర్వసాధారణంగా వెల్లువెత్తుతూనే ఉన్నాయి. సాధారణంగా ఎన్నికల్లో అభ్యర్థులు ఓట్ల కోసం ఓటర్లను అనేక విపరీత అంశాలతో ప్రభావితం చేస్తూ ప్రజాస్వామిక హననానికి పాల్పడుతున్నారు అనే విమర్శలు అనేకంగా వెలుగుచుస్తూనే ఉన్నాయి. ఎన్నికల అపహాస్య ప్రక్రియలో భాగంగా తాజాగా మరో కొత్త తరహాలో చండీగఢ్ మేయర్ ఎన్నికల అనంతరం ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి కెమెరాలకు అడ్డంగా దొరికిపోవడాన్ని గమనించవచ్చు. ఎన్నికల విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఒక ప్రిసైడింగ్ అధికారి తానే స్వయంగా బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి విరుద్ధ ఫలితాలను ప్రకటిస్తే ఇక ఆ ఎన్నికల ఫలితాలు బూటకం అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. చండీఘడ్ మేయర్ ఎన్నికల్లో బిజెపి నుంచి మనోజ్ సోంకర్, ప్రతిపక్షాల కూటమి అభ్యర్థిగా కుల్దీప్ సింగ్ పోటీ చేశారు. ఈ ఎన్నికలో సంఖ్యాపరంగా చూసుకుంటే ఆప్-కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాల్సి ఉన్ననూ అలా జరగలేదు. ఓటు వేసిన ఆప్ -కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్ల బ్యాలెట్ పత్రాలను ప్రిసైడింగ్ అధికారి తారుమారు చేసి వాటిని చెల్లవని ప్రకటించి తద్వారా ప్రత్యర్థి పార్టీ అయిన బిజెపి పార్టీ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ప్రకటించడం వివాదానికి దారితీసిన విషయాన్ని స్పష్టంగా గమనించవచ్చు. మొత్తం 36 మంది సభ్యులు గల చండీగఢ్ కార్పొరేషన్ కౌన్సిల్‌కి ఎన్నికలు జరగగా చండీగఢ్ మేయర్ ఎన్నికల లెక్కింపు జరిపిన రిటర్నింగ్ ఆఫీసర్ ఆప్-కాంగ్రెస్ కూటమి 20 ఓట్లు సాధించగా వాటిలో 8 ఓట్లు అస్పష్టంగా ఉన్నాయి అని పేర్కొని దరిమిలా ఆ ఓట్లు చెల్లవు అని ప్రకటించి అప్రజాస్వామికంగా వ్యవహరించిన తీరు ఏమాత్రం సహేతుకం కాదు. తత్ఫలితంగా ఆ బలాబలాలు తారుమారు కావడం అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. అంతిమంగా అలా చెల్లిన ఓట్లలో ఆప్ అభ్యర్థికి 12, బిజెపి అభ్యర్థికి 16 ఓట్లు వచ్చాయి అని నిర్ధారించి 16 ఓట్లతో బిజెపి



అభ్యర్థి మనోజ్ సోంకర్ గెలిచినట్లుగా రిటర్నింగ్ అధికారి ప్రకటించడం వివాదానికి ఆజ్యం పోసింది. ఓట్ల లెక్కింపు సజావుగా జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీ మద్దతు కలిగిన ఆప్ అభ్యర్థి సునాయసంగా గెలిచి ఉండేవారు. కాని ఫలితాలు తారుమారు అయ్యాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును సవాల్ చేస్తూ ఆప్ కౌన్సిల్ కుల్దీప్ ఎన్నికపై స్టే ఇవ్వాలని ముందుగా హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. ఈ పిటిషన్‌పై సిజెఐ, జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపి మేయర్ ఎన్నికలను నిర్వహించిన రిటర్నింగ్ అధికారి పనితీరును తప్పుపడుతూ అంతిమంగా ప్రజాస్వామ్యం ఖూనీ అయినది' అని ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. రిటర్నింగ్ అధికారి వ్యవహరించాల్సిన తీరు ఇదేనా? ఎన్నికలను నిర్వహించాల్సిన తీరు ఇలాగేనా? అని ఆ రిటర్నింగ్ అధికారిపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రస్థాయిలో ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు స్వాగతించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. బ్యాలట్ పత్రం మీద ఓటరు వేసిన గుర్తును స్వయంగా రిటర్నింగ్ అధికారి చేతితో చెరిపేసి ఫలితాన్ని తారుమారు చేసిన దృశ్యాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం వీడియోలో చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తీకరించడాన్ని గమనించవచ్చు. ఓట్లను చెరిపేయడానికి వీలులేని విధంగా బ్యాలట్ పేపర్‌లను రూపొందించే విధంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన సూచిస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ సమయంలో ప్రిసైడింగ్ అధికారి వ్యవహరించిన తీరును ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. ఇది ప్రజాస్వామ్యం హత్యే. ఆయనపై విచారణ జరపాలి అని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు హర్షించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. బ్యాలెట్ పేపర్లు, వీడియోలతో సహా ఈ ఎన్నికకు సంబంధించిన అన్ని రికార్డులనూ భద్రపర్చాలని, వాటన్నింటినీ పంజాబ్, హర్యానా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు అందచేయాలి అని ధర్మాసనం ఆదేశించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఏదిఏమైనా ఎన్నికల కమిషన్ ఇలాంటి ప్రజాస్వామ్యహత్యా ఘటనలు పునరావృతం కాకుండా కఠిన మార్గదర్శకాలు అమలు పరుస్తూ సజావుగా ఎన్నికలప్రక్రియని నిర్వహించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పాక్‌లో నవాజ్ పార్టీ.. పిపిపి సంకీర్ణ సర్కార్

## ప్రధానిగా తెరపైకి బెనజీర్ భుట్టో తనయుడు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13:** ఇటీవల జరిగిన పాకిస్తాన్ సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ దక్కలేదు. మొత్తం 265 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సారథ్యంలోని పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ నుంచి పోటీ చేసిన స్వతంత్రులు 101 చోట్ల విజయం సాధించారు. తర్వాత నవాజ్ షరీఫ్ పార్టీ పాకిస్థాన్ ముస్లిం లీగ్ ఎన్ 75 చోట్ల, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ 54 సీట్లలో గెలుపొందాయి. ఎవరికీ పూర్తిస్థాయి సంఖ్యాబలం లేకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. సైన్యం ఆశీస్సులు పుష్కలంగా ఉన్న నవాజ్ షరీఫ్ పాకిస్తాన్ పగ్గాలు చేపట్టేందుకు దాదాపు రంగం సిద్ధమైంది. షరీఫ్ నేతృత్వంలోని పిఎంఎల్‌ఎన్, బిలావల్ భుట్టో జర్దారీ నాయకత్వంలోని పిపిపిలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించాయి. అయితే, అధికార పంపకంపై కొన్ని కీలక ప్రతిపాదనలు ముందుకొచ్చినట్లు సమాచారం. తమ అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీకి ప్రధాని పదవి కావాలని పిపిపి గట్టిగా పట్టుబడినట్లు తెలుస్తోంది. దీంతో ప్రధాని పదవిని పిఎంఎల్ ఎన్ మూడేళ్లు, పిపిపి రెండేళ్లు పంచుకోవాలన్న ప్రతిపాదనపైనా కసరత్తు జరుగుతోందని బిలావల్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే, ప్రావిన్సుల్లోనూ ఈ రెండు పార్టీల సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి చర్చలు జరుగుతున్నాయి. అక్కడ కూడా ముఖ్యమంత్రి పదవి కూడా ఫిఫ్టీ ఫిఫ్టీ విధానానికి పట్టుబడుతున్నారు. గతంలో 2013 ఎన్నికలప్పుడు బలూచిస్థాన్ ప్రావిన్సుల్లో పిఎంఎల్‌ఎన్, నేషనల్ పార్టీలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేయగా సిఎం పదవిని చెరో రెండున్నరేళ్లు దక్కింది.

# కర్ణాటకలో మారనున్న సమీకరణాలు

## ఎన్నికల బరిలోకి రాజ్‌కుమార్ ఫ్యామిలీ!

**బెంగళూరు, ఫిబ్రవరి 13:** మాజీ ముఖ్యమంత్రి కుటుంబంలోని ముగ్గురి మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో శివమొగ్గ లోక్‌సభ నియోజకవర్గం సీటు పంపిణీ విషయంలో ఏ విషయం కొలిక్కిరాలేదు. మాజీ ముఖ్యమంత్రి బంగారప్ప కుమార్తె, కన్నడ కంఠీరవుడు డాక్టర్ రాజ్‌కుమార్ ఇంటి పెద్ద కోడలు. హ్యాట్రిక్ హీరో డాక్టర్ శివరాజ్‌కుమార్ భార్య గీతా శివరాజ్‌కుమార్ ఈసారి ఎలాగైనా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి గెలవాలనే పట్టుదలతో ఉన్నారని వెలుగు చూసింది. కర్ణాటకలోని 28 లోక్‌సభ నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేసింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పుతో అధికారానికి దూరం అయిన బిజెపి ఎలాగైనా లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ పుంజుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. శివమొగ్గతో పాటు చాలా నియోజవర్గాల్లో ఇన్‌చార్జి మంత్రులు పోటీకి దిగే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు చెబుతున్నారు. శివమొగ్గ నుంచి కర్ణాటక మాజీ సిఎం బంగారప్ప కుమారుడు, ప్రస్తుత మంత్రి మధు బంగారప్ప బరిలోకి దిగుతారని వెలుగు చూడటం ఉత్కంఠగా మారింది. మరోవైపు మంత్రి మధు బంగారప్ప సోదరి, హ్యాట్రిక్ హీరో శివకుమార్ భార్య గీతా శివకుమార్ కూడా శివమొగలో పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని మీడియాలో ప్రచారం సాగుతోంది. శివమొగ్గ సీటు గీతా శివరాజ్ కుమార్‌కు ఇచ్చి ఉత్తర



కన్నడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆమె సోదరుడు కుమార్ బంగారప్ప లేదా ఆర్ దేశ్ పాండేకి ఇవ్వాలని సిద్ధరామయ్య, డికెశివకుమార్ ఆలోచిస్తున్నారని తెలిసింది. కుమార్ బంగారప్ప శివమొగ్గ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. కుమార్ బంగారప్పను రంగంలోకి దించి ఈడిగ కులం ఓట్లు రాబట్టి బిజెపికి మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని తెలిసింది. మరోవైపు ఉత్తర కన్నడలో గీతా శివరాజ్‌కుమార్, శివమొగ్గలో కుమార్ బంగారప్ప పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. కుటుంబ కలహాలు సద్దుమణిగేలా సిఎం సిద్ధరామయ్య, డికె శివకుమార్ బంగారప్ప ఫ్యామిలీ విషయంలో చర్చలు జరుపుతారని తెలిసింది. ఇదే విషయం ఆలోచించి దక్షిణ కన్నడ లోక్‌సభ ఎన్నికల ఇన్‌ఛార్జ్ మంత్రిగా మధు బంగప్పను నియమించినట్లు సమాచారం. ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ ఎన్నికల ప్రచారంలో మధుబంగప్ప చురుకుగా పాల్గొంటున్నారు. శివమొగ్గలో కుమార్ బంగారప్పను తీసుకురావాలని కాంగ్రెస్ హైకమాండ్ మాస్టర్‌ప్లాన్ వేసింది. గతంలో కుమార్ బంగారప్ప కాంగ్రెస్‌లో చేరేందుకు మొగ్గు చూపారు. అదే సమయంలో కుమార్ బంగారప్ప కాంగ్రెస్‌లో చేరడానికి ఆయన సొంత సోదరుడు, ప్రస్తుత మంత్రి మధుబంగప్ప అడ్డు పడుతున్నారని, అందుకే సిద్ధరామయ్య సందిగ్ధంలో పడ్డారని ప్రచారం జరిగింది.



# సినీనటి జయప్రదను వెంటనే అరెస్ట్ చేయండి

## ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి13:** సినీనటి, మాజీ ఎంపి జయప్రదను సమస్యలు చుట్టుముట్టాయి. ఆమెను వెంటనే అరెస్ట్ చేయాలని ప్రజాప్రతినిధుల కోర్టు పోలీసులను ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థిగా యూపిలోని రాంపూర్ నుంచి జయప్రద పోటీ చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ఆ సమయంలో ఆమెపై అక్కడ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించిన విచారణ ప్రజాప్రతినిధుల కోర్టులో జరిగింది. అయితే కోర్టుకు హాజరు కావాలంటూ ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినా ఆమె స్పందించలేదు. దీంతో గతంలో ఒకసారి ఆమెకు నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటి వరకు ఏడు సార్లు వారెంట్ జారీ చేసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేయలేదని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. ఈ క్రమంలోనే ఆమెను వెంటనే అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచాలని రాంపూర్ ఎస్పీని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 27కి వాయిదా వేసింది.

# కోటాలో మరో విద్యార్థి బలన్మరణం..



## యేడాదిలో నాలుగో ఘటన

**కోటా, ఫిబ్రవరి 13:** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. ఐఐటి జెఇఇకి సిద్ధమవుతోన్న మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యల కట్టడికి చర్యలు చేపడుతున్నప్పటికీ, ఈ యేడాదిలో ఇది నాలుగో మరణం కావడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఝార్ఖండ్‌కు చెందిన శుభ్ చౌధరీ, గత రెండేళ్లుగా ఐఐటి జెఇఇకి సిద్ధమవుతున్నాడు. సోమవారం జెఇఇ మెయిన్ ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ పరీక్షలో తన అంచనాకు తగ్గట్టుగా మార్కులు సాధించలేక పోయాడు. ఫలితాలు చూసుకున్న తర్వాత గదికి వచ్చేశాడు. మంగళవారం ఉదయం సీలింగ్‌కు ఉరేసుకుని వేలాడుతున్న అతడి మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు శుభ్ కుటుంబానికి సమాచారం ఇచ్చారు. శవపరీక్ష తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడించారు. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా'లో ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు. ఒత్తిడితోనే ఇలా బలవన్మరణానికి పాల్పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈఆత్మహత్యలు తగ్గించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. కోటాలోని విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచింది.

# లోక్‌సభలో ఐదేళ్లలో ఒక్కసారి కూడా మాట్లాడని 9మంది ఎంపిలు

## వారిలో ఆరుగురు బిజెపి సభ్యులే!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలే పార్లమెంట్ సమావేశాలు ముగియగా.. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. దీంతో ఈ ఐదేళ్ల కాలానికి లోక్‌సభ సమావేశాలు ముగిశాయి. 17వ లోక్‌సభ చివరిగా మొన్నటికే వాయిదా పడింది. ఈ క్రమంలోనే లోక్‌సభ సెక్రటేరియట్ కొన్ని ఆసక్తికర అంశాలను వెల్లడించింది. ఈ 17వ లోక్‌సభకు ఎన్నికైన వారిలో 9 మంది ఎంపిలు. ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా సభలో మాట్లాడలేదని పేర్కొంది. ఆ 9 మంది ఎంపిలు ఎలాంటి చర్చలో పాల్గొనలేదని తెలిపింది. 17వ లోక్‌సభ సమావేశాలు ఈ నెల 10న నిరవధికంగా వాయిదా పడ్డాయి. అంటే మళ్లీ లోక్‌సభకు ఎన్నికలు జరిగి కొత్త ఎంపిలు ఎన్నిక అయిన తర్వాత 18వ లోక్‌సభ కొలువుదీరనుంది. ఎన్నికలకు కొన్ని రోజుల సమయం ఉన్నా.. పార్లమెంట్ సమావేశాలు మాత్రం ముగిశాయి. అయితే గత ఐదేళ్ల కాలంలో లోక్‌సభలో 9 మంది ఎంపిలు



ఒక్కసారి కూడా నోరు విప్పలేదని తాజాగా లోక్‌సభ సచివాలయం తెలిపింది. ఇక ఆ తొమ్మిది మంది ఎంపిల్లో బాలీవుడ్ స్టార్లు సన్నీ డియోల్, శత్రుఘ్నసిన్హా ఉన్నారు. సన్నీడి యోల్ తొలిసారిగా గురుదాస్‌పూర్ నుంచి ఎన్నికయ్యారు. అయితే గత ఐదేళ్లలో సన్నీడియోల్ కొన్ని సందర్భాల్లో లిఖితపూర్వక సమాధానాలు ఇవ్వగా.. ఇక శత్రుఘ్నసిన్హా మాత్రం ఆ మాత్రం కూడా చేయలేదని లోక్‌సభ సెక్రటేరియట్ వెల్లడించింది.

2019లో 17వ లోక్‌సభ కొలువుదీరగా.. తొలి సమావేశాలు జూన్ 17న ప్రారంభమయ్యాయి. లోక్‌సభలో ఉన్న మొత్తం 543 ఎంపిలలో ఈ 5 యేళ్ల కాలంలో ఎటువంటి చర్చలో పాల్గొనని వారి సంఖ్య 9మంది కాగా.. అందులో ఆరుగురు ఎంపిలు బిజెపికి చెందినవారే కావడం గమనార్హం. మిగిలిన వారిలో ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్, మరొకరు బిఎస్పీ ఎంపి ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ నుంచి శత్రుఘ్న సిన్హాతోపాటు దిబ్యేందు అధికారి.. బిఎస్పీ నుంచి ఎంపి అతుల్‌కుమార్ సింగ్ లోక్‌సభ ఐదేళ్ల కాలంలో మాట్లాడలేదు. ఇక బిజెపి నుంచి సన్నీడియోల్‌పాటు రమేశ్ చందప్ప జిగజినాడి, బిఎన్ బచేగౌడ, ప్రధాన్ బారువా, అనంత్ కుమార్ హెగ్డే, వి శ్రీనివాస్ ప్రసాద్ ఉన్నారు.

2022 ఏప్రిల్ 16వ తేదీన జరిగిన లోక్‌సభ ఉపఎన్నికల్లో టిఎంసి తరఫున పోటీ చేసిన శత్రుఘ్నసిన్హా విజయం సాధించి లోక్‌సభలో అడుగుపెట్టారు. లోక్‌సభలో జరిగేప్రశ్నో త్తరాలు, జీరో అవర్‌లో సన్నీడియోల్ ఒక్కసారి కూడా పాల్గొనకపోవడం గమనార్హం. అయితే సభలో మాట్లాడాలని స్పీకర్ ఓంబిర్లా రెండుసార్లు సన్నీ డియోల్‌ను కోరినా ఆయన నోరు విప్పలేదని తెలుస్తోంది.



# బిజెపిలో చేరిన అశోక్ చవాన్..

**ముంబై, ఫిబ్రవరి 13:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహారాష్ట్రలో సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారు. ఇటీవల హస్తం పార్టీలో ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ బిజెపిలో చేరారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. రాజ్యసభ ఎన్నికలకు బుధవారం నామినేషన్ వేయనున్నారు. చవాన్ విలేకరులతో మాట్లాడుతూ, ఈ రోజు నా జీవితంలో కొత్త రాజకీయ ప్రయాణానికి నాంది. బిజెపిలో చేరడం నా స్వతంత్ర నిర్ణయం అని అన్నారు. చవాన్ 2014–2019 లో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలేతో ఉన్న విభేదాలే ఆయన రాజీనామాకు దారితీసి ఉండొచ్చని వార్తలు వచ్చాయి. కాగా కొద్ది కాలంగా మహారాష్ట్రలోని కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవ్‌రా ఇటీవల కాంగ్రెస్‌కు వీడ్కోలు పలికి ఏక్‌నాథ్ శిందే శివసేలో చేరారు. ఆ తర్వాత 48యేళ్లుగా పార్టీలో ఉన్న బాబా సిద్దిక్ కాంగ్రెస్ నుంచి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిలో చేరిన విషయం విదితమే. బిజెపి ముంబయి కార్యాలయంలో పార్టీ అధినేతలు, డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ల సమక్షంలో పార్టీ సభ్యత్వం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇకనేటినుంచి తాను తన జీవితంలో కొత్తకెరీర్‌ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కానీ, పార్టీపరంగా ఎవ్వరినీ విమర్శించని అశోక్‌చవాన్ హుందాగా వ్యవహరించారు. అయితే బిజెపి ఆయనకు రాజ్యసభ సభ్యత్వం హామీ ఇవ్వడం వల్లనే ఆయన పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో చేరినట్లు కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

# ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై స్టేకు సుప్రీం నిరాకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్లు, ముఖ్య ఎన్నికల కమిషనర్ నియామకాలకు సంబంధించి కేంద్రంతెచ్చినచట్టంపై స్టే విధించేందుకు సుప్రీం బెంచ్ నిరాకరించింది. ఇదే అంశంపై దాఖలయిన ఈ కేసును పెండింగ్ కేసుల జాబితాలో ఉంచాలని సూచించింది. ఈ పిటిషన్లన్నింటినీ ఏప్రిల్‌నెలలోనే విచారణ చేస్తామని, సార్వత్రిక ఎన్నికలకు ముందు మాత్రమే వీలువుతుందని కోర్టు సూచించింది. అయితే ఇందుకు సంబంధించి వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం నోటీసులు జారీచేసింది. ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం ఇందుకు సంబంధించి ఒక కొత్తపిటిషన్‌ను దాఖలుచేసింది. ఈకేసును ఎడిఆర్ తరఫున వాదిస్తున్న ప్రశాంత్ భూషణ్ ఈపిటిషన్‌పై వాదనలు వినిపిస్తూ చట్టాన్ని రద్దుచేయాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఎన్నికల కమిషనర్లలో ఒకరయిన అనూప్‌చంద్రపాండే బుధవారం రిటైర్ అవుతున్నారని చెప్పారు. ఇక కొత్తచట్టం ప్రకారం చూస్తే ముగ్గురుసభ్యుల కమిటీ సిఫారసుతోనే నియామకాలుజరుగుతాయని ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మినహాయించి ఈసారి ప్రధానినరేంద్రమోడీ, కేంద్ర మంత్రివర్గంనుంచి ఒకరు అని ఉన్నారు. మూడో వ్యక్తిగా చీఫ్‌జస్టిస్‌ను ఈసారి కమిటీలో చేర్చకపోవడం ఏమిటని అన్నారు. సుప్రీంబెంచ్‌పై ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ గుప్తాలుమాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై చర్చలు అనవసరం అన్నారు. మేం తాత్కాలిక ఊరటను ఇవ్వలేమని, రాజ్యాంగ విలువలు, కాలపరిమితికి సంబంధించి ఎప్పుడూ అనవసరంగా భావించకూడదని తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు అవసరమయిన పారామీటర్లు ఏమిటన్నది మాకు తెలుసునని బెంచ్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్‌కు వివరించింది. గతనెలలో కూడా కోర్టు ఈ చట్టాన్ని రద్దుచేసేందుకు నిరాకరించింది. కాంగ్రెస్ నాయకుడు జయాఠాకూర్ దాఖలుచేసిన ఈ పిటిషన్‌ను ఇప్పటికే పరీక్షించామని, కేంద్రానికి నోటీసులు, ఎన్నికల సంఘానికి కూడా నోటీసులు పంపించామని జడ్జిలువివరించారు. ఈచట్టంద్వారా ప్రధాని నరేంద్రమోడీ, అధికారంలో ఉన్న బిజెపికి ఎన్నికల సంఘం కమిషనర్లనియామకంపై పట్టు మరింతపెరుగుతుందని, నిష్పాక్షిక నియామకాలు అంటూ ఉండవని జయాఠాకూర్ వాదించారు. ఇకపై మోడీయే ఎన్నికల కమిషన్‌ను పర్యవేక్షించే విధంగా తయారవుతుందన్నారు. గత ఏడాది మార్చిలో జరిగిన విచారణలో కోర్టుకూడా మూడో వ్యక్తిగా సుప్రీంప్రధాన న్యాయమూరినత ఉంటారని అన్నారు. అయితే వివాదాస్పదంగా



ఈ నిర్ణయాన్ని తిప్పికొడుతూ ప్రభుత్వం బిల్లును పాస్‌చేసింది. చీఫ్‌జస్టిస్ స్థానంలో కేంద్ర కేబినెట్‌నుంచి ఒకరిని నియమించింది. ఈ బిల్లును లోక్‌సభలో గత ఏడాది డిసెంబరులోనే ఆమోదించారు. అయితే విపక్షం మాత్రం ఈ బిల్లుపట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేస్తూ ఈ బిల్లు వల్ల ఎన్నికల సంఘం స్వతంత్రప్రతిపత్తిని హరించినట్లవుతుందని వాదించింది.

# ఉక్రెయిన్‌పై తొలిసారి జిర్కాన్ క్షిపణిని ప్రయోగించిన రష్యా..

**మాస్కో, ఫిబ్రవరి 13:** రష్యా తన అమ్ముల పొదిలోని అత్యాధునిక అస్త్రాన్ని ఉక్రెయిన్‌పై ప్రయోగించింది. ఈ విషయాన్ని మాస్కో బహిర్గతం చేయకపోయినా, కీవ్ ఫోరెన్సిక్ పరిశోధనా సంస్థ బృందం గుర్తించింది. ఫిబ్రవరి 7వ తేదీన కీవ్‌పై జరిగిన ఒక దాడిలో జిర్కాన్ హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణిని వాడినట్లు ఆ బృందం వెల్లడించింది. 'సేకరించిన శకలాలు, విడిభాగాల ముక్కలు, దాడి జరిగిన తీరు ఆధారంగా ఇది ఏమిటో గుర్తించాము. యుద్ధంలో తొలిసారి రష్యా జిర్కాన్‌ను ప్రయోగించింది' అని ఆ సంస్థ ప్రకటించింది. కాకపోతే దీనిని ఎక్కడి నుంచి ప్రయోగించారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇప్పటికే మాస్కో నుంచి నిత్యం జరుగుతున్న దాడులతో కీవ్ గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా అలసిపోయింది. తాజాగా రష్యా జిర్కాన్ క్షిపణుల వినియోగం ప్రారంభించడంతో ఉక్రెయిన్ సమస్యలు మరింత పెరిగినట్లయింది. ఒక్కసారి ఈ క్షిపణి గాల్లోకి ఎగరడం మొదలుపెడితే దానిని ప్రపంచంలోని ఏ అత్యున్నత గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోలేదు. అమెరికాకు చెందిన మిసైల్ డిఫెన్స్ అడ్వొకసి అలయన్స్ అంచనా ప్రకారం ఈ క్షిపణి గంటకు 9,900 కిలోమీటర్ల వేగంతో



ప్రయాణించగలదు. వారు చెప్పిన సమాచారం నిజమైతే, ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణి జిర్కాన్. దానిని అడ్డుకోవడం అసాధ్యం. ఈ క్షిపణి ప్రయాణించే సమయంలో వేగానికి చుట్టూ ప్లాస్మా మేఘంతో వలయం ఏర్పడుతుంది. గగనతల రక్షణ వ్యవస్థల నుంచి వచ్చే రాడార్ సంకేతాలను అది తనలో కలిపేసుకొని ప్రతిఫలించనివ్వదు. దీంతో ఈ క్షిపణిని గుర్తించలేం అని ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. అమెరికాకు చెందిన ఏజిస్ క్షిపణి రక్షణ వ్యవస్థకు శత్రు అస్త్రాలను నేలకూల్చడానికి 8–10 సెకన్ల సమయంల అవసరం. ఇంత స్వల్ప వ్యవధిలో జిర్కాన్ 20 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. అందువల్ల ఏజిస్ క్షిపణికి కూడా అది అందదని రష్యా నిపుణులు చెబుతున్నారు. గతేడాది జనవరిలో జరిగిన ఓ కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ తమ దేశాన్ని విదేశీ శక్తుల నుంచి కాపాడడానికి జిర్కాన్ ఓ నమ్మదగిన ఆయుధమన్నారు.

# శ్రీలంక, మారిషస్‌లో భారత్ యుపిఐ సేవలు

## మూడు దేశాల ప్రధానులచే ప్రారంభం

**అబుదాబి, ఫిబ్రవరి 13:** యుపిఐ సేవలు శ్రీలంక, మారిషస్ దేశాల్లో ప్రారంభమయ్యాయి. భారత, శ్రీలంక, మారిషస్ ప్రధానులు నరేంద్రమోడీ, రణిల్ విక్రమసింఘే, ప్రవింద్ జుగ్నాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రారంభించారు. గత యేడాది జులైలో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే భారత పర్యటన సందర్భంగా శ్రీలంకలో యుపిఐ సేవలకు సంబంధించి ఒప్పందంపై సంతకం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో రెండు దేశాల్లో యుపిఐ సేవలను ప్రారంభించిన తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ హిందూ మహాసముద్ర ప్రాంతంలోని మూడు దేశాలకు ఇది ప్రత్యేకమైన రోజు అని పేర్కొన్నారు. నేడు



మనం మన చారిత్రక సంబంధాలను ఆధునిక డిజిటల్ మార్గంలో అనుసంధానిస్తున్నామని.. ప్రజలకిచ్చిన అభివృద్ధి వాగ్దానాలకు ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఫిన్‌టెక్ కనెక్టివిటీ క్రాస్ బోర్డర్ లావాదేవీల్లో సహాయం చేయడమే కాకుండా సరిహద్దుల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భారతదేశంలో పెద్దమార్పును తీసుకువచ్చిందని, పల్లెల్లో చిన్న వ్యాపారులు సైతం డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారని, ఇందులో సౌలభ్యంతోపాటు వేగం కూడా ఉంటుందన్నారు. 'నైబర్‌హుడ్ ఫస్ట్' అనేది భారత దేశ విధానమన్నారు. మారిషస్‌లో యుపిఐ సేవల ప్రారంభంపై ఆ దేశ ప్రధాని ప్రవింద్ జుగ్నాథ్ హర్షం వ్యక్తం చేశారు. రూపేకార్డ్‌ను జాతీయ చెల్లింపుల స్విచ్‌తో కోబ్రాండ్ చేసినట్లు పేర్కొన్నారు. మారిషస్‌లో దేశీయ కార్డ్‌గా పరిగణించబడుతుందన్నారు. భారత్–మారిషస్ సాంస్కృతిక, వాణిజ్యంతో సంబంధాలను పంచుకుంటున్నామన్నారు. ఇది శతాబ్దాలుగా ఉందని.. దాన్ని కొత్త దిశలో తీసుకెళ్తున్నామన్నారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే మాట్లాడుతూ రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. యుపిఐ సేవల ప్రారంభంతో రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను ప్రతిబింబిస్తున్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-123, మరో నలుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 123 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మృతి.

దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,27,348కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,93, 006మంది కోలుకోగా 876 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,466కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,567 కి చేరగా, 80,26,759 మంది వరకు కోలుకున్నారు. 1,48,589 మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,544కి చేరింది. అందులో 68,45,427 మంది కోలుకున్నారు. 72,102మంది మరణించారు.

# అమెరికా అధ్యక్ష బాధ్యతలకు సిద్ధమే: కమలా హారిస్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడానికి తాను సిద్ధమేనని ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. అధ్యక్షుడు జో బైడెన్ జ్ఞాపకశక్తి, వయసుపై తీవ్ర విమర్శలు వస్తోన్న వేళ, ఆమె స్పందన ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఏదైనా అనూహ్య పరిస్థితిలో ఆ పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే, ఉపాధ్యక్ష పదవిలో ఉన్న వారు ఆ బాధ్యత చేపడతారు. అలా చూస్తే, హారిస్‌కే ఆ బాధ్యతలు దక్కుతాయి. అయితే ఆ బాధ్యతలు చేపట్టే విషయంలో ఆమె సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అనుమానాలను తోసిపుచ్చుతూ, 'నేను అధ్యక్ష బాధ్యతలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాను. అందులో ఎలాంటి సందేహం లేదు. నన్ను గమనించిన ప్రతి ఒక్కరికీ నా సామర్థ్యం గురించి తెలుసు' అని బదులిచ్చారు. వయసురీత్యా వచేనచ ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఇటీవల ఒక నివేదిక పేర్కొంది. దానికి రెండు రోజుల ముందు హారిస్ ఇంటర్వ్యూ జరిగింది. 81యేళ్ల



వయసున్న బైడెన్ జ్ఞాపకశక్తి చాలా తక్కువగా ఉందని ఆ నివేదిక పేర్కొంది. జీవితంలోని కీలక సంఘటనలను కూడా ఆయన జ్ఞాపకం తెచ్చుకోలేకపోయారని తెలిపింది. కుమారుడి మరణం విషయమూ గుర్తులేదని ఆ నివేదిక పేర్కొంది. బైడెన్‌ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్ కూడా బైడెన్‌ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్ హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్ కూడా బైడెన్‌కు మద్దతుగా స్పందించారు. ఎన్నికలు సమీపిస్తోన్న వేళ వెలువడిన ఈ నివేదిక రాజకీయ ప్రేరేపితమని తోసిపుచ్చారు.

emtpy file:Layout 1 1/1/02 6:33 AM Page 1



## ప్రపంచ బాల క్యాన్సర్ దినంపై అవగాహన డా.కుప్పిలి సురేష్‌బాబు



పీఎం పాలెం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ప్రపంచాన్ని వణికిస్తున్న మహమ్మారిలో క్యాన్సర్ ది ప్రముఖ స్థానము. చిన్నారులపై కూడా ఈ క్యాన్సర్ కారకాలు విస్తరిస్తున్నాయి. క్యాన్సర్ లక్షణాలు రెండు సంవత్సరాల నుండి 14సం.ల మధ్యలో ఎప్పుడైనా రావచ్చు. అవగాహన లోపం వలన ముక్కుపచ్చలారని చిన్నారులు కూడా ఈ మహమ్మారి బారిన పడి మృత్యువుతో పోరాడుతున్నారు. ప్రతి సంవత్సరము ఈ బాల క్యాన్సర్ దినోత్సవం జరుపుకోవడానికి కారణం క్యాన్సర్‌పై అవగాహన పెంచి దాని నివారణ మార్గాలను అన్వేషించడం. మూడు నుండి 12సం.ల మధ్యనున్న చిన్నారులకు క్యాన్సర్ వస్తుంది. 6 నుండి 12 సంవత్సరముల చిన్నారుల్లో మూత్రపిండాల క్యాన్సర్, రెండు నుండి నాలుగు సంవత్సరాల చిన్నారుల్లో రెటీనా కాన్సరు 10సం.ల నుండి 12సం.ల చిన్నారులలో ఎముక క్యాన్సర్ వస్తుంది. ఈ క్యాన్సర్ రకాలు ఏమనగా బాల్య క్యాన్సర్లు పెద్ద వయసులో వచ్చే క్యాన్సర్ల వంటివి కావు, కాలుష్యము తినే పదార్థాలు, రసాయనాలు వాటి ప్రభావంతో వచ్చే ఊపిరితిత్తుల, అన్నవాహిక మూత్రాశయ క్యాన్సర్లు, వంటివి పిల్లలకు రావు, పిల్లలో ఎక్కువగా బ్లడ్ క్యాన్సర్ లుకేమియా, లింఫాటిక్ వ్యవస్థలో వచ్చే లింపోమా, మూత్రపిండాలకు వచ్చే మూత్రపిండాల క్యాన్సర్, మెదడుకు నాడీ కణాలకు వచ్చే న్యూ రో బ్లాస్టోమా ఎముకలకు వచ్చే ఆస్టియో సార్కోమా, కంటిలో రెటీనాకు వచ్చే రెటీనా బ్లాస్టోమా, దీనికి కారణాలు ఏమనగా ప్రత్యేకమైన కారణం అంటూ ఏమీ లేవు. 14సం.ల లోపు పిల్లలకు వచ్చే క్యాన్సర్లను బాల క్యాన్సర్లు అంటారు. పుట్టుకతో జన్యువుల పనితీరును అస్తవ్యస్తం అవ్వడము వంశపారంపర్యంగా కుటుంబంలో ఎవరికైనా ఉంటే పిల్లల కు క్యాన్సర్ వస్తుంది. అయితే పిల్లల్లో వచ్చే దాదాపు అన్ని రకాల క్యాన్సర్లు కూడా నివారించదగినవే, పిల్లల్లో వచ్చే క్యాన్సర్లలో 85శాతం నుండి తొంబై శాతం వరకు పూర్తిగా నయ మవుతుంది. కీమో థెరపీ ద్వారా, ఎముక మజ్జ మార్పిడి ద్వారా, సర్జరీ ద్వారా కూడా కోలుకుంటారు. వ్యాధి నిర్ధారణ ఏమనగా ఎక్కడైనా శరీరంలో కణితి ఏర్పడితే దాన్ని నొక్కి పరిశీలించడం, రక్త పరీక్షలు, జీవాణు పరీక్ష పరీక్ష లేదా బయాప్సి అనగా ఆయా భాగాల నుండి ముక్కలు తీసి పరీక్షించడం, ఎమ్ఆర్ఐ లేదా సిటీ స్కానింగ్ చేసి పరీక్షించడం, ఆప్తాల్మిక్ స్కోప్ ద్వారా గుర్తించడం. లక్షణాలు ఏమనగా ముక్కులో నుంచి నోట్లో నుంచి మలవిసర్జన నుంచి రక్తస్రావం, మూడు వారాలకు మించి ఏదైనా ఎముకపై వాపు రావడం, పెరుగుదల ఆగిపోవడం, శరీరం మీద పింక్ కలర్ మచ్చలు రావడం, శరీర బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, మెడలో చంకల్లో గజ్జల్లో చిన్న చిన్న గడ్డలు రావడం, రక్తహీనత రావడం, పొట్ట సైజు పెరగడం, అయితే ఈ బాల క్యాన్సర్కు చికిత్స ఏమనగా తల్లి గర్భంతో ఉన్నప్పుడు ఆల్కహాల్ గానీ పొగాకు గానీ తీసుకోకూడదు. కాలుష్యానికి, కెమికల్స్‌కు దూరంగా ఉండడం, అవసరమైతే గాని సిటీ స్కాన్ చేయించి కపోవడం, కీమోథెరపీ లేదా రేడియోథెరపీ మందులు ఇవ్వడం వలన, ఇమ్యునో తెరిఫీ శస్త్ర చికిత్స ద్వారా, అన్నిటికన్నా ముఖ్యం ప్రారంభంలోనే గుర్తించి సంబంధిత వైద్యుడిని సంప్రదించడం ,పై విధంగా సమాజ సేవలో భాగంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు బాల క్యాన్సర్‌పై విధంగా అవగాహన కలిగించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి..

పీఎం పాలెం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు ఆనందపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల గంభీరం, రేవిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల మూలకుద్దు, భీమిలి పరిదిలో గల పొట్నూరులలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్స్‌ను సందర్శించి, జగనన్న ఆరోగ్య సురక్ష ఫోల్డర్, కేస్ షీట్ లను పరిశీలించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డా.సేవలు, డెంటల్‌తో సహా ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్తోపెడిక్, డెంటల్‌కు సంబంధించి చూస్తారని తెలిపారు. ఈ శిబిరాల్లో ముఖ్యంగా ఉచిత నేత్ర వైద్యం, కంటి శుక్లాలను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేసి కళ్ళద్దాలు ఇస్తారు. కనుక ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, రక్త పరీక్షలు, వివిధ రకాలైన పరీక్షలు కూడా చేస్తారని, అనేకరకాల మందులు కూడా ఉచితంగా అందచేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, స్థానిక వార్డు సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

### ఒరేయ్.. ఎలా ఉన్నావ్ రా! పరిమళించిన మూడున్నర దశాబ్దాల స్నేహం

## అరకులోయ సందడి చేసిన పూర్వ స్నేహితులు







అరకులోయ/పాడేరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త

ప్రపంచం మొత్తం కరోనాతో ఎంతటి విలయం చూసిందిరా.. మనం బతికుండగా చూసిన విపత్తు ఇదే కదా! ఆ కరోనా మహమ్మారికి చిన్నా పెద్దా, ధనిక పేదా.. తేడా లేకుండా.. రోగికి ప్రాణాలు పోసే వైద్యుల వరకు.. అర్థంతరంగా కన్నుమూసిన వారెందరో.. నేను కూడా... కరోనాబారిన పడి ఐదు రోజులు ఐసీయూలో ఉండి దాదాపు చావు అంచుల వరకు వెళ్లి బయటికొచ్చానురా.. మనలో ఇంకా ఇలా చాలా మంది ఇలా ఇబ్బంది పడ్డారు. మొత్తానికి మనం బతికి బట్టకట్టి.. ఇలా చదువుకున్న ముప్పయి మంది పూర్వ విద్యార్థులు రెండు రోజులపాటు ఆత్మీయ కలయిక పేరిట అరకులోయలో గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్రం లోని వేర్వేరు ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపారాల్లో వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారంతా ఏకంగా 37 ఏళ్ల తర్వాత తొలిసారిగా ఏర్పాటు చేసుకున్న సమావేశం కావడంతో ఎంతో ఉత్సుకతతో తరలివచ్చారు. ఒరేయ్.. సీనూ... ఎన్నాళ్లయిందిరా నిన్ను చూసి.. హాయ్.. సుజా తా.. విజయా.. గౌరీ.. బావున్నారా.. చాలా సంతోషంగా ఉంది మిమ్మల్ని చూసి.. ఒరే.. శ్రీ.. ఒరేయ్ మధూ.. ఒరేయ్ ఖానూ.. యాభై ఏళ్లయినా.. ఇంకా కుర్రాళ్లా భలే ఉన్నార్రా.. హాయ్ అరుణ, ఓయ్ కుసుమా.. ఈశ్వరి.. ఉమా.. అబ్బా.. ఎన్నాళ్లయింది.. ఇలా మనం కలుసుకుని.. చాలా సంతోషంగా ఉందే!.. ఇలా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని.. హత్తుకుని తమ ప్రేమాభిమానాలను చాటుకున్నారు. వీరందరికీ అరకు, పాడేరు, వంటి గిరిజన ప్రాంతాలతో సుదీర్ఘ పరిచయం ఉన్నప్పటికీ.. ఇన్నేళ్ల తర్వాత కలుసుకోవడంతో మళ్లీ చిన్నపిల్లలైపోయారు. క్యాంప్ ఫైర్ ఏర్పాటు చేసుకుని, గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి థింసా డ్యాన్సులు చేశారు. మరీ ముఖ్యంగా మాడగడ వ్యూపాయింట్ వద్ద కు ఉదయాన్నే చేరుకుని.. ఆ తెలీ మంచు అందాల్లో.. ఉదయభానుడు లేలేత కిరణాల వెలుగుల్లో తడిసి ముద్దయ్యారు. అక్కడ గిరిజనులు అద్దెకిస్తున్న సంప్రదాయ దుస్తులను స్నేహితులంతా ధరించి తళుక్కున మెరిశారు. వారితో కలిసి రెండు గంటలపాటు థింసా డ్యాన్సులు చేశారు. చిన్న పిల్లల్లా కేరింతలు కొడుతూ చిందులు వేస్తూ.. ఫొటోలు తీసుకుంటూ సంతోష సాగరాల్లో మునిగితేలారు. చివరిగా జరిగిన ఆత్మీయ సమావేశంలో బాల్య స్మృతులను నెమరువేసుకుంటూ.. ఒకరికొకరు యోగక్షేమాలు, కష్టసుఖాలు, పిల్లల ఉన్నతాభ్యాసం, స్థిరపడిన తీరు.. ఇలా ప్రతిదీ చెప్పుకొని, గ్రూప్ ఫొటోలుతీసుకుని మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి డ్యాన్సులతో సందడి చేశారు. అనంతరం ఆత్మీయ కలయిక జ్ఞాపికలను ఒకరి కొకరు అందజేసుకున్నారు. ఎవరు ఏ పని చేస్తున్నా.. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని.. ఈ ఆధునిక జగత్తులో మరింత జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చు కున్నారు. ఇలా కలుసుకున్నామంటే.. మన కుటుంబ సభ్యులు, పిల్లల ప్రార్థనలు.. దేవుడి దయే! బహుశా మూడున్నర దశాబ్దాల తర్వాత మళ్లీ మన స్నేహం ఇలా పరిమళించిందంటే.. మనమంతా ఎల్లప్పుడూ దేవుడికి, మనవాళ్లకు.. డాక్టర్లకు థ్యాంక్స్ చెప్పుకొంటూనే ఉండాలి.. స్నేహితుడు కన్నీటి పర్యంటమై చెప్పిన మాటలతో అక్కడున్న మిగతా స్నేహితుల కళ్లూ కూడా చెమ్మగిల్లాయి!.. అవును.. ఒకప్పటి విశాఖ.. ఇప్పటి అల్లూరి జిల్లా పాడేరు జూనియర్ కళాశాలలో 1986-87లో టెన్త్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక. ఈ దఫామొత్తం కుటుంబాలతో కలిసి గెట్ టుగెదర్ అవుదామంటూ.. అరకు అందాలను తిలకిస్తూ.. సెలవంటూ అక్కడి నుంచి తమ తమ గమ్యాలకు ఆనందంగా బయలుదేరారు. ఈ ఆత్మీయ కలయికలో ఎండి ఖాన్, పురందర్, పెంటకోట సత్యనారాయణ,సత్యవరపు మోహన్ కుమార్(బుజ్జి) వీఎంవీ సత్యనారాయణ, కోట మధుసూదనరావు, పూర్ణచంద్రరావు, జవ్వాది శ్రీనివాసరావు, రాఘవ పట్నాయక్, డెక్కా శ్రీను, బీవీఎం కొండలరావు, శ్రీ, సింహాద్రి,సుజాత,విజయ, గౌరీ,కుసుమ,ఈశ్వరి, కిరణ్మయి, అరుణ, బేగం, పి.ఎ.ప్రసాద్, మాదాసు కొండబాబు, సుభాన్ దేముడు, కృష్ణారావు,సురేష్, తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

### భూమిపూజ చేసిన సర్పంచ్ గంగా అప్పలనాయుడు

మునగపాక, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండలంలో మూలపేట గ్రామం లో కాండ్రేగుల తమ్ము నాయుడు ఇంటి వద్ద నుండి నాగన్న వీధి మీదుగా సాంబమూర్తి కోవెల వద్ద వరకు 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగా అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాము, వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ, ఆడారి సన్యాసినాయుడు, కాండ్రేగుల శ్రీనివాసరావు, మొల్లేటి గోవిందరావు, కాండ్రేగుల నాని, యల్లపు హైమావతి, గ్రామ పెద్దలు బిశెట్టి పైడికొండ, శరగడం భాస్కరరావు, కాండ్రేగుల కేసు, యల్లపు రాజేశ్వరరావు, యల్లపు నాయుడు, బిశెట్టి సాంబశివ, బొడ్డేడ ఆదికుమార్, మొల్లేటి పరమేష్, కాండ్రేగుల ఈశ్వరరావు,ఆడారి మోహన్రావు, బీసెట్టి నాగేశ్వరరావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అరకులోయలో 16న మినీ జాబ్ మేళా

పాడేరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో అరకు వ్యాలీ యూత్ ట్రెనింగ్ సెంటర్ నందు ఈనెల 16న (శుక్రవారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు 3 కంపెనీలతో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధి కారి జి.ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ మినీ జాబ్ మేళాలో నవత రోడ్ ట్రాన్స్‌పోర్ట్, అపోలో ఫార్మసీ, డెలివరీ.కం కంపనీలు పాల్గొంటున్నాయన్నారు. కావున జిల్లాలోని 18సం. నుండి 30సం. మధ్య గల పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంట ర్వ్యూకు పాన్ కార్డు,ఆధార్ కార్డు, సరిఫికేట్స్ జిరాక్స్ కాఫీలతో హాజరు కావాలని అయన తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10 వేల నుండి 14 వేల వరకు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, జి.ప్రశాంత్ కుమార్ పిలుపు నిచ్చారు. వివరములకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.స్కిల్ యూనివర్స్.ఏపిఎస్ఎస్‌డిసి.ఇన్. 919398338105 సంప్రదించగలనీ ఆయన సూచించారు.

## జీపు, బైక్ ప్రమాద మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పరామర్శ

పాడేరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త



చింతపల్లి మండలం మారుమూల గ్రామాలైన సంపంగిపుట్టు భీమనపల్లి మధ్యలో సోమవారం రాత్రి జీపు అదుపుతప్పి బోల్తాబడ్డ ఘటనలో ఇద్దరు గిరిజనులు మృతి చెందిన విషయం తెలిసిందే. మెరికల గ్రామానికి చెందిన జర్త చిన్నమ్మి, వంతల అప్పారావు మృతి చెందారు. ఈ మృతుల కుటుంబాలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం పరామ ర్శించారు. ప్రమాద ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు.

### బైకు ప్రమాద బాధితులకు పరామర్శ..

చింతపల్లిలోని సోమవారం జరిగిన బైక్ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. సాడి పేటకు చెందిన ముక్కాల సాయికుమార్, అంతర్లకు చెందిన వేములపూడి వెంకట్రావు మృతి చెందిన వారిలో ఉన్నారు. ఈ కుటుంబాలను భాగ్యలక్ష్మి మంగళవారం పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో చింతపల్లి ఎంపీపీ కొరబు అనూష దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య పడాల్, మండల అధ్యక్షుడు మోరి రవి, సర్పంచ్ పొరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, జికే వీధి మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, జికే వీధి ఎంపీపీ బాయిన కుమారి, ఎంపీటీసీలు జయలక్ష్మీ, పద్మ, స్వచంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ షెక్ మీరా, కో ఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వల్లి, నాయకులు బోండా సింహాచలం, కంకిపాటీ గిరి ప్రసాద్, లోవ రాజు, దారబాబు, మూర్తి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన పూర్ణ భార్గవి కుటుంబానికి ఆదుకోవాలి

### గిరిజన సమాఖ్య కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్



పాడేరు, ఫిబ్రవరి13,ప్రభాతవార్త

పాడేరు గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కుంచ పూర్ణ భార్గవి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన పూర్ణ భార్గవ కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాల ని, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధా కృష్ణకు ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ పాడేరు గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కుంచ పూర్ణ భార్గవి, తన స్వగ్రామైన పెదబయలు మండలం గంపరాయి గ్రామం నుండి ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో, నిన్న పాడేరు జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవల నిమిత్తం పాడేరులో తీసుకురావడం జరిగింది. వైద్యం పొందుతూ ఈరోజు తెల్లవారుజాము ఉదయం 3గం.కు మృతి చెందింది. ఆదివాసి ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు వరుసగా విద్యార్థులు మృత్యువాత పడుతున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు మౌనం వహించడం చాలా దుర్మార్గమని ఆదివాసి ప్రాంతంలో, వరుసగా విద్యార్థులు చనిపోతున్న ఎందుకోసం చనిపోతున్నారని కనీసం విచారణ జరిపించలేని, స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఉండడం అంతకన్నా సిగ్గుమాలిన చర్య ఇంకేమీ లేదని, కనీసం ఆశ్రమాల్లో మెడికల్ క్యాంపు నిర్వహించడంలో కూడా విఫలమవుతుందని, ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు చేయక పోవడం. అదేవిధంగా విద్యార్థులు మంచినీరు త్రాగేందుకు మరిగించిన గోరువెచ్చటి నీరు హందే పరిస్థితి లేకనే, విద్యార్థులు రకరకాల వ్యాధుల బారిన పడుతూ విద్యార్థులు మృత్యువాత పడుతున్న పరిస్థితి. అదేవిధంగా అనేకమార్లు ఆశ్రమల్లో హెల్త్ అసిస్టెంట్లు నియమించాలని, అనేక ఉద్యమాలు చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహించడం చాలా దుర్మార్గమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారం స్పందించి ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లు తక్షణమే నియమించి విద్యార్థుల మరణాలు అరికట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. లక్ష్మణరావు ఆమోస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా మౌళిక సదుపాయాలు కల్పించాలి : సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

రంపచోడవరం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ బూతులలో మౌళిక సదుపాయాలు పక్కాగా ఉండాలని రంపచోడ వరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ సెక్టర్ అధికారులను, తహశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ వారి కార్యాలయ సమావేశపు హాల్లో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ బూతులలో, మౌళిక సదుపాయాలు ఏర్పాటు కొరకు సెక్టార్ అధికారులతో, తహశీల్దారులతో, డిప్యూటీ తహశీల్దార్లతో తదితర అధికారులతో సబ్ కలెక్టర్ రంపచోడవరం డివిజన్లోని ఏడు మండలాలకు సంబంధించిన అధికారులతో సమావేశం అదే విధంగా చింతూరు డివిజన్లో నాలుగు మండలాలకు సంబంధించిన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్, చిత్తూరు డివిజన్లో మొత్తం 11 మండలాలలో త్వరలో జరగబోయే 53 రంప చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు, ఎలక్షన్ కమిషన్ వారి నిబంధన ప్రకారం అందరం పనిచేయాలని ఆయన అన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 399 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ పోలింగ్ బూతులలో నిబంధన ప్రకారం మౌలిక సదుపాయాలు పక్కాగా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు, ప్రతి పోలింగ్ బూత్లో మరమత్తులు ఉన్న ఎడల మరమ్మత్తులు చేయించి ఫోటోలు తీసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 59 మంది సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందని అదేవిధంగా సెక్టార్ అధికారులు అందరూ కేటాయించిన రూట్లలో ఏఏ వాహనాలు కావాలో ఎన్ని వాహనాలు కావాలో నివేదికల సమర్పించాలని ఆయన అన్నారు. అదేవిధంగా సెక్టార్ అధికారులు అందరూ ఆయారూట్లకు సంబంధించిన రెండేసి రూట్ మ్యాప్లు ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని ఆయన అన్నారు. సెక్టార్ అధికారులు ఎన్నికలు జరిగేంతవరకు మీకు కేటాయించిన రూట్లలో ఎప్పటికప్పుడు పర్యటించి పరిశీలించాలని ఆయన అన్నారు. సెక్టార్ల అధికారులకు ఏమైనా సమస్యలు ఉన్నాయెడల ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు వారికి నచ్చిన ఓటు హక్కు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. వికలాంగులకు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎన్నికల కమిషన్ నిబంధన ప్రకారం కొంతమేర వెసులుబాటు కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. రంపచోడవరం తహశీల్దార్లు ఎ.కృష్ణకుమారి, చలపతిరావు, రమణారావు, సత్యనారాయణ, నాగమణి, డిప్యూటీ తహశీల్దారులు ఎస్.వి.వి సత్యనారాయణ, బి.రాజు, సుబ్బారావు, శ్రీధర్, శివ, సీనియర్ అసిస్టెంట్లు టీ.లక్ష్మణ్, ఇందిరాబాయ్ సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి రూ.60 లక్షల నిధులు మంజూరు

### నిధులు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎంకు విన్నవించిన జెడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర -వెంటనే విడుదల చేసిన దేవాదాయ శాఖ మంత్రి సత్యనారాయణ



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అభ్యర్థన మేరకు ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీ సెల్లుమ్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ మంగళ వారం నిధులు మంజూరు చేశారు. మంత్రి సత్యనారాయణ విశాఖపట్నం వచ్చిన నేపథ్యంలో ఆయనను రాడిసన్ బ్లూ హొటల్లో సుభద్ర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో దానికి ఆయన వెంటనే స్పందించి రూ.60 లక్షల నిధులను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మంత్రివర్యులకు సుభద్ర ధన్యవాదాలు తెలిపారు. అవకాశం ఉంటే తమ తమ గిరిజన ప్రాంతంలో పర్యటించాలని మంత్రి చైర్‌పర్సన్ కోరారు.

## ఒకటిన్నర కిలోల గంజాయితో యువకులు అరెస్ట్

గొలుగొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

కృష్ణాదేవిపేట పీహెచ్‌సి సమీపంలో పోలీస్ చెక్ పోస్ట్ వద్ద ఒకటిన్నర కిలోల గంజాయితో ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్లు. ఎస్సై ఎం ఉపేంద్ర తెలిపారు. చెక్ పోస్ట్ సమీపంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులు కాలినడకన నడుచుకుంటూ వెళ్లడంతో అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా గంజాయి బయటపడింది అన్నారు. వీరి వద్ద నుండి ఒకటిన్నర కిలోల గంజాయితో పాటు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. పాడినవారు తెలంగాణ రాష్ట్ర బోపాలపల్లికి చెందిన బోల్లా అనిల్, బోనగిరి యుగంధర్‌గా గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## ఎమ్మెల్యే కప్పు రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో చోడవరం మొల్లు హరి కృష్ణకు బంగారు పతకం

చోడవరం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఫిబ్రవరి 10, 11 తేదీలలో రాష్ట్రస్థాయి అమె చ్యూర్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2024 పార్వతీపురంలో పోటీలు ఘనంగా నిర్వహిం చారు. సీనియర్ కేటగిరి 80 కేజీలు 60 కేజీలు విభాగంలో అనకాపల్లి జిల్లా చోడ వరం ద్వారకా నగర్‌కు చెందిన హరికృష్ణకు బంగారు పతకము వరించింది. చిన్నప్పటి నుంచి కృష్ణ ఆటల పైన బాక్సింగ్ అన్నా ఆసక్తి ఎక్కువగా ఉండేది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడమే లక్ష్యంగా ప్రాక్టీస్ చేస్తున్నానని తన కోచ్ నందక దొర, రామారావు, షేక్ హుస్సేన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## సామాన్యులకు వైద్యం ఏనాడు ఖరీదు కాకూడదనేది సీఎం జగన్ ముఖ్య ఉద్దేశం

### ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,మండల పార్టీ అధ్యక్షులు అచ్చియ్యనాయుడు

మునగపాక, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



సామాన్యులకు వైద్యం ఏనాడూ ఖరీదు కాకూడదనేది సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, మండల వైసీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు అన్నారు. మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు కనబాబురాజు, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్,మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని ఎంపీపీ జయలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇంటి వద్దకే కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వారు అన్నారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. గ్రామ సర్పంచ్ భీమిశెట్టి మంగలక్ష్మి కృష్ణారావు, మండలం బీసీ సెల్ అధ్యక్షులు, గ్రామ ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్, ఎంపిడివో మన్మధరావు, డా.ఇస్తేర్ రాణి, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాకు గాజువాక వైకాపా శ్రేణులు

గాజువాక, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త

బిసి రోడ్ టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నుండి గాజువాక నియోజవర్గ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో విశాఖపట్నం మధురవాడ డా.వై.ఎస్.ఆర్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీలకు మంగళవారం వేలాది మంది ప్రజలతో తరలి వెళ్లారు. ముందుగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తిప్పల వంశి రెడ్డి, నాయకులు ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), ములకలపల్లి వెంకటేష్, లోకనాథం, నక్క రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో వచ్చేది జనసేన ప్రభుత్వమే....

చోడవరం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన విజయభేరీ మోగించి అధికారంలోకి వస్తుందని జనసేన నాయకులు అన్నారు. మంగళ వారం చోడవరం నియోజవర్గ జనసేన పార్టీ మండల గ్రామ కమిటీల నాయకులతో నియోజకవర్గ ఇంఛార్జి పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ సమావేశాన్ని చోడవరం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటయిన నాలుగు మండల కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ 50 రోజుల్లో జరుగు ఎన్నికల్లో జనసేన అధికారంలోకి వచ్చే విధంగా పనిచేస్తామని తెలియజేశారు. కార్యక్రమం సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జి పివిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి నియోజకవర్గంలో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ రాజకీయాల్లో ఎన్నో ఆటుపాట్లు తట్టుకుంటూ ప్రజల పక్షాన నిలబడ్డం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన-తెలుగుదేశం తప్పక అధికారంలోకి వస్తుందని వచ్చిన తర్వాత ప్రతి సమస్యకి పరిష్కారాన్ని చూపిస్తామన్నారు. ముఖ్యంగా రైతులను ఆదుకునే కార్యక్రమాన్ని ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని తప్పక అమలు చేస్తామని తెలియజేశారు. అలాగే రాబోయే ఎన్నికల్లో పొత్తుల భాగంగా చోడవరం నియోజవర్గాన్ని జనసేన పార్టీకి కేటాయించిన పక్షంలో తను తప్పక పోటీ చేస్తానని తెలియజేశారు. అలాగే తెలుగు దేశానికి కేటాయిస్తే జనసేన పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని, స్థానిక నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని స్థానిక నాయకత్వం అధికారులోకి వస్తేనే పూర్తిస్థాయిలో సమస్యలు తీరుతాయని ఆయన అన్నారు.

## టిడిపి విజయానికి పని చేయండి : గంటా శ్రీనివాసరావు

నక్కపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సమక్షంలో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత నాయకత్వంలో జరిగిన ముఖ్య కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు వాళ్ల విషయాలు ఆయనతో మాట్లాడారు టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గంటా శ్రీనివాసరావు సూచించారు.

## ఎస్.రాయవరంలో టిడిపి ప్రచారం...



నక్కపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండల కేంద్రంలో టిడిపి ప్రచారంలో భాగంగా బాబు ష్యూరిటీ -భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కందుల వెంకటేశ్వరావు నాయకత్వంలో ఇంచార్జి భీమారశెట్టి సత్యనారాయణ, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు కొమ్మిరెడ్డి నాగలక్ష్మి, బిసి సెల్ పరసవేది సాయి, మక్కా సూర్య ప్రకాష్, అంగుళరి శివలు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.

## యలమంచిలి సర్కిల్ ట్రైనీ డీఎస్పీగా బావ్యరెడ్డి..


యలమంచిలి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

యలమంచిలి సర్కిల్ పరిధిలో ప్రొఫెషన్ డిఎస్పీగా జి.బావ్యరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ట్రైనీ డీఎస్పీగా సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తారని తెలిపారు. రెండు నెలలపాటు ట్రైన్ డిఎస్పీగా విధులను నిర్వహిస్తారు.

## నైతిక విలువలు లేని వైసీపీ ప్రభుత్వం గద్దె దిగిపోవాలి

### ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు

పాడేరు, ఫిబ్రవరి13,ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గత నాలుగు సంవత్సరములుగా గిరిజనులకు ఎటువంటి లబ్ది చేకూర్చకుండా ఈ వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింద ఇటువంటి ప్రభుత్వం తక్షణమే గద్దె దించాలని డోకులూరు పంచాయితీలో కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన శంఖారావాన్ని పూరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మాజీ మంత్రి మణికుమారి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దోచుకోవడం దాచుకోవడం మడం తిప్పడం అను సినీ డైలాగులు చెప్పి ప్రజలను మోసం చేశారు తప్ప ఆంధ్ర రాష్ట్రానికి గాని ప్రజలకు గాని చేసింది ఏమీ లేదని మాజీ మంత్రి అన్నారు. నారా లోకేష్ తలపెట్టిన శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం కావాలని పార్టీలో కష్టపడుతున్న యువతకి నారా లోకేష్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ చీముడు చిట్టిబాబుకి వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు కొట్టగుల్లి సుబ్బారావు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వంజంగి కాంతమ్మ, పాడేరు మాజీ సర్పంచ్ వర్తన పిన్నియ్య దొర, డోకులూరు మాజీ సర్పంచ్ తమర్భనాగంనాయుడు, మాజీ ఎంపీటీసీ కిముడు చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ దూరి కృష్ణారావు, వంతాల కొండబాబు వార్డు మెంబర్ తమర్భ కాంతమ్మ వార్డ్ మెంబర్ గొల్లూరి చిన్నారావు కిలో రత్నాలమ్మ దూరి చంద్రకళ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



అమరావతిలో మాజీ మంత్రి రావెల కిశోర్ బాబు పాయకరావుపేట శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్, ప్రస్తుత రాజ్యసభ అభ్యర్థి గొల్ల బాబూరావును మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన దృశ్యం... (నక్కపల్లి- ప్రభాతవార్త)

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 14 ఫిబ్రవరి, 2024


# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన ఎంపీ ఎంవివి, నగర్ మేయర్




విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ఒకరోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. విశాఖ ఎయిర్‌పోర్టు వద్ద పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి స్వాగతం పలికి పుష్పగుచ్ఛాంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రత్యేక ద్వారా విశాఖ ఏడిసిఏ మైదానంలో ఆడుదాం ఆంధ్ర పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేయుటకు బయలుదేరి ముఖ్యమంత్రి వెళ్లారు.

# ఆడుదాం ఆంధ్రా సూపర్ సక్సెస్..



8లో

## కేసులకు భయపడకుండా పసుపు సైన్యం ముందుకు సాగింది


8లో

శ్రీకాకుళం టీడీపీకి కంచుకోట.. అటువంటి గడ్డపైకి రావడం ఆనందంగా ఉంది -టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్

## నేటి వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టీడీపీ నాయకులు

ఓట్లు చేర్పులు, తొలగింపుపై అనేక ఆరోపణలు -అనేక కుంభకోణాలు జరిగాయి -మాజీ మంత్రి బండారు, ఎమ్మెల్యే వెలగపూడి కామెంట్స్



8లో

## హైదరాబాద్‌ను ఏపీ రాజధానిగా కొనసాగించాలి : వైవీ సుబ్బారెడ్డి



విశాఖసిటీ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

పాలనా రాజధానిగా విశాఖ వచ్చేవరకూ హైదరాబాద్‌నే రాజధానిగా ఉండాలని వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి సంచలన అంశానికి తెరలేపారు.మంగళవారం విశాఖలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలనా రాజధానికి కొన్ని అడ్డంకులు ఉన్నాయని అవి తొలగి ఏర్పాటయ్యే వరకు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగిచాలని ఆయన డిమాండ్ చేసారు. రాజ్యసభలోనూ దీనిపై చర్చిస్తామన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా జగన్ పార్లమెంట్ మెట్లు ఎక్కించే విధంగా ఎస్సీ,ఎస్టీ ,బీసీ వర్గాల వారికి అవకాశం కలిపిస్తున్నారని తెలిపారు. తమకు ఇచ్చిన ఈ అవకాశంతో ముగ్గురూ కూడా విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీ విజయం సాధిస్తూందని జోష్యం చెప్పారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని ,సంక్షేమ కార్యక్రమాలకు జగన్ పెద్ద పీట వేశారన్నారు.

## కబ్జాల్లో చంద్రబాబు, రామోజీ దొందూ దొందే...



టీడీపీని చంద్రబాబు కబ్జా చేస్తే....-రాష్ట్రంలో విలువైన భూముల్ని రామోజీ కబ్జా చేశారు -సిద్ధం సభ సక్సెస్ జీర్ణించుకోలేక విశాఖపై విషం చిమ్ముతున్నారు -పచ్చమీడియా తప్పుడు రాతలతో ఉత్తరాంధ్ర ప్రజల్ని మభ్యపెట్టలేరు -టీడీపీ నేతలు కబ్జా చేసిన 430ఎకరాల ప్రభుత్వ భూముల్ని మా ప్రభుత్వం కాపాడాం -టీడీపీ దొంగల పార్టీ.... తెలుగు దోపిడీ పార్టీ -గంటా శ్రీనివాస్, గీతం భరత్ భూఅక్రమాలపై ఈనాడు రామోజీ ఎందుకు రాయలేదని 8లో ప్రశ్న-హెచ్చరించిన ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

## ఆడుదాం ఆంధ్రాకు గాజువాక వైకాపా శ్రేణులు


12లో

# అందితే జట్టు...అందకపోతే కాళ్ళు చంద్రబాబు నైజం

వినేవాళ్ళు వెర్రోలైతే ....చెప్పేవారు షర్మిల -చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ చదవడంలో షర్మిల దిట్ట : మంత్రి ఆర్కే రోజా వెల్లడి



8లో

## బిజెపి ఎంపీ జీవీఎల్ కృషితో విశాఖలోని దివ్యాంగులకు ఉపకరణాల ఉచిత పంపిణీ



విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

బిజెపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కృషితో అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖలోని దివ్యాంగులకు ఉచితంగా ఈనెల 15న అందజేయబడుతున్న రెండు కోట్ల పాతిక లక్షల రూపాయలు విలువైన బ్యాటరీ, మాన్యువల్ ట్రై సైకిల్స్ లను జీవీఎల్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. జీవీఎల్ కృషితో విశాఖ వా ్యప్తంగా సుమారుగా 3వేల ఉపకరణాలను దివ్యాంగులు పొందనున్నారు. జీవీఎల్ నరసింహా రావు ఆధ్వర్యంలో ఈనెల 15వ తారీఖున కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల, విశిష్ట అతిధిగా జీవీఎల్ నరసింహారావు ఇతర ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు.

## నాఫకబ్ డైరెక్టర్‌గా చలసాని రాఘవేంద్రరావు



విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

నాఫకబ్ డైరెక్టర్‌గా చలసాని రాఘవేంద్రరావు అర్బన్ బ్యాంకులు క్రెడిట్ సొసైటీల జాతీయ సమాఖ్య (నాఫకబ్) డైరెక్ట్ ర్‌గా ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని ఉన్ రాఘవేంద్రరావు ఎన్నికయ్యారు. న్యూఢిల్లీ లోని నేషనల్ కోఆపరేటివ్ యూనియన్ ఆడిటోరియంలో సోమవారం జరిగిన ఎన్నికలలో మొత్తం 222 ఓట్లకు గనాఉ 211 ఓట్లతో గెలుపొందారు. చలసాని రాఘవేంద్రరావు డైరెక్టర్‌గా 5సంవత్స రాలు పాటు కొనసాగు తారు. నాఫ్కబ్ కు మొత్తం వివిధ కేటగిరీల నుంచి 19మంది డైరెక్టర్లు ఎన్నిక కావాల్సి ఉండగా ఇప్పటికే 12మంది ఏక్గరావమయ్యారు. అర్బన్ బ్యాంకులకు కేటాయించిన 7స్థానాలకు ఎన్నిక జరిగింది. జాతీయ సమాఖ్య మాంగ దర్శకలు చైర్మన్ ఎమిరిటస్ మిగతా 8లో

## తూర్పులో వైసీపీ జెండాని ఎగురవేస్తాం

పాదయాత్రకు ప్రజలు నీరాజనం -38వ రోజు నిర్విరామంగా కొనసాగుతున్న పాదయాత్ర -తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త, ఎంపీ ఎంవివి


8లో

## అరుకులోయ ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య



10లో

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఈవోగా పి.శ్రీనివాసులరెడ్డి


8లో

## పోలింగ్ బూత్‌ల్ని సందర్శించిన ఎన్నికల అధికారి



విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో ఉన్న 86, 87 పోలింగ్ బూత్ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల చీఫ్ అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్ని కల నేపథ్యంలో ఓటర్లలకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగుల కోసం రేయిలింగ్ రాంపులు ఏర్పాటు చేయ్యాలని ఆదేశించారు. ఓటర్ల లిస్ట లో నుంచి మరణించిన వ్యక్తుల పేర్లను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈకార్యక్రమం లో ఆర్డీవో ఎస్ భాస్కర్ రెడ్డి ఎమా ్మర్వో హేమంత్ కుమార్ పంచాయితీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఈవో గా పి.శ్రీనివాసులరెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు ఆంధ్రుల ఆరాధ్య దైవం బురుజుపేటలో వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ వారిదేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉపకమిషనర్ పి.శ్రీనివాసుల రెడ్డి మంగళవారం ఉదయం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆలయ కార్యనిర్వాహఖ ఇంజనీరు సిహెచ్ వి రమణ, సహాయ కార్యనిర్వహణాధికారి టి.తిరుమలేశ్వరరావు సహాయ ఇంజనీరు కె ఎస్ ఎన్ మూర్తి, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ అమ్మవారి దేవస్థానంలో వసంత పంచమికి చిన్నారులకు అక్షరాభ్యాసం

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో బుధవారం వసంత పంచమి రోజు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించుటకు విశేషమైన రోజు అయినందున ఈ కార్యక్రమంలో దేవాలయంలో ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు అక్షరాభ్యాసం నిర్వహిస్తారని, సదరు ఒక అక్షరాభ్యాసంనకు రూ.200/- రుసుము చెల్లించి టిక్కెట్టు పొంది ఈ అక్షరాభా ్యసం పూజ నందు పాల్గొనవచ్చునను, ఈ పూజకుపూజాసామాగ్రి భక్తులు తెచ్చుకొనవలసిందిగా తెలిపారు. ఈ అక్షరాభ్యాసం పూజ నందు పాల్గొన్న చిన్నారులకు దేవస్థానం వారు ఉచితంగా పలక, పన్ను పుస్తకం సమకూర్చేదు అని తెలయజేశారు.

## నేటి వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టీడీపీ నాయకులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి విశాఖ జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా బండారు సత్యనారాయణ అనేక ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లా కలెక్టర్‌గా మల్లికార్జున దగ్గరగా మూడేళ్లు అవుతుందని వివరించారు.ఓట్లు చేర్పులు తొలగింపుపై అనేక ఆరోపణలు వచ్చాయి అని తెలిపారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా ప్రభుత్వం ఒక్క దానిపై చర్య తీసుకోలేదు వివరించారు. భూ కుంభకోణాలు జరిగాయి అని ధ్వజమెత్తారు. ముదపాక ఎస్సీ భూముల విషయంలో బాధితులు కోర్టుకెళ్తే నేటి ప్రభుత్వం ఎమ్మార్వో బదిలీ చేసి చేతులు దులుపుకున్నారు. జెర్రిపోతుల భూ సమస్యపై ప్రభుత్వం ఇప్పటికీ చర్య తీసుకోలేదన్నారు. భూములు వేలాది కోట్ల రూపాయల విలువ చేస్తాయని తెలిపారు. ఋషికొండ పై అక్రమ నిర్మాణాలపై ఏం చర్య తీసుకున్నారన్నారు. ఇటువంటి పరిస్థితులలో ఎన్నికలు ఎలా సజావుగా జరుగుతాయే ఆలోచించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది జనసేన-టీడీపీ ప్రభుత్వమే అని జ్యోష్యం చెప్పారు. తప్పు చేసిన అధికారులకు చర్యలు తప్పవు అని హెచ్చరించారు. వైసీపీ వాళ్ళు రాజధాని పేరుతో కాలయాపన చేసారు అని అన్నారు. మూడు రాజధానులు జరిగే అంశం కాదని మేము ముందే చెప్పాము అని తెలిపారు. అనంతరం తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ అక్రమంగా ఓట్లు చేరుస్తున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని అన్నారు. నేను ఒక్కడినే కాదు టీడీపీ-జనసేన నేతలు కూడా ఫిర్యాదు చేశారని అన్నారు.తూర్పు నియోజకవర్గంలో 90బూత్‌ల్లో ఒక్కరికే రెండు మూడు నాలగేసి ఓట్లు ఉన్నాయన్నారు. 90బూత్‌ల్లో ఈ విధంగా వేలాది ఓట్లు ఉన్నాయి. సచివాలయం వ్యవస్థ వల్ల ఈ పరిస్థితి చోటు చేసుకుందని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులను నిజాయితీగా పనిచేస్తే వారిని బదిలీలు చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాఫకబ్ డైరెక్టర్‌గా చలసాని రాఘవేంద్రరావు

7వ పేజీ తరువాయి..

కర్ణాటక రాష్ట్ర న్యాయశాఖా మంత్రి హెచ్ కె పాటిల్, నాఫకబ్ ప్రస్తుతఅధ్యక్షులు జ్యోతేంద్రభాయి మోహతా నాయకత్వంలో దేశంలో వివిధ రాష్ట్రాల ఫెడరేషన్‌లు సంప్రదించిన తరువాత సహకార్ సే సమృద్ధి ప్యానల్ 24పేరుతో అర్బన్ బ్యాంకుల నుంచి 7గురు అభ్యర్ధులు పోటీ చేశారు. ఈపోటీలో దేశంలోని అన్ని రాష్ట్రాల అర్బన్ బ్యాంకుల ప్రతినిధులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. చలసాని రాఘవేంద్రరావు తోపాటు ఇదే ప్యానల్ నుంచి పోటీ చేసిన కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి అజాద్ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ ఎ ఎం హినసిగ్ర, ది కాపో ్మస్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గ్లాస్పంద్ గార్స్ ప్రస్తుత నాఫకబ్ డైరెక్టర్ కె కలాప్ప వర్చ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కనిరజినిభాయ్ బలాల లు నూతన డైరెక్టర్లుగా ఎన్నియ్యారు. దేశంలోని మొత్తం 1500అర్బన్ సహకార బ్యాంకులలో వివిధ విభాగాల్లో మొదటి 20స్థానాల్లో ఉన్న విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ ప్రతినిధికి డైరెక్టర్‌గా నాఫకబ్ అబివృద్ధికి తోడ్పడే విధంగా ఆయన సేవలను వనియోగించుకోవాలనే ఉద్దేశంతో నాఫకబ్ పెద్దలు సమిష్ట ఆలోచనలతో చలసాని ఎన్నికయ్యారు.

## తూర్పులో వైసీపీ జెండాని ఎగురవేస్తాం

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ పాదయాత్ర కు ప్రజలు నిరాజనాలు పలుకుతున్నారు. 38వరోజు మంగళవారం విశాఖ స్థానిక జీవీఎంసీ 22వ వార్డు మంగాపురం కాలనీ, రాజీవ్ నగర్ ప్రాంతాలలో విశాఖ స్థానిక జీవీఎంసీ 22వ వార్డు వైసీపీ వార్డు ఇన్చార్జి పీతల గోవిందు తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఎంవివికి స్థానికులు ప్రజలు అడుగడుగునా పూలమాలలు వేస్తూ హారతులు పట్టారు అదేవిధంగా వాడ వాడలా గడపగడపకు వెళ్లి స్థానిక మౌలిక వసతుల సమస్యలను ఎంపీ ఎంవివి సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం 7గంటలకు మొదలుకొని నిర్వహించిన 38వ రోజు పాదయాత్రలో భాగంగా ప్రజలు దారి పొడుగునా నీరాజనాలు పలికారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలే ధ్యేయంగా వాటిని పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్ళే విధంగా ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అని, రానున్న ఎన్నికలలో మరల ఆంధ్ర రాష్ట్రానికి ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మళ్ళీ ఆయనను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వెల్లడించారు. ప్రతి ప్రాంతంలో ప్రతి వీధి వీధికి పాదయాత్రగా వెళ్లి వారి సమస్యలను వెంటనే సత్వర పరిరక్షణ కోసం ఎల్లవేళలా ప్రజలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఒమ్మి అప్పారావును ఎంవివి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈకార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## అందితే జుట్టు...అందకపోతే కాళ్ళు చంద్రబాబు నైజం

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

అందితే జుట్టు....అందకపోతే కాళ్ళు చంద్రబాబు నైజమని మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మాటలను ప్రజలు నమ్మటేదని ...అందుకే చంద్రబాబు స్క్రిప్ట్ ఇచ్చి చదివిస్తున్నారని విమర్శించారు. మంగళవారం విశాఖలోని ఆడుదాం ఆంధ్రా ముగింపు కార్యక్రమంలో మంత్రి రోజా ఆనందంగా పాల్గొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ని విమర్శించిన చంద్రబాబుతో షర్మిల ఎలా కలుస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌ను పంచలు ఊడదీసి కొడతామన్న పవన్‌కళ్యాణ్‌తో ఎందుకు కలిసారు అని అన్నారు. టీడీపీ కోవర్టుగా షర్మిల మని ఆయువు ఎలా కలిశారని ప్రశ్నించారు. అలాంటి వారితో చేతులు కలిపిన షర్మిల వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆత్మ క్షోభించేలా ప్రవర్తిస్తున్నారని అన్నారు. విలేవాళ్ళు వెర్రి వాళ్ళంటే వేస్తారు అంటూ రోజా ఎద్దేవా చేశారు. వైఎస్ ఆశయాలను షర్మిల తూట్లు పొడుస్తున్నారు.దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి నిజమైన వారసుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఆమె అన్నారు. షర్మిలని కేవలం క్రైమ్‌పాస్ రాజకీయాలని వ్యాఖ్యానించారు. సీఎం జగన్ పై విషం చిమ్మడం ఓట్లు చీల్చడమే షర్మిల ఉద్దేశమని ఆరోపించారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని అధికారంలో నుంచి దించేసి చంద్రబాబుని సీఎం సీట్లో కూర్చోబెట్టడమే వారి ప్లాన్ అని రోజా దుయ్యబట్టారు. అంతేవిద్య రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని గానీ రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఆమెకు లేదని మండిపడ్డారు. ఈసందర్భంగా రోజా కబడ్డీ ఆడి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు.జాతీయ అంతర్జాతీయ వసతులు కల్పించడం ద్వారా క్రీడాకారులకు తోడ్పాటు అందించడం కోసమే ముఖ్యమంత్రి ఈ క్రీడలను ప్రోత్సహిస్తున్నారని ఆమె కొనియాడారు. అందుకే ఆడుదాం ఆంధ్రా ద్వారా వ్యవస్థాపన చేస్తున్నారని అన్నారు. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు.అనంతరం బాపట్ల తిరుపతి జట్టు మధ్య కబడ్డీ ఫైనల్ మ్యాచ్ కు మంత్రి రోజా ఆటవిడుపుగా ప్రారంభించారు. క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈసమావేశంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి కమిషన్ క్రియేటివ్ హెడ్ ఎల్ జోగినాయుడు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## కేసులకు బయపడకుండా పసుపు సైన్యం ముందుకు సాగింది

విశాఖసిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఇంట్లో మహిళలకే రక్షణ కల్పించలేని వ్యక్తి మనకు రక్షణ కల్పిస్తారా అని టీడీపీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. మంగళవారం పాతపట్నం శంఖారావం సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పాతపట్నం టీడీపీ టీడీపీ ఇన్‌ఛార్జ్ కలమట వెంకటరమణ ఆధ్వర్యంలో సభనిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ మననాయకుడు చంద్రబాబు విజనరున్న వ్యక్తి అని, జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి రాష్ట్రంలో అన్ని రంగాలను సర్వనాశనం చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసారని దుయ్యబట్టారు. పాతపట్నం జనసేన ఇన్ ఛార్జ్ గేదెల చైతన్యం మాట్లాడుతూ పులివెందుల పిల్లి సిద్ధం అంటూ దేనికి మీరు సిద్ధం అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వంచించినందుకు సిద్ధపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇసుక లేకుండా చేసి 50 లక్షల మంది కార్మికులను రోడ్డున పడేసినందుకు సిద్ధం అని చెప్పారు. పాతపట్నం శంఖారావం సభలో శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కార్యకర్తలను రాబోయేది ఎన్నికలు రాష్ట్రానికి ముఖ్యమైన ఎన్నికలు అని 2019 లో జగన్‌కు ఎన్నుకుని పెద్ద తప్పు చేశామని ఆయన తెలిపారు. ప్రజలంతా ఆలోచన చెయ్యాలి ప్రభుత్వం పై తిరగబడాల్సిన సమయం ఆసన్నమైందని సూచించారు. భవిష్యత్తులో అవినీతి పరులకు పోటుబెదుండా చేయాలని టీడీపీ జనసేన కూటమిని ఘనవిజయంతో గెలిపించాలని కోరారు. సుదీర్ఘకాలం పాతపట్నం ప్రజలు వినతులు అందజేసారు. అనతరం నారా లోకేష్ మాట్లాడుతూ గత నాలుగేళ్లు10 నెలలు ఎన్ని కేసులు పెట్టినా ఎత్తిన జెండా దించకుండా మడమ తిప్పకుండా కాపుకాసిన పసుపు సైన్యానికి అభివాదములు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తరా ంధ్ర వెన్నుముక కు నిలయమని శ్రీకాకుళం ఉత్తరాంధ్ర ప్రజల రక్తంలోనే ఉందని కష్టపడేతత్వందేనిలో శ్రీకాకుళం వెళ్లినా శ్రీకాకుళం వాసులే ఉంటారని చెప్పారు. గరిమెళ్ల సత్యనారాయణ,సర్దార్ గౌతు లచ్చన్న,ఎర్రన్నాయుడు పుట్టిన గడ్డ ఇది అని గుర్తుచేశారు. అరసవల్లి సూర్యదేవాలయం ఉన్న పుణ్యభూమి ఈ భూమి అని ఇంత పవిత్రమైన భూమిపై ఇక్కడ తాను మాట్లాడటం అదృష్టం అని చెప్పారు. అనతరం పాలకొండ శంఖారావం సభలో పాల్గొన్నారు. అక్కడ పాలకొండ ఇన్చార్జి నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో సభా ప్రాంగణానికి భారీగా చేరుకున్నారు. పాలకొండ సభ అనంతరం యువనేత కురుపాం లో నిర్వహించిన శంఖారావం సభకు వెళ్లారు. పాలకొండ శంఖారావం సభలో అరకు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు కిడారి శ్రావన్‌కుమార్ మాట్లాడుతూ జగన్ అధికారంలోవచ్చాక రాష్ట్రాన్ని స్మశానం ఆంధ్రప్రదేశ్ గామార్చారాని ఆవేదన వ్యక్తం చేశారు. అరాచక ప్రభుత్వాన్ని పారదోలేందుకు లోకేష్ శంఖారావం కార్యక్రమం ప్రారంభించారు. జనసేన సమన్వయకర్త నిమ్మల జీఖాన మాట్లాడుతూ పాలకొండలో శంఖారావం సభ చూస్తే వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని ఆయన తెలిపారు. ఆయుదేళ్లుగా ఎమ్మెల్యే కళావతి నియోజకవర్గానికి చేసిందేమి లేదని చెప్పారు. నారా లోకేష్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా 10 నెలలుగా ఎన్నికేసులు పెట్టినా, ఇబ్బందులు పెట్టినా,ఎత్తిన జెండా దించకుండా,మడమతిప్పకుండా కాపుకాసిన పసుపు సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనతరం కురుపాంలో ఏర్పాటు చేసిన శంఖారావం సభలో నారా లోకేష్ పాల్గొన్నారు.

## కబ్జాల్లో చంద్రబాబు,రామోజీ దొందూ దొందే...

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

విశాఖపట్నం వైఎస్ఆర్‌సీపీ శాషనమండలి సభ్యురాలు వరుదు కళ్యానీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె టీడీపీ పై టీడీపీ నేతల పై ఫైర్ అయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగా కష్టపడుతున్నారనేది అందరికీ తెలుసు ప్రధానంగా విశాఖపట్టణన్ని ఒక అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేయాలని ఎంతగానో కృషి చేస్తున్నారు కనుకే ఉత్తరాంధ్ర ప్రజలు జగన్‌కి నీరాజనం పడుతోన్నారు. దానికి ఉదాహరణే మొన్న జరిగిన సిద్ధం సభ అని చెప్పుకోవచ్చు జనం తండోపతండాలుగా వచ్చి జగనన్నకు తమ మద్ధతు తెలియజేసి వారిపట్ల అభిమానాన్ని తెలియజేశారు. 2024లో వన్స్‌మోర్ అని ఉత్తరాంధ్ర ప్రజలు డిసైడ్ ఉన్నారు. అందుకే...విశాఖ పై విషం కక్కుతున్నారు తెలుగుదేశం పార్టీ నేతలు మొన్నటిదాక ఉన్న ఆశలు కూడా వైఎస్ఆర్‌సీపీ సిద్ధం సభతో పటాపంచలయ్యాయి. ఖచ్చితంగా మరలా వైసీపీ పార్టీనే అధికారంలోకి వస్తోందనేది వారికి అర్థమైపోయింది. అందుకే వారు విశాఖపై విషం చిమ్మడం ప్రారంభించారు. అందులో భాగంగా ఈనాడు పత్రికలో మా విశాఖ మీద పిచ్చిపిచ్చి రాతలు రాసి ఇక్కడి ప్రజల్ని మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు అని తెలిపారు.అందులోనూ విశాఖ ప్రనజలు అంత అమాయకులు కారని చంద్రబాబు, ఆయనకు వత్తాసు పలికే పచ్చమీడియా పత్రికలు ఛానెళ్లు తెలుసుకుంటే మంచిది అని హితవు పలికారు. కబ్జాల్లో చంద్రబాబు, రామోజీ దొందూ దొందే తెలుగుదేశం పార్టీ ని చంద్రబాబునాయుడు కబ్జా చేస్తే ఈనాడు రామోజీరావు విశాఖలో ఒక ఆఫీసు , విజయవాడలో మరొక ఆఫీసును అద్దెకు తీసుకుని ఏకంగా వాటిని కబ్జా చేయడానకి పాల్పడ్డారు అని వివరించారు. రామోజీరావు ఎంత నీచుడంటే లీజకు తీసుకున్న భూములకు సంబంధించిన టీడీఆర్ బాండ్లు తనవి అని లాక్కోవడానికి ప్రయత్నించారు. ఈ వైనంతో ఆయనెంత కబ్జాకోరో ఇతరుల ఆస్తుల్ని కాజేసేందుకు ఎంత దిగజారుతాడో ఏపీ ప్రజలందరకీ తెలిసిపోయిందన్నారు. గీతం భూకబ్జాలపై ఈనాడు రాతలేవి..? బాలకృష్ణ అల్లుడు నారా లోకేష్ కాగా మరో అల్లుడు గీతం భరత్ ఆధ్వర్యంలో విశాఖలో ఎన్ని వందల ఎకరాల బూములు కబ్జాలకు గురయ్యాయో అందరికీ తెలుసు. గీతం కాలేజీకి సంబంధించిన భూములు వివాదాలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ఏకంగా 2,500ఫిర్యాదులు గతగ ప్రభుత్వ హాయంలో ఒక్క విశాఖ ప్రాంతం నుంచే పోలీసు శాఖకు అందాయంటే అప్పట్లో టీడీపీ నేతలు భూకబ్జా అరాచకాలు ఎంతగా ఉండేవో అందరూ తెలుసుకోవచ్చు. అప్పట్లో మంత్రిగా పనిచేసిన అయ్యన్నపాత్రుడు తన తోటి మంత్రిగా ఉన్న గంటా శ్రీనివాసరావు దాదాపు 1700ఎకరాల్ని విశాఖలో కబ్జా చేశారని బహిరంగంగా విమర్శించారు. మరి అప్పుడు ఎందుకు ఈనాడు దినపత్రిక ఆ విషయాన్ని తాటికాయంత అక్షరాల్లో రాయలేదు అని సూటిగా ప్రశ్నించారు. టీడీపీ అంటేనే తెలుగు దొంగల పార్టీ విశాఖ నగరంలో ఎక్కడైన తమ భూమిని కబ్జా చేశారనే ఫిర్యాదు ఇప్పుడు కనిపించిందా..?విశాఖలో పెద్ద ఎత్తున భూకబ్జాలు అక్రమణలు జరిగినట్లు నిజంగా మీరు నమ్మితే కోర్టులను ఆశ్రయించు వచ్చుకదా..?ఎందుకు అబద్ధపు రాతలు రాస్తారు అని ఫైర్ అయ్యారు. తెలుగు దోపిడీ లకు కేరాఫ్ గా ఆ పార్టీని చెప్పుకుంటారు అలాంటిది మీరే దొంగ దొంగ అని అరిచినంత మాత్రానా ఏం సాధిస్తారు,,? నిజానికి గత ప్రభుత్వం హాయాంలో టీడీపీ నేతలు అక్రమంగా కబ్జా చేసిన విలువైన భూములన్నింటిని గుర్తించి ప్రభుత్వం వాటిని మరలా వెనక్కి తీసుకుని సంరక్షిస్తోంది అని నచ్చని ఆ పార్టీ నేతలు తమ పచ్చమీడియా ద్వారా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంపై విషం కక్కుతున్నారు.

### 430.58ఎకరాల ప్రభుత్వ భూముల్ని కాపాడాం:

జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక విశాఖ జిల్లా మండలాలవారీగా చూస్తే అనకాపల్లి 2.3 ఎకరాలు ఆనందపురంలో 104ఎకారాలు, అచ్యుతాపురం 0.28ఎకరాలు, భీమునిపట్నంలో 58ఎకరాలు, గాజువాకలో 50ఎకరాలు గోపాలపట్నం, నర్సీపట్నం, కశింకోట, పద్మనాభం పరవాడలో సుమారు 32ఎకరాలు, పెద్ద గంతేడులో 4.4ఎకాలు, పెందుర్తితో 16ఎకరాలు ఇలా మొత్తం 430.58ఎకరాల్ని తెలుగుదేశం పార్టీ కేడర్ మొత్త కబ్జా చేస్తే ఎన్నికలయ్యాక వైసీపీ ప్రభుత్వం వాటిని తిరిగి వెనక్కి తీసికుంది. ఈనాడు సంస్థ పనిగట్టుకుని రోజుకో విషయంపై ప్రభుత్వం మీద బురదజల్లుతోందన్నారు. ఉత్త రాంధ్ర అభివృద్ధి ప్రదాత జగన్ భోగాపురం, ఎయిర్‌పోర్టు, ఇన్ఫోసిస్, ఇనార్బిట్ మాల్ తెచ్చారు. అదానీ డేటా సెంటర్ వచ్చింది. అలాగే ఎన్నోపరి శ్రమలు వచ్చాయి. అచ్యుతాపురంలో ఎకహోమా కంపెనీని జగనన్న స్వయంగా వచ్చి ప్రారంభించారు. ఉత్తరాంధ్రలో 4మెడికల్ కాలేజీలు, నిర్మాణమవుతూ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. కలలో కూడా ఊహించని స్ధాయిలో మూలపేట పోర్టును కడుతున్నారు. ఈ మూలపేట పోర్టు పూర్తిగా అందుబాలోకి వస్తే...ఉత్తరాంధ్ర ప్రాంత ముఖచిత్రమే మారిపోతోంది. ఎన్నో ఏళ్ళుగా పరిష్కారం లేకుండా దిక్కుతోచకుండా ఉన్నటువంటి ఉద్దానం కిడ్నీ వ్యాధి బాధితులకు జగనన్న ఒక భరోసా నిచ్చి ప్రత్యేక ప్రాజెక్టుతో వారికి శాశ్వత పరిష్కారం చూపారు. చంద్రబాబు రామోజీల పెత్తందారీపోకడకు బుద్ధి చెబుతారు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి ఉత్తరాంధ్రను ఈరాష్ట్ర పరిపాలనా రాజధానిగా చేయడానికి జగనన్న పూనుకున్నారు. అదే చంద్రబాబు నేతృత్వంలో నడుస్తున్న వారు మాత్రం ఉత్తరాంధ్రను అణగదొక్కేందుకే చూస్తున్నారు. ప్రజల ఆస్తుల్ని కాపాడే విషయంలో దీక్షతో పనిచేస్తోన్న ముఖ్యమంత్రి చర్యలతో ఓర్చు కోలేని చంద్రబాబు అండ్ కో కూడబలుక్కుని ఇష్టానురాతులు రాస్తున్నాడు టీడీపీ పార్టీ వారే భూకబ్జాలకు ఆరితేరినవారని ఊరందరికీ తెలిసిన విషయమే ఈసంగతిని ప్రజలంతా పూర్తిగా అర్థం చేసుకున్నారు. గనుకే ఈనాటికి జగనన్న వారికి అండగా నిలిచి మద్ధతిసోతన్నారు మరో రెండు మూడ్నెల్ల లోనే చంద్రబాబు, రామోజీరావుల పెత్తందారీ పోకడలకు తగిన బుద్ధి చెప్పేలా వైఎస్ఆర్‌సీపీ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్రా సూపర్ సక్సెస్..

### సుమన్, సంధ్య విశాఖనుండి ఎంపిక -రికార్డు స్థాయిలో పాల్గొన్న 25.40 లక్షల మంది క్రీడాకారులు -క్రీడల్లో రాణించే సత్తా ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికితీశాం -ఎంపీకైన 14 మంది క్రీడాకారులకు అత్యున్నత శిక్షణ -ఆడుదాం ఆంధ్రాతో 37 కోట్ల స్పోర్ట్స్ కిట్ల పంపిణీ -విజేతలకు 12.21 కోట్ల విలువైన బహుమతులు అందజేత -ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

విశాఖసిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర ..ఆరోగ్యం , వ్యాయామం పట్ల అవగాహన పెరగడం చాలా అవసరం అనేది దీని ముఖ్య ఉద్దేశ్యం అని, మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ ఇస్తే వారు జాతీయస్థాయి క్రీడాకారులుగా తయారౌతారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ఉత్సవం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం డాక్టర్ వైఎస్సార్ అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్‌లో గ్రాండ్ ఫైనల్స్‌కు సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ఎవరూ ఎప్పుడూ ఊహించని పద్దతిలో మట్టిలోని మాణిక్యాలను గుర్తించి వారిని సానపట్టి శిక్షణ ఇస్తే వారిని మనం జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో ఇంకా ఎక్కువగా మన ఆంధ్రరాష్ట్ర పిల్లలను పరిచయం చేయగలుగుతామని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ ఇటువంటి 5 రకాల క్రీడల్లో గత 47 రోజులుగా గ్రామ స్థాయి నుంచి ప్రోత్సహించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. 25.40లక్షల మంది క్రీడాకారులు గ్రామ స్థాయి నుంచి పాల్గొన్నారని 3.30 లక్షల పోటీలు గ్రామ వార్డు స్థాయిలో జరిగాయని ఆయన తెలియజేశారు. 1.24 లక్షల పోటీలు మండల స్థాయిలో 7346 పోటీలు నియోజకవర్గస్థాయిలో 1731 పోటీలు జిల్లా స్థాయిలో 260 మ్యాచ్‌లు రాష్ట్ర స్థాయిలో నిర్వహించామని చెప్పారు. ఈ రోజు ఫైనల్స్ ముగించుకొని ఈ విశాఖలో ఉత్తరాంధ్రలో మన కోడి రామమూర్తి గడ్డమీద సగర్వంగా ముగింపు సమావేశాలు నిర్వహిస్తూన్నామని దాదాపు 37 కోట్ల కిట్లు గ్రామ స్థాయి నుంచి పోటీ పడుతున్న పిల్లలందరికీ కిట్లు అందజేశామని తెలియజేశారు. 12.21కోట్ల బహుమతులు పోటీలో పాల్గొన్నవారికి అందజేశామని చెన్నై సూపర్ కింగ్స్, ఆంధ్రకికెట్ అసోసియేషన్ వీరితోపాటు మిగతా ఆటలకు సంబంధించిన ప్రో కబడ్డీ, బ్లాక్ హాక్స్ , వాలీబాల్, ఏపీ ఖోఖో అసోషజయేషన్ ,ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారంతా 14 మందిని దత్తత తీసుకుని మరింత శిక్షణ ఇచ్చే దిశగా అడుగులు వేస్తామన్నారు.ఈరోజు మనం చేసిన అడుగు ప్రతి ఏడాది జరుగుతుందన్నారు. సచివాలయ పరిధి నుంచి క్రీడలను ప్రోత్సాహిస్తూ , వ్యాయమానికి సంబంధించిన వ్యాల్యూను, ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను మరింతగా ముందుకు తీసుకువెళ్తామన్నారు. వీటి వల్ల మరింత ప్రోత్సాహం ఆటలకు జరగాలన్నారు. మన పిల్లలకు మరింత మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నానని సీఎం అన్నారు.క్రికెట్ నుంచి ఇద్దరు పిల్లలకు ,ఇద్దరు చెల్లెమ్మలకు నలుగురిని గుర్తించామని కబడ్డీ నుంచి ముగ్గురు మగపిల్లలు, ఒక చెల్లెమ్మను గుర్తించామని , వాలీబాల్ నుంచి ఒక క్రీడాకారుడు , ఒక క్రీడాకారిణీ ఖోఖో నుంచి ఒకక్కొరిని గుర్తించామని బ్యాడ్మింటన్ నుంచి కూడా ఇద్దరు క్రీడాకారులను గుర్తించామని తెలిపారు. వీళ్లకు ఇంకా సరైన శిక్షణ ఇస్తే అంతర్జాతీయ స్థాయిలో ఆడే పరిస్థితి ఉంటుందని మరింత శిక్షణ ఇచ్చేలా ఆడుగులు వేయతామని అన్నారు. విజయనగరం నుండి పవన్, కేవీఎం విష్ణువర్ధిని (ఎన్టీఆర్ జిల్లా) , వీళ్లిదరినీ చెన్నై సూపర్ కింగ్స్ దత్తత తీసుకొని మరింత శిక్షణ ఇచ్చేలా శ్రీకారం చుట్టామన్నారు. శివ (అనపర్తి) కుమారిగాయత్రి (కడపజిల్లా) ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చిందని అన్నారు. కబడ్డీకి సంబంధించి సతీష్(తిరుపతి)' , బాలకృష్ణారెడ్డి (బాపట్ల) , సుమన్ (తిరుపతి) ఈ ముగ్గురినీ కబడ్డీకి సంబంధించి ప్రో కబడ్డీ టీమ్ దత్తత తీసుకుంటామన్నారు. సుమన్ , సంధ ్య విశాఖనుండి ఏపీ కబడ్డీ అసోసియేషన్ దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చిందని అన్నారు. వాలీబాల్ కు సంబంధించి ఎం.సత్యం ( శ్రీకాకుళం), మహిళలకు సంబంధించి మౌనిక (బాపట్ల) వీళ్లిదరినీ బ్లాక్ హాక్స్ సంస్థ దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిందని ఖోఖో కు సంబంధించి కె.రామ్మోహన్ (బాపట్ల ) హేమావతి (ప్రకాశం) ని ఖోఖోలో తర్ఫీదు ఇచ్చేందుకు ఏపీ ఖోఖో అసోసియేషన్ ముందుకొచ్చిందని వీళ్లందరికీ 14 మందికి రాష్ట్ర ప్రభుత్వం తోడుగా ఉంటుందని హామీఇచ్చారు. ఈ సంస్థలు కలిసి ఒక్కటై మన పిల్లలకు తర్ఫీదు ఇచ్చేందుకు అడుగులు ముందుకు పడుతున్నాయని ఈ రోజు మనం చేసిన అడుగు ప్రతీ ఏడాది జరగుతుందన్నారు. మనం చేసిన అడుగు ప్రతి ఏడాది జరుగుందని రాష్ట్ర క్రీడాకారులను గుర్తించి మరింత తర్ఫీదు ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేస్తామన్నారు. సచివాలయ పరిధి నుంచి క్రీడలను ప్రోత్సహిస్తూ, వ్యాయామానికి సంబంధించిన వ్యాల్యూను, ఆరోగ్యానికి సంబంధించిన ఆంశాలను మరింతంగా ముందుకు తీసుకెళ్తూ ప్రోత్సహించే కార్యక్రమం వీటివల్ల మరింత ప్రోత్సహం ఆటలకు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ , రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రోజా , ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ,మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## పేట వైసీపీలో అసమ్మతి సెగ..

### లోకల్ నాన్ లోకల్ అంటూ వర్గాలుగా విడిపోయిన వైనం -కంబాలను సమన్వయ కర్తగా నియమించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీ -ఎస్సీ కార్పొరేషన్ చైర్పర్సన్ పెదపాటి అమ్మాజీకి న్యాయం చేయాలంటూ డిమాండ్



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం వైకాపాలో విభేదాలు రచ్చకెక్కాయి. మండలంలోని అడ్డురోడ్డు ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ వర్గీయలు నిరసన ర్యాలీ చేపట్టడంతో వైకాపా శ్రేణులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయ కర్తగా విజయనగరం జిల్లా రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులను వైసీపీ అధిష్టానం నియమించడంతో ఒక్కసారిగా వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. ఎమ్మెల్యే టికెట్టు స్థానికులకే కేటాయించాలని కోరుతూ లోకల్ ముద్దు -నాన్ లోకల్ వద్దు అంటూ నినాదాలు చేశారు.కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి జై జగన్, అమ్మాజీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పెదపాటి అమ్మాజీ ముఖ్య అనుచరుడు అనిశెట్టి వెంకట సూరిమాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో ఎప్పుడు ఇతర ప్రాంతాల వాళ్ళకి ప్రాధాన్యత ఇచ్చి, స్థానికులను విస్మరిస్తున్నారని, నాన్ లోకల్ వాళ్ళు వచ్చి పదవి అనుభవిస్తూ, కాలయాపన చేయడం తప్ప, అభివృద్ధి చేయడం లేదని, వారికి నియోజకవర్గంపై, నియోజకవర్గ ప్రజలపై ఎటువంటి అవగాహనా లేక, స్థానిక సమస్యలను తీర్చకుండా అధికారాన్ని అనుభవిస్తున్నారని, ఇప్పటికైనా ఈ పరిస్థితి మారాలని, పాయక రావుపేట ఎస్సీ రిజర్వుడు కాబట్టి ఈసారి వైకాపా పార్టీ అధిష్టానం, స్థానికురాలైన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీకి టికెట్టు కేటాయించాలని, ఆమెకు స్థానికంగా మంచి పట్టు ఉన్నదని, అలాగే నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉన్నదని, అమ్మాజీకి టికెట్టు ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. నేతలు బొట్టా రాంబాబు, పెంటయ్య, జోగిరాజు, శివాజీ, పాల్గొన్నారు.

## అనిత అమ్మకు జై కొట్టిన అసమ్మతి వర్గీయులు....

### కలిసికట్టుగా పనిచేస్తాం.... గంటా ముందు స్పష్టం చేసిన నాయకులు... నాయకులను అభినందించిన మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు...







నక్కపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఎప్పటినుంచో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితకి ఎడమొఖము.. పెడముఖంగా ఉన్నవారు ఒకసారిగా ఒకటయ్యారు. గత కొన్ని సంవత్స రాలుగా పాయకరావుపేట నియోజకవర్గంలో కొంతమందికే ప్రాధాన్యతిస్తున్నారని, కొంతమందిని పట్టించుకోవడంలేదని, కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు లేదంటూ ప్రధానంగా అనితమ్మ దగ్గర సరైన గుర్తింపు లేదంటూ పాయకరావుపేట నియోజకవర్గం చెందిన కొంతమంది పార్టీ నాయకులు కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వ్యతిరేకిస్తూ వచ్చిన విషయాలు తెలిసినవే..! మంగళవారం అసమ్మతి నాయకులతో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు అనితమ్మతో నక్కపల్లి వద్ద ఉన్న క్రిష్ లే-అవుట్ వద్ద ఉన్న అనితమ్మ ఇంటి వద్ద నాయకులతో సమావేశం అయ్యారు. పాయకరావుపేట మండలానికి చెందిన జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల రాజబాబు, కార్మిక నాయకుడు మంజూరు నారాయణరావు, వరహాలు ,నక్కపల్లి మండలానికి చెందిన జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు(బాబ్జి రాజు)తో పాటు పలువురు పార్టీ నాయకులు దూరంగా ఉంటూ అనితను వ్యతిరేకిస్తూ వచ్చేవారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం గుర్తించి ఎవరైతే అసమ్మతితో ఉన్నారో అటువంటి వారితో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడి సమావేశపరిచారు. ఈ మేరకు మంగళవారం మీ మాటే శిరోధార్యమని అనితతో మాకు విభేదాలు లేవు కష్టపడినవారిని గుర్తించడం లేదనే ఉద్దేశంతోనే కొంతమంది చెప్పిన మాటలు వింటూ పక్కన పెట్టారని తప్ప మరో విభేదాలు ఏమీ లేవని, గంట ముందు అసమ్మతి నాయకులు చెప్పడంతో ఇటువంటి భవిష్యత్తులో రానివ్వకుండా చూసుకుంటానని, అనితమ్మకు మంచి భవిష్యత్తు ఉంది పాయకరావుపేట నియోజకవర్గం అదృష్టవంతమైన నియోజకవర్గం కానున్నదని, అందరు కలిసికట్టుగా పార్టీ కోసం ఆమె కోసం పనిచేయాలని చెప్పడంతో ఆయన మాటకు సంతృప్తి వ్యక్తం చేశారు. అనితమ్మ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పని చేస్తామని ఘంటా శ్రీనివాసరావు ముందు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇటువంటివి రానివ్వనంటూ అందరినీ కలుపుకొని వెళ్తానని ఎవరి మీద ఎటువంటి ద్వేషం లేదని అని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. గంటా శ్రీనివాసరావు మాటకు సిద్ధమైన నాయకులను ఆయన అభినందించారు. అనంతరం చేయి చేయి పట్టుకొని అందరం కలిసికట్టుగా అనితమ్మ బాటలో నడుస్తా మంటూ చెప్పారు. అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అనిత అమ్మతో కలిసి అందరూ భవిష్యత్తు కార్యాచరణపై మాట్లాడారు. ముందుగా పాయకరావుపేట నియోజకవర్గంలో ఆయా మండలాల ప్రస్తుత నాయకులతో కలిసికట్టుగా పనిచేస్తామని, ముందుకు వచ్చిన నాయకులతో గంటా శ్రీనివాసరావు సమావేశమై టిడిపి విజయానికి కృషి చేయాలని, జనసేన మిత్రులను కలుపుకొని పోవాలని ఏ ఒక్కరు ఎటువంటి విభేదాలకు పోవద్దని మన ఆడపడుచు ఆమెను గౌరవిస్తూ ముందుకు కొనసాగుతామని అందరికీ సూచించారు. అనితమ్మ అదృష్టవంతురాలు అంటూ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆమెను అభినందించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జానకి శ్రీను, అమలకంటి అబద్ధం, పెద్దిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర పార్టీ నాయకులు వి.వినోద్ రాజు, జిల్లా పార్టీ నాయకులు కుర్రందాసు నూకరాజు, నల్లపురాజు వెంకటరాజు, వైబోయిన వెంకట రమణ, గింజల లక్ష్మణరావు, కందుల వెంకటేశ్వరరావు, వరహాలు గోసాల శ్రీకాంత్ చిన్న తాతారావు, మెరుగు నాగేశ్వరరావు, కొప్పిశెట్టి బుజ్జి, కర్రీ వెంకట సత్యనారాయణ, మీగడ సత్యనారాయణమూర్తి, మాణిక్యం విలియం కేరి, సీతారాంపురం వెంకటరమణతో పాటు ఆనంద్ నాయకులు ఉన్నారు.

## ఎట్టకేలకు బైపాస్ జంక్షన్ వద్ద గడ్డర్లు ఏర్పాటు

### -భారీ వాహనాల రాకపోకలకు చెక్



మునగపాక, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అనకాపల్లి బైపాస్ నుండి అచ్యుతాపురం వరకు పూడిమడక రోడ్డు మార్గం ద్వారా పరిమితికి మించినటువంటి బరువుతో వెళుతున్నటువంటి వాహనాలను పరిమితికి మించి ఎత్తుతో వెళ్తున్న వాహనాలను నిలుపుదల చేయాలని ప్రయాణికులు, అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎట్టకేలకు గడ్డర్లు ఏర్పాటు జరిగాయి. స్థానిక శాసనసభ్యులు యు.వి.రమణమూర్తి రాజు ద్వారా రోడ్లు భవనాలు శాఖ డివిజనల్ ఇంజనీర్ వారిని సంప్రదించ గా వారి అనుమతితో ఈ రోడ్డుపై వాహనాలు నిలుపుదల చేయడానికి అనకాపల్లి బైపాస్ రోడ్డు జంక్షన్ దగ్గర గడ్డర్లు ఏర్పాటు చేయాలని, నిర్ణయించిన మీదట అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈరోజు బైపాస్ రోడ్ జంక్షన్‌లో గడ్డర్లు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. దీంట్లో భాగంగా ఆర్ అండ్ బిజెఇ పరిరక్షణలో రోడ్డుకిరువైపులా రెండు ఇనుప స్తంభాలను ఏర్పాటు చేసి ఆ ఇనుపు స్తంభాలకు మధ్య 3.25 మీటర్ల ఎత్తులో ఇనుప గడ్డరు ఏర్పాటు చేయడం ద్వారా అధిక బరువు ఉన్న వాహనాలను అధికంగా ఎత్తుగా ఉన్న వాహనాలను ఈ రోడ్డు మార్గం ద్వారా నిలుపుదల చేయడానికి మార్గం సుమగమయింది.రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే చొరవతో నూతనంగా వుడా నిధులతో ఏర్పాటు చేయతలపెట్టినటువంటి రోడ్డు ఈ భారీ వాహనాలు రాకపోకలు నిలుపుదల కారణంగా సుదీర్ఘకాలం పాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, మునగపాక పీఏసీఎస్ పర్సన్ ఇన్చార్జ్ కోనపల్లి రామ్మోహన్రావు, టిడిపి నేత మొల్లేటి సత్యనారాయణ, సిపిఎం నేత ఆళ్ల మహేశ్వరరావు, టిడిపి నేత మద్దాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I,MATTA RAJYA LAKSHMI

I,Matta Rajya Lakshmi W/O Matta Satyam (Late) R/O 27-8-114/1, Sri Ram Nagar, Old Gajuwaka, Vizag changing my name from Matta Rajya Lakshmi to Matta Rajyalakshmi W/O Matta Satyam (Late) henceforth being called as Matta Rajyalaxmi for all purposes.

(Ro.No.49332)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగాపాఠకులకుసూచించ దమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం దృశ్య మాలిక












## ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ వల్ల జీఎస్టీ ఆదాయం పెరుగుదల

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మధ్యంతర బడ్జెట్ తర్వాత రెవెన్యూ సెక్రటరీ సంజయ్ మల్హోత్రా సిబిఐసి చైర్మన్ సంజయ్‌కుమార్ అగర్వాల్ సిబిడిటి చైర్మన్ నితిన్‌గుప్తాలు ప్రత్యక్ష పరోక్ష పన్నులకు పరిశ్రమ ఎలా సహకరిస్తోంది అనే దాని గుర్తించి మాట్లాడారు. అక్టోబర్ 2023 నుంచి ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ నుంచి జీఎస్‌టి వసూళ్ళు ఆరు రెట్లు పెరిగాయని వచ్చే ఏడాది నాటికి ఈ రంగం నుంచి జీఎస్‌టీ ద్వారా రూ, 14,000కోట్లు వసూలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని వారు వెల్లడి చేశారు. ఆనంగా ఆన్‌లైన్ గేమింగ్ కోసం కొత్త ట్యాక్స్ డిడక్టెడ్ ఆన్ సోర్స్ ఫ్రేమ్ వర్క్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ. వేయి కోట్లకు పైగా ఆదాయాన్ని పొందటం లో కూడా సమాయ పడిందని హైలెట్ చేయబడిందన్నారు. ఈఇటీవల ప్రకటనలు ఈ రంగం సామర్థ్యాన్ని పన్నులు విషయంలో ప్రభుత్వం వ్యూహాత్మక విధానాన్ని రెండింటినీ నొక్కిచెప్పాయన్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌పై జీఎస్‌టీ పై సరఫరా రేటు , విలువకు సవరణలను సిఫార్సు చేసిన జీ ఎస్ టీ కౌన్సిల్ మంత్రుల బృందం యొక్క సుదీర్ఘ చర్చల నేపథ్యంలో పన్ను వసూళ్లు పెరిగాయిని చెప్పారు.

## జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సహాయం



జగదాంబ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికైన వాయుపుత్ర హెల్త్‌క్లబ్ క్రీడాకారులకు హిమశంకరం చారటబుల్‌ట్రస్ట్ చైర్మన్ సాంబ మూర్తి రాజు ఆర్థిక సహాయంఅందచేసారు. ఈ రోజు ఉదయ 10 గంటలకువాఉపు్ర హెల్త్‌క్లబ్ ఆవరణలోఎంపికైన క్రడాకారులు జి.తరుణతేజ, ఎం.నురేంద్ర, రబి.మురళీకృష్ణగోపాల్, కె.హేమంత్‌సాయి,బి.రమేష్,చారటబుల్ ట్రస్ట్ రవివర్మ చెక్కులు అందచేసారు. 14 జాతీబాడీ లిఫ్టింగ్‌పోటీలు మార్చ 3,4 తేదీల్లో పాట్నాలో జరుగుతాయి.ఈ సంద్భంగా ఆంధ్రరాష్ట్ర బాడీబిల్డింగ్ సంఘం ప్రెసిడెంట్ ఎస్ఎస్‌శివశంకర్, ప్రధాన కార్యదర్శి కిలాని గణేష్,వైస్‌ప్రెసిడెంట్ సిహెచ్.మధు, కార్యనిర్వాహక కార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్, హిమశంకరం చారిటబుల్ ట్రస్ట్, చైర్మన్ సాంబమూర్తిరాజు కృతజ్ఞతలు తెలియచేసారు.

## దేవుని ఆశీర్వాదంకోసం ప్రయత్నించాలి



జగదాంబ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

దేవుని ఆశీర్వాదం కోసం ప్రయత్నించాలని, దేవున్ని హత్తకుని ఉంటే దైవాశీర్వాదాలు పొందుకోగలమని కైలాసపురంలో గల గ్రేస్ బాప్టిస్టుటెంపుల్ పాస్టర్ గరికిముక్కుల పాల్ విక్టర్ పేర్కొన్నారు. స్వర్గీయ దైవసేవకులు రెవరెండ్ ,డాక్టర్ గరికిముక్కుల జోసఫ్ రాబర్ట్ పదవ జ్ఞాపకార్థ కూడికలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘంలో క్రమశిక్షణ ప్రతి వ్యక్తికి ముఖ్యమన్నారు.రెవరెండ్ డాక్టర్ గరికిముక్కుల జోసఫ్‌రాబర్ట్ 90 సంవత్సరాలు ఆయన వయసని, దీనిలో 50 సంవత్సరాలు దైవసేవలోనే ు. ఎంతో మందిని దైవసేవలోకి నడిపించిన క్రమశిక్షణ గల వ్యక్తిఅని, సమయం దొరికినప్పుడు మారుమూల గ్రామాల్లో యేసయ్యసందేశాన్ని వినిపించేవారన్నారు. ఈ కారణంగానే తాము ఆశీర్వదించబడ్డామని పాస్టర్ పాల్ విక్టర్ పేర్కొన్నారు. సంఘం ద్వారా జరుగుతున్న కార్యక్రమాల్లో ప్రతిఒక్కరు చురుకుగా, నమ్మకంగా పనిచేయాలన్నారు.ప్రతి ఏడాది పాస్టర్లకు, విధవరాండ్రకు, వృద్ధులకు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు వివరించారు.అంతేకాకుండా సంఘం ద్వారా సువార్త కూటములు, తమ తల్లిగారు సరోజినిరాబర్ట్ జన్మదినంను పురస్కరించుకుని ప్రతి ఏడాది మహిళలకు రిట్రీట్, వారికి చీరలు తదితరాలు అందచేస్తున్నామన్నారు. సంఘంలోని చినా న్నరులకు సండేస్కూల్ రిట్రీట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. దైవ సేవలోనే ఎంతోసంతృప్తి ఉందని పాస్టర్ పాల్ విక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా తమను ప్రేమించి విచ్చేసిన బంధు వులు, అభిమానులు,దైవసేవకులు, సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేసా ఈకార్యక్రమంలో సిస్టర్ సునీత, కిమ్స్ జిఎం ఎంజెజి రాజు, కొండిశెట్టి జీవరత్నం, కె.జెస్సీలీనారాయ్, కుసుమకుమారి ఎర్నెస్ట్,సీనియర్ జర్నలిస్టు మింది ఇజ్రాయల్,పాస్టర్ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## 16న రథసప్తమి వేడుకలు



జగదాంబ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఈనెల 16వ తేదీన మాఘమాసం రథసప్తమి శ్రీసూర్యనారాయణ స్వామి వారి జయంతి సం దర్భ ంగా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గ ంటల వరకు అల్లిపురం వెంక టేశ్వమెట్టపై వేంచేస్ను శ్రీఅలమేలు మంగమ్మ దేవాలయ ప్రాంగనమంలోగల ఉపాలయంలో ఉషాచాయాదేవి సమేత శ్రీస్యూనా రాయణస్వామి వారికి ఘనంగా రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకులు పి.కేశవాచార్యులు తెలిపారు. శ్రీసూర్య నారాయణ స్వామి వారి జయం తిలో భాగమైన రథసప్తమి ఉత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలుస్వీకరిచాలని ఆలయధర్మకర్త ఎల్లపు హరికృష్ణ కోరారు.

## నర్సింగరావుకి నేషనల్ బెస్ట్ వర్క్‌ర్ అవార్డు



విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

అనకాపల్లి నగరానికి చెందిన బల్లిన నరసింగరావు కి విఎంపి నేషనల్ బెస్ట్ వర్కర్ అవార్డు ప్రకటించారు. ప్రపంచ మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో నరసింగరావు కి ఈ అవార్డు అందజేశారు.ఆయన ప్రసుతతం అనకాపల్లి ఆర్‌టీఐ సెల్ జిల్లా ప్రెసిడెంట్ గా వ్యవహ రిస్తున్నారు.మానవ హక్కుల పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా అవార్డు అందజేశారు.వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంస్థ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుంది ఆయా రాష్ట్రాల్లో మానవ హక్కుల పరిరక్షణ సంఘా సేవ రంగాల్లో విశేష కృషి చేస్తున్న వ్యక్తులకు ఏటా ఈ బెస్ట్ వర్కర్ అవార్డు అందజేస్తారు.మహిళలు పట్ల హింస, వరకట్నం కోసం వేధింపులు, బాల కార్మికులు ,ఖైదీల పట్ట వేధింపులు, బాల కార్మికులు ,తప్పుడు కేసులు, ఎన్కౌంటర్ వంటి వాటికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాము అని వివరించారు. ఆయా సంఘటన బాధితులు వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కి ఫిర్యాదు చేయాలని కోరారు అవార్డుల ప్రధానం కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## 25న మానవ హక్కుల కౌన్సిల్ సమావేశం



విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ న శ్రీకాకుళంలో ఉత్తరాంధ్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ తెలిపారు. మంగళవారం రామ్‌నగర్‌లోని కౌన్సిల్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉత్త రాంధ్ర జిల్లాల పరిధిలోని ఉన్న ముఖ్య సభ్యులతో ఈ సమావేశం ఏర్పాటు చేస్తు న్నామని ఈస దస్సులో ముఖ్యంగా గ్రామ స్థాయి నుంచి మానవహక్కులకు సంబంధించిన అంశాలపై ఆవగాహనతో పాటు జీవింటే హక్కు ఇతర అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సమావేశాలకు హాజరై వారంతా తప ్పనిసరిగా గుర్తింపు కార్డులతో హాజరుకావాలని కోరారు. త్వరలోనే నిర్వహించే రాష్ట్ర స్థాయి సదస్సు ఇతర అంశాలపై చర్చిస్తామని తెలిపారు.

## ఘనంగా ముగిసిన షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



ఆరిలోవ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. షిర్డీ సాయిబాబాకు భక్తులు భక్తిశ్రద్ధలతో అన్నాభిషేకం జరిపారు. బాబాకు నాణెములుతో తయారు చేసిన వస్త్రాన్ని తొడిగి వివిధ రకాల పుష్పాలతో అత్యంత సుందరంగా ఆలయాన్ని అలంకరించారు. బాబా ఆలయ సేవాదళ్ సభ్యులు 18 రకాల పిండి వంటలను తయారు చేసి బాబాకు సమర్పించారు. ఉదయం నుండి సుప్రభాత సేవ, కాగడ హారతి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన పురోహితులు నగేష్ శర్మ, పురోహితులు ప్రభాష్ నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో జివిఆర్ కనస్ట్రక్షన్ అధినేత రమేష్‌బాబు, ఎయు మాజీ అడిషనల్ రిజిస్ట్రర్ గవర రాజు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. రాత్రి నక్షత్ర హారతి, భజన, సాంస్కృత కార్యక్రమాలు జరిగాయి.

## కృష్ణా కళాశాలలో మాక్ పోల్



విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సాధారణ ఎన్నికల పై వర్క్‌షాప్ నిర్వహించబడింది. వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధ్యక్ష ఉపన్యాసం చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు ఓటు హక్కు ప్రాదాన్యతను వివరించారు. ఈకార్యక్రమంలో భాగంగా విదా ్యర్థులు ఎన్నికల ప్రక్రియపై ఉపన్యాసాలు ,పిపి టి ,ప్రదర్శ నలు,షార్ట్ ఫిల్మ్‌లు, మాక్ పోల్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ, రాజనీతి శాస్త్ర విభాగాదిపతి పి ధనలక్ష్మి, కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి శ్రావణ్‌కుమార్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రవిబాబు, అధ్యాపకులు డాక్టర ఏ ఎల్ రూపవాణి, డాక్టర్ బి పద్మ, సిహెచ్ లక్ష్మి, జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ పి ఉమామహేశ్వరరావు ఇతర అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రకారాగారంలో పునశ్చరణ తరగతులు



ఆరిలోవ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

కేంద్ర కారాగారంలో రెండు రోజులు పాటు నిర్వహించనున్న పునశ్చరణ తరగతులను డైరెక్టర్ జెనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ హారీష్‌కుమార్ గుప్త, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ డాక్టర్ ఐ. శ్రీనివాసరావు కలిసి మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసిన తరగతులు ప్రారంభించారు. సోషియా లజీఆస్పెక్ట్స్ ఆఫ్ సోషల్ ఇంక్యుబెషన్ సెంటర్ గురించి డిపా ర్టుమెంట్ ఆఫ్ సోషియాలజీ, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీమన్నారాయణ మూర్తి వారిచే ప్రత్యేక తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా జైళ్ళ శాఖకు సంబంధించి నాలుగు రకములైన సోషల్ మీడియాఅకౌంట్స్ అనగా యూట్యూబ్, ట్వీటర్, ఫేష్ బుక్, ఇంస్టాగ్రామ్ లను హారిష్‌కుమార్ గుప్త చేతులు మీదుగా లాంచనంగా విడుదల చేశారు. లేటస్ట్ టెక్నాలజీఉపయోగించి జైల్స్‌ను ఎలా అభివృద్ధి చెయ్యాలి, ఫైనాన్సియల్ ప్లానింగ్ ఆఫ్ ది ప్రిజన్ స్టాఫ్,ప్రిజన్ భవిష్యత్ ప్రణాళిక గురించి మానిటర్ చేస్తూ ప్రత్యేక ప్రెజెంటేషన్ రూపంలో డాక్టర్ ఎం వరప్రసాద్, జైళ్ళ ఉపశాఖాధికారి, గుంటూరు రేంజ్, గుంటూరు మరియు ఎం ఆర్ రవికిరణ్, జైళ్ళ ఉపశాఖాధికారి, కోస్తా ఆంధ్ర ప్రాంతం, రాజమహేంద్రరం మూడు సెషన్స్‌లో తెలియజేశారు. అనంతరం 2024 సంవత్సరం క్యాలెంటర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి ఎస్ కిషోర్‌కుమార్, అదనపు పర్యవేక్షణాధికారి ఎం. వెంకటేశ్వర్లు, జైలు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నాఫ్‌కాబ్ డైరెక్టర్‌గా చలసాని రాఘువేంద్రరావు



జగదాంబ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

బ్యాంకులు, క్రెడిట్ సొసైటీల జాతీయ సమాఖ్య (నాఫ్‌కాబ్) డైరెక్టర్‌గా ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్‌చైర్మన్ ఎన్నికయ్యారు. న్యూఢిల్లీలోని నేషనల్ కోఆపరేటివ్ యూనియన్ ఆడిటోరియంలో జరిగిన ఎన్నికల్లో మొత్తం 222 ఓట్లకుగాను 211 ఓట్లతో గెలుపొందారు.చలసాని రాఘువేంద్రరావు డైరెక్టర్‌గా 5 సంవత్సరాల పాటుకొనసాగుతారు. నాఫ్‌కాబ్‌కు మొత్తం వివిధ కేటగిరీల నుండి 19 మంది డైరెక్టర్‌లు ఎన్నిక కావాల్సి ఉండగా ఇప్పటికే 12 మంది ఏకగ్రీవమయ్యారు. అర్బన్ బ్యాంకులకు కేటాయించిన ఏడు స్థానాలకు ఎని ్నక జరిగింది. జాతీయసమాఖ్య మార్గదర్శకులు చైర్మన్ ఎమిరిటస్, కర్ణాటక రాష్ట్ర న్యాయశాఖా మంత్రి హెచ్.కె.పాటిల్, నాఫ్‌కాబ్ ప్రస్తుత అధ్యక్షులు జ్యోతేంద్రబాయి మెహతా నాయకత్వంలో దేశంలో వివిధ రాష్ట్రాల ఫెడరేషన్లును సంప్రదించిన తర్వాత సహకార్ సేవా సమృద్ధి పా ్యనల్ 24 పేరుతో అర్బన్ బ్యాంకు అభ్యర్థులు పోటీ చేసారు. ఈ పోటీలో దేశంలోని అన్ని రాష్ట్రాల అర్బన్‌బ్యాంకుల ప్రతినిధులు ఓటుహక్కుఉను వినియోగించుకున్నారు. చలసానిరాఘువేంద్రరావుతోపాటు ఇదే ప్యానల్ నుండి పోటీచేసిన కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి అజాద్ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ ఎఎంహినసిత్ర, దికాస్మోస్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ సిఎ.మిలింద్కాల్ (మహారాష్ట్ర),బార్డోలీనాగ్రిక్ సహకార బ్యాంక్ చైర్మన్ గౌతమబ్బాయ్‌వ్యాస్ (గుజరాత్) నఅకోల జనతా కమర్షియల్ కో ఆపరేటివ్‌బ్యాంక్ చైర్మన్ గ్లాస్చంద్‌గార్ష్(మహారాష్ట్ర),ప్రస్తుత నాఫ్‌కాబ్ డైరెక్టర్ కె.కాలప్ప(కర్ణాటక), వర్చకో ఆపరేటివ్‌బ్యాంక్ డైరెక్టర్ కనిరజిభాయ్ బలాల (గుజరాత్)లు నూతన డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

## జేఈఈ మెయిన్స్ విజేతలను అభినందించిన ఆకాష్ యాజమాన్యం

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ప్రస్తుతం విడుదలైన జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో విశాఖకు చెందిన ఐదుగురు ఆకాష్ విద్యార్థులు 99శాతానికి పైగా మార్కులు సాధించిన వారిని స్థానిక అకాడమిక్ విభాగం ఘనంగా సత్కరించింది. మంగళవారం ఉదయం ద్వారకానగర్ ఆకాష్ కేంద్రంలో మేళతాళాలతో అభ్యర్థులను అభినందించారు. తమ సంస్థకు చెందిన రిషిశేఖర్ తెలుగు రాష్ట్రాల నుంచి 300/300మార్కులు సాధించి శత శాతం ఫలి తంతో ఉన్నతంగా నిలిచాడని ఆకాష్ విద్యాసంస్థల రీజినల్ హెడ్స్ ప్రకటించారు. విశాఖ సెంటర్ నుంచి సిద్ధార్థ పటేల్ 99.33శాతం ఎర్ర రెడ్డి చైతన్య, 99 98.1/శాతం ఫలితాలు సాధించి విశాఖ కు వన్నె తెచ్చారని వారిని ఘనంగా సత్కరించారు. పూలమాల ,దుస్సాలువ పుష్పగుచ్ఛాలు ఇచ్చి సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆకాష్ బైజుస్ డిప్యూటీ డైరెక్టర్ జామి ఆర్ వి ఎస్ నారాయణమూర్తి , సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్, అసిస్టెంట్ డైరెక్టర్ ఈశ్వర్‌ప్రసాద్ బ్రాంచ్ హెడ్ రాజేష్, తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించిన అనేకమంది విద్యార్థులను సత్కరించారు. వీరిలో ఉదయ్ తేజ జి జితిన్యాగోపిక కూడా ఉన్నారు.

## గురుకుల పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలకు ఆహ్వానం



నక్కపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మండల కేంద్రసమైన నక్కపల్లిలో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశానికి విద్యా ర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ రత్నకుమారి మంగళవారం తెలిపారు. అరులైన బాలికలు ఈనెల 23 లోపల ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు 7995601141 లేదా 7901333569లకు సంప్రదించాలని ఆమె కోరారు.

## ఎస్.ఎస్.సి. ఇంటర్ ఏపీపీఎస్సీ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు



### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

త్వరలో జరగబోయే 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఏపీ పీఎస్సీ పరీక్షలు నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఈ విషయాలపై రెవెన్యూ విద్యా పోలీసు తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఎస్ఎస్‌సి పరీక్షలు ఉదయం గం 9:30నిల. నుండి మధ్యాహ్నం గం 12.45ని.ల వరకు జరుగుతాయని ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 1వ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు ప్రతిరోజు ఉ.గం 9ని.ల నుండి మధ్యాహ్నం 12గం.ల వరకు జరుగుతాయని చెప్పారు. అంతేకాకుండా ఓపెన్ స్కూల్ పరీక్షలు, ఏపీపీఎస్సీ పరీక్షలు కూడా జరుగు తాయన్నారు. వివిధ శాఖల సమన్వయంతో ఎటువంటి లోటుపాటులు లేకుండా పరీక్షలన్నీ ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్తు తాగునీరు పారిశుధ్యం మొదలైన మౌళిక వసతులన్నీ పూర్తిగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పనులన్నీ నియమిత కాలంలో ఖచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రంలోనికి వెళ్లే ముందు క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. సెల్ ఫోన్ ఇతర ఎలక్ట్రికల్ డిజిటల్ స్మార్ట్ పరికరాలు పరీక్ష హాల్లోనికి అనుమతించ రాదన్నారు. సమయపాలన కచ్చితంగా అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రాథమిక చికిత్స ఓ ఆర్ ఎస్ గ్లూకోస్ మొదలైనవి అందుబాటులో ఉంచాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల ప్రాంతంలో ప్రశ్న పత్రాలు ఆన్సర్ పత్రాలను కట్టుదిట్టమైన భద్రతలో ఉంచాలని పోస్ట్ ద్వారా ఆ రోజే పంపించాలన్నారు. అధికారులు సూచించిన చెక్ లిస్ట్ అనుసరించి అన్ని జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ పోలీస్ విద్యాశాఖ అధికారులతో స్క్వాడ్లను ఏర్పాటు చేయాలన్నారు. డీఈవో వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 108 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో 397 పాఠశాలలకు సంబంధించిన 21, 259 మంది రెగ్యులర్ విద్యార్థులు 2324 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లకు కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆర్ఐఈఓ బి.సుజాత మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 38 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 14 పోలీసు స్టేషన్లలో ప్రశ్న పత్రాలు స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 13,323 మంది విద్యార్థులు హాజరవుతుండగా వారిలో 1074 మంది జనరల్, 2619 మంది ఒకేషనల్ కోర్సు విద్యార్థులు. రెండవ సంవత్సరం 15,298 మంది విద్యార్థులు హాజరవుతుండగా వారిలో 1278 మంది జనరల్ ఒకేషనల్ కోర్సు విద్యార్థులు ఉన్నారని చెప్పారు. ఏపీ ఓపెన్ స్కూల్ ఎస్ ఎస్ సి పరీక్షలు మార్చి 18 నుండి 27 వరకు ఐదు కేంద్రాల్లో జరుగుతాయని 788 మంది హాజరవుతున్నారన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సం.పరీక్షలు 11 కేంద్రాలలో మార్చి 18 నుండి 26వ తేదీ వరకు జరుగుతాయని 2205 మంది హాజరవుతున్నట్లు చెప్పారు. ప్రాక్టికల్ పరీక్షలు ఐదు కేంద్రాలలో మార్చి 30వ తేదీ నుండి ఏప్రిల్ 3 తేదీ వరకు జరుగుతాయని 991 మంది హాజరవుతున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి అనకాపల్లి డి.ఎస్.పి సుబ్బరాజు ఉప విద్యాధికారి రవిబాబు డిఇసి మెంబర్లు డిఈసి మెంబర్లు ఎం శ్రీనివాసరావు పి.శిరీష రాణి పివిఎన్ మూర్తి జిల్లా బల్క్ మెంబర్ ఎం.మోహన్‌రావు పోస్టల్ సూపరింటెండెంట్ సంజయ్ కుమార్ పండా ఆర్‌టిసి మేనేజర్ కే.ఎస్. నారాయణ ఎస్‌టిఓ పి.రాజేష్ టెలిఫోన్స్ జేటిఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిపి రాజయ్యపేట కన్వీనర్‌గా కారే తాతాజీ

నక్కపల్లి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త



నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో రాజయ్య పేట గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు రాజయ్యపేట గ్రామానికి చెందిన ఐటిడిపి ఇన్‌చార్జ్‌గా కారే తాతాజీ నియమించారు. పార్టీ కోసం పార్టీ సిద్ధాంతం కోసం కష్టపడి పనిచేస్తానని అనిత ఎదుట తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన తాతాజీని అనిత అభినందించారు. ఎంపిటీసీ పిక్కి సత్తియ్య, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, వాసపల్లి శివాజీ, సిరిపల్లి అప్పలరాజు, జనసేన పార్టీ పిక్కి గోపి, పిక్కి తాతీలు, నక్కపల్లి మండలం ఐటిడీపీ అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

## ఉపమాకలో బచ్చలమల్లి సినిమా షూటింగ్



నక్కపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక గ్రామంలో మంగళ వారం హాస్య మూవీస్ బ్యానర్‌పై అల్లరి నరేష్ హీరోగా నిర్మిస్తున్న బచ్చులమల్లి సినిమా షూటింగ్ రెండో షెడ్యూల్‌ను ప్రారంభించారు. సినిమా దర్శకుడు బి.సుబ్బు ఉపమాక ఆలయ పరిసరాలలో చిత్రంలోని కొందరి నటీ నటులకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించారు. సినిమా షూటింగ్‌ను చూసేందుకు ఉపమాక పరిసర గ్రామాల ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామీణ వాతావరణం, తిరునాళ్లకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించారు. హీరో అల్లరి నరేష్ తదుపరి జరిగే షూటింగ్‌లో పాల్గొంటారని చిత్ర యూనిట్ తెలిపింది. గతంలో సాయిధర్మ తేజ హీరోగా దర్శకుడు సుబ్బు సోలో బ్రతుకే సో బెటర్ సినిమాకు దర్శకత్వం వహించారు.

## ఘంటసాల పోటీల్లో సత్తా చాటిన రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు

నక్కపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



యలమంచిలిలో 11న జరిగిన ఘంటసాల పాటల పోటీల్లో డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొని వారి సత్తా చాటారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి పవిత్ర, రెండవ బహుమతి, మణిదీపిక, మూడవ బహుమతి దివ్యలు ఎంపికై బహుమతులు అందుకున్నారు. ఈ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సువర్ణ అభినందించారు.

## రాజకీయ పక్షాలతో ఆర్వో సమావేశం...



నక్కపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పక్షాలతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.గీతాంజలి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మంగళవారం తహశీల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాల పరిశీలన నూతనంగా అర్హత పొందిన ఓటరుకు ఏ విధంగా ఓటు హక్కు కల్పించాలనేది తెలియజేయాలని ఆర్వో గీతాంజలి తెలియజేశారు. పలు విషయాలను వైఎస్ఆర్సిపి నుండి హాజరైన మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, కే.శ్రీనివాసరావు డి.వెంకటరమణ (బిజెపి) తహశీల్దార్లు సూర్యనారాయణ, శ్యామ్, బి.వెంకటరమణ, ఉప తహశీల్దార్ నీరజ, ఎన్నికల డిటి తాతారావులు, ఇన్‌చార్జ్ ఆర్ఐబాబు పాల్గొన్నారు.

## జీవో పత్రాల దగ్ధం



నక్కపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

నక్కపల్లి మండల కేంద్రం వద్ద మంగళవారం సాయంత్రం యుటిఎఫ్ ఆధ్వర్యంలో అప్రెంటిస్ విధానాన్ని పునరుద్ధరిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు నిరసనగా జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది. యుటిఎఫ్ నక్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు జి రాజు బాబు, కె.వి.రామచంద్రరావు, డి.ఆర్ కే శాస్త్రి, ఉమాదేవి, బి.నాగమణి, వి.పద్మావతి, బి.సూరిబాబు, జి.మహేష్, జి.ప్రవీణ్, శేషగిరిరావు తదితరులు మాట్లాడుతూ సుదీర్ఘకాల పోరాటం రద్దు చేయించుకున్న అప్రెంటీస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించడం చాలా దుర్మార్గపు చర్య అని ఆలస్యంగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, అతి తక్కువ సంఖ్యలో నోటిఫికేషన్ వెలువడటంతో తీవ్ర ఆందోళనలో ఉన్న నిరుద్యోగ ఉపాధ్యాయులకు అప్రెంటిస్ విధానం పునరుద్ధరణ అనేది మరింత ఆందోళన కలిగించే అంశం అని కావున ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.

## సుబ్బారెడ్డికి శుభాభినందనలు తెలిపిన జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులుగా ఎంపికై నామినేషన్ దాఖలు చేసిన పెద్దలు, ఆ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త గౌరవనీయులు వైవి సుబ్బారెడ్డికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర శుభాభినందనలు తెలిపారు. విశాఖపట్నం వచ్చిన ఆయనను సుభద్ర కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. త్వరలో రాజ్యసభ సభ్యులు కాబోతున్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పేటలో గంటాకు ఘన స్వాగతం....





నక్కపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గపు శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావుకు పాయకరావుపేట నియోజకవర్గం కేంద్రమైన నక్కపల్లిలో టిడిపి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత నాయకత్వంలో పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనిత ఘంటా శ్రీనివాసరావును సత్కరించారు. స్వాగతం పలికి వారిలో రాష్ట్ర జిల్లా మండల పార్టీ నాయకులు వి.వినోద్ రాజు, కొప్పిశెట్టి వెంకటేష్, కుర్రందాసు నూకరాజు, సిహెచ్‌ఆర్ఎస్ఎన్ రాజు, (పెంకులరాజు) పెద్దిరెడ్డి చిట్టిబాబు, గొర్ల రాజబాబు, మద్దూరి నారాయణరావు, విలియం కేరి, జానకి శ్రీను, అమలకంటి అబద్ధం, కొప్పిశెట్టి బుజ్జి, కల్లేపల్లి బాబ్జి రాజు, గుర్రం రామకృష్ణ గోసల శ్రీకాంత్, పద్దు, గింజల లక్ష్మణరావు, పెద్దిరెడ్డి శ్రీను, కందుల వెంకటేశ్వరరావు, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ), గొట్టివాడ బాబ్జి, నల్లల వెంకట్రాజు, వైబోయిన వెంకటరమణ, చిక్కాల శ్రీను తదితరులు ఉన్నారు.

## అరకులోయ ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య

అరకులోయ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో మంగళవారం 9వ తరగతి చదువుతున్న కె.వసంత అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పాఠశాల యాజమాన్యం అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం ఖంర్డుమ్ పంచాయితీ ఒంబి గ్రామానికి చెందిన కే.వసంత అరకులోయ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో 9 వ తరగతి చదువుతుంది. విద్యార్థిని వసంత తన స్వగ్రామం ఒంబికి వెళ్లి, తిరిగి మధ్యాహ్నం సమయంలో హాస్టల్‌కు వచ్చి భోజనం కూడా చేయకుండా నేరుగా తన గదిలోకి వెళ్లిపోయింది. కొద్ది సేపటి తర్వాత వసంత గది వద్దకు వెళ్ళిన తోటి విద్యార్థినీలు, వసంత ఉరివేసుకుని ఉండడం గమనించి, పాఠశాల ప్రిన్సిపాల్‌కు తెలియజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పాఠశాల యాజమాన్యం విషయాన్ని పోలీసులకు తెలియపరిచారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. కాగా విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అరకులోయ ప్రాంతీయ వైద్య విధాన పరిస్థితికి తరలించారు. ఇదిలా ఉండగా విద్యార్థిని వసంత ఏ కారణం చేత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందో వివరాలు తెలియాల్సి ఉంది. విద్యార్థిని ఆత్మహత్య గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో విషాదాన్ని నింపింది.

## బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి...

హుకుంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



బాలికలు బాల్య వివాహాలపై మొగ్గుచూపకుండా చదువుల పట్ల శ్రద్ధ కలిగించేటట్టు తల్లిదండ్రులు బాలికలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో వెంకటరావు పేర్కొన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం ఆడపిల్లను కాపాడుదాం ఆడపిల్లను చదవనిద్దాం అనే కార్యక్రమం నిర్వహించి బాల్యవివాహాలపై అవగాహన చేపట్టారు. బాలికలు చిన్న వయస్సులో పెళ్లి చేస్తు మానసిక ఎదుగుదల లేక అనారోగ్యం పాలవుతారని తెలిపారు. చిన్న వయస్సులో పెళ్లి చేయటం మూలంగానే బరువు తక్కువ ఉన్న పిల్లలు, అనారోగ్యవంతమైన పిల్లలు పుట్టి కొన్ని రోజులకు మృతి చెందుతున్నారని దీనిని తల్లిదండ్రులు, బాలికలు గుర్తించాలని ఆయన కోరారు. అధికంగా గర్భిణులు ప్రసవం అయినా వెంటనే తల్లి పిల్ల ఎందుకు మృతి చెందుతున్నారంటే అంటే బాల్యవివాహాలే కారణం అని అన్నారు. పాఠశాలల్లో చదువుకోనే విద్యార్థిణులు తమ స్నేహితులకు కానీ గ్రామాల్లో కానీ చిన్న వయస్సులో పెళ్లి చేస్తుంటే వెంటనే ఉపాధ్యాయులకు, అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు. విద్యార్థిణులు చదువు తప్ప మరే ఏచెడు ఆలోచనలు పెట్టుకొవద్దని, ఫోన్లు వినియోగం మానుకోవాలని ఆయన సూచించారు. ఇకపై నైనా విద్యార్థినులు బాల్యవివాహాల వలన జరుగు అనర్థాలపై అవగాహన పెంపొందించుకొని తోటి బాలికలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి తమ బంగారు భవిష్యత్ మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సతీష్, ఐసీడీఎస్ సీడీపీవో బాలచంద్రమణిదేవి, పీహెచ్‌సి డా.గాయత్రి, ఆర్ఐ సీతాదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, మహిళ పోలీసులు, అంగన్వాడి వర్కర్స్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉమ్మడి విశాఖ జిల్లాకు 6 పతాకాలు

హుకుంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉమ్మడి విశాఖ జిల్లాకు 6 పతాకాలు వచ్చాయని కోచ్‌లు నందక దొర రామారావు, హుస్సేనులు తెలిపారు. ఈనెల 10,11, తేదీలో మన్యం జిల్లా పార్వతీపురంలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో 30 కేజీల విభాగంలో హుకుంపేట మండలం బంగారం గరువు గ్రామానికి చెందిన వరబోయిని యువరాజు బంగారు పతాకం సాధించగా కొయ్యూరు మండలానికి చెందిన 65 కేజీల విభాగంలో మర్రి శ్రీను సిల్వర్ పతాకం సాధించారు. కొత్త పాడేరు గ్రామానికి చెందిన గణేష్ 60 కేజీల విభాగంలో బంగారు పతా కం సాధించాగా 50 కేజీల విభాగంలో భరత సిల్వర్ మెడల్ సాధించగా 80 కేజీల, 60 కేజీలు విభాగంలో హరికృష్ణకు గోల్డ్ మెడల్ అరవిందుకు సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు. కోచ్ రామారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూనే కాకుండా తన ఆత్మ రక్షణ కోసం తన ప్రాణాన్ని ఎలా కాపాడుకోవాలో శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు.

## సత్య కళాశాల గ్రౌండ్స్‌లో కిక్ బాక్సింగ్‌పై కోచింగ్

### విద్యార్థులకు బంగారు, రజిత పతకాలు



మాధవధార, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో పవర్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కోచ్ సంతోష్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఇటీవల ఫిబ్రవరి 10,11 తారీకులు 2024లో పార్వతీపురంలో జరిగిన ఒకటవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అమెచ్యూర్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఐదు మంది విద్యార్థులు బంగారు పతకాలు, ముగ్గురు రజిత పతకాలు పొందారు. ఈ పోటీలను పార్వతీపురం కిక్ బాక్సింగ్ అసోసియేషన్, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్ గవ్నమెంట్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు సం యుక్తంగా నిర్వహించారు. బంగారు పతకాలు మిస్టర్ యూ.దుర్గా రవి 48 కేజీలు, 105 పౌండులు, మిస్టర్ ఎ.చంద్ర మౌళి 54కేజీలు, 118 పౌండులు, మిస్టర్ ఆర్.వంశీ వరుణ్ 48కేజీలు, 105 పౌం డులు, మిస్టర్ పి.భార్గవ్ 50 కేజీలు,110 పౌండులు, మిస్టర్ ఎన్.మధు 55 కేజీలు, 122 పౌండులు, రజిత పతకాలు మిస్టర్ పి.హేమంత్, 48 కేజీలు, 105 పౌండులు, మిస్టర్ కే.శివ గణేష్, 61 కేజీలు, 135 పౌండులు, మిస్టర్ వై.భూలోక్, 57 కేజీలు, 126 పౌండులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయిదేవ మణి, కళాశాల ఎన్‌సిసి ఆఫీసరు ఎం.ఉదయ్ కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.

## సీతంలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం



మాధవధార, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు, మహిళా చైతన్యానికి, స్వతంత్ర వ్యక్తిత్వానికి ప్రత్యేక సరోజినీ నాయుడు మహిళల అభివృద్ధిలో భారతీయ సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా ఆమె పోషించిన కీలక పాత్రకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న ఆమె జన్మదినాన్ని భారత ప్రభుత్వం జాతీయ మహిళా దినోత్సవంగా 2014లో ప్రకటించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్‌రావు మాట్లాడుతూ మహిళలందరూ సరోజినీ నాయుడు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని మీరంతా వృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.5 లక్షలతో నూతన సీసీ రోడ్డు శంకుస్థాపన : దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామీ

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారుల పంచాయితీ కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి నూతనంగా సిసి రోడ్డును గౌరవ దారుల సర్పంచ్ వాంగి పాండురంగ స్వామి చేతుల మీదగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులతో 115 మీటర్ల సిసి రోడ్డును ఐదు లక్షల వ్యయంతో వేయిస్తున్నామని సర్పంచ్ తెలియజేశారు. సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ సీసీ రోడ్డు నాణ్యతతో వేయాలని ప్రత్యేకంగా అధికారులు పనుల దగ్గర పర్యవేక్షించాలని సర్పంచ్ తెలిపారు. దారాల సెగ్మెంట్ ఎంపీటీసీ పాంగి మల్లికార్జునరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎస్ గిరీష్ దొర, పంచాయితీ కార్యదర్శి జి.అర్జయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓపిఎస్ సాధన కోసం పోస్టు కార్డు క్యాంపెయిన్: యుటిఎఫ్



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

పాత పెన్షన్ సాధన కోసం దశల వారీ కార్యాచరణలో భాగంగా యుటిఎఫ్ వివిధ పార్టీల రాష్ట్ర అధ్యక్షులకు పోస్ట్ కార్డులు రాసే కార్యక్రమం చేపడుతున్నామని యుటిఎఫ్ ముంచంగిపుట్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమరెడ్డి రాజు సీసా గోపిలు అన్నారు. ముంచింగిపుట్ మండల కేంద్రంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మంగళవారం ఓట్ ఫర్ ఓపిఎస్ వాల్ పెయింటింగ్స్ ప్రారంభ సందర్భంగా యుటిఎఫ్ అల్లూరి జిల్లా కార్యదర్శి మొశ్యా ధర్మారావు మాట్లాడుతూ నిన్న ప్రకటించిన డీఎస్సీ 2024 నోటిఫికేషన్‌లో అప్రెంటిస్ విధానంపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. పెన్షన్ సాధన కోసం రాష్ట్రంలో అనేక పోరాటాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం శోచనీయం అన్నారు. ఈ నేపథ్యంలో పాత పెన్షన్ న్యాయమైన డిమాండ్ సాధన కోసం యుటిఎఫ్ మరో పోరాటానికి సిద్ధమైందని అన్నారు. ప్రజా మద్దతును కూడా గట్టేందుకు యువత, నిరుద్యోగులు, చిరుద్యోగులు, ప్రజల్లోకి పాత పెన్షన్ ప్రయోజనాలను తెలియజేయుటకు వెళ్ళనున్నట్లు పేర్కొన్నారు. ముంచంగిపుట్ మండల యుటిఎఫ్ అధ్యక్షులు సమరెడ్డి రాజు, ప్రధాన కార్యదర్శి గోపి మాట్లాడుతూ పెన్షన్ అనేది జీవించే హక్కు నిస్తుందని, కాబట్టి పాత పెన్షన్ ఓపిఎస్ పునరుద్ధరిస్తామని ఈ ఎన్నికల్లో నిర్దిష్ట హామీ ఇచ్చి తమ తమ మేనిఫెస్టోలలో చేర్చి అధికారంలోకి రాగానే మొదటి సంతకం పెడతామనే వారికి, అలాంటి పార్టీలకే ఓటేస్తామని తెలిపారు. కనుకనే పోస్ట్ కార్డులు ఆయా రాష్ట్ర నాయకులకు పంపిస్తున్నామని చెప్పారు. మండల, జిల్లా స్థాయి పార్టీ నాయకులను కలిసి ఈ విషయంపై చర్చించి రానున్న రోజుల్లో ఓట్ ఫర్ ఓపిఎస్ నినాదంతో ప్రజలందరినీ చైతన్యపరిచి ముందుకు సాగుతామని అన్ని ముఖ్యమైన కూడల్లలో, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గోడపత్రికలు అంటిస్తామని, ఓపిఎస్ నినాదాలను వివిధ ప్రముఖ కూడళ్లలో రాయిస్తామని, ఓట్ ఫర్ ఓపిఎస్ అనే చైతన్య నినాదంతో కలిసి వచ్చే అన్ని సంఘాలను, పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకొని దశల వారి ఐక్యోద్యమం చేపడుతామని రానున్న ఎన్నికల్లో ఓపిఎస్ అనేది తప్పనిసరిగా అజెండాగా మారాలని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల మోసపూరిత హామీలు ఇచ్చి తుంగలో తొక్కే నాయకులకు గుణపాఠం నేర్పేలా ఉద్యమం ఉంటుందని తెలిపారు. ఈ రెండు రోజుల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఓట్ ఫర్ ఓపిఎస్ గోడ ప్రతులను అంటించి ప్రచారం చేస్తామన్నారు. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర కార్యాలయాలకు కార్డు క్యాంపెయిన్, మండల స్థాయి నాయకులకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. 25 నుంచి 28 వరకు జిల్లా స్థాయి రాజకీయ నాయకులకు వినతి పత్రాలు ఇవ్వటం, మార్చి 15 నుండి 30 వరకు నియోజకవర్గాల్లో ఉన్న అన్ని పార్టీల అభ్యర్థులకు వినతులు, బహిరంగ చర్చా వేదికలు నిర్వహిస్తామన్నారు. అన్ని నియోజకవర్గాలలో ద్విచక్ర వాహన ర్యాలీలు చేపడతామన్నారు. కార్యవర్గం సూర్యనారాయణ, పుండరీ, వీరన్న, అవినాష్, ధనుపతి, గణేష్, క్రిష్ణ, లకే దాసు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో ఈసీ సమావేశం



యలమంచిలి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

యలమంచిలి మండలం మహిళా సమైక్య కార్యాలయం నందు నెలవారి ఈసీ సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అనకాపల్లి జిల్లా డిఆర్డిఏ సంచాలకులు శశిదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో చేపడుతున్న వివిధ జీవనోపాదులపై సమీక్ష చేశారు నెలవారి అజెండా ప్రకారం సమీక్ష నిర్వహించారు. ఆరోగ్యశ్రీ ఎలక్షన్ కమిషన్ సంబంధిం చిన యాప్లు డౌన్లోడ్ చేయించి పూర్తిగా సమాచారాన్ని వివరించారు. మండలం సమైక్య మరింత ఆదాయం పెంచే కార్యక్రమాలపై విశ్లేషణ చేసి రిపోర్ట్ తయారు చేసుకోవాలని దానిపైన చర్చించు కోవాలని ఈసీ సభ్యులకు సూచించారు. అనంతరం రోడ్డు భద్రతపై జివిఎస్టి రోడ్ లైన్ కొత్తూరు జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యలమంచిలి క్లస్టర్ ఏరియా కో-ఆర్డినేటర్ సిహెచ్ సత్యవేణి ఏపీఎం ఇస్తే రాని శ్రీనిధి మేనేజర్ కరుణానిధి ఎల్‌సిజి రమణ సీసీలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ టు కార్యక్రమం

యలమంచిలి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పులపర్తి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ టు కార్యక్రమాన్ని ఎంపీపీ బోదుపు గోవింద్ మంగళవారం ప్రారంభించారు. బోదుపు గోవింద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగన్ అన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమం ద్వారా ఎన్నో రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పలనాయుడు, పులపర్తి సర్పంచ్, వైఎస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, రాజు, నాయకులు కార్యకర్తలు అభిమానులు సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి




యలమంచిలి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలంటూ మంగళవారం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఏసుదాసు మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సమ్మె చేపడితే ప్రభుత్వం వారి డిమాండ్లను అంగీకరించిందని కానీ దానికి సంబంధించిన జీవో ఇంతవరకు విడుదల చేయలేదని తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.

## నిజమైన ప్రేమికులకు కలిసిన రెండు హృదయాలే మరో ప్రపంచం

### నేడు ప్రేమికుల దినోత్సవం





వి.ఆర్.పురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

నిజమైన ప్రేమికులకు కలిసిన రెండు హృదయాలే మరో ప్రపంచమని చెప్పటంలో ఎలాంటి సందేశం లేదు. అలాంటి రెండు లేత హృదయాలకు సుఖము, దుఃఖం రెండు సమానమే. ప్రేమ పేరిట దగ్గరైన రెండు హృదయాలు ఎడబాటును ఎట్టి పరిస్థితుల్లోను భరించలేవు. ప్రేమ పేరిట దగ్గరైన రెండు హృదయాలను ఎవరైనా, వేరు చేయాలని ప్రయత్నిస్తే, ప్రేమికులు తట్టుకోలేరు. బ్రతికితే కలిసి బ్రతకాలి, లేదంటే కలిసే చావాలనే పట్టుదల ప్రేమికుల్లో నరనరాన వేళ్లేసుకుంటుంది. తమ ప్రేమకు కోసం, ప్రేమికులు తీసుకునే నిర్ణయాలు ఇందుకు నిర్వచనంగా నిలుస్తుంటాయి. తమ ప్రేమ జయిస్తే! ఇద్దరు ఒక్కటై ఈ ప్రపంచంలో సంతోషంగా జీవిస్తుంటారు. అదే వారి ప్రేమ విఫలమైతే, ఆత్మ హత్యలకు పాల్పడి తమ నూరేళ్ళ జీవితాలను అర్థాంతరంగా ముగించి, వారితోపాటు పేగు బంధాలను దుఃఖ: సాగరంలో ముంచి వెళ్తుంటారు.

### వాలెంటైన్ డే ఎలా పుట్టిందంటే...!

క్రి.శ 270సంవత్సరంలో రోమన్ దేశంలో చక్రవర్తి రెండో క్లాడియస్ తమ పౌరులను యుద్ధవీరులుగా తీర్చిదిద్దేందుకు అక్కడ పెళ్ళిళ్ళను నిషేదించాడు. వాలెంటైన్ అనే ఆదేశ పౌరుడు చక్రవర్తి శాసనాన్ని దిక్కరించి, ప్రేమికులను ఒక్కటిచేసి పెళ్ళిళ్ళు జరిపించాడు. దీంతో ఆగ్రహించిన చక్రవర్తి వాలెంటైన్‌ను ఉరిశిక్ష ఖరారు చేసి జైల్లో బందించాడు. చెరసాలలు, ఉరితాళ్ళేవి ప్రేమను ఆపలేవన్న చందంగా, వాలెంటైన్ చెరసాల్లో తన కిటికి వైపు వాలిన పూల మొక్కను వంచి తన రక్తంతో, వాలెంటైన్‌ను గుర్తుంచుకోమంటూ రాసి జైలర్ కూతురికే పంపాడు. వాలెంటైన్ స్మృత్యర్థం ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 14న ప్రపంచంలోని అనేక దేశాల్లో ప్రేమికులు ప్రేమికుల దినోత్సం జరుపుకుంటున్నారు.

### ప్రేమ అనే రెండక్షరాలకు ప్రాణం పోసి, ప్రపంచానికి సందేశం ఇచ్చాడు......

వాలెంటైన్ ప్రేమికులకు ప్రాణభయం అక్కరలేదని ఆనాడే చెప్పకనే చెప్పి, ప్రేమ అనే రెండక్షరాలకు ప్రాణంపోసి, ప్రపంచానికి సందేశం ఇచ్చాడు. ప్రేమ కోసం పెద్దలను ఎదురించి, కులాల కట్టుబాట్లు, మతాల మూఢ విశ్వాసాలను కాదని, అయిన వాళ్ళను, ఆప్తులను, బంధాలను, అనుబంధాలను తృణప్రాయంగా వదులుకొని, కలిసిన రెండు వృధయాలతో, ఒక్కటై కష్ట సుఖాలను పంచుకుంటు, ఎందరో ప్రేమికులకు ఆదర్శంగా నిలుస్తున్న నిజమైన ప్రేమికులందరికి ప్రభాతవార్త అందిస్తుంది వాలెంటైన్ డే శుభాకాంక్షలు. ప్రేమిద్దాం! ప్రేమించబడదాం!! ప్రేమికులను గౌరవిద్దాం !!!

## పంచాయితీ పార్కా... ఆటో స్టాండా....

చోడవరం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త





చోడవరంలో గవర్నమెంట్ హాస్పి టల్ ప్రక్కన పార్క ఆటో నిలుపుదల చేసే స్థలమా అని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు చోడవరం లో సుమారు 60సం.ల పైన దాతల సహకారంతో పార్కు నిర్మించారు. కోసర్ల సీతారామయ్య విజ్ఞపు రాజేశ్వ రరావు సహకారంతో అప్పట్లో పార్కు నిర్మాణం చేపట్టారు. పార్కులో వాటర్ ఫౌంటెన్‌లు విద్యుత్ దీపా లతో పచ్చటి మొక్కలతో, పార్కులో రేడియో చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేది తరువాత మల్లు నాయుడు సర్పంచ్ అయిన తర్వాత పార్కు రీ మోడల్ చేసి అత్యాధునిక హంగులతో పూర్వ వైభవం తీసుకు వచ్చారు. రాను రాను అది పంచాయితీ మెయింటెన్ చేయకపోవడంతో అసాంఘిక కార్యకలా పాలకు చోటుచేసుకుంది. ప్రజలు పూర్వ వైభవం తీసుకువచ్చేలాగా ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వజ్రగడలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్

మాకవరపాలెం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలోని పోలింగ్ స్టేషన్లు పరిస్థితిని నేరుగా పరిశీలించినట్లు తహశీల్దార్ బి.మురళి మోహన్‌రావు తెలి పారు. ఈమేరకు మంగళవారం మండ లంలోని వజ్రగడ కొండలఅగ్రహారం బయ్య వరంతో పాటు సుమార్ 11పోలింగ్ స్టేషన్లు సిబ్బందితో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు ఉన్నతస్థాయి అధికారులు అదేశాలు మేరకు ప్రతీ పోలింగ్ స్టేషన్ పరిశీలించడం జరిగిందన్నారు. పోలింగ్ స్టేషన్‌లో కరెంటు మంచినీరు బాత్‌రూమ్‌లు వంటి వసతులు కల్పించడం జరిగిందన్నారు. మరికొన్ని పోలింగ్ స్టేషన్లు పరిదిలో చిన్నపాటి మరమ్మత్తులు శరవేగంగా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కె.శంకర్‌రావు అయా పోలింగ్-స్టేషన్ పరిదిలోని పంచాయితీ కార్యదర్శులు గ్రామరెవిన్యూ అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంతలో హల్‌చల్ చేస్తున్న లేడీ కిలాడీలు -లబోదిబో అంటున్న వ్యాపారులు

మాకవరపాలెం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మండల కేంద్రం మాకవరపాలెం వారపు సంతలో మహిళా కిలాడీలు హల్‌చల్ చేస్తున్నారు. ఈమేరకు మంగళవారం మాకవపాలెం వారపు సంతలో గుర్తితెలియని మహిళలు గుంపులా వచ్చి షాపుల వద్ద వస్తువులు కొనుగోలు చేస్తున్నట్లు నటించి మాయచేస్తున్నారు. మహిళా కిలాడీలు ప్రతీ మంగళవారం సంతరోజుతో పాటు మిగిలిన రోజుల్లో సైతం వారు మాకవరపాలెం చుట్టు ప్రక్కల గ్రామాల్లో విచ్చల విడిగా తిరుగుతూ ప్రజలను భయబ్రాంతులు చేస్తున్నారు. వీరు ముందుగా ఏదైనా వస్తుకావాలని షాపుయజమానిని అడుగుతారు. వస్తువు అక్కరలేదని తిరిగి ఇచ్చేక్రమంలో తాము ఇచ్చినరూ,500నోటు ఇవ్వాలని దుమాయిస్తారు. దీంతో యజమానితో వాగ్వివాదం చేస్తున్న సమయంలో వీరితోపాటు వచ్చిన మరి కొంతమంది మహిళలు అక్కడకు చేరుకొని షాపుయజమానిపై విరుచుకు పడతారు. దీంతో చేసేదిలేక షాపుయజమాని అడిన మొత్తం సొమ్ము చెల్లించవలసి వస్తుంది. ఇదే పరిస్థితి గత కొన్ని నెలలుగా కొనసాగుతున్నా షాపులు యజమానులు సిగ్గుపడి బయటకు చెప్పలేక పోతున్నారు. ఇదే క్రమంలో ఈరోజు కూడా వారపు స ంతలో లేడీ-కిలాడీలు హల్‌చల్ చూస్తుంటే ప్రభాతవార్త గుర్తించి వారి వెంటబడి వారి పోటొను తీయడం జరిగింది. వారిని పట్టుకునేందుకు సంతలో కొంతమంది ప్రయత్నించే క్రమంలో అదిగమనించిన దొంగ లేడీ కిలాడీలు అటో ఎక్కి నర్సీపట్నం వైపు వెళ్లిపోవడం జరిగింది. ఇది ఇలా ఉండగా చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు ఇదే విషయమై గుసగుసలాడు తున్నారు. సంతలో నిత్యవసర సరుకులు కొనే సమయంలోను చేపల మార్కెట్‌లోను మహిళలు వారితోపాటు కొంతమంది పురుషులతో కలిసి సంతకువచ్చిన వారి జేబులు ఖాళీచేస్తున్నట్లు చెబుతున్నారు. జిల్లాలోనే గుర్తింపుఉన్న మాకవరపాలెం మంగళవారం వారపు సంతలో కనీసం ఒకరు ఇద్దరు పోలీసులు ఉండేవారు. ప్రధాన రోడ్డులో నిత్యం రద్దీగా ఉంటూ వచ్చిపోయే వాహనాలు రాకపోకలు సులువు సాగేవి. అదే విధంగా వారపు సంతలో ఎటువంటి దొంగతనాలు మోసాలు జరిగితే పోలీసులకు చెప్పుకునే అవకాసం ఉండేది. ఇటీవల స్థానిక పోలీస్-స్టేషన్‌లో ఉన్న సిబ్బంది తక్కువ కావడం, ఉన్నసిబ్బందికి ఇతర ప్రాంతాలకు డ్యూటీలు వేయడం జరుగుతుందంటూ వారపు సంతపై పోలీసులు సీత కన్నువేయడం సరికాదంటూ సర్వత్రాచర్చించు కుంటున్నారు. ఏది ఏమైన వారపు సంతలో ఇటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా ఉండాలంటే కనీస ం వారపు సంతరోజునైనా పోలీసులు అందుబాటులో ఉండే ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## టీచ్ టూల్ ఫిర్కి విధానంలో ప్రధానోపాధ్యాయులకు అవగాహన

మాకవరపాలెం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



విధ్యార్ధులకు నాణ్యమైన విధ్యను అందించడానికి చక్కని పర్యవేక్షణ ఎంతో సహాయపడుతుందని కోర్స్ కో-అర్డినేటర్ ఎంఇఒ-2 మూర్తి అన్నారు. ఈమేరకు మంగ ళవారం మాకవరపాలెం మండల పరిషత్ సమా వేశమందిరంలో 7మండలాల ఉన్నత పాఠశాలల ప్రదానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు డివిజనల్ స్థాయిలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టీచ్ టూల్,ఫిర్కి ఐఎఫ్పి,డిజిటల్ ఇనిషియేటీవ్ మిస్‌కాన్సెప్షన్ పోస్టల్ తదితర అంశాలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవిద్యాశాఖ అదేశాల మేరకు జరిగే కార్యక్రమంలో మూర్తి మాట్లాడుతూ విధ్యార్ధుల్లో ఉన్నతమైన అంశాలు బోధనలో నూతన పోకడలు అత్యాధునిక సాంకేతికత అవలంభించడం వలన మంచి ఫలితాలువస్తాయన్నారు. రిస్సోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన గబ్బాడ ప్రదానోపాధ్యాయులు సి,హెచ్ సత్యన్నారాయణ వ్యవహరించగా టీచ్ టూల్ ఫిర్కిజిల్లా కో-అర్డినేటర్ పూర్ణచంద్రరావు కార్యక్రమంలో పాల్గొని ప్రదానోపాధ్యాయుల సందేహాలను కార్యక్రమంలో మాకవరపాలెం మండలంతోపాటు కోటవురట్ల రోలుగుంట నర్సీపట్నం నాతవరం గొలుగొండ రావికమతం మండలాలకు చెందిన జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## 19న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

### కొయ్యూరు ఎంపిడిఓ లాలం సీతయ్య




కొయ్యూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త

ఈనెల19న మండలపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఉదయం 11గంటలకు మండల పరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్టు ఎంపిడిఓ లాలంసీతయ్య ఒకప్రకటనలో తెలిపారు. మండలపరిషత్ అధ్యక్షులు బడుగురమేష్ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు,ఎంపిటిసిలు,సర్పంచులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు విధిగా హాజరుకావాలని ఎంపిడిఓ లాలంసీతయ్య కోరారు.

## 17న 'షిరిడిసాయి'ఆలయ 19వవార్షికోత్సవం

### ఉపాధ్యాయుడు ఆంద్రగణేష్, లక్ష్మి దంపతులచే 'అన్నసమారాధన'

కొయ్యూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త



ఈనెల17న మండలంలోని శింగవరంలోని షిరిడిసాయిబాబా ఆలయ 19వార్షికోత్సవం నిర్వహించేందుకు ఆలయకమిటి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు ఇప్పటికే ఆలయక మిటి సభ్యులు ఆలయాన్ని ముస్తాబుచేసారు. వార్షికోత్సవం సంధర్బంగా ప్రత్యేకపూజలు, హోమాలు నిర్వహించేందుకు సన్నా హాలు చేస్తున్నారు. ఉదయం గం.5.15ని.లకు ప్రభాత సేవ, గం.6.15ని.లకు చందనాభిషేకం, విభూతి అభిషేకం, గం7.30ని.లకు అష్టోత్తర పూజాకార్యక్రమం, గం. 9.30ని .లకు గణపతిహోమం, సాయిగాయిత్రిహోమం, పూర్ణాహుతి, మధ్యాహ్నం 12గంటలకు మధ్యాహ్న హారతి, అనంతరం వార్షికోత్సవం సంధర్బంగా ఆలయప్రాంగణంలో శింగవరం గ్రామానికిచెందిన ఉపా ధ్యాయుడు ఆంద్రగణేష్,లక్ష్మి దంపతుల ఆర్ధికసాయంతో పెద్దఎత్తున అన్నసంతర్పణ నిర్వహిం చనున్నారు. సాయంత్రం మూడుగంటలకు వస్త్రదానం,పల్లకిసేవ, గం.6.15ని.లకు సంధ్యాహారతి, రాత్రి గం.8.30ని.లకు పవళింపుసేవ, రాత్రి గం.9.30ని.లకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నట్టు వివరించారు. ఈ వార్షికోత్సవానికి భక్తులు పెద్దఎత్తున హాజరై బాబావారి ఆశీస్సులు పొందాలని ఆలయ, ఉత్సవకమిటి సభ్యులు కోరుతున్నారు. ఈమేరకు ఇప్పటికే కరపత్రాల ద్వారా ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

## ఆదుకునే 'హృదయాని'కే 'ఆపద'వచ్చింది..!

### నే(దా)త అనిశెట్టి చిరంజీవిని పరామర్శిస్తున్న అభిమానులు



కొయ్యూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త

పరులకు కష్టమొస్తేచాలు కరిగిపోయే, ఆపద వచ్చిందంటేచాటు ఆదుకునే 'హృదయాని'కే ఇప్పుడు ఆపద వచ్చింది,నిత్యం ఏదోఒక సేవాకార్యక్రమం చేసే టిడిపినేత ,కోవిడ్19టీం అధ్యక్షుడు అనిశెట్టిచిరంజీవి అకస్మాత్తుగా గుండెసంబంధిత సమస్యకు గురవడం అభిమానులను, పలువురు నేతలను విస్మయానికి గురిచేసింది. విశాఖ పట్నంలో చికిత్స పొంది వచ్చిన అనిశెట్టిచిరంజీవిని రాజకీయ పార్టీలకతీతంగా పలువురు అభిమానులు వెళ్లి పరామర్శి స్తున్నారు. ఆసుపత్రులలో రోగులకు రక్తం కావాల్సివస్తే చాలు హుటాహుటిన వారికి అనిశెట్టిచిరంజీవి రక్తాన్ని సమకూర్చిన సంధర్భాలు ఎన్నోఉన్నాయి. కోవిడ్19 సమయంలో ఇతని నేతృత్వంలోని 'మేముఉన్నాము'చేసిన సేవలు ఎన్నో అందరికీ విధితమే, అలాగే నియోజకవర్గంలో ఎక్కడ అగ్నిప్రమాదం వంటి విపత్తులు సంభవించినా బాధితులను ఆదుకోవడంలో అనిశెట్టిచిరంజీవి ముందువరసలో ఉంటారన్నది అందరికీ తెలిసిన నగ్నసత్యమే. అందులేదు, ఇందుగలదు అని సందేహం లేకుండా, ఎందెందుచూసినా అనిశెట్టిచిరంజీవి చేసిన సాయాలు, సేవలు అందందు కనబడుతూనే ఉంటాయి. అటువంటి వ్యక్తి అకస్మాత్తుగా అనారోగ్యంపాలయ్యారని తెలుసుకున్న అభిమానులు విచారం వ్యక్తంచేస్తూ, త్వరితగతిన కోలుకోవాలని, యధామాదిరిగా 'చిరంజీవి'గా వర్ధిల్లాలని అభిమానులు మనస్సులోనే మదనపడుతున్నారు.

## రూ.74లక్షలు విలువగల 238 కేజీల గంజాయి స్వాధీనం...

### జోలాపుట్టుకు చెందిన వ్యక్తి అరెస్టు -బొలెరో పికప్ వాహనం సీజ్

పాడేరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు జిల్లా ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్సుమెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ డిటిఎఫ్ పాడేరు సిబ్బంది అలాగే మధ్యవర్తి సమక్షంలో మంగళవారం సాయంత్రం పాడేరు మండలం చింతలవీధి జంక్షన్ వద్ద నిఘా పెట్టి గంజాయితో వస్తున్న బొలెరోపికప్ ఎపి31 టిఎ8109 నెంబరుగల వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా రూ/- 74 లక్షల రూపాయలు విలువ గల 738 కేజీల గంజాయి అక్రమ రవాణా బయటపడింది. దీంతో గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన స్మగ్లర్లు ఒరిస్సా రాష్ట్రం జోలాపుట్టు గ్రామానికి చెందిన పాంగి గురు(34) అరెస్టు చేసినట్టు పాడేరు స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్‌బ్యూరో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సతీష్ మంగళవారం తెలిపారు. మధ్యవర్తి ఇచ్చిన సమాచారం మేరకు మరో నలుగురు వ్యక్తుల ప్రమేయం గంజాయి అక్రమ రవాణాతో సంబంధం ఉందన్నారు. వారి ప్రోపర్టీని వారిపై తదుపరి చర్యలు నిమిత్తం పాడేరు ఎస్ఈబి స్టేషన్‌లో అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్సుమెంట్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గంజాయి నిర్మూలించడానికి ప్రత్యేకబృందాలనుఏర్పాటుచేసినట్టు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన పథకం ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు హెచ్‌ఎంలకు ఆదేశాలు



పాడేరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త

మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్దలో గుడ్లు,చిక్కి,రాగిజావ సరఫరా అలాగే రోజూ వారీ మెనూ ప్రకారం ఖచ్చితంగా మధ్యాహ్నం భోజనంలో అమలు చేయాలని జిల్లా విద్యావాఖ అధికారి పి. బ్రహ్మాజీరావు ఆదేశించారు. మంగళవారం పాడేరు శ్రీకృష్ణాపురం బాలికల ఆశ్రమ పాఠశాలలో అన్ని మేనేజ్‌మెంట్ల ప్రధానోపాధ్యాయులతో అత్యవసర సమావేశం పాడేరు మండల విద్యాశాఖ అధికారి ఎస్.రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మిడ్‌డే మిల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.అప్పారావు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకంలో వంట కార్మికుల బిల్లులు,శానిటేషన్ వర్కర్ల డ్యూటీ సర్టిఫికేట్లు నిర్ణయించిన సమయానికి కార్యాలయానికి సబ్‌మిట్ చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే ప్రతీ రోజూ పిల్లలకు సంబందించి మిడ్‌డేమీల్ హాజరు యాప్‌లో వేయాలని,ప్రతీ రోజూ మెనూ తో పాటు టాయిలెట్స్ ఫోటోస్‌ను యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. పాడేరు మండల విద్యావాఖ అధికారి ఎస్.రామచంద్రరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని,సమయానికి ఆన్‌లైన్‌లో హాజరు నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకూ పిల్లలకు జరిగిన పరీక్షలుఅన్ని వాటి మార్కులుఅప్‌లోడ్‌చేయాలని ఎంఈఓ ఆదేశించారు. అలాగే డిజిటల్‌తరగతులు అన్ని హైస్కూల్స్ మరియు అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు నిరంతరం కొనసాగించాలన్నారు. పిల్లలకు ఇచ్చిన బైజ్యూస్ టేబ్స్ ప్రతీ రోజూ వినియోగించి ఆన్‌లైన్ నందు అప్‌లోడ్‌చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారిణి-2 సిహెచ్ సరస్వతీదేవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతీ రోజూ పిల్లలు చేతచేయించిన వర్క్ బుక్ మరియు నోట్ బుక్ ఎప్పటి కప్పుడు కరెక్షన్స్‌చేస్తుండాలని ఎంఈఓ-2 సరస్వతి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## 15న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలచే బిటి రహదారికి శంకుస్థాపన

### మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీ జెడ్డంగి..చిన్నయ్యపాలెం మీదుగా సింగంపల్లి గ్రామం వరకూ 6 కి.మీ.రూ.2.50 కోట్లు ఉపాధిహామీ నిధులుతో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో జరిగే ఈబిటి రహదారి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతులు మీదుగా జరుగుతుందని మండల వైసిపి కన్వీనర్,సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు. ప్రభుత్వ పధక యిళ్ళకు శంకుస్థాపన ఇన్‌చార్జి ఏఇ వెంకటరాజు రాజవొమ్మంగి మండలం చిన్నయ్య పాలెం గ్రామంలో జనధన్ పధకంలో 23 యిల్లు మంజూరైనాయని ఇన్‌చార్జి ఏఇ వెంకట రాజు తెలిపారు. ఈగృహాలకు శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, ఎమ్మె ల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతులు మీదుగా 15 తేదీన జరుగుతుందని వెంకటరాజు,శ్రీనివాస్‌లు అన్నారు.

## నేడు చికిలింతలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ తెలిపారు. సచివాలయం పరిధిలో గల దుర్గా నగర్, మద్ధిబందల,లోతావారివీధి,వెంకటనగరం,పెదగర్రంగి,కరుదేవపాలెం,కొండలింగంపర్తి గ్రామాలకు చెంది అనారోగ్య సమస్యలుతో ఉన్నవారు వచ్చి వైద్యసేవలను పొందాలని డా.యామినిప్రియ, డా.నాగార్జున తెలియజేస్తున్నారు.

## ఒకుర్తిలో స్లాబ్ మీద నుండి జారిపడిన గిరిజన ఉద్యోగి మృతి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ ఓకుర్తి గ్రామంలో ఓయింటి స్లాబ్ పైభాగంలో నిద్రించడానికి ఎక్కి అర్ధరాత్రి కాలకృత్యాలకు దిగే ప్రయత్నం జారిపడిన గిరిజన ఉద్యోగి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ మరణించినట్లు జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 10 తేదీన వాతంగి గ్రామంలో జరిగిన ఓశుభకార్యానికి కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం రమణయ్యపేట గ్రామానికి చెందిన బేలెం రమేష్ (26) సం.వచ్చాడు. రాజమహేంద్రవరం ఆర్ట్ కళాశాలలో రమేష్ అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఆకాలేజీ చదువుకుంటున్న ఓకుర్తి గ్రామానికి చెందిన మణుగుల దుర్గాప్రసాద్ అనే విద్యార్థి ఇంటికి శనివారం రాత్రి రమేష్ వెళ్ళాడు. అదే గ్రామానికి చెంది ఆర్ట్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న లోవరాజు ఇంటి స్లాబ్‌పై భాగంలో రమేష్ నిద్రిస్తూ, అర్ధరాత్రి కాలకృత్యాలకుదిగే ప్రయత్నంలో జారిపడటంతో గాయాలు కాగా జెడ్డంగి పిహెచ్‌సికి తీసుకుని వచ్చి ప్రాధమిక చికిత్స చేసిన తరువాత ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏలేశ్వరం నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అక్కడ వైద్యసేవలు పొందుతూ 13 తేదీన రమేమరణించడం జరిగిందన్నారు. మృతుని భార్య వంతు జ్యోతి పోలీసులకు ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కాకినాడ ఆసుపత్రిలో కుటుంబీకులు, విఆర్వో సత్తిబాబుదొర సమక్షంలో శవపంచనామాను నిర్వహించడం జరిగిందన్నారు. పోస్ట్‌మార్టమ్ అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించామని ఎస్ఐ అన్నారు. మృతునికి 10 నెలలు పాప ఉంది. సెక్షన్ 174 క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ టి. రఘునాధరావు అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్డంగి ఎఎస్ఐ ప్రసాద్, కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.

## వైకుంఠపురం.. ఉర్లాకులపాడు మధ్య ఆర్ అండ్ బి రోడ్డుకు మరమ్మత్తులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం వైకుంతపురం నుండి ఉర్లాకులపాడు గ్రామాల మధ్య ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డు మరమ్మత్తుల ప నులు జరుగుతున్నాయి. ఈవిషయంపై రంపచోడవరం ఆర్‌అండ్‌బి ఏఇ ప్రదీప్‌ను ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా మెయింటినెన్స్ పనుల్లో భాగంగా రూ.8లక్షలు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. రోడ్డు మద్యలో గోతులు పూడ్చటం పనులు మాత్రమే చేస్తారన్నారు. రోడ్డు మార్జిన్లకు గ్రావెల్ వేయడం,తుప్పలు తొలగింపు లేదన్నారు. జెడ్డంగి నుండి కొమరాపురం మీదుగా దుర్గానగర్ వరకూ రూ.30 లక్షలు మెయింటినెన్స్ నిధులుతో 10 కి.మీ. ఆర్‌అండ్‌బి రహదారి మరమ్మత్తులు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## లక్షకు పైగా పశువులకు చికిత్స చేసిన ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్

ఆరిలోవ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీ లలో ఒకటైన ఎస్ఎంఎఫ్ జి ఇండియా క్రెడిట్ కో లిమిటెడ్ తమ 6వ పశు వికాస్ డే (పివిడి)ని నిర్వహించింది. దేశంలో ఒకే రోజు నిర్వహించిన అతి పెద్ద పశు సంరక్షణ శిబిరమిది. ఈ శిబిరాలను 14 రాష్ట్రాల్లోని 460కి పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించారు. 1 లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. భారతదేశంలో 8 కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలు నేరుగా పాడి పరిశ్రమతో సంబంధం కలిగి ఉన్నాయి మరియు శ్రామిక శక్తిలో 70 శాతంకు మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మహిళల కృషిని స్మరించుకునేందుకు, 6వ పశు వికాస్ దినోత్సవాన్ని పాడి పరిశ్రమలో మహిళలు నేపథ్యం తో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈ ఎస్ జీ ఫ్రేమ్‌వర్క్‌లోని సామాజిక కోణాన్ని ప్రతిబింబిస్తుంది.

## దోనెలపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరం గడుఓకుర్తి సర్పంచ్ సవిరాల చంద్రుడు అద్యక్షతన మండల సర్పంచులు సమైఖ్య అద్యక్షులు కొంగర మురళీకృష్ణ ప్రారంబించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ కొంగర మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా ప్రజల వద్ధకే కార్పొరేట్ ఉచిత వైద్యం, పరీక్షలను చేయడం ఒక మంచి కార్యక్రమమని అన్నారు. మండల కోఆప్షన్ సభ్యులు అడపా



కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ సచివాలయం వద్ధ ప్రజలకు అందు బాటులో ఎఎన్ఎమ్, ఫ్యామిలీ డాక్టరు కార్య క్రమం, ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవ లు, తల్లిబిడ్డ వాహనం ద్వారా ఇంటి వరకూ తల్లిబిడ్డను చేర్చడం వంటి అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. 112 మం ది రోగులకు లాగరాయి పిహెచ్‌సి డా.కె.ఉషశ్రీ, స్పెషలిస్టు డా.జీవన్, జెడ్డంగి పిహెచ్‌సి డా.నాగార్జునలు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. 33 మందికి ఆప్తాలమిక్ అసిస్టెంట్ నానాజీ వైద్యపరీక్షలను చేసి 28 మంది కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించారు. ఇద్దరు సాధారణ రోగులు, ఇద్దరు కాటరాక్ట్ సమస్యతో ఉన్నవారిని రిఫర్ చేసామని డా.ఉషశ్రీ తెలిపా రు. దోమతెరలు వినియోగం వలన దోమలు వల్ల వచ్చే వ్యాధులు దరిచేరవని చీడిపల్లి ప్రసాద్ అవగా హన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు సవిరాల చంద్రుడు, కొంగర మురళీకృష్ణ, మండల కోఆప్షన్‌సభ్యులు అడపా కామేశ్వరరావు, డా.ఉషశ్రీ, డా.నాగార్జున, డా.జీవన్, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, పల్లాల సోమరాజురెడ్డి, హెచ్‌వి. డి.చిన్నయ్యమ్మ, అర్జున్‌కుమార్, దీపక, హెల్త్‌అసిస్టెంట్ రామిరెడ్డి, ఎఎన్ఎమ్ కృష్ణవేణి, యం. యల్. హెచ్‌పి.సుష్మ, ఎల్.టి విశ్వారెడ్డి, యం.యన్‌ఓ పి.గోపిరెడ్డి, 104 డిఇఓ యం,శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, కె.సుష్మ, కె.బాగ్యలక్ష్మి, అంగన్వడీలు కేళెల ఆదిలక్ష్మి, కోసూరి రత్నం, గుడ్ల సుందరి, ఆశవర్కర్లు కుంజం దేవి, కుంజం వెంకటలక్ష్మి, బచ్చలి సత్యవతి, గుమ్మడి సుభద్ర పాల్గొన్నారు.

## అంగన్వాడి పోస్టుల భర్తీకై 16న మౌఖికపరీక్ష

### కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి




కొయ్యూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త

మండలంలో ఖాళీగాఉన్న మినీ అంగన్వాడి,హెల్పర్ల పోస్టుల భర్తీకొరకు ధర ఖాస్తులు చేసు కున్న అభ్యర్ధులకు ఈనెల16న పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయంవద్ద మౌఖికపరీక్ష నిర్వ హిస్తున్నట్టు కొ య్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి ఒక తటప్రకటనలో తెలిపారు. ఐటిడిఎపిఓ ప్రకటించిన ప్రకారం మండలంలోని కినపర్తి పంచాయితీ భీమవరం మినీ అంగన్వాడికేంద్రంఅలాగే,జెర్రి.గొంది,మర్రిపాలెం,ఆర్.దొడ్డవరం అంగన్వాడికేంద్రాల హెల్పర్‌పోస్టులభర్తీకై నోటిఫికేషన్ విడుద లచేసిన నేపథ్యం లో ఆయాకేంద్రాలపరిధి అ భ్యర్ధులనుండి ఆరుధరఖాస్తులు వచ్చినట్టు వివరించారు. ఆయా అంగన్వాడి పోస్టులకొరకు ధరఖాస్తు చేసి నవారు మౌఖికపరీక్షకు ముందుగా ఈనెల14న స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో తమ దృవపత్రాల తనిఖీనిమిత్తం హాజరుకావాలని తెలిపారు.

## ఐసిఐసిఐ ఫ్రూగోల్డ్ పెన్షన్ సేవింగ్స్ ప్రారంభం

జగదాంబ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఐసిఐసిఐ ఫ్రూ గోల్డ్ పెన్షన్ సేవింగ్‌సను ప్రారంభించిన ఎఐసిఐసిఐ ప్రుడెన్సియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఐసిఐసిఐ ఫ్రూగోల్డ్ పెన్షన్ సేవింగ్స్‌ను ప్రారంభించింది. ఇది పన్నుప్రయోజనాలను అందించే పెన్షన్ ఉత్పత్తి, కస్టమర్‌లు క్రమబద్ధమైన రీతిలో పొదుపు చేయడానికి, ఆర్థికంగా స్వతం త్ర రిటైర్డ్ జీవితాన్ని గడపడానికి కావాల్సిన రిటైర్‌మెంట్ కార్పస్‌ను రూపిందించడానికి ది వీలు కల్పిస్తుంది. వినియో గదాంలు పెట్టే భద్రత అందించటమే కాకుండాకాంప్లిమెంటరీ హెల్త్ చెకప్‌లు ,పాక్షిక ఉపసం హరణలను సైతం అందిస్తున్న భారతదేశపు మొట్టమెదటి ప్రోడక్ట్. తమ లిక్విడిటీ అవసరాలకు అను గుణంగా మూడు సంవత్సరాల వ్యవధి తర్వాత కస్టమర్‌లుచేసిన పెట్టుబడిలో25శాతం వరకు ఉపసంహరించుకోవచ్చు. ఐసిఐసిఐ ప్రుడెన్సియల్ లైఫ్ ఛీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ శ్రీఅమిత్‌పాల్టా మాట్లాడుతూ దేశంలో వేగంగామారుతున్న కుటుంబ నిర్మాణాలతో పదవీ విరమణ ప్రనాళిక చాలా ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. పదవీ విరమణ అనేది దీర్ఘకాలిక ప్రక్రియ అని, కస్టమర్ల ఆర్థిక మారవచ్చని పరిస్థితులు మారవచ్చని మాకు తెలుసనన్నారు. తమ రిటైర్‌మెంట్ ప్లానింగ్ లక్ష్యాన్ని చేరుకున్నారని నిర్ధారించుకోవడానికి, కాంప్లిమెంటరీ హెల్త్‌చెకప్ ఫీచర్ కస్టమర్‌లకు వారి ప్లానింగ్ ప్రక్రియలో ప్రయోజనం చేకూరుస్తుందని మేము విశ్వసిస్తున్నామన్నారు.

## తన భర్త, కుమారుడుని రక్షించండి

విశాఖసిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త




తన భర్త, కుమారుడిని పులివెందుల నుండి వచ్చామని పోలీసులు చెప్పి బలవంతంగా తీసకొని వెళ్ళారని మహారాణిపేటలో నివాసం ఉం టున్నా పినపాల సరళకుమారి తెలిపారు. మంగళవారం ఆమె టీడీపీ కార్యాయలంలో దక్షి ణ నియోజవర్గం ఇచ్చార్జి గండిబాబ్జితో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము మహారాణి పేటలో స్మామ్రాట్ ఎన్‌క్లేవ్ లో కుటుంబంతో నివాసం ఉంటున్నామని చెప్పారు. అయితే మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో అందరూ ఇంటిలో ఉండగా పులివెందుల నుండి పోలీసులమంటూ కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారని చెప్పారు. సోషల్ మీడియాలో ఏవో తప్పుడు పోస్టులు తన భర్త, కుమారుడు పెట్టారంటూ అభియోగం ఉందని వాటికోసం తీసుకొని వెళ్తున్నామని చెప్పారని అన్నారు. తన భర్త కు 68 ఏళ్ళు వయస్సు ఉండటంతోపాటు గుండెకు సంబంధించి ఇబ్బందులు ఉన్నాయని చెప్పినా వినకుండా వారు తీసుకొని వెళ్ళారని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ విషయంపై విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండిబాబ్జి ,టీడీపీ లీగల్ సెల్ సభ్యులు వెంటనే స్పందించి ఈ సెక్షన్లు 469,471,506 ఐపీసీ సెక్షన్ 66డి యాక్ట్ ఇవన్నీ కూడా మూడు ఏళ్ళు లోపు నేరాలని ,సుప్రీం ఓర్టు వారు గైడ్లెన్స్‌ప్రకారం ఏడు సంత్సరాల లోపు నేరములకు 41ఏ నోటీస్ ఇచ్చి ఎంక్వైరీ చేయవచ్చు కానీ వారిని అరెస్ట్ చేసి భయబ్రాంతులకు గురిచేయవలసిన అవసరం లేదని దీనిపై న్యాయపోరాటం చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ నాయకులు ఎస్‌వి.రమణ,శోభనబాబు, రాజ శేఖర్,పార్ధసారధి,అప్పలనాయుడు,వరప్రసాద్,కార్యాలయకార్యదర్శి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జగన్ దిక్కుమాలిన పాలనకు నిదర్శనం.. ఈగతుకుల రోడ్డు

### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

విశాఖసిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి దివాలకోరు పాలనకు ప్రత్యేక్ష సాక్షి ఈ రోడ్డు అని ఒక గోతలతో కూడిన రోడ్డు ను చూపిస్తూ టీడీపీ జా తీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళవారం పాలకొండ నుంచి కురుపాం శంఖారావం సభలో పాల్గొనేందుకు రోడ్డు మార్గం గుండా వెళ్తు ఈ రోడ్డు పై సెల్ఫీ ఛాలంజ్ చేశారు. ఈ రోడ్డు గురించి అక్కడ స్థానికులను తెలుసుకున్నారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇవ్వకపోవడంతోసగంలో వదిలేసి వెళ్లాడని తెలుసుకున్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లకు రూ 1.80 లక్షల కోట్లు బకాయి పెట్టడంతో ప్రభుత్వం పనులు చేయడం తమవల్ల కాదని గుత్తేదార్లు పరారైపోతున్నారని ఆయన తెలిపారు. అధికార పార్టీ నాయకులకు అడ్డగోలు దోపిడీ తప్ప అభివృద్ధి పనులపై ఆశక్తి లేదని తెలియజేశారు. జగన్ దిక్కుమాలిన పాలనకు ఇంతకుంటే ఏం నిదర్శనం కావాలా అని ప్రశ్నించారు.



కొత్తవలస రైల్వే స్టేషన్‌ను మంగళవారం పరిశీలించిన రైల్వే డిఆర్ఎం సౌరభ్‌ప్రసాద్, తదితరులు

విశాఖపట్నం - ప్రభాతవార్త

# ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు పట్టణం జగ్గయ్యపేటలో గవర్నర్ చేతుల మీదుగా ఆవిష్కృతం కానున్న భారీ జాతీయజెండా



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) నుండి ఆంధ్రప్రదేశ్‌లోకి అడుగు పెట్టటంతోనే దేశభక్తిని ప్రబోధిస్తూ ఆహ్వానం పలుకురీతిలో భారీ జాతీయ జెండా రెపరెపలాడుతూ కనువిందు చేయనుంది. ఈ నెల 16వ తేది ఉదయం గం.10లకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఈచారిత్రాత్మక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మంగళవారం వెల్లడించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం నుండి కోదాడకు పోవు రహదారిలో శాంతినగర్ వద్ద రూ.1.5 కోట్ల నిధులతో దాదాపు 1.50 ఎకరాల స్థలంలో 150 అడుగుల ఎత్తులో దాదాపు 12 నుండి 15 కిలోమీటర్ల వరకు కన్పించేరీతిలో భారీ జాతీయ జెండాను ఏర్పాటుచేయాలన్న విప్ ఉదయభాను సంకల్పం నెరవేరనుంది. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ పాలకపక్ష కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు ప్రత్యేక శ్రద్ధతో ఈకార్యక్రమ నిర్వహణ చేపట్టారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిధిగా, విశిష్ట అతిధిగా ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను విచ్చేయు ఈబృహత్ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, పార్టీ నేతలు విజ్ఞప్తిచేశారు.

# పార్టీ ఫిరాయింపుదారులకు ప్రాధాన్యత ఇవ్వడం దురదృష్టకరం

## సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణ



డాక్టర్ కామినేని పట్టాబి రామయ్య సన్మాన కార్యక్రమంలో జస్టిస్ ఎన్వీరమణ,లోక్‌సత్తా నేత జయప్రకాశ్,మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌లు

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** రాజకీయ పార్టీలు కూడా ఫిరాయింపు దారులకకు ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరం అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి వారికే ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరం అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత రాజకీయాలు అత్యంత విచారకంగా ఉన్నాయి. ఫిరాయిపుల చట్టం పూర్తిగా నిర్వీర్యమైంది. ఓ పార్టీలో ఉండి పదవులన్నీ అనుభవించాక. మరో పార్టీలోకి దూకుతున్నారు.. విజయవాడకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య 50 ఏళ్ల వైద్య వృత్తి జీవితాన్ని పూర్తిచేసారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ ఎన్ వి రమణ మాట్లాడుతూ. ప్రస్తుతం నేతలు విలువలు కలిగిన రాజకీయాలకు చెల్లుచీటి చెప్పి. కుప్పిగంతుల రాజకీయాలకు తెరలేపా రన్నారు. నాలుగేళ్ల 11 నెలల రెండు రోజులు ఓ పార్టీలో అధికారం అనుభవించి. ఎన్నికల ముందు మరో పార్టీలోకి మారుతున్నారు. ప్రజాదరణ కోల్పోయినా. డబ్బు సంచులతో అధికారంలోకి వస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇలాంటి నేతలదే పై చేయి అవుతోంది. ఇకముందు మరెన్ని చూడాల్సి వస్తుందోననే భయం వేస్తోంది. ఇలాంటి వాటిని ప్రజలే నియంత్రించాలి అని జస్టిస్ రమణ ఆందోళన వ్యక్తం చేశారు. క్రమశిక్షణ నైతిక విలువలతో జీవితం కొనసాగించిన పట్టాభిరామయ్య లాంటి వ్యక్తులు ముందుకు వచ్చి ఏమైనా చేయాలని ఎస్ వి రమణ విజ్ఞప్తి చేశారు. తాను ఈ స్థాయికి రావడం వెనుక పట్టాభిరామయ్య పాత్ర ఎంతో ఉందని వెల్లడించారు. తనకు 10 ఏళ్ల వయసున్నప్పటి నుంచి జడ్జి అయ్యే వరకూ గార్డియన్‌గా ఆయనే ఉన్నారని తెలిపారు. లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ రాజకీయాలు సరిగ్గా లేవన్నారు. వీటిని వ్యక్తిగత అంచాఆలు తీసుకుంటున్నారన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతంలో మంచి వాతావరణం ఉండేదని. ప్రస్తుతం కుల, మతత్వాలు కొందరిని ఆవహించాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్థిత ప్రజ్ఞత కలిగిన పట్టాభిరామయ్య వంటి వారి స్ఫూర్తిని యువ వైద్యులు తీసుకోవాలని సూచించారు. మాజీమంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నిబద్ధత నిజాయితీ కలిగిన పరిపూర్ణుడు పట్టాభిరామయ్య అని కొనియాడారు. పట్టాభిరామయ్య మాట్లాడుతూ చేసే పని ఏదైనా నిక్కచ్చిగా, నిబద్ధతతో చేయాలన్నారు. గతంలో ఒకసారి జస్టిస్ ఎన్ వి రమణ ఎన్నికల్లో పోటీ చేస్తానంటే అప్పుడే వద్దు అన్నాను. ఆ రోజు సీటు రాకపోవడంతో రాజకీయ నాయకుడు కాలేదు. మంచి న్యాయమూర్తిగా పేరు సాధించడం ఆనందంగా ఉంది అని పట్టాభిరామయ్య పేర్కొన్నారు.

# గిరిజన సంక్షేమ గురుకులాల్లో 8వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**విజయవాడ, ఫిబ్రవరి 13:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏడు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థ (ఎస్‌వో ఈసీవీఈ)ల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 8వ తరగతి, ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాలకు సంబందించి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ(గురుకులం)నోటిఫికేషన్ విడుదల చేసింది. గిరిజన బాలబాలికలకు మాత్రమే ఈ గురుకులాల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన బాలబాలికలకు మాత్రమే ఈ గురుకులాల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన బాలబాలికలు మార్చి 25వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏడు గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థ(ఎస్‌వోఈసీవీఈ)ల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 8వ తరగతి, ఇంటర్మీయట్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ(గురుకులం) నోటిఫికేషన్ విడుదల చేసింది. గిరిజన బాల బాలికలకు మాత్రమే ఈ గురుకులాల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన బాలబాలికలు మార్చి 25వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత విద్య, వసతి కల్పిస్తారు. అలాగే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఇంటర్ ఎంపీలో 300 సీట్లు ఇంటర్ బైపీసీలో 300సీట్లు 8వ తరగతిలో 180 సీట్లు అందుబాటులో ఉన్నాయి. గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థలున్న ప్రదేశాలు ఇవే, కాలేజి ఆఫ్ ఎక్స్‌లెన్స్ (పీజీటీ), మల్లి. స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్. విశాఖపట్నం, స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, పార్వతీపురం(జోగింపేట), కాలేజి ఆఫ్ ఎక్స్‌లెన్స్, విస్సన్నపేట. స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, శ్రీకాళహస్తి, స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, శ్రీశైలం డ్యామ్, కాలేజ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, తనకల్లు ఎవరు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు ఎవ్వరంటే ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదైనా పాఠశాలో 2023-24విద్యా సంవత్సరానికి ఏడో తరగతి ఉత్తీర్ణులై విద్యార్థులు8వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు పొందగోరే విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో2023-24విద్యా సంవత్సరం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. అలాగే విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. లక్షకు మించరాదు. 8వ తరగతి ప్రవేశ పరీక్ష, ఇంటర్ ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు. పరీక్ష విధానం ఇలా ఎనిమిదో తరగతి ప్రవేశ పరీక్షను మొత్తం 100మార్కులకు 100 ప్రశ్నలకు ఉంటుంది. ఏడో తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. తెలుగు సబ్జెక్ట్ నుంచి 10మార్కులు, ఇంగ్లీష్ సబ్జెక్ట్ నుంచి10మార్కులు, హిందీ సబ్జెక్ట్ నుంచి 10మార్కులు, మ్యాథ్స్ సబ్జెక్ట్ నుంచి20మార్కులు, ఫిజికల్‌సైన్స్ సబ్జెక్ట్ నుంచి 15 మార్కులు, బయోసైన్స్ సబ్జెక్ట్ నుంచి15 మార్కులు, సోషల్ స్టడీస్ సబ్జెక్ట్‌నుంచి20 మార్కులు వస్తాయి. ఇంటర్ ప్రవేశ పరీక్షకు పదో తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. ఇంగ్లీష్ సబ్జెక్ట్ నుంచి20 మార్కులు, మ్యాథ్స్ సబ్జెక్ట్ నుంచి40మార్కులు, ఫిజికల్ సైన్స్ సబ్జెక్ట్ నుంచి20మార్కులు, బయోసైన్స్ సబ్జెక్ట్ నుంచి20మార్కులు సబ్జెక్ట్ నుంచి 20మార్కులు సబ్జెక్ట్ వస్తాయి. ముఖ్యమైన తేదీల వివరాలు.. ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీగా మార్చి 25, 2024గా నిర్ణయించారు. హాల్ టిక్కెట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ మార్చి30, 2024గా నిర్ణయించారు. ప్రవేశ పరీక్ష తేదీ ఏప్రిల్ 7, 2024గా నిర్ణయించారు. మెరిట్ జాబితా వెల్లడి తేదీ మెరిట్ జాబితా వెల్లడి తేదీ;మే 05, 2024గాను, మొదటి దశ కౌన్సెలింగ్ తేదీ;మే 20వరకు నిర్ణయించారు. రెండో దశ కౌన్సెలింగ్ తేదీ;మే 25న జరుగుతాయి.


# హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతించకపోవటంతో పవన్‌కళ్యాణ్ భీమవరం పర్యటన వాయిదా

**అమరావతి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** ప్రతినిధి: జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ భీమవరం పర్యటన విషయలో ఆర్‌అండ్‌బి శాఖ మోకాలొడ్డిందని, ఈ కారణంతో బుధవారం జరగాల్సిన పవన్ భీమవరం పర్యటన వాయిదా వేయటమైందని జనసేన ఉపాధ్యక్షుడు బి.మహేందర్‌రెడ్డి మంగళవారం రాత్రి తెలిపారు. పర్యటన ఎపుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామన్నారు.. విష్ణు కాలేజీ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌లో పవన్ ప్రయాణించే హెలికాప్టర్ ల్యాండ్ చేసేందుకు అనుమతి కోరితే అధికారులు అభ్యంతరాలు చెబుతూ నిరాకరించాని ఆయన పేర్కొన్నారు. దూరంగా ఉన్న భవనాన్ని సాకుగా చూపిస్తూ అభ్యంతరపెట్టం వెనుక అధికరా పక్షం ఒత్తిళ్ల ఉన్నట్టు అర్థమవుతోందన్నారు.. విష్ణు కాలేజీలో ఉన్న హెలిప్యాడ్‌ను భీమవరం పర్యటనకు వచ్చిన పలువురు ప్రముఖల కోసం వినియోగించారని, ఇపుడు పవన్ పర్యటన విషయంలోనే అభ్యంతరాలు చూపటం విచిత్రంగా ఉందన్నారు. ఇదే తరహాలో అమలాపురంలోనూ ఆర్‌అండ్‌బి అధికారులుతో అనుమతుల విషయంలో మెలికలు పెట్టిస్తున్నారన్నారు. అధికార యంత్రాంగానిన రాజకీయ కక్ష సాధింపు కోసం వాడుకోవాటాన్ని తాము ఖండిస్తున్నామని మహేందర్‌రెడ్డి ప్రకటన చేశారు.

# జెఇఇ మెయిన్-2023 సెషన్-1లో నారాయణ ఆల్‌టైమ్ రికార్డు

## 300కి 300 మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మంగళవారం విడుదలైన జేఈఈ- మెయిన్-2023 తొలివిడత




ఫలితాల్లో దేశం నుంచి ఏ ఇతర విద్యా సంస్థ సాధించనటువంటి అరుదైన ఘటనతను నారాయణ తన పేరున లిఖించింది. ఎం సాయితేజ, షేక్ సూరజ్, ఆర్యన్ ప్రకాష్, పి రోహన్ సాయి, హెచ్ విదిత్, ఎం అనూప్ వంటి విద్యార్థులు 300 మార్కులకు 300 మార్కులను సాధించి ఫలితాలోలన పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. అదేవిధంగా దేశ వ్యాప్తంగా 23 మంది విద్యార్థులు 100 పర్సంటైలన సాధించగా వరిలో 8 మంది నారాయణ విద్యార్థులు కావటం గమనార్హం. అలాగే వివిధ సబ్జెక్టుల్లో 154 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధింగడం గర్వకారణమని నారాయణ విద్యా సంస్థల డైరక్టర్లు డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఈ సంవత్సరం ఎగ్జామ్ పేపర్ చాలా కష్టతరమైనప్పటికీ సబ్జెక్టుల వారీగా 154 మంది 100 పర్సంటైల్ సాధించినట్టు తెలిపారు. వారిలో ఎక్కువ మంది విద్యార్థులు నారాయణ స్కూల్ విద్యార్థులు కావడం గమనార్హం. ఇలా ఎందరో విద్యార్థులు నారాయణలో చదివి తమ కలలను సాకారం చేసుకుంటున్నారని నారాయణ విద్యాసంస్థల డైరక్టర్లు తెలిపారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్ లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యపడిందని వివరించారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ- మెయిన్ పరీక్ష కొరకు నారాయణ అందిస్తున్న అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, పటిష్ట ప్రణాళిక, స్టడీ మెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవేశం కొరకు నిర్వహించే జేఈఈ- అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యాసంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జేఈఈ-మెయిన్ నుంచి క్వాలిఫై కావటం గర్వకారణంగా ఉందని పత్రికాముఖంగా తెలిపారు.

# శ్రీచైతన్యకు పోటీ లేదు.. పర్సంటైల్‌లో తిరుగులేదు

## 300కి 300 మార్కులతో 162 మంది

## 100 సర్వంటైల్ సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** జెఇఇ మెయిన్-2024 జనవరి సెషన్ ఫలితాల్లో 300కి 300 మార్కులతో 100 పర్సంటైల్‌తో పాటు రెండు సబ్జెక్టుల్లోనూ 13 మంది శ్రీచైతన్య విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించటమే కాకుండా మ్యాథ్స్‌లో 100 పర్సంటైల్ 34 మంది, ఫిజిక్స్‌లో 100 పర్సంటైల్ 68 మంది, కెమిస్ట్రీలో 100 పర్సంటైల్ 58 మంది విద్యార్థులు సాధించటం గర్వకారణం. మొత్తం సబ్జెక్టుల్లో 100 పర్సంటైల్‌ను 162 మంది సాధించడంతో శ్రీచైతన్య జేఈఈ మెయిన్‌లో పర్సంటైల్‌లో అయినా ప్రోగ్రామ్స్‌లో అయినా తిరుగులేదని మరోసారి నిరూపించింది.

శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ సుష్మశ్రీ మాట్లాడుతూ అనితరసాధ్యమైన ప్రోగ్రామ్‌లు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్, ఆన్‌లైన్ యాప్, దేశంలోనే నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని, స్కూల్ స్థాయి నుంచి మంచి ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. అందువల్లే ఐఐటీ, ఎన్ఐటీ ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులందరి దృష్టి శ్రీచైతన్యపైనే పడిందని వివరించారు.

గత సంవత్సరం జేఈఈ మెయిన్‌లోనూ, అడ్వాన్స్‌డ్‌లోనూ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన స్ఫూర్తితో రాబోయే పరీక్షల్లోనూ అద్భుత విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, అధ్యాపకేతర బృందాన్ని అభినందించారు.

# నిర్మాణం పూర్తయిన మణికేశ్వరం రోడ్డుపై కట్టుకథలు

## ఖండించిన సర్పంచ్‌లు

**అద్దంకి , ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలలోని లింకు రోడ్డును గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వారా అభివృద్ధి చేస్తుంటే పచ్చ పత్రికకు అభివృద్ధిని చూడలేక కుట్ర పూరితమైన కథనం వ్రాసిందని కొరిశపాడు మండలం అనమనమూరు సర్పంచ్ జంపు హరిబాబు మణికేశ్వరం సర్పంచ్ మందా రూత్‌వేణి నాగయ్యలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు. 2021-22 మధ్య కాలంలో ఉపాధి హామి నిధులు 30లక్షలతో అనమనమూరు అంకమ్మ దేవాలయం నుండి మణికేశ్వరంలోని మాండుకేశ్వర దేవాలయం వరకు 1.1 కిలోమీటరుల తారు రోడ్డు 1.4కిలోమీటర్ రోడ్డును నిర్మించారు. అయితే ఈ రోడ్డు నిర్మాణం వలన ఈ రెండు ఆలయాల మధ్య దూరం తగ్గిందని తద్వారా భక్తులకు ప్రయాణ సౌకర్యం సులభతరమైయిందని వారు వివరించారు. ఈ రోడ్డుకి మోదపల్లి నుండి కూడ భక్తులు కాలిబాటనుండి వచ్చి ఈ రెండు ఆలయాలను సందర్శించుకునేందుకు అతి దగ్గర మార్గంగా వుందన్నారు. అయితే ఆ పత్రిక అభివృద్ధిని అడ్డుకునే కుట్రలో భాగంగానే రెండేళ్ళ క్రితం నిర్మాణం పూర్తి అయిన రోడ్డుపై కట్టుకథలతో కూడిన అభూత కల్పనమైన వార్తను ప్రచరించి వారి అభివృద్ధి నిరోధక బుద్ధిని బయట పెట్టుకున్నారని వారు పెర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణంవలన 200మందికి పైగా రైతులకు పోలాలకు రాత్రి పూటకూడ నిర్భయంగా వెళ్ళేందుకు రాకపోకల సౌకర్యం మెరుగైనట్లు వారు వివరించారు.

# అప్పులకోసం విద్యార్థుల భవిష్యత్ తాకట్టు

## -రాష్ట్రవ్యాప్తంగా మూతబడ్డ 4,709 ప్రభుత్వ పాఠశాలలు

## - ప్రపంచ బ్యాంకు నిబంధనకు తలొగ్గి 15 వేల ఉపాధ్యాయ పోస్టులకు గండి

## నీలాయపాలెం విజయ్‌కుమార్



**అమరావతి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** కోట్లాది రూపాయల అప్పుల కోసం జగన్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను తాకట్టుపెడుతోందని, ప్రపంచ బ్యాంకు ఎస్.ఎ.ఎల్.టి ఒప్పందానికి కట్టుబడి డిఎస్సీలను వాయిదా వేసి, చదువులను చట్టుబండలు చేస్తోందని. టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ ఆరోపించారు.. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి అప్పులపిచ్చితో 4.5 లక్షల మంది విద్యార్థులు వెళ్లిపోయారన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 4709 ప్రభుత్వ పాఠశాలలు మూతబడ్డాయని తెలిపారు. 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయని చెప్పి 6,100 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వటం ఎన్నికల స్టంట్ కాదా? అని ప్రశ్నించారు.. మొత ంగా ప్రపంచ బ్యాంకు నిబంధనకు తలొగ్గి 15,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గండికొట్టారని దుయ్యబట్టారు.. 1బి విద్యావిధానం, బైజూస్ కంటెంట్ అని గొప్పలు చెప్పుకునే సిఎం జగన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు మూతబడ్డాయో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం బడుల నుంచి ఎందుకు వెళ్లిపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.. దేశంలోనే గొప్ప విద్యావిధానం అంటే ఇదేనా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలోని విద్యావిధానం గొప్పగా ఉందని ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ అంసెబ్లీలోచెప్పిన మాటలకు, క్షేత్రస్థాయిలో జగన్‌రెడ్డి, వైకాపా ప్రభుత్వం నిర్వాకాలకు ఎక్కడా పొంతలేదన్నారు.. 3 ఏళ్లుగా లక్షలాది మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు గుడ్‌బై చెప్పినా, ప్రభుత్వంలో చలనం లేదన్నారు.. ప్రాథమికోన్నత విద్యను హేతుబద్ధీకరణ పేరుతో విలీనం చేస్తూ.. ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు తప్ప.. కొత్తగా నియామకాలు చేపట్టలేదని అన్నారు.. 5 ఏళ్ల తర్వాత విధిలేకనే ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. రాష్ట్రంలో విద్యావిధానం జగన్‌చెప్పినంత గొప్పగా లేదన్నారు. జగన్ పాలనలో 4.50 లక్షల పైచిలుకు విద్యార్థులు ప్రభుత్వం పాఠశాలలు నుంచి వెళ్లిపోయారనే వాస్తవం విద్యాశాఖలోని అధికారులకు తెలుసా? అని ప్రశ్నించారు.. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అయినా ఈ వాస్తవాలు బయటపెట్టారా? అని నిలదీశారు.. నూతన విద్యావిధానం పేరుతో వైకాపా ప్రభుత్వం చేసిన దిక్కుమాలిన ప్రయోగాలతో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు గడచిన మూడేళ్లలో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లిపోయారనేది వాస్తవం అన్నారు.. జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకుటున ఘనమైన విద్యావిధానానికి విరుద్ధంగా ఎపి విద్యారంగం పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందన్నారు.

ప్రపంచ బ్యాంకు రుణాలు:

ఎస్.ఎ.ఎల్.టి (సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్) ఒప్పందలో భాగంగా ప్రపంచ బ్యాంకు నుంచి 2021లో అయిదేళ్ల కాలానికిగానూ విద్యారంగ అభివృద్ధికి 250 మిలియన్ యుఎస్ డాలర్ల ప్రపంచ బ్యాంకు లోన్ (రూ.2,200 కోట్లు) తీసుకున్నారని . మొత్తం ప్రాజెక్టు వ్యయం 1020 మిలియన్ డాలర్లు (రూ.8,500 కోట్లు) అని దానిలో ప్రపంచ బ్యాంకు వాటా రూ.2,200 కోట్లు అని తెలిపారు.

# కిట కిట లాడిన సుబ్రమణ్యం స్వామి ఆలయాలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు.

# జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్‌గా నిర్మాత బన్నీ వాస్ వైస్ చైర్మన్ గా జానీ మాస్టర్

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** జనసేన పార్టీ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీలో విస్తృత స్థాయిలో ప్రచారాన్ని చేపట్టింది. ఈ క్రమంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రచార కమిటీని ప్రకటించారు. జనసేన పార్టీలో చేరిన ప్రముఖ చలన చిత్ర నిర్మాత బన్నీ వాస్‌ను ఈ కమిటీకి చైర్మన్ గా నియమించారు. గతంలో జగన్‌కు అనుకూల వ్యాఖ్యలు చేసి. ఇటీవలే జనసేనలో చేరిన టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు ఈ కమిటీ వైస్ చైర్మన్ బాధ్యతలు అప్పగించారు. మరో వైస్ చైర్మన్ గా యాతం నగేశ్ బాబు, కార్యదర్శిగా వబిలిశెట్టి రామకృష్ణ సంయుక్త కార్యదర్శులుగా పోగిరి సురేశ్ బాబు, బెల్లంకొండ అనిల్ కుమార్, బండి రమేశ్ కుమార్ నియమితులయ్యారు.

# శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చిన భక్తులు

**అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ సమీపంలోని సేవాఘడ్‌లో బంజారాల ఆరాధ్యదైవమైన శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ట్రస్ట్ ముఖ్యుల ఆధ్వర్య ంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కొన్ని వందల సంవత్సరాల క్రితం గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ సమీపంలో బీమ్లానాయక్ బర్మానిబాయ్ అనే దంపతులు పశువులు మేపుకుంటూ జీవనం సాగించేవారు. అయితే వారికి వివాహమై 12 సంవత్సరాలు కావస్తున్నా పిల్లలు జన్మించకపోవడంతో అమ్మవారి కృపతో 12 సంవత్సరాల తరువాత మొదటి సంతానంగా శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ జన్మించారు. అనంతరం శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ భారతదేశంలో అనేక రాష్ట్రాల్లోని దేవాలయాలు తిరుగుతూ బంజారాలకు దేవుని గురించి బోధిస్తూ మరణించారు. అయితే శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ జన్మస్థలం సేవాఘడ్ కావడంతో శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్‌కు అక్కడ ఆలయాన్ని నిర్మించారు. ఈ సంత్‌సేవాలాల్ మహారాజ్‌ను బంజారాలు తమ కులదైవంగా కొలుస్తూ పూజలు చేస్తుంటారు. దీంతో బంజారాల ఆరాధ్యదైవం శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ ఆలయం ఓ ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచింది. దేశవ్యాప్తంగా బంజారాల ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ ఆలయం దేశంలో ఈ ఒక్క ప్రాంతంలోనే వుండడంతో బంజారాలు తమ కుల దైవంగా భావిస్తూ ఓ కాశీగా గుర్తిస్తారు.
ఆనాటి నుండి నేటి వరకు ఆయన జయంతి ఉత్సవాలను ఫిబ్రవరి 13, 14, 15 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత ్సవాల్లో భాగంగా 13న మంగళవారం జగదాంబ ఆలయంలో జరిగిన ప్రత్యేక హోమాలు, వ్రతాలు, పూజల్లో ట్రస్ట్ ముఖ్యులతో పాటు పలు రా ష్ట్రాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. 14న సాంస్కృతిక కార్య క్రమాలు చేపడతారు. 15న 108 మంది కన్నెలచే కలశ ఊరేగింపు చేసి అనంతరం కలశంలో ఉంచిన నీటిని జగదాంబ అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తారు.

అలాగే అనేక మంది భక్తులు సంత్‌సేవాలాల్ మహారాజ్ మాలను ధరించి 41 రోజులు దీక్ష చేపట్టి 14వతేదీన ఇరుముడులు సమర్పించి అనంతరం 15న మహాభోగ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి.

ఈ ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు పక్కనున్న
కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ నుండి సంత్‌సేవాలాల్ భక్తుల లక్షల సంఖ్యలో తరలివచ్చి ఆలయాన్ని సందర్శించి దేవుని ఆశీస్సులు పొందుతారు.

# ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయానికి తాళాలు వేసిన వైఎస్సార్సీ నేతలు

## - 17 కోట్ల రూపాయల మంచినీటి బిల్లుల కోసం ఆందోళన !!



**కుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార వైఎస్సార్సీ పార్టీకి మంచినీటి బిల్లులు చెల్లింపు వ్యవహారం ఆపార్టీ నేతల ద్వారానే పెద్ద ముప్పుగా మారుతోంది. మంగళవారం శాంతిపురం, కుప్పం మండలాలకు చెందిన ట్యా ంకర్ల ద్వారా గ్రామాల్లో మంచినీటిని సరఫరా చేసిన పలువురు వైఎస్సార్సీ నేతలు కుప్పంలోని ఆర్‌డబ్లు ్యఎస్ కార్యాలయానికి తాళాలు వేసి కార్యాలయం ఎదుట బైఠాయించారు. కార్యాలయంలో వెళ్లేందుకు ఉద్యోగులు ఎవర్నీ అనుమతించలేదు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి తాము బిల్లుల కోసం ఎదురుచూసినా ఫలితం లేకపోయిందని వాపోయారు. వడ్డీలకు అప్పులు తెచ్చి ట్యాంకర్లతో నీటి సరఫరా చేశామని అయితే బిల్లులు మాత్రం రాకపోవడం పట్ల తమకు ఆత్మహత్యలే శరణ్యంగా మారాయని పలువురు పేర్కొన్నారు. ఇంకొందరైతే తమ ఇళ్లలోని మహిళల నగలు, తాళిబొట్లు సైతం తాకట్టు పెట్టి వడ్డీలు చెల్లించామని పలువురు ఫైనాన్షియర్లు ట్రాక్టర్లను సైతం తమవెంట తీసుకెళ్లిపోయారని పేర్కొన్నారు. ఇప్పటికే బిల్లుల విషయంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌లను సైతం కలసి తమ గోడు వెలిబుచ్చినట్లు తెలిపారు.

# పోరాటాల గడ్డ, ఉద్యమాల గడ్డ ఉత్తరాంధ్ర

## పాలకొండ శంఖారావం సభలో యువనేత నారా లోకేష్

పాలకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



పోరాటాల గడ్డ, ఉద్యమాల గడ్డ ఉత్తరాంధ్ర. ఏ రాష్ట్రం దేశం వెళ్లినా సిక్కోలు వాసులే ఉంటారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ అన్నారు. మం గళవారం పాలకొండలో జరిగిన శంఖారావం సభలో ఆ య న మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరు సీతారామరాజు నడిచిన పుణ్యభూమి. ఇలాంటి ప్రాంతానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను .ఎన్నికలకు రెండు నెలల ముం దు డిఎస్సీ నోటిఫికేషన్ పేరుతో డ్రామా ఆడుతున్నారు. ఎన్నికలకు కనీసం నాలుగు నెలల ముందు కూడా గ్రూప్ 2 విడుదల చేయలేదు. కేవలం రెండు నెలల ముందు విడుదల చేస్తున్నారు. లక్షలు పెట్టి కోచింగ్‌లు తీసుకుంటే కేవలం 800 గ్రూప్ 2 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నారు. జగన్ మీ బిడ్డ నంటూ ప్రజల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. సర్వే రాళ్లపై జగన్‌రెడ్డి బొమ్మ వేసుకుంటున్నారు. చంద్రబాబు జైలులో ఉంటే ఆయన చేసిన మంచి పనులు రోజుకొకటి బయటకు వచ్చాయి. జగన్ లోపలుంటే ఆయన చేసిన కుంభకోణాలు బయటకొచ్చాయి. జగన్‌రెడ్డిని తల్లి, చెల్లే నమ్మడం లేదు. జనం ఎలా నమ్మాలి? ఎన్నికల అవసరం తీరాక తల్లి చెల్లిని మెడ పట్టుకుని బయటకు గెంటేశారు. అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, పెన్షన్లు కట్ చేశారు. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అన్నారు. ప్రజలకు భరోసా కల్పించేందుకు చంద్రబాబునాయుడు, పవన్ సూపర్ 6 పథకాలను ప్రకటించారని అన్నారు. యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగం వచ్చే వరకు 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తాం. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి 15వేలు ఇస్తాం, ప్రతి రైతుకు అండగా నిలబడేందుకు ఏడాదికి 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి ఇంటికి ఉచితంగా 3 సిలెండర్లు ఇస్తాం. విశాఖ రైల్వే జోన్‌కు భూములు కేటాయించలేదు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి మాట తప్పారు. వంశధార, తోటపల్లి, నాగావళి ప్రాజెక్టులకు ఒక్క తట్ట మట్టి వేయలేదు. 2014లో టీడీపీ గెలవకపోయినా పాలకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం. రూ.192 కోట్లతో తోటపల్లి ఆధునీకరణ పనులు చేశాం. 2019లో వైకాపాను గెలిపించారు. కళావతిని రెండుసార్లు గెలిపించారు. మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? అని ప్రశ్నించారు. పాలకొండలో కోట్ల విలువైన భూమిని బినామీ పేర్లతో రాయించుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని కూడా ఇద్దరు నాయకులు కబ్జా చేశారు. మా అభ్యర్థిని గెలిపిస్తే ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే బాధ్యత వ్యక్తిగతంగా నేను తీసుకుంటా. అక్రమాలను ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు. నాపై 22 కేసులు పెట్టారు. రెడ్ బుక్‌పైనా నాన్ బెయిల్‌బుల్ కేసు పెట్టారు. అయినా తగ్గేది లేదు. ఎన్ని కేసులైనా పెట్టుకోండి భయపడేది లేదని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని పెద్దలు కోరారు. మనం ఎప్పుడూ తన్నే దున్నపోతు జోలికి వెళ్లం పాలిచ్చే ఆవు దగ్గరకే వెళతాం. దున్నపోతు వైకాపా అయితే పాలిచ్చే ఆవు టీడీపీ ప్రభుత్వం. సూపర్ 6 హామీలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత టీడీపీ శ్రేణులపై ఉందని అన్నారు. సమయం లేదు మిత్రమా. యుద్ధానికి సిద్ధమా? వచ్చే రెండు నెలలు కష్టపడి టీడీపీ-జనసేన ప్రభుత్వాన్ని గెలిపించాలి. మన మధ్య చిచ్చు పెట్టేందుకు వైకాపా పేటిఎం బ్యాచ్ సిద్ధంగా ఉంటుంది. మన లక్ష్యం ఒక్కటే ఆంధ్ర రాష్ట్రం నుంచి సైకో జగన్‌ను తరిమి కొట్టాలి.

# ఉత్తరాంధ్రను సర్వనాశనం చేశారు

## పాతపట్నం శంఖారావంలో నారా లోకేష్

పాతపట్నం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రను వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయిరెడ్డి పందికొక్కు ల్లా మెక్కేస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ మండిపడ్డారు. రెండు మాసాల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుందని వారు తిన్నదంతా కక్కిస్తామని హెచ్చరించారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాతపట్నం నియోజకవర్గంలో జరిగిన భారీ సభలో ఆయన ప్రసంగించారు. ఉత్తరా ంధ్ర ఊపే వేరు. ఉత్తరాంధ్ర అంటేనే విప్లవం. ఇప్పుడు ఆ విప్లవం మొదలైంది అని తెలిపారు. జగన్‌రెడ్డి పనైపోయిందని, ఈ మాట వారి సొంత పార్టీ ఎంపీలే చెబుతున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే వారంలోగా సీపిఎస్ రద్దు చేస్తానని జగన్ మాటిచ్చారని నాలుగేళ్ల పది మాసాలైంది. ఉద్యోగులు కూడా వైసీపీకి బైబై అనేస్తున్నారు. పక్క నియోజకవర్గంలో చెల్లని వైసీపీ ఎమ్మెల్యే మన నియోజకవర్గంలో చెల్లుతారా? సొంత ఎమ్మెల్యేలే వైసీపీని వీడి పారిపోతున్నారు. జగన్ అన్నం తినడం మానేసి ఇసుకను తినడమే పనిగా పెట్టుకున్నారని, రోజుకు 3 కోట్లు రూపాయలు, ఏడాదికి రూ.1080 కోట్లు ఐదేళ్లలో 5400 కోట్లు రూపాయలు దోచేస్తున్నారు. మరో రెండు మాసాలు ఓపిక పట్టండి టీడీపీ జనసేన ప్రభుత్వం వచ్చాక ఇసుక ధరలు తగ్గిస్తామని అన్నారు. అన్న క్యాంటీన్లు, ప్రమాదబీమా కట్. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్. 6 లక్షల మందికి పింఛను కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. ఇలా వంద సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారు. చట్టాలను ఉల్లంఘించిన వారి పేర్లను రెడ్‌బుక్‌లో రాసాం. దీనిపై కేసు కూడా పెట్టారు. మాతాత, మా నాన్నలా మంచి పేరు వస్తుందో లేదో నాకు తెలియదు. చెడ్డ పేరైతే తీసుకురాను. టీడీపీ జనసేన అధికారంలోకి వస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు ఆపేస్తారని వలంటీర్ల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు ఆపేది లేదు. ఆ తప్పుడు ప్రచారం నమ్మవద్దని తెలిపారు. టీడీపీ హయాంలో పాతపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం. ఆ తర్వాత దమ్మాబుస్సు ఎమ్మెల్యేగా గెలిపించారు. పాతపట్నంలో పిల్లలు ఆడుకున్న ఆటస్థలం, ఆర్టీసీ స్థలం, ప్రభుత్వ స్థలాలు ఎమ్మెల్యే అనుచరులు ఆక్రమించుకున్నారని టీడీపీ వచ్చాక విచారణ చేసి ప్రజలకు అప్పగిస్తామని అన్నారు. ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్ అని, మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడుతున్నారని అన్నారు. ఈ ప్రాంతానికి ఒక్క పరిశ్రమ కూడా తీసుకు రాలేదు. తాను మాత్రం 500 కోట్లతో విశాఖలో ప్యాలెస్ కట్టుకున్నాడు. టీడీపీ అధికారంలోకి వస్తే స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేటు పరం కానివ్వం.

# లోకేష్ శంఖారావంలో తెలుగు తమ్ముళ్లకు నిరాశ

ఆముదాలవలస, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

జిల్లాలో 11, 12 తేదీల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు నిరాశకు గురయ్యారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కార్యక్రమాన్ని చేపట్టవల్సి ఉన్నప్పటికి సుమారు 5 గంటల తర్వాత నారా లోకేష్ స్టేజి దగ్గరకు వచ్చారు. అందులో కొంత మంది కార్యకర్తలతో సెల్ఫీ ఫోటోలు దిగిన తర్వాత అనంతరం బస్సులోకి వెళ్లి పావుగంట విరామం తర్వాత స్టేజిపైకి వచ్చారు. అప్పటికే చాలా మంది తెలుగుదేశం కార్యకర్తలు అక్కడికి చేరుకుని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి వెళ్లాలని నియోజకవర్గం మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, మండల పార్టీ నాయకులకు నేరుగా కలిసే అవకాశం లేకపోవడంతో చాలా మంది తెలుగుదేశం కార్యకర్తలు నిరాశకు గురయ్యారు. అంతేకాకుండా స్టేజీ మీదకు కనీసం ఏ ఒక్క కార్యకర్తను కూడా స్టేజీమీదకు ఆహ్వానం లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లు వచ్చినా ఫలితమేమిటని గుసగుసలాడుకున్నారు. మరికొందరు కనీసం స్టేజ్ ముందుకు కూడా యువగళం సైనికులు తెలుగుదేశం కార్యకర్తలను ఎక్కడబడితే అక్కడ అడ్డుకోవడంతో తెలుగుదేశం కార్యకర్తలు చాలా మంది వెనుదిరిగారు. గత వారం రోజుల నుంచి లోకేష్ ఆముదాలవలసకు వస్తారని ఆయనకు నేరుగా కలిసి పరిచయం చేసుకోవాలని పలువురు కార్యకర్తలు ఉత్సాహంతో ఉన్నప్పటికి యువగళం సైనికులు కార్యకర్తలు ఎవరిని స్టేజ్ పరిసర ప్రాంతాలకు కూడా అనుమతించలేదు. శంఖారావం భారీ బహిరంగ సభకు సుమారు 10వేల మంది తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు వస్తారని ఊహించారు. కనీసం ఐదు నుంచి 6వేలు మాత్రమే కార్యకర్తలు హాజరయ్యారు. దీనికి ప్రధాన కారణం బూర్జ, సరుబుజ్జిలి నుంచి వచ్చిన ఆటోలను, కార్లను కృష్ణాపురం జంక్షన్ దగ్గర ఆపి అక్కడ నుంచి కార్యకర్తలను నడుచుకుంటూ పంపించారు. కొంత మంది అక్కడి నుంచి నడవలేక చాలా మంది అక్కడే ఉండిపోయారు. శంఖారావం కార్యక్రమం సాయంత్రం మూడు గంటలకు జరగవల్సి ఉన్నప్పటికి సమయాభావం వల్ల దూర ప్రాంతాలకు వెళ్లేవారు చాలా మంది వెనుదిరిగారు. ఏది ఏమైనప్పటికి లోకేష్ తలపెట్టిన శంఖారావం కార్యక్రమం తెలుగుదేశం కార్యకర్తలు నిరాశకు గురయ్యారు.

# నేడు 41వ శాస్త్రీయ సలహా మండల సమావేశం

ఆముదాలవలస, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలసలో బుధవారం 42వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించుటకు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ ఉపసంచాలకులు డాక్టర్ ముకుందరావు మరియు డాక్టర్ పి.వి.కె.జగన్నాధరావు, సహ పరిశోధన సంచాలకులు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అనకాపల్లి వారు కృషి విజ్ఞాన ఏంద్రం ఆముదాలవలసకు విచ్చేస్తున్నారని కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా 42వ శాస్త్రీయ సలహా మండలి సభ్యులచే శాస్త్రవేత్తలకు 2024-2025 సంవత్సరం గాను కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారు.

# అచ్చెన్న సమక్షంలో తెదేపాలో చేరిక

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం లింగూడు పంచాయతీ రెడ్డిక సున్నాపల్లి గ్రామాలకు చెందిన పలువురు రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ మేరకు కోటబొమ్మాళిలో పైల ఢిల్లేశ్వరరావు, బొంగు భరత్‌రెడ్డి, మేఘవరం చలపతిరావు, పైల కృష్ణారావు, బొంగు గన్నేరు, బొంగు ఆదినారాయణ, పైల లక్ష్మణరావు, జనపాన ఆదినారాయణ, గిన్ని శంకర్, బొంగు లక్ష్మణరావు, పైల సింహాచలం, నక్క దుర్గారావులు టీడీపీలో చేరారు. వారికి కండువాలు కప్పి అచ్చెన్నాయుడు పార్టీలోకి ఆహ్వానించారు.

# న్యాయవాదులు వంటా వార్పు

ఆముదాలవలస, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఏపీ ప్రభుత్వం నేతనంగా ప్రవేశపెట్టిన ఏపీ టైటిల్ యాక్ట్ 23లో పొందుపర్చిన క్లాజ్ 37, 38 వెంటనే రద్దు చేయాలని ఈ చట్టం వల్ల న్యాయవాదులతో పాటు సామాన్య ప్రజలకు కూడా గొడ్డలిపెట్టు విధంగా ఉందని ఆముదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం కోర్టు గేటు ముందు వంటావార్పు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టంలోని ప్రొవిజన్స్‌లో పేర్కొన్న అంశాలు, లిటిగెంట్, పబ్లిక్, న్యాయవాదులకు చెంపపెట్టు లాంటిదని అన్నారు. సివిల్ కోర్టు పరిధి నుంచి పూర్తిగా లిటిగేషన్ తప్పించి ప్రభుత్వమే ప్రత్యేక అధికారిని నియమించి లిటిగెంట్ పబ్లిక్ యొక్క ఆస్తిపై హక్కులను పరిష్కరించే అవకాశం కల్పించారని న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సాధు ధనుంజయరావు, పీపీ నరసింహులు, కె.త్రినాధరావు, బి.సీతారాం, జి.ప్రభాకరరావు, తమ్మినేని అన్నమనాయుడు, కెవి.రమణమూర్తి, బి.మోహనరావు, వి.రాజేశ్వరరావు, బి.గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# 22 మద్యం బాటిళ్లు పట్టివేత

పాతపట్నం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఆల్ ఆంధ్ర రోడ్డు జంక్షన్ వద్ద ఒక వ్యక్తి ఎటువంటి అనుమతులు, బిల్లులు లేకుండా 22 మద్యం బాటిళ్లు అక్రమంగా మోటార్ సైకిల్‌పై తీసుకుని వెళ్తుండగా పాతపట్నం ఏఎస్పై టి.శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. మద్యం బాటిళ్లు, మోటార్ సైకిల్‌ను స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన సాయికుమార్

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం అంట్లవరం గ్రామానికి చెందిన కప్పల సాయికుమార్ మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటాడు. ఈ పరీక్షలో 99.57 శాతం మార్కులు సాధించి చక్కని ప్రతిభ కనబరిచాడు. ప్రాథమిక విద్య స్వగ్రామం అంట్లవరంలో 8వ తరగతి వరకు చదివి 10వ తరగతి వరకు శ్రీకాకుళం గురజాడ ఎడ్యుకేషనల్ సొసైటీలో చదివాడు. అలాగే ఇంటర్మీడియెట్ రాజమండ్రి తిరుమల విద్యా సంస్థల్లో చదివి మంచి మార్కులతో పాసయ్యాడు. సాయికుమార్ తల్లిదండ్రులు కప్పల మల్లేసు, లక్ష్మి హైదరాబాద్‌లో భవన నిర్మాణ రంగంలో కూలీలుగా పని చేస్తున్నారు. జేఈఈ అడ్వాన్సలో ర్యాంక్ సాధించి ఐఐటిలో చదవడమే తన లక్ష్యమని సాయికుమార్ తెలిపారు. భవన కార్మికులు కుమారుడైన సాయికుమార్ జేఈఈ మెయిన్స్‌లో చక్కని ప్రతిభ కనబర్చినందుకు అంట్లవరం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# లోకేష్‌బాబు శంఖారావం సభలో పాల్గొన్న ఎంజీఆర్

పాతపట్నం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు నిర్వహించిన శంఖారావం కార్యక్రమానికి పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో తన కార్యాలయం నుంచి సభా వేదిక వద్దకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం జనసేన, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో సభా వేదికపైకి వెళ్లిన ఎంజీఆర్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో 5 మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# టీడీపీలోకి భారీ చేరికలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల్లోని పలు పంచాయతీలకు చెందిన వైకాపా కార్యకర్తలు టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో మంగళవారం వారంతా టీడీపీలో చేరారు. వీరందరికీ అచ్చెన్నాయుడు పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ మేరకు కోటపాడు పంచాయతీ 2వ వార్డు మెంబరు చాట్ల లోకేశ్వరరావు, ఎ.వసంతరావు, ఐ.శాంతారావు, ఎల్.కాంతారావు, ఎన్.ఆదినారాయణలతో పాటు పలు కుటుంబాలు టీడీపీలో చేరాయి. అలాగే లింగూడు పంచాయతీ రెడ్డిక సున్నాపల్లి గ్రామం నుంచి బొంగు సూర్యారావు 10వ వార్డు మెంబర్, పైల ఢిల్లేశ్వరరావు, బొంగు భరత్‌రెడ్డి, మేఘవరం చలపతిరావు, పైల కృష్ణారావు, బొంగు గన్నీరు, బొంగు ఆదినారాయణ, పంజ లక్ష్మణరావు, జనపాన ఆదినారాయణ, గిన్ని శంకర్, బొంగు లక్ష్మణరావు, బాయిరెడ్డి పరపటి చిరంజీవులు, ధర్మారావు, నక్క దుర్గారావు, పైల హరిప్రసాద్, పరపటి చిరంజీవులుతో పాటు పలు కుటుంబాలు, అలాగే కోటబొమ్మాళి మండలం కురుడు పంచాయతీ రామయ్యపేట గ్రామానికి చెందిన కొరటాల శంకరరావుతో పాటు ఆ పంచాయతీ కార్యకర్తలు గంగు సుదర్శనరావు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, సీనియర్ కార్యకర్త చింతల సింహాచలంతో పాటు ఆయా పంచాయతీల ముఖ్య కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మండలంలోని చిన్నహరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన ఉప్పాడ జగదీష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన 2లక్షల 20వేల రూపాయల చెక్కును టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీలు పూజారి సత్యం, బగాది మాదవి దివాకర్, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు తదితరులు ఉన్నారు.

# జగనన్న తోడు రుణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



జగనన్న తోడు, సున్నా వడ్డీ పథకాలు త్వరితగతిన పూర్తి చేయాలని డిఆర్‌డిఎ పీడీ డి.విద్యాసాగర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో టెక్కలి క్లస్టర్ పరిధి 5 మండలాల ఏపిఎంలు, సిసిఎస్ మరియు ఇతర సిబ్బందితో ప్రాజెక్టు పనులపై సమావేశం నిర్వహించారు. స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు రుణాలు మంజూరి మరియు వసూళ్లు ఆసరా నిధులు ఖాతాల్లో జమ తదితర విషయాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిటిఎంఎస్ సిహెచ్ రామ్మోహన్, కె.మోహనరావు, ఏరియా కోఆర్డినేటర్ శ్రీరాములు, స్థానిక ఎపిఎం కె.రాము, తదితర మండలాల ఎపిఎంలు, సిసిఎస్‌లు ఉన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో ఆదిత్య కళాశాల విద్యార్థులు ప్రతిభ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త




మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కాకినాడ శ్రీఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన బి.స్వర్ణశ్రీ (99.35%), ఎం.ప్రవల్లిక (99.26%)తోపాటు 90 %కు పైగా వచ్చిన వారు 15 మంది వరకు సుమారు ఉన్నారని ప్రిన్సిపాల్ ఎం.ఢిల్లేశ్వరరావు తెలిపారు. వీరందరికీ సెక్రటరీ ఎన్.కె.దీపక్‌రెడ్డి, డైరెక్టర్ బి.చక్రవర్తి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థుల తల్లిదండ్రులకు, అధ్యాపకులకు యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



# రాత్రి ఒంటిగంట సమయంలో ఆవుకు శస్త్రచికిత్స

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



టెక్కలి మండలం నౌపడ రైల్వేస్టేషన్ గ్రామం జీరు ప్రసాదరావుకు చెందిన సంకరజాతి జెర్సీ తొలుచూరు పడ్డ రాత్రి 7 గంటల నుంచి ప్రసవ వేదనతో బాధ పడుతుండగా అక్కడ గోపాలమిత్ర ద్రోణాచార్య పరిశీలించి సాధారణ ప్రసవంకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈ విషయం కోటబొమ్మాళి మండలం కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకు వచ్చారు. రాత్రి ఒంటి గంట అని చూడకుండా పశు వైద్యుడు ఆ గ్రామానికి వెళ్లి గర్భాశయ ముఖద్వారం చిన్నదిగా ఉండడం వల్ల లోపల దూడ మెదలుతూ ఉంది పెద్దగా ఉందని నిర్ధారించి శస్త్రచికిత్స చేసి దూడను బయటకు తీశారు. ప్రస్తుతానికి ఆవు దూడ క్షేమంగా ఉన్నాయి. పాడి రైతు ఆనందం వ్యక్తం చేశారు.

# జగన్ దిక్కుమాలిన పాలనకు నిదర్శనం... ఈ గతుకుల రోడ్లు

## వీరఘట్టంలో అధ్వాన్న రహదారితో సెల్ఫీ దిగిన నారా లోకేష్

వీరఘట్టం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి దివాలా కోరు పాలనకు ప్రత్యక్షసాక్షి ఈ వీరఘట్టం అధ్వాన్న రోడ్డేనని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళవారం పాలకొండ నుంచి కురుపాం శంఖారావం సభలో పాల్గొనేందుకు వెళ్తుంటే వీరఘట్టంలో రాళ్లు తేలి అసంపూర్తిగా వదిలేసిన ఈ రమదారి ఆయనకు కంట పడింది. విషయమేమిటని స్థానికులను వాకబుచేయగా కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇవ్వకపోవడంతో సగంలో వదిలేసి వెళ్లాడని తేలింది. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టర్లకు రూ.1.80 లక్షల కోట్లు బకాయి పెట్టడంతో ఈ ప్రభుత్వం పనులు చేయడం తమ వల్ల కాదని గుత్తేదారులు పరారై పోతున్నారన్నారు. అధికార పార్టీ నాయకులకు అడ్డగోలు దోపిడీపై తప్ప అభివృద్ధి పనులపై ఆసక్తి లేదని, జగన్‌దిక్కుమాలిన పాలనకు ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి! అంటూ విమర్శలు గుప్పించారు. లోకేష్ వీరఘట్టంలో ఒక్కసారిగా ప్రత్యక్షమవ్వడంతో జనాలు లోకేష్‌ను చూసేందుకు పోటీ పడ్డారు. ఈయనతో పాటు పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు, వీరఘట్టం పట్టణశాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, టీడీపీ పట్టణ సీనియర్ నాయకులు బల్ల హరిబాబు తదితరులు ఉన్నారు.

# ఆముదాలవలస నియోజకవర్గంలో లోకేష్ చేపట్టిన శంఖారావం అట్టర్‌ఫ్లాప్

## నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు చింతాడ రవికుమార్

ఆముదాలవలస, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త




సోమవారం ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టిన శంఖారావం కార్యక్రమం పూర్తిగా విఫలమైందని, ప్రజలెవ్వరూ అంతగా హాజరు కాలేదని వచ్చిన ఆ కాస్త జనం కూడా లోకేష్ మాట్లాడడం మొదలు కాగానే అక్కడ నుంచి వెళ్లిపోసాగారని వైఎస్సార్ సీపీ నాయకులు చింతాడ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ పార్టీని ప్రజలు ఎంతగా ఛీత్కరించుకుంటున్నారో తెలియజెప్పేందుకు ఆముదాలవలసలో జరిగిన నిన్నటి శంఖారావం కార్యక్రమమే ఒక చక్కని ఉదాహరణ అని రవికుమార్ అన్నారు. జగనన్న ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ముందు టీడీపీ పార్టీ ఎప్పుడో తేలిపోయిందని, ఆ పార్టీకి లోకేష్ ఒక ఐరన్‌లెగ్ అని లోకేష్‌ని ఎల్లో మీడియా ఎంత జాకీలెత్తి లేపినా ప్రజల్లో ఆదరణ లభించడం లేదని, లోకేష్‌కు అంత చరిష్మా లేదని చంద్రబాబుకు ఎప్పుడో తెలుసునని అందుకే ఈ పొత్తుల పాట పాడుతున్నాడని రవికుమార్ అన్నారు. ఎన్నికలు సమీపించిన వేళ ఈ శంఖారావం సభలు చూస్తుంటే టీడీపీకి ఘోర పరాజయం తప్పదని ఎవరికైనా తెలుస్తుందని చింతాడ రవికుమార్ ఈ సందర్భంగా అన్నారు.

# లక్షకు పైగా పశువులకు చికిత్స చేసిన ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్

బలగ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సీలలో ఒకటైన ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కో.లిమిటెడ్ (గతంలో ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కో.లిమిటెడ్) తమ 6వ పశు వికాస్‌డే ని నిర్వహించింది. దేశంలో ఒకే రోజు నిర్వహించిన అతి పెద్ద పశు సంరక్షణ శిబిరమిది. ఈ శిబిరాలను 14 రాష్ట్రాల్లోని 460కి పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించారు. 1 లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. భారతదేశంలో 8 కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలు నేరుగా పాడి పరిశ్రమతో సంబంధం కలిగి ఉన్నాయి. శ్రామికశక్తిలో 70%కు మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మహిళల కృషిని స్మరించుకునేందుకు 6వ పశువికాస్ దినోత్సవాన్ని పాడిపరిశ్రమలో మహిళలు నేపథ్యంతో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈఎస్‌జీ ఫ్రేమ్‌వర్క్‌లోని సామాజిక కోణాన్ని ప్రతిబింబిస్తుంది.



# ఘనంగా కుంభ సంక్రమణం పూజలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో కుంభ సంక్రమణం సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. సిందూర మర్దన, పంచామృత అభిషేకాలు, కుంకుమపూజలు నిర్వహించారు. హోమం, సహస్ర పారాయణం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక గొల్లవీధికి చెందిన దక్కత గోపినాథ్‌రెడ్డి దంపతులు సంక్రమణం పూజలు జరిపించారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం సోంపేటకు మార్చాలి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మార్చాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు కోరారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి సుదర్శన్ దొర రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు సభ్యులు చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని జిల్లా ఎన్నికల అధికారికి పంపనున్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితాలపై అపోహలు ఉంటే తెల్పాలని కోరారు. మృతి చెందిన, బదిలీ అయిన వారి జాబితాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గురుప్రసాద్, తెలుగుదేశం పార్టీ నుంచి కాళ్ల ధర్మారావు, సదానంద రౌళో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలివాడ ప్రకాష్ పట్నాయక్, చిట్టిబాబు, దక్కత నూకయ్య, జనసేన పార్టీ నుంచి రోకళ్ల భాస్కరరావు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు డొంకూరు విద్యార్థులు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



జాతీయ స్థాయి క్రీడా పోటీలకు డొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 15 నుంచి 17 వరకు గుజరాత్, అహమ్మదాబాద్‌లో పోటీలు జరగనున్నాయి. టి.వినీత, టి.జయలక్ష్మి, టి.విస్సులు ఎంపికయ్యారు. వీరికి ఉపాధ్యాయులు 2500 రూపాయలు ఆర్థికసాయం చేశారు.

# ప్రశాంతంగా ఉపాధిహామీ ప్రజావేదిక

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక ప్రశాంతంగా జరిగింది. ఉపాధిహామీ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.వి.చిట్టిరాజు ఆధ్వర్యంలో గత 13 నెలల్లో చేపట్టిన 1068 పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మస్టర్లలో కొట్టివేతలు ఉండడంతో హెచ్చరించారు. వంద రోజుల పని కల్పించాలని 250 రూపాయలు సగటు వేతనం వచ్చేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, ఎపిడి చల్ల శ్రీనివాస్‌రెడ్డి, దాసు, శ్రావణ్, శ్రీనివాసరావు, భాస్కరరావు, ఉప్పాడ రాజారెడ్డి, కారంగి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

empty file:Layout 1 1/1/02 5:48 AM Page 1



# 'సైరన్'ను తెలుగులో రిలీజ్ చేస్తున్న గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్

తెలుగులో మంచి ఆదరణ పొందిన హీరో జయం రవి... తాజాగా సైరన్ అనే మాస్ ఎంటర్‌టైనర్ చిత్రంతో రానున్నారు.. అంథోనీ భాగ్యరాజ్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని తెలుగులోగంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర్‌రెడ్డి మూలి ఫిబ్రవరి23న విడుదల చేస్తున్నారు.. కీర్తి సురేష్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్లుగా నటించారు.తెలుగు టీజర్‌కు మంచి స్పందన



వచ్చింది.. నిర్మాత సుజాత విజయకుమార్ మాట్లాడుతూ, సైరన్ చిత్రాన్ని భారీబడ్జెట్‌తో ఫ్యామిలీ, కమర్షియల్ ఎలిమెంట్స్ కుదిరేలా తెరకెక్కించినట్టు తెలిపారు. జయం రవిగారు మునుపెన్నడూ కన్పించని లుక్, పాత్రలో కన్పించనున్నారని తెలిపారు.. కీర్తి, అనుపమ మొదటి సారి ఆయనతో కలిసి నటిస్తున్నారని తెలిపారు.. ఫిబ్రవరి 23న తెలుగు ప్రేక్షకులు థియేటర్లలో ఈచిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నటుడు సముద్రఖని, సంగీత దర్శకుడు జీవి ప్రకాష్, దర్శకుడు ఆంథోని భాగ్యరాజ్, హీరో జయం రవి తదితరులు మాట్లాడారు.

# 'సిద్ధార్థ్‌రాయ్' నుంచి పవర్‌ఫుల్ ఎమోషనల్ సాంగ్ రిలీజ్

టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్‌హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు యంగ్ హీరో దీపక్ సరోజ్ సిద్ధార్థ్‌రాయ్ మూవీతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు.. హరీష్‌శంకర్, వంశీపైడిపల్లి వంటి దర్శకుల వద్ద పనిచేసిన వి.యశస్వీ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు..



ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ ఈచిత్రం నుంచి సిద్ధాంతం... అనే పాటను విడుదల చేశారు.. సినిమాలో కీలకమైన ఈ పాటను రథన్ పవర్‌ఫుల్ ఎమోషనల్ నెంబర్‌గా కంపోజ్‌చేశారు.. బాలాజీ రాసిన సాహిత్యం కథలోని లోతుని తెలియజేస్తోంది.. సింగర్ శరత్ సంతోష్ మనసుని హత్తుకునేలా పాటను ఆలపించారు. యూనిక్ కాన్సెప్ట్ కంటెంట్‌తో రూపొందుతోంది.. ఈచిత్రం టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే వైరల్ అయ్యాయి.. ఇపుడు విడుదలైన పాట సినిమాపై క్యూరియాసిటీని పెంచేసింది.. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. రథన్ సంగీతం అందిస్తున్నారు.. ఫిబ్రవరి 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'ఐ హేట్ లవ్' ప్రీరిలీజ్ వేడుక

రావి ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకటేష్.వి దర్శకత్వంలో సుబ్బు శ్రీవల్లి జంటగా డాక్టర్ బాల రావి (యుఎస్ఎ) నిర్మించిన చిత్రం ఐ హేట్ లవ్.. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర ంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.. ప్రముఖ నిర్మాత బాలాజీ నాగలింగం, ప్రముఖ దర్శకుడు మల్లికార్జునరావు (మల్లి), శశి చిత్ర దర్శకుడు శ్రీనివాస్ నాయుడు, జబర్దస్త్ నాగి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత డాక్టర్ బాల మాట్లాడుతూ, ఇండియా వదిలి 47 సంవత్సరాలు అయ్యిందని, ఇపుడు మంచి సినిమా చేయాలనే



ఉద్దేశ్యంతో ఇండియాకు వచ్చానని అన్నారు.. ఈసినిమా విషయంలో ప్రముఖ నిర్మాత బాలాజీ నాగలింగంగారు నాకు చాలా అండగా నిలబడ్డారని తెలిపారు. ఈసినిమా ద్వారా నలుగురికి ఉపాధి దొరుకుతుందనే ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు.. ఈచిత్రం ప్రేమ కథ అయినా, డీప్‌గా చూస్తే సోషల్‌మీడియా వల్ల కుటుంబాలకు నాశనం అవుతున్నాయని, ప్రేమలు ఎలా చెడిపోతున్నాయనేది అండర్ కంటెంట్‌గా ఉంటుందన్నారు..సంప్రదాయాలు, త్యాగాల వల్లనే నిజమైన ప్రేమ నిలబడుతుందని చెబుతున్నామన్నారు. గోదావరి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తీసినట్టు చెప్పారు. అందరినీ ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమలో హీరో సుబ్బు, దర్శకుడు వెంకటేష్, తదితరులు మాట్లాడారు

# 'వ్యూహం', 'శపథం' ట్రైలర్స్ విడుదల

ఎపి సిఎం జగన్ జీవితంలో జరిగిన కొన్ని ఘటనలను నేపథ్యంగా తీసుకుని ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ రూపొందిన చిత్రాలు వ్యూహం, శపథం . ఈసినిమాలను రామదూత క్రియేషన్స్ బ్యానర్‌లో దాసరి కిరణ్‌కుమార్ నిర్మించారు. ఈమూవీస్‌లో జగన్ పాత్రలో అజ్మల్ నటించగా, వైఎస్ భారతి పాత్రలో మానస కన్పించనుంది.. సెన్సార్ అడ్డంకులు దాటుకున్న వ్యూహం ఈనెల 23న, శపథం మార్చి 1న గ్రాండ్‌గా థియేటర్లలోకి రాబోతున్నాయని మేకర్స్



తెలిపారు.. ఈ సినిమాల ట్రైలర్ రిలీజ్ ఈవెంట్లను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ, ఈసినిమాల రిలీజ్ విషయంలో నేను థాంక్స్ చెప్పాల్సిన వ్యక్తి ఒకే ఒక వ్యక్తి నారాలోకేష్ అని అన్నారు.. దాసరి కిరణ్‌కుమార్ ఈసినిమాను డిసెంబర్‌లో రిలీజ్ చేయాలని అనుకున్నారని, లోకేష్ కోర్టుకు వెళ్లి మా సినిమాలను అడ్డుకున్నారని అన్నారు.. ఇపుడు సరిగ్గా ఎన్నికలకు ముందు మా రెండు సినిమాలు రిలీజ్ అయ్యేలా పరోక్షంగా హెల్ప్‌చేసింది లోకేష్ అని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి ఫిలిం మేకర్‌కు వాస్తవ ఘటనలను తన కోణంలో తెరకెక్కింపే స్వేచ్ఛ ఉందని, హైకోర్టు మాకు ఇచ్చిన ఆర్డర్స్‌లో పేర్కొందని తెలిపారు.. వైఎస్ మృతి నుంచి జగన్ సిఎంగా ప్రమాణస్వీకారం చేసేవరకు వ్యూహం కథ ఉంటుందన్నారు.. జగన్ సిఎం ప్రమాణ స్వీకారం నుంచి చంద్రబాబు జైలుకు వెళ్లేవరకు శపథం కథ చూపిస్తున్నామని తెలిపారు .నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, వ్యూహం, శపథం సినిమాల రిలీజ్ విషయంలో దేవుడు మాకు అన్నీ కలిసొచ్చేలా చేశాడని అనుకుంటున్నామన్నారు.. ఈరెండు సినిమాలను తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 500 థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నామని తెలిపారు.. ఈ రెండు సినిమాలు గ్యారెంటీగా సక్సెస్ అవుతాయన్నారు. మొదలు పెట్టినప్పటి నుంచే అడ్డంకులు ఎదురవుతాయని తెలిసే ప్రాజెక్టులను స్టార్ట్ చేశామన్నారు.. ధర్మం గెలిచిందని మేము భావిస్తున్నామన్నారు.



# నాచురల్ బ్యూటీ!

మాళవిక మోహనన్... ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కెయు మోహనన్ కుమార్తె.. ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి ఫాలోయింగ్ ఉందీ భామకు..ఆమె ఆకర్షణీయమైన భంగిమలు, ఆకట్టుకునే ఉనికి అపారమైన అభిమానుల ఆదరణ పొందింది.. దేశవ్యాప్తంగా గణనీయమైన అభిమానులను సంపాదించుకుంది..విజయ్ బ్లాక్‌బస్టర్ మూవీ 'మాస్టర్'లో తన పాత్రతో ఎనలేని ప్రాధాన్యత సంత రించుకుంది.. ఆమె రాబోయే సినిమా ప్రాజెక్టులతో ప్రేక్షకులు, అభిమానులను అలరించబోతోంది. ఇదిలా ఉండగా ఈ ముద్దుగుమ్మ ఇన్‌స్టాగ్రామ్ ఫీడ్ ఒక సంచలనంగా మారింది.. అమె ఫాలోవర్స్‌ను క్రమంతప్పకుండా ఆకర్షించే సిజ్లింగ్ భంగిమలతో అలరించింది.. ఇటీవల అది ఇంటర్నెట్‌లో ఒకింత ప్రకంపనలు సృష్టించింది.. ఆకుపచ్చ శారీలో ఆమె అద్భుతమైన ప్రదర్శన మాళవిక మోహనన్ సహజమైన గ్లామర్, హుందాతనం, ఆమె శైలి అభిమానుల ప్రశంసలు అందుకున్నాయి.

# సామాజిక బాధ్యతతో 'రాజధాని ఫైల్స్'

'రాజధాని ఫైల్స్' ప్రజల సినిమా అని, సామాజిక బాధ్యతగా తీసిన ఈచిత్రానికి అఖండ విజయం అందించి రైతులకు సంఘీభావం తెలియజేయాలని మేకర్స్ కోరారు.. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన చిత్రం రాజధాని ఫైల్స్. హిమబిందు సమర్పణలో తెలుగువన్ ప్రొడక్షన్స్ పతాకంపై భాను దర్శకత్వంలో కంఠంనేని రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మించారు.. అఖిలన్, వీణ, వినోద్‌కుమార్, వాణి విశ్వనాథ్ కీలకపాత్రల్లో నటించారు.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు



మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం ఫిబ్రవరి 15న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ, రైతులు స్వచ్ఛందంగా ఇన్నివేల ఎకరాల భూములు ఇస్తే దాన్ని హేళన చేస్తూ, వాళ్లని క్షోభకు గురిచేసిన పరిణామాలు చోటుచేసుకున్నాయన్నారు.. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని రైతుల పక్షాన ఒక సినిమా తీయాలని అనుకున్నామన్నారు.. ఈ సినిమా ఏపార్టీకి వ్యతిరేకం కాదని మాకు కన్పించిందల్లా రైతుల కళ్లల్లో కన్నీళ్లు అన్నారు.. ఆ కన్నీళ్లకు సమాధానంఆ, కన్నీళ్లు తుడిచే విధంగా సమాజాన్ని చైతన్యపరుస్తూ ఒక సామాజిక బాధ్యతగా ఈసినిమా చేశామన్నారు.. భాను చాలా అద్భుతంగా తీశాడన్నారు. సినిమాకు అందరూ చాలా బాగా పనిచేశారన్నారు.రవిశంకర్‌గారు ఎక్కడా రాజీపడకుండా తీశారన్నారు. ఇది కంటెంట్ బేస్డ్ స్టోరీ అనిచాలా మంచి సినిమా అవుతుందన్నారు. కార్యక్రమంలో వాణీవిశ్వనాథ్, దర్శకుడు భాను, అఖిలన్ తదితరులు మాట్లాడారు.

# మెలొడియస్ క్వీన్ సునీత ఉపద్రష్ట ప్రత్యక్ష సంగీతం

మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో మార్చి 22న మెలొడియస్ క్వీన్ సునీత ఉపద్రష్ట ప్రత ్యక్ష సంగీత కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను సంగీత దర్శకుడు ఆర్పీపట్నాయక్, టెంపుల్ బెల్ ఈవెంట్స్ నిర్వాహకులు కౌశిక్ రామ్ మద్దాలి, ఎస్‌విఎం



గ్రాండ్ హోటల్ ఎండి వరప్రసాద్ తదితరులతో కలిసి సునీత బంజారాహిల్స్ రోడ్‌నెంబర్1లోని ఎస్‌విఎం గ్రాండ్ హోటల్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సునీత మాట్లాడారు.. చాలా రోజుల తర్వాత హైదరాబాద్ ప్రేక్షకులకు మంచి సంగీత ప్రదర్శన ఇవ్వనున్నట్టు తెలిపారు.. అలాగే మంచి మెలొడియస్ సాంగ్స్‌తోపాటు తెలుగు, తమిళ పాటలను ఆలపించనున్నట్టు పేర్కొన్నారు.

# 'జస్ట్ ఎ మినిట్' నుంచి లవ్‌సాంగ్



అభిషేక్ పచ్చిపాల, నజియ ఖాన్, జబర్దస్త్ ఫణి, సతీష్ సారిపల్లి ప్రధానపాత్రల్లో నటించిన సినిమా 'జస్ ఎ మినిట్'. రెడ్ స్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్, కార్తీక్ ధర్మపురి ప్రజెంట్స్ బ్యానర్లపై ఆర్షద్ తన్వీర్, డాక్టర్ ప్రకాష్ ధర్మపురి నిర్మాతలుగా, పూర్ణస్ యశ్వంత్ దర్శకత్వం వహించిన ఈచిత్రం నుంచి రెండోసాంగ్‌ను విడుదల చేశారు.. ఈసందర్భంగా దర్శకుడు పూర్ణస్ యశ్వంత్ మాట్లా డారు.. టీజర్‌కు పాజిటివ్ కామెంట్స్ వచ్చాయన్నారు. త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తున్నామన్నారు.. నిర్మాతలు మాట్లాడుతూ, ప్రేక్షకుల ఆదరణ మా చిత్రంపై, మాపైన ఉండాలని, మంచి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నామని చెప్పారు.

# ట్రాఫిక్ రూల్స్‌ను విధిగా పాటించాలి: సాయిధరమ్‌తేజ్



నేటి యువతతో పాటు అందరూ ట్రాఫిక్‌రూల్స్‌ను విధిగా పాటించాలని, రోడ్డుప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ అన్నారు.. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు (వెస్ట్‌జోన్) ఆధ్వర్యంలో బంజారా హిల్స్‌ని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆడిటోరియంలో రహదారి భద్రతా చైతన్య సదస్సు నిర్వహించారు.. హీరో సాయిధరమ్‌తేజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదం నుంచి బయటపడటానికి హెల్మెట్ కారణమైందని, అభిమానులు, మీలాంటివాళ్ల , ప్రేక్షకుల ఆశీస్సులతో ఈ రోజు మీముందు ఇలా నిలడటానికి కారణమని తెలిపారు.. ట్రూవీలర్ నడిపేవారందరూ కూడ తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డితో పాటు ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యూటిఫుల్ కపుల్



బాలీవుడ్ తారలు కియారా అద్వానీ, సిద్ధార్థ్ మల్హోత్రా ఇటీవల దుబాయ్‌లో జరిగిన గ్లామర్ ఈవెంట్‌లో పాల్గొన్నారు.. గత ఏడాది విలాసవంతమైన వేడుకలో ప్రయాణం చేసుకున్న ఈ జంట హోటల్ ప్రారంభరాత్రికి ఇతర బాలీవుడ్ ప్రముఖులతో కలిసి రెడ్ కార్పెట్‌ను అలంకరించారు.. ఈ ఈవెంట్ నుంచి కియారా ఒక వీడియోను షేర్ చేసింది.. ఈ జంట చేయిచేయి పట్టుకుని నడుస్తూ కన్పించారు.. ఆమె నల్లటి ఈవెనింగ్ గౌనులో అద్భుతంగా కన్పించింది.. సిద్ధార్థ్ మల్హోత్రా సూట్‌లో ఆమెను హత్తుకుని ఉన్నారు. అంతేకాదు కియారా ప్రేమతో ఈ పోస్ట్‌కు క్యాప్షన్ కూడ పెట్టింది.. ఓపెనింగ్ నైట్‌లోనూ నా ఒక్కడితో మాత్రమే.. అని పేర్కొంది.

# 'ట్రెండ్ మారినా ఫ్రెండ్ మారడు'

ఎల్ ఒఎల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చంద్ర ఎస్ చంద్ర, డాక్టర్ విజయ రమేష్‌రెడ్డి నిర్మించిన చిత్రం 'ట్రెండ్ మారినా ఫ్రెండ్ మారడు'. స్నేహానికి ఉన్న అనుబంధం గురించి చాలా ఆసక్తికరంగా ఈచిత్రం కాన్సెప్ట్ ఉండనుంది... ప్రస్తుతం ఈచిత్రం నుంచి 'నా కల ' పాటను ప్రముఖ సంగీత దర్శకుడు ఘంటాడి కృష్ణ విడుదలచేశారు.. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ,



ఈచిత్రం మా బ్యానర్‌లో రానుందని తెలిపారు.. సీనియర్ నటీనటులతోపాటు కొత్తవారు కూడా ఇందులో నటించారని తెలిపారు. ఇప్పటికే షూట్ మొత్తం పూర్తికావచ్చిందని తెలిపారు. భారీఎత్తున ప్రీరిలీజ్ తోపాటు చాలా థియేటర్లలో విడుదలకు ప్లాన్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో దర్శకుడు లక్ష్మణ్, హీరో ఇంద్ర, సంగీత దర్శకుడు శ్రావణ భరద్వాజ, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# అద్భుతమైన ఫాంటసీ థ్రిల్లర్ మూవీ

## -నిర్మాత రాజేష్ దండా

సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ చిత్రం ఊరు పేరు భైరవకోన. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు.. కావ్యథాపర్, వర్ష బొల్లమ్మ హీరోయిన్లు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మించారు.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుప్తా సహనిర్మాత.. ఈచిత్రం ఫిబ్రవరి 16న విడుదల కానుంది. ఈనేపథ్యంలో నిర్మాత రాజేష్ దండా మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..



సందీప్ కిషన్, నేను, విఐ ఆనంద్ మంచి స్నేహితులం.. డిస్ట్రిబ్యూటర్‌గా 12 ఏళ్లపాటు పనిచేశాను.. నిర్మాతగా చేయాలనుకున్నపుడు హాస్య మూవీస్ బ్యానర్‌లో మొదట అనుకున్న సినిమానే ఊరుపేరు భైరవకోన.. కథ కొత్తగా ఉంటేనే చేయాలనుకున్నాను.. ఈ కథ డిఫరెంట్‌గా అన్పించింది.. నచ్చిన కథలు చేసుకుంటూ వెళ్తున్నాం.. ఈచిత్రంతో సక్సెస్ ట్రాక్‌ను కొనసాగించి, హ్యాట్రిక్ కొడతామనే నమ్మకం ఉంది.. ప్రీమియర్ షోలన్నీ ఫుల్ అయ్యాయి. ఇదొక ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్.. మన ఊర్లో ఏం జరుగుతుందో మనకి తెలుసు..కానీ భైరవకోన అనే ఊరులో కొత్తగా వెరైటీగా ఎవరూ ఊహించని సంఘటనలు జరుగుతుంటాయి.. అదినాకు ఆసక్తి కల్గించింది.. సినిమాలో 47 నిముషాలపాటు సీజీ వర్క్ ఉంటుంది.. విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉంటాయి.. ప్రేక్షకులకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇచ్చే చిత్రమిది. నేను అనిల్‌గారు కలిసి చేసిన సినిమాల కథలు ముందు నేను విని నచ్చితే అనిల్‌గారు వింటారు.. విని ఆయన సలహాలు, సూచనలు చేస్తారు. ఇందులో కూడ ఆయన ఓ విలువైన సూచన చేశారు. అది చాలా హెల్ప్ అవుతుంది. భైరవకోన ఊరు గురించి చెప్పటం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. తర్వాత ప్రీఇంటర్వెల్, ఇంటర్వెల్ ట్విస్ట్ అద్భుతంగా ఉంటాయి.. భైరవకోనలోకి ఎంటరైన తర్వాత జర్నీ అంతా థ్రిల్లింగ్‌గా ఉంటుంది.. సందీప్ ఈచిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. తనే ఈసినిమాకి హెల్ప్ అయ్యాడనే విధంగా చేశాడు.. తనకెరీర్‌క, మా బ్యానర్‌కి ఇది నెంబర్1 సినిమా అవుతుందనే నమ్మకం ఉంది.. కొత్త ప్రాజెక్టుల విషయానికొస్తే, అల్లరి నరేష్‌గారితో బచ్చలమల్లి షూటింగ్ జరుగుతోంది.. అలాగే కిరణ్ అబ్బవరంతో ఓసినిమా చేయబోతున్నాం.

# 'భ్రమయుగం' రిలీజ్‌పై కీలక ప్రకటన



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తెలుగు ప్రేక్షకులకు కూడ ఎంతగానో చేరువయ్యారు.. ఇపుడు ఆయన మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించటానికి సిద్ధమయ్యారు.. మమ్ముట్టి ప్రధానపాత్రలో 'భూతకాలం' ఫేం రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వంలో నైట్‌షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై చక్రవర్తి రామచంరద అండ్ ఎస్ శశికాంత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మలయాళ చిత్రం భ్రమయుగం . హారర్, థ్రిల్లర్ జానర్ చిత్రాలను నిర్మించటం కోసం ప్రత్యేకంగా ఏర్పడిన నైట్‌షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్ వైనాట్ స్టూడియోస్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మించింది. చాలా కాలం తర్వాత బ్లాక్‌అండ్ వైట్‌లో రూపొందిన ఈచిత్రం ట్రైలర్ కొత్త అనుభూతినిచ్చింది.. కేరళలో మాయ, తంత్రంతో నిండిన యుగంలో కథ నడుస్తుంది.. ఈచిత్రం ఫిబ్రవరి 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. అన్ని భాషల్లో ఒకేసారి విడుదల చేయాలని భావించారు. అయితే మాతృక భాషలోనే మొదట రిలీజ్ చేయాలని మేకర్స్ తాజాగా నిర్ణయించారు.. త్వరలోనే తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు.

# అభ్యుదయ శారదకు ఉత్తమ సేవా పురస్కారం

## జాతీయ కోర్ కమిటిలో స్థానం



బొబ్బిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

రైల్వే కోదారులోని శ్రీ గంగమ్మతల్లి బత్యాల భవన్‌లో నిర్వహించిన విశ్వ మానవాధికార్ పరిషత్ (వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్) అవగాహన సదస్సు, నేషనల్ అవార్డు సెమినార్‌లో జరిగిన కార్యక్రమంలో సౌత్ ఇండియ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ చింత శారదకు రాష్ట్ర ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎంఆర్ అన్సారీ, జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.అన్వార్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్, సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ షాజహాన్ చేతుల మీదుగా డాక్టర్ చింత శారద అందుకున్నారు. దక్షిణ భారత మహిళా విభాగం అధ్యక్షురాలిగా విధులు నిర్వహిస్తున్న ఈమెకుజాతీయ కోర్ కమిటి లో స్థానం కల్పించారు. మున్ముందు మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరింత బాధ్యతతో మానవ హక్కులను కాపాడుతూ సేవలు అందిస్తానని వాగ్దానం చేసి జాతీయ స్థాయిలో స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎంఆర్ అన్సారీ కి ఈ సందర్భంగా ఆమె బొబ్బిలి వీణను జ్ఞాపికగా అందజేశారు.

# ఉపాధ్యాయ నియామకాల్లో అప్రంటిస్ విధానం రద్దు చేయాలి

## యుటిఎఫ్ నేతలు డిమాండ్




గరివిడి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయ పోస్టుల నియామకాల్లో అప్రంటిస్ విధానాన్ని రద్దు చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. 12 సంవత్సరాల కిందట పోరాటాల ద్వారా రద్దు చేసిన అప్రంటిస్ విధానాన్ని మళ్లీ ప్రభుత్వం తెరపైకి తీసుకురావడం దారుణమని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎ. సత్యశ్రీనివాస్,గొర్లెపద్మావతి,జిల్లా గౌరవా ధ్యక్ష లు మీసాల అప్పలనాయుడు, రాష్ట్ర ప్రతినిధి డి.రాము,నూరి శ్రీనివాసరావు తదితరులు మండిపడ్డారు. ప్రభుత్వ విధానం పై వారు విరుచుకు పడ్డారు. ఈ మేరకు ప్రభుత్వం విడుదల చేసిన జిఓ 12 ప్రతులను ఉపాధ్యాయ సంఘం నాయకులు దగ్దం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వ విధానాలును గర్హించారు. త సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ అప్రంటిస్ విధానం విద్యా వ్యవస్థలో తిరోగమన చర్య అన్నారు. ప్రతిభ కలిగిన ఉపాధ్యాయ అభ్యర్థులు ఎంతో కష్టబడి, టెట్‌లో అర్హత పొంది, రెగ్యులర్ ఓస్టులలో నియమించబడే వారిని హేయమైన, దుర్మార్గమైన అప్రంటిస్ విధానం ద్వారా నియమించడం దారుణమని అనానరు. అప్రంటిస్ విధానాన్ని రద్దు చేసే వరకు డిఎస్‌సి రాజే అభ్యర్థులు ఉపాధ్యాయులతో కలిసి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పోరాటం చేస్తుందని వారు స్పష్టంచేశారు. మంగళవారం గరివిడి యుటిఎఫ్ కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో జిఓ ప్రతులను తగుల బెట్టిన ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభుత్వ చర్యలను ఖండించి అప్రంటిస్ ప్రతిపాదనలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. నిరసనలో యుటిఎఫ్ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.4 లక్షల బీమా చెక్కుల అందజేత

మక్కువ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మండలంలోని దబ్బగుడ్డి పంచాయతీ పరిధిలో దబ్బగడ్డ విజయరాంపురం గ్రామాల్లో ఇటీవల అనారోగ్య కారణంగా సీదరపు ఇరుపమ్మ, ఇప్పాకుల రాము మృతి చెందారు. ఏపి గ్రామీణ వికాస్ బ్యాంకులో పిఎంజెజెబి వైపిఎంఎస్‌బి పై ఇన్సూరెన్స్ పాలసీలు చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఇరుపమ్మ, రాము ఖతాదారుల నామినీల అయిన ఇప్పాకుల రవి, సీదరపు రౌతు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయిల వంతున భీమా చెక్కులను అందజేసినట్లు ఎపిజివి బ్యాంకు మేనేజర్ బాబు తెలిపారు. 18నుంచి 50 సంవత్సరాల లోపు వయసు గల ఖాతాదారులు పిఎంజెబివై, పిఎం ఎస్‌బివై భీమా పథకాలకు ఏడాది కి ఒకసారి ప్రీమియంలు చెల్లించుకోవాలని ఆయన సూచించారు. ప్రీమియం పొంది ఉన్న ఖాతాదారులు ప్రమాదవశాత్తు మృతి చెందితే సంబంధిత నామినీలకు నాలుగు లక్షలు సాధారణ మృతి, రెండు లక్షల వంతున భీమా సొమ్ము చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఓఎ మర్రి ఆదందొర, బ్యాంకు మిత్ర మల్యాడ రామారావు,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# స్ప్రేయింగ్‌ను పరిశీలించిన జిల్లా మలేరియా అధికారి

## విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన



కురుపాం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

దోమల వ్యాప్తి నివారణ కోసం స్థానిక కెజిబివి హాస్టల్‌లో నిర్వహించిన స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు మంగళవారం పర్యవేక్షించారు. హాస్టల్‌లోపల గోడలు, సెల్ఫ్‌లు, సీలింగ్ ఇతరత్రా ఇరుకు ప్రదేశాల్లో దోమల మందు పిచికారీ చేసే తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ వసతి గృహాల్లో దోమల వ్యాప్తి చెందకుండా, విద్యార్థులు జ్వరాలు బారిన పడకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఫోకల్ స్ప్రేయింగ్ చేపట్టినట్లు ఇందుకు గాను ఆల్ఫాసైపర్‌మెత్రిన్ (ఎసిఎం 5 శాతం)దోమల నివారణ మందును పిచికారీ చేసినట్లు చెప్పారు. తద్వారా ఆ ప్రదేశాల్లో దోమలు స్థావరాలు ఏర్పర్చుకోలేవని, ఈ మందు ప్రభావం దాదాపుగా రెండు నెలల వరకు ఉంటుందని అన్నారు. విద్యార్థులకు వైద్య సిబ్బంది చేపట్టిన రక్త పరీక్షల నమూనాలను పరిశీలించారు. అనంతరం ఆయన అక్కడ విద్యార్ధలతో మాట్లాడి ఎవరికైనా ఆరోగ్య పరమైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులు,మలేరియా , డెంగ్యూ తదితర జ్వర లక్షణాలు ,పరిశుభ్రత, రక్తహీనత తదితర అంశాలపై ఆరోగ్య అవగాహన కల్పించారు. అవసరమైన మందులు , వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ సూర్యనారాయణ,సబ్ యూనిట్ అధికారి ఎస్ .నారాయణరావు, కెజిబివి ప్రత్యేక అదికారిని ఐ.కిరణ్‌కుమారి, వైద్య సిబ్బంది మురళీకృష్ణ, నిర్మల, ప్రత్యూష, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# చీపురుపల్లిని గాలికొదిలేసిన మంత్రి బొత్స

## టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆక్షేపణ

గరివిడి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



గత ఐదేళ్ల వైకాపా పాలనలో చీపురుపల్లి నియోజకవర్గాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ పూర్తిగా గాలికి వదిలేశారని జిల్లా టిడిపి అధ్యక్షుడు చీపురుపల్లి నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జ్ కిమిడినాగార్జున ఆక్షేపించారు. చీపురుపల్లిలో అర్ధాంతరంగా నిలిచి పోయిన స్టేడియం పనులు చూస్తే మంత్రి బొత్స చేసిన అభివృద్ధి ఏమిటో తెలుస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. చీపురుపల్లి-గరివిడి పట్టణాల మధ్య 2 కోట్లరూపాయిల వ్యయంతో గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన స్టేడియం నిర్మాణ పను లును నాగార్జున స్తానిక దేశం నేతలతో కలిసి మంగళవారం పరిశీలించరు. ఈ సందర్భంగా కిమిడి మాట్లాడుతూ మంత్రి బొత్స సత్యనారాయణచీపురుపల్లి ఎంఎల ఎగా,మంత్రిగా అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. టిడిపి హాయాంలో స్టేడియం నిర్మాణ పనులు 50 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేయడంలో మంత్రి బొత్స విఫలమయ్యారని అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ యువత, క్రీడాకారుల కోసం టిడిపి హయాంలో నిర్మాణం చేపట్టిన స్టేడియం పనులను తాను ఎంఎల్‌ఎగా గెలిచి అధికారంలోనికి రాగానే పూర్తిచేస్తామని అన్నారు. జిల్లాలో అన్ని నియోజక వర్గాల్లో టిడిపి పార్టీ ప్రభుత్వం స్టేడియంల నిర్మాణానికి గతంలో నిధులు మంజూరుచేసిందని అనానరు. ఆ పనులను వైసిపి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం దారుణమని అనానరు. మంత్రి అలసత్వం వల్ల జిల్లా, నియోజక వర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఎక్కడ పనులు అక్కడే పడకేశాయని కిమిడి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజక వర్గ జనసేన సమన్వయ కర్త విజినిగిరి శ్రీనివాసరావు, చీపురుపల్లి, గరివిడి, మాజీ ఎంపీపీలు రౌతు కామునాయుడు, పైల బలరామ్, రెస్కో మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, గరివిడి మండల టిడిపి అధ్యక్షుడు సారేపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాడ వైద్యశిబిరంలో 326మందికి చికిత్సలు

## డాక్టర్ గోపాలకృష్ణ వెల్లడి



కొత్తవలస, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దేవాడ సచివాలయంలో మంగలవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య శిబిరంలో 326 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ వెల్లడించారు. రమణ, కార్యదర్శి జి, చిన్నారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని సర్పంచ్ గంతకూర జయకుమారి లాంఛనంతగా ప్రారంభించారు. అవసరమైన వారికి బిపి, షుగర్, హెచ్‌బి, మలేరియా,డెంగీ, టిబి.యూరిన్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసినట్లు వివరించారు. ఈ శిబిరంలో డాక్టర్ గోపాలకృష్ణతో పాటు డాక్టర్ నీలావతి, డాక్టర్ ఎస్ఎ చారి, డాక్టర్ రామలక్ష్మి,తదితరులు సేవలు అందించారు. వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి ముగ్గురిని శస్త్రచికిత్సల కోసం రిఫర్ చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, పద్మావతి, ఈశ్వరరావు, సత్యారావు,ఎంఎల్‌హెచ్‌పి , ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు

# తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పక్షాలతో సమావేశం

శృంగవరపు కోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



శృంగవరపుకోట నియోజకవర్గ ఎన్నికల ఎఇఆర్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల సమీక్ష సమావేశంలో స్తానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బోని కృష్ణ, బిఎస్‌పి నియోజక వర్గ అధ్యక్షుడు బోని రాంబాబు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఎఇఆర్ఓ మాట్లాడుతూ ఓటు నమోదు తొలగింపులు కార్యక్రమం ఇప్పటికీ జరుగుతుందని అన్నారు. ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

# నారా లోకేష్ సభకు ముమ్మర ఏర్పాట్లు



సాలూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

సాలూరు పట్టణ జైపూర్ రోడ్ పక్కనే ఉన్న మైదానంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభ ప్రాంగణ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి పార్టీ శ్రేణులతో అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈ శంఖారావం సభకు లోకేష్ మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకుని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అంతే కాకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వస్తే జరిగే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాల గురించి వివరిస్తారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు నిమ్మాది తరుపతిరావు, బందాపు సతీష్, బృందావన్ అశోక్ దగ్గరుండి ఈ ఏర్పాట్లు చేస్తున్నారు.

# పక్కాగా పరిశీలించాలి-రైల్వే డీస్పీ మోహనరావు

బొబ్బిలి, పిబ్రవరి 13ప్రభాతవార్త

రైల్వే శాఖ వచ్చే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలని రైల్వే సబ్‌డివిజనల్‌అధికారి బి మోహనరరావు అన్నారు. విజయవాడ డిఐజి రాహుల్‌దేవ్ సింగ్ అదేశాల మేరకు బొబ్బిలి రైల్వే ఔట్ పోస్ట్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం సందర్శించారు. వచ్చే ఎన్నిలలో అక్రమ మద్యం, మత్తుపధార్థాలు, డబ్బు,అశాంగిక కార్యకళాపాలు జరగకుండా పూర్తి స్థాయిలో నిరోదించాలని అన్నారు. అక్కడ సిబ్బందికి అదేశించారు. ఈకార్యక్రమంలో విశాఖ రైల్వేలైన్ సిఐ కె వెంకటరావు, విజయనగరం జిఆర్‌పిఆర్ఎస్సై వి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి బై...బై...టీడీపీకి జై..!.

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని వైసీపీ సీనియర్ నాయ కులు పిళ్లా విజయకుమార్, అవనాపు విజయ్ తదితరులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు... త్వరలోనే టీడీపీ కండువా కప్పుకోనున్నారు.. ఈమేరకు తమ నిర్ణయాన్ని మంగళవారం వెల్లడించారు...తాము పార్టీని ఎందుకు వీడనున్నామో పాత్రికేయుల సమావేశంలో వివరించారు...పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న తాము ఒక నియంత కారణంగా పార్టీని వీడాల్సి వచ్చిందని పిళ్లా విజయ్‌కుమార్, అవనాపు విజయ్ స్పష్టం చేశారు..జిల్లాలో పార్టీ ఆవిర్భావానికి ఆద్యుడు అవనాపు సూరిబాబేనని విస్పష్టంగా తెలిపారు...పార్టీ ఈరోజు ఈ స్థితితో ఉందంటే అందుకు కారణం కూడా సూరిబాబేనన్నారు...అయితే, ఇవేళ సూరిబాబు కుటుంబానికి పార్టీలో ఎలాంటి ఆదరణా లేదన్నారు...స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి వైఖరి వలనే తామంతా పార్టీని వీడాల్సి వస్తోందన్నారు...ఆయన తమ పట్ల వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేకపోయినా పార్టీ మీద ఉన్న అభిమానంతో, జగన్ మీద ఉన్న గౌరవంతో గత ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలవాలన్న ఒకే ఒక లక్ష్యంతో అహరహం శ్రమించామన్నారు..ఆ తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చినా తమకెలాంటి గుర్తింపూ, పదవులూ లేవన్నారు..పైగా అవమానాలు, చీదరింపులు ఎదురయ్యాయన్నారు...ఈ వ్యవహారాన అంతా పార్టీ పెద్దలతో పాటు మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి కూడా తీసుకెళ్ళామన్నారు....అయితే, మంత్రి బొత్స సత్యనారాయణ సైతం ఏం చెయ్యలేని నిస్సహాయ స్థితిలో తమని గాలికొదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు...కార్పొరేషన్ ఎన్నికల్లో కనీసం పది డివిజన్లనైనా తమ అభ్యర్థులకు ఇవ్వాలని ప్రాధేయపడినా ఫలితం లేకపోయిందని వాపోయారు....ఈ విషయాలన్నింటినీ వైవీ సుబ్బారెడ్డితో పాటు ఆయన ద్వారా పార్టీ అధిష్టానానికి తెలియచేసినా పట్టించుకోలేదని విమర్శించారు...దీనికి తోడు స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల తన కుటుంబ పాలనకు తెరదీశారని, తమ కుటుంబ సభ్యుల్ని సామంత రాజుల్లా నియమించుకుని తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారన్నారు...నగర పాలక సంస్థలో డిప్యూటీ మేయర్ పదవిని దళిత వర్గానికి ఇవ్వాలని పార్టీ అధిష్టానం ఆదేశించినా కోలగట్ల దానిని పట్టించుకోకుండా ఆ పదవిని తన కుమార్తెకి కట్టబెట్టారని ఆరోపించారు...మాన్సాస్ వ్యవహారంలో కూడా జోక్యం చేసుకుని పార్టీని అభాసుపాలు చేశారని కూడా ఆరోపించారు...ఇవన్నీ చూస్తూ కూడా పార్టీ పెద్దలు ఏం చేయలేని దుస్థితిలో ఉన్నారని విమర్శించారు...పొమ్మనలేక పొగ బెట్టిన చందంగా తమ పట్ల వ్యవహరిస్తున్న నేపథ్యంలోనే తాము పార్టీని వీడాలని నిర్ణయించుకున్నామని తెలిపారు..తమ భవిష్యత్ కార్యాచరణ ఏమిటనేది త్వరలోనే వెల్లడిస్తామని పేర్కొన్నారు...గాడు అప్పారావు, రౌతు చంటి, ఎర్ర ప్రసాద్, తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# విద్యపై ఖర్చు..భవిష్యత్ తరానికి పెట్టుబడి : మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



విద్యపై ఖర్చు పెట్టే ప్రతీ పైసా భవిష్యత్ తరానికి పెట్టుబడిగా తమ ప్రభుత్వం భావిస్తోందని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి పేర్కొన్నారు...రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగున్నరేళ్ళలో రికార్డు స్థాయిలో సుమారు 73 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, విద్యకు తమ ప్రభుత్వం ఎంతటి ప్రాధాన్యత ఇస్తోందో అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ఆయనన్నారు..స్థానిక జేఎన్‌టీయూ గురజాడ విశ్వ విద్యాలయంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి బొత్స మంగళవారం శ్రీకారం చుట్టారు..సుమారు 3.25 కోట్లతో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రారంభించారు...3.80 కోట్లతో నిర్మించనున్న వైస ఛాన్సలర్ లాంజ్‌కు ఆన శంకుస్థాపన చేశారు..అనంతరం జరిగిన సభలో విశ్వ విద్యాలయం మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.. మన విద్యార్థులను ప్రపంచ స్థాయి విద్యార్థులుగా తీర్చి దిద్దడమే సీఎం జగన్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం, ట్యాబ్‌ల పంపిణీ, సీబీఎస్‌సి సిలబస్, ఐబీఎంతో ఒప్పందం తదితరాలను ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు..ఇకపై ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్ళాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో ఆన్ లైన్ విధానంలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు...ప్రపంచలోనే పలు ప్రముఖ విశ్వ విద్యాలయాలతో ఒప్పందం చేసుకుని ఎడక్స్ ద్వారా సుమారు రెండు వేల ఆన్‌లైన్ కోర్సులను రాష్ట్ర విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు రావాలని నిర్ణయించినట్లుగా మంత్రి బొత్స పేర్కొన్నారు.. కోర్సు ఫీజులను సైతం ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని 40 వేల మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కోసం ప్రముఖ కంపెనీలతో ఒప్పందం చేసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు..ఈ రెండు కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్ ఈనెల 16వ తేదీన ప్రారంభిస్తారని వెల్లడించారు..జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ డాక్టర్ జయసుమ, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీకుమార్, సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# వైసీపీ నేతల కార్ల డిక్కీల్లో..కొబ్బరికాయలు...!!.

విజయనగరం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి



వైసీపీ ప్రజా ప్రతినిధులు, నేతలు తమ కార్ల డిక్కీల్లో కొబ్బరి కాయలు పెట్టుకుని తిరుగుతున్నారని తెలుగుదేశం పార్టీ విజయనగరం ఇన్‌చార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు ఆక్షేపించారు...వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఒట్టి షో వర్క్ తప్పించి చేస్తున్న అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు.. విజయనగరం నియోజకవర్గంలో ఏదైనా అభివృద్ధి జరిగిందీ అంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ హయాంలోనేనని, తమ నేత అశోక్ గజపతి రాజు నేతృత్వంలోనేనని పేర్కొన్నారు...మంగళవారం అశోక్ గజపతి బంగ్లాలో జరిగిన మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్ కార్యక్రమంలో ఇరువురూ మాట్లాడుతూ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు...గతంలో నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు..అప్పుడు కేంద్ర మంత్రిగా ఉన్న అశోక్ గజపతి రాజు ఆర్భాటాలకు పోకుండా తాను లేకపోయినా పర్వాలేదని, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు స్థానిక ప్రజా ప్రతినిధులతో చేయించేయాలని చెప్పేవారని, అలాగే చేయించేవారని ఈ సందర్భంగా ఉటంకించారు...కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని, ఎక్కడ ఏ బోరు కనిపిస్తుందో, ఎక్కడ ఏ శంకుస్థాపన ఉంటుందో, ఎక్కడ ఏ ప్రారంభోత్సవం ఉంటుందోననే ఆలోచనతో వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తమ కార్ల డిక్కీల్లో కొబ్బరి కాయలు పెట్టుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు...టీడీపీ హయాంలో నిర్మించిన వాటర్ ట్యాంకుకు కేవలం పైపులు బిగించి, నలుగురైదుగురు మంత్రులను పిలిపించి వైసీపీ నాయకులు షో వర్క్ చేశారని విమర్శించారు...టీడీపీ హయాంలో ఏం అభివృద్ధి జరిగిందో చెప్పడంతో పాటు వైసీపీ ఏం చెయ్యలేకపోయిందో కూడా ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా క్యాడర్‌కు సూచించారు...కంది మురళీనాయుడు, బొద్దల నరసింగరావు, గంటా పోలినాయుడు, ప్రసాదుల ప్రసాద్, కనకల మురళి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగన్ అస్సలు నిజం చెప్పడు...!. : నారా లోకేష్ ఆక్షేపణ

విజయనగరం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి



జగన్‌కి ఓ శాపం ఉందని, నిజం చెబితే ఆయన తల వెయ్యి ముక్కలవుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆక్షేపించారు.. అందుకే ఆయన అస్సలు నిజం చెప్పడని ఎద్దేవా చేశారు. మంగళవారం సాయంత్రం ఉమ్మడి విజయనగరం జిల్లాలోని కురుపాం నియోజకవర్గంలో జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని, జగన్ పాలనా తీరునీ దుయ్యబట్టారు. ..విజయనగరం జిల్లాను శ్రీ పైడితల్లి అమ్మవారు వెలిసిన, మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు నడయాడిన పుణ్యభూమిగా ఆయన అభివర్ణించారు...ఎన్నికలకు ముందు మద్య నిషేధం చేస్తానని,45 ఏళ్ళు నిండిన ప్రతీ ఎస్టీ మహిళకు పెన్షన్ ఇస్తానని మహిళలకు హామీ ఇచ్చిన జగన్ అవి చెయ్యగలిగారా అని, చేశారా అని లోకేష్ ప్రశ్నించారు...రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉంటే కేవలం ఆరు వేల మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులిపేసుకున్నాడని విమర్శించారు...పైగా రేషనలైజేషన్ పేరిట ఉపాధ్యాయుల పోస్టులను కూడా తగ్గించేశాడని ఆరోపించారు. టీడీపీ-జనసేన కూటమి అధికారంలోకి రాగానే ప్రతీ ఏటా జాబ్ క్యాలండర్ విడుదల చేస్తామని, క్రమ పద్ధతిలో ఉద్యోగాలను భర్తీ చేస్తామని లోకేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు..జీవో నెంబరు 3పై డిప్యూటీ సీఎంగా పనిచేసిన పుష్పశ్రీవాణి సీఎం జగన్‌ను ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారు.జగన్‌ని చూస్తే బిల్డప్ బాబాయ్ గుర్తొస్తాడని ఆక్షేపిస్తూ కోట్లు ఖర్చు పెట్టి యాత్ర-2 సినిమా తీయించాడని, స్వంత పార్టీ నాయకులు, కార్యకర్తలో ఈ యాత్ర సినిమా వైసీపీకి అంతిమ యాత్ర అంటున్నారని అపహాస్యం చేశారు.మీ బిడ్డని అంటున్న జగన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆయన ట్రాప్‌లో పడొద్దని లోకేష్ ఈ సందర్భంగా హెచ్చరించారు. జగన్ పూటకో డ్రామా, రోజుకో నాటకం వేస్తున్నాడని, తాజాగా వెయ్యి కోట్లు ఖర్చు పెట్టి సిద్ధమనే ఫ్లెక్సీలు వేయిస్తున్నాడని ఎద్దేవా చేశారు. బూమ్..బూమ్..ప్రెసిడెంట్ మెడల్, ఆంధ్రా గోల్డ్ మద్యం ధరలు పెంచడానికి, ఇసుకను బంగారం చేయడానికీ, ప్రజలు వేధించడానికీ జగన్ సిద్ధంగా ఉన్నాడని ఆరోపించారు. జగన్‌ని చూస్తే కోడి కత్తి గుర్తొస్తుందని, చంద్రబాబుని చూస్తే కియా గుర్తొస్తుందని వ్యాఖ్యానించారు. స్వంత చెల్లి షర్మిల వ్యక్తిత్వాన్ని జగన్ దెబ్బతీస్తున్నాడని, అలాంటి వ్యక్తిని ఎలా నమ్ముతామని, ఎలా నమ్మాలని ప్రశ్నించారు..రాజధాని పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్న జగన్ ఉత్తరాంధ్రాకి ఒక్క పరిశ్రమైనా తెచ్చారా అని, ఇక్కడి యువతకి ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా అని కూడా లోకేష్ ప్రశ్నించారు.కురుపాం టీడీపీ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి, టీడీపీ అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిడారి శ్రవణ్, జనసేన సమన్వయకర్త కద్రక మల్లేష్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్

**పెందుర్తి శాఖ**
డో.నెం.13-3, లక్ష్మీ నరసాయమ్మ వీధి, సుజాత నగర్,
పెందుర్తి - 530051, ఫోన్.0891- 2549504

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, పెందుర్తి శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.20-03-2024**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, పెందుర్తి శాఖ, విశాఖపట్నంకు** చెల్లించవలసిన బకాయి **తేది.29.01.2024** నాటికి **రూ.44,56,724/-** (అక్షరాల నలభై నాలుగు లక్షల యాభై ఆరు వేల ఏడు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు అదనం. **ఋణగ్రహీత : 1. యంద్రపు విజయ్ కుమార్,** తండ్రి : దేముడు, 8-93, ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర, ఎస్.కోట రోడ్డు, కొత్తవలస, విజయనగరం - 535183. **2. యంద్రపు గాయత్రి దేవి,** భర్త : వై. విజయ్ కుమార్, 8-93, ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర, ఎస్.కోట రోడ్డు, కొత్తవలస, విజయనగరం - 535183. **3. ఒమ్మి కనక రాజు (లేటు),** తండ్రి : ఆనందరావు, డి.నెం.8-103, ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర, కొత్తవలస, విజయనగరం జిల్లా.,

**ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి**

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, వియ్యంపేట గ్రామ పంచాయితీ, వీరభద్రపురం గ్రామం, సర్వే నెం.54/2 లోని అసంపూర్ణ ఇంటి యావత్తు ఆస్తి. మొత్తం విస్తీర్ణం : 419.14 చ॥గ॥లు., **హద్దులు: తూర్పు:** 12 అ॥ల వెడల్పు గల కామన్ రోడ్డు, **దక్షిణం:** యంద్రపు అప్పలస్వామి గారి ఖాళీ భూమి, **పడమర :** 10 అ॥ల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** యంద్రపు రమణ గారి ఖాళీ భూమి.<br>**ఆస్తి ఐడి నెం.: IDIB3199186280** | రూ. 11,84,000/- (అక్షరాల పదకొండు లక్షల ఎనభై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | రూ. 1,19,000/- (అక్షరాల ఒక లక్ష పంతొమ్మిది వేల రూపాయలు మాత్రమే) | **20-03-2024** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

**ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.19.03.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు**

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : పెందుర్తి
తేది : 12-02-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

14-2pg10.qxd:14-2pg10.qxd 1/1/02 5:53 AM Page 1



## రోహాన్ బోపన్నకు రూ.50 లక్షల క్యాష్‌ప్రైజ్!

**బెంగళూరు:** ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్ టైటిల్ గెలిచిన రోహాన్ బోప్పన్నకు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య భారీ నగదు నజరానాప్రకటించారు. రూ.50 లక్షలరూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసీస్ ఓపెన్ టైటిల్ గెలిచిన ఆతనికి సిద్ధరామయ్య శుభాకాంక్షలు తెలిపారు. బోపన్నను తన కుటుంబసభ్యుల మధ్యే తస్కరించారు. ఐటిశాఖమంత్రి ప్రియాంకఖర్గే, మంత్రి శివరాజ్ తంగడై కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. మెన్స డబుల్స్ కేటగిరీలో గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలిచిన మూడో ఇండియన్‌గా బోపన్న నిలిచాడు. గతంలో భారత టెన్నిస్ ఆటగాళ్లలో లియాండర్‌పేస్, మహేష్‌భూపతిలు మాత్రమే మెన్స్‌డబుల్స్‌లో టైటిల్స్ గెలిచారు. ఇకమహిళల కేటగిరీలో సానియా మార్జ డబుల్స్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. బెఓపన్న తన కెరీర్‌లో రెండుగ్రాండ్‌స్లామ్‌టైటిల్‌లనుకైవసంచేసుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్‌కూడా గెలిచాడు.



## విండీస్ షెమార్‌కు ఐసిసి ప్రతిష్టాత్మక అవార్డు

**పెర్త్:** రెండున్నర దశాబ్దాల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపైనే ఆదేశ జట్టును ఓడించడం వెనుక కీలక పాత్ర పోషించిన వెస్టిండీస్ యువ క్రికెటర్ షెమర్‌జోసెఫ్‌కు ఐసిసిప్రతిష్టాత్మక అవార్డు ఇచినచంది. గబ్బా వేదికగా గతనెలలో ఆసీస్‌తోజరిగిన టెస్టులో షెమర్ రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీయడమే కాకుండా టెస్టుల్లో అంచనాలకు మించి రాణించాడు. గతనెలలోషెమార్‌జోసెఫ్‌ప్రదర్శనలకుగాను ఆతడు జనవరి నెలకు ఐసిసిప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు గెలుచుకున్నాడు.

ఇంగ్లండ్‌స్టార్ బానయటర్ ఓలిపోప్, ఆసీస్ పేస్‌బౌలర్‌జోష్‌హేజిల్‌వుడ్‌లను వెనక్కినెట్టి జోసెఫ్ ఈ అవార్డు సొంతంచేసుకోవడం విశేషం. జనవరినెలలో సిడ్నీ వేదికగా జరిగిన తొలిటెస్టులో విండీస్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన జోసెఫ్ టెస్టుల్లో తొలి వికెట్‌ప్రఖ్యాత బ్యాటర్ స్టీవ్‌స్మిత్‌ది సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లోనే ఐదు వికెట్లు తీయడమేకాక 51 పరుగులుచేసాడు. ఇక గబ్బాలో అయితే రెండో ఇన్నింగ్స్‌లో ఆతడు బ్యాటింగ్‌చేస్తుండగా మిచెల్‌స్టార్క్‌వేసిన బంతి ఆతడి కాలికి బలంగా తాకింది. గాయం వేధిస్తున్నా మరుసటిబౌలింగ్‌కు వచ్చిన షెమార్ ఆసీస్‌ను వణికించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా ఏడు వికెట్లుపడేసి విండీస్‌కు సంచలన విజయం అందించాడు.






## గాంధీనగర్ లోక్‌సభ ప్రీమియర్‌లీగ్ షురూ!

**అహ్మదాబాద్:** గాంధీనగర్ లోక్‌సభప్రీమియర్‌లీగ్ ప్రారంభోత్సవ వేడుకల్లో కేంద్ర మంతి అమిత్‌షాతోకలిసి హార్ధిక్ పాండ్యా పాల్గొన్నాడు. ప్రధానిమోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా పార్లమెంటేరియన్ స్పోర్ట్స్ కాంపిటీషన్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా గాంధీనగర్ లోక్‌సభప్రీమియర్‌లీగ్‌నుప్రారంభించారు. మొత్తం ఏడు అసెంబ్లీసెగ్మెంట్లకు చెందిన జట్లు ఈ టోర్నీలో పాల్గొంటాయి. గుజరాత్‌ప్రభుత్వం పర్యవేక్షణలో జరుగుతున్న ఈమెగా టోర్నీకి హార్ధిక్ పాండ్యా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నాడు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి అమిత్‌షా, బిసిసిఐ కార్యదర్శి జైషాతో కలిసి టోర్నీనిప్రారంభించారు. వన్డే ప్రపంచకప్‌లో చీలమండ గాయంతో భారత జట్టుకు దూరం అయిన హార్ధిక్ పాండ్యా మైదానంలోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు శ్రమిస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్‌నుంచి క్యాష్‌ట్రేడింగ్ ద్వారా ముంబయి ఇండియన్స్‌లోకి వెళ్లిన హార్ధిక్ పాండ్యాకు జట్టు సారథ్య బాధ్యతలుకూడా దక్కాయి. రోహిత్‌ను కాదని పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడంపైట్రోలింగ్‌కూడా నడిచింది. ఈక్రమంలో దేశంలోనే పవర్‌ఫుల్‌మ్యాన్ అయిన అమిత్‌షాతోకనిపించడంతో నెటిజన్లు షాక్ అయి పాండ్యాకూడా భారతక్రికెట్‌లో పవర్‌ఫుల్ మ్యాన్ అయ్యాడని చెపుతున్నారు.

## పోరాడి మూడోమ్యాచ్ గెలిచిన విండీస్

### అయినా ఆసీస్‌దే మూడు టి20ల సిరీస్



**పెర్త్(ఆస్ట్రేలియా):** ఆసీస్ పర్యటనను విండీస్ ఘనవిజయంతో ముగించింది. గబ్బాటెస్టులో విజయం తర్వాత ఆజట్టుకు ఈ టూర్‌లో సెకండ్ విక్టరీ. మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లోభాగంగాపెర్త్‌వేదికగా ముగిసిన చివరిమ్యాచ్‌లో కరిబియన్ వీరులు విజయం సాధించారు. మొదట బ్యాటింగ్‌చేసి నిర్ణీత 20 ఓవర్లలో 220 పరుగుల భారీ స్కోరుచేసిన విండీస్ తర్వాత ఆసీస్‌ను కట్టడిచేసింది. లక్ష్యఛేదనలో ఆసీస్ 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 183 పరుగులవద్దనే ఆగిపోయింది దీనితో విండీస్ 37 పరుగులతేడాతో ఈమ్యాచ్ గెలిచింది. ఈ మ్యాచ్ ఓడినా తొలి రెండుమ్యాచ్‌లు గెలిచిన ఆసీస్2-1 తేడాతో సిరీస్‌ను సొంతంచేసుకుంది. మొదట బానయటింగ్‌చేసిన విండీస్ టాపార్డర్ వైఫల్యంతో 8.4 ఓవర్లలో 79 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. ఆక్రమంలో బ్యాటింగ్‌కు వచ్చిన షెర్ఫేన్ రూతర్‌ఫర్డ్ 40 బంతుల్లో ఐదు బౌండరీలు, ఐదు సిక్సుల సాయంతో 67 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక విండీస్ విధ్వంసక వీరుడు ఆండ్రీ రసెల్, 29 బంతుల్లోనే నాలుగుఫోర్లు ఏడు భారీ సిక్సర్లసాయంతో 71 పరుగులుచేసాడు. రెసల్, రూథర్‌ఫర్డ్‌లు ఆరోవికెట్‌కు 139 పరుగులుజోడించారు. ఆ తర్వాతఛేదనలో ఆసీస్‌కూడా దంచికొట్టింది. ఓపెనర్లు మిచెల్‌మార్ష్ 17, డేవిడ్ వార్నర్ 81 పరుగులుచేసాడు. జట్టు స్కోరుబోర్డు పరుగులుతీసింది. మార్ష్‌త్వరగా ఔట్ అయినా వార్నర్ మాత్రంర ఎచ్చిపోయి ఆడాడు. రెండో వికెట్‌కు ఆరోన్ హార్డ్16 పరుగులతో కలిసి 46 పరుగులజోడించాడు. 25 బంతుల్లోనే అర్ధసెంచరీపూర్తిచేసాడు. వేగంగా ఆడేక్రమంలో వార్నర్, రోస్టర్‌చేజ్ వేసిన 14వ ఓవర్‌లో తొలి బంతికి రెసల్‌కు క్యాచౌట్ అయ్యాడు. అదే ఓవర్‌లో జోష్ ఇంగ్లిస్‌కూడా నరకీజువీడాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఈసారి 12పరుగులేచేసాడు. చివరిలో టిమ్ డేవిడ్ 41చేసి పోరాడినాత విండీస్ విజయాన్ని అడ్డుకోలేకపోయింది.

## బిసిసిఐ ఆదేశాలతో ఇషాన్ రీఎంట్రీ!

**న్యూఢిల్లీ:** మానసిక అలటతో క్రికెట్‌కు దూరం అయిన ఇషాన్‌కిషన్ తిరిగి బరిలోకి దిగుతున్నాడు. ముంబయిలో జరగనున్న డీవై పాటిల్ టోర్నమెంట్‌లో ఇషాన్ పాల్గొంటున్నట్లు సమాచారం. బిసిసిఐ ఆదేశాలతోనే ఆతడు రీఎంట్రీ ఇస్తున్నాడు. సెంట్రల్ కాంటాక్టు పొందిన ఆటగాళ్లకు బిసిసిఐ కీలక ఆదేశాలు జారీచేస్తూ దేశవాళీ టోర్నీలో ఆటగాళ్లంతా తప్పక పాల్గొనాలని ఆదేశించింది. ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతూ ఎన్‌సిఎలో శిక్షణ పొందుతున్నవారికిమాత్రమేమినహాయింపునిచ్చింది. మిగిలిన వారంతాకూడా విధిగా ఆడాలనిసూచించింది. దీనివల్లనే ఇషాన్‌కిషన్ డివై పాటిల్ టోర్నీలో ఆడుతున్నట్లు సమాచారం. దక్షిణాఫ్రికా పర్యటనమధ్యలోనే ఇషాన్ జట్టుకు దూరం అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్ టి20 సిరీస్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌కు కూడా కిషన్ ఎంపిక కాలేదు. టీమిండియా కోచ్ రాహుల్‌ద్రవిడ్ వివరణకూడా ఇచ్చాడు. మానసిక సమస్యల కారణంగా దూరం అయిన ఇషాన్ తిరిగి జట్టులోకి రావాలంటే పోటీ క్రికెట్ ఆడిరావాలనే సూచించాడు. దీనితో రంజీట్రోఫీలో జార్ఖండ్ తరపున కిషన్ బరిలోకి వస్తాడని భావించారు. కానీ ఇషాన్ ఆసక్తిచూపలేదు. ప్రస్తుతం కిషన్ బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టులోగ్రేడ్‌సీలో ఉన్నాడు. ఏడాదికి కోటి వేతనం అందుకుంటున్నాడు. మరోవైపు ఇషాన్‌కిషన్ జట్టుకు దూరం కావడంతో ఇంగ్లండ్ టెస్టుసిరీస్‌కు కెఎస్‌భరత్, ధ్రువ్‌జురైల్‌చోటు సాధించారు. తుదిజట్టులో అవకాశాలు అందుకుంటున్న భరత్‌పరుగులపరంగా నిరాశపరుస్తున్నాడు.



## వృద్ధతరం క్రికెటర్ దత్తాజీరావ్‌గైక్వాడ్ కన్నుమూత

**బరోడా:** భారత్‌లోని అత్యంత వృద్ధతరం టెస్టుక్రికెటర్, మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్ వృద్ధాప్యసం బంధిత వ్యాధులతో మంగళవారంమరణించారు. గత 12రోజులుగా బరోడా ఆసుపత్రిలోని ఐసియులో ప్రాణాలతోపోరాడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. గైక్వాడ్ 1952నుంచి 1961 వరకూ టీమిండియా తరపున 11 టెస్టులు ఆడారు. 1959 ఇంగ్లండ్‌పర్యటనలో జట్టుకు నాయకత్వం వహించారు. లీడ్స్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో అరంగేట్రంచేసిన ఆయన 19061లో చెన్నైలో పాకిస్థాన్‌పై చివరిమ్యాచ్ ఆడారు. 18.42 సగటుతో 350 పరుగులుచేసారు. రంజీల్లో దత్తాజీరావు బరోడా తరపున ప్రాతినిథ్యం వహించారు. 1947నుంచి 1961వరకూ ఆడారు. 36.40 సగటుతో 5788 పరుగులుచేసారు. వీటిలో 17 సెంచరీలున్నాయి. భారత దేశపు అత్యంత వృద్ధతరం క్రికెటర్‌గా దత్తాజీరావు గైక్వాడ్ నిలిచారు. ఆయనకుమారుడు అన్షుమన్ గైక్వాడ్‌కూడా టీమిండియా మాజీక్రికెటరే.





## వాణిజ్యం

## బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్ సూచీల మద్దతు

### స్వల్ప లాభాలతోనే సరిపెట్టిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ ఈక్విటీ సూచీలు స్వల్ప లాభాలతో ముగిసాయి. నిఫ్టీ 21,700 మార్కు ఎగువన ముగిసింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్ స్టాక్స్ కొంతమేర ముందుకు వెళితే మెటల్, మీడియా షేర్లు కొంత సవరణకు గుర య్యాయి. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 482.70 పాయింట్లు పెరిగి 71,555.19 పాయింట్ల వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచి 127.20 పాయింట్లుపెరిగి 21,743.25 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీలు 0.61శాతం పెరిగితే స్మాల్‌క్యాప్ సూచి 0.18శాతం దిగువన ముగిసాయి. మార్కెట్లపరంగాచూస్తే బిఎస్ఇలో 1727 స్టాక్స్ పెరిగితే 2124 షేర్లు దిగజారాయి. 91కంపెనీల షేర్లు స్థిరంగా నిలిచాయి. ఎన్ఎస్ఇ ఇండియా విక్స్ సూచి 1.58శాతం దిగజారాయి. 15.81 పాయింట్ల వద్ద నిలిచింది. భారత రిటైల్‌ద్రవ్యోల్బణం 5.10శాతంగా జనవరిలో నిలిచింది. అలాగే అంతకుముందు నెలలోచూస్తే 5.69శాతంగా నిలిచింది. ఇక భారత్ ఫ్యాక్టరీ ఉత్పత్తిసూచి కూడా డిసెంబరులో 3.8 శాతం పెరిగింది. నవంబరు నెలకు ఐఐపి సూచి చూస్తే 2.4శాతంగాఉంది. అంతకు ముందు యేడాది క్రితం చూస్తే ఉత్పత్తిసూచి 5.1 శాతంగా నిలిచింది. ఎంటరో హెల్త్‌కేర్ 1,08,50,345 షేర్లకు ఐపిఒకు అనుమతి లభించింది. స్టాక్ ఎక్ఛేంజి గణాంకాలను చూస్తే 1.52 రెట్లుపెరిగాయి. శుక్రవారం ప్రారంభించిన బిడ్ మంగళవారంతో ముగిసింది. ఐపిఒ ప్రైస్ 1195నుంచి 1258గా నిర్ణయిస్తే ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యాయి. విభార్‌స్టీల్ ట్యూబ్స్ కూడా 7,24,33,251 వాటాలకు ఐపిఒ బిడ్డింగ్ వేస్తే ఇష్యూ 20.16 రెట్లు ఎక్కువ కొనుగోళ్లు చేసారు. ఇష్యూ 141 నుంచి 151రూపాయలు మధ్యలో నడుస్తోంది. కంపెనీ ఐపిఒకు మంచి స్పందన లభిస్తోంది. నిఫ్టీమెటల్‌సూచి 2.07శాతం క్షీణించింది. 7737.85 వద్ద నిలిచింది. ఈ సూచి నాలుగుట్రేడింగ్‌లలో 6.51శాతంగా ఉంది. హిందాల్కో 12.53శాతం క్షీణిస్తే స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా 3.71శాతం, ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ 1.27శాతం చొప్పున క్షీణించాయి. అలాగే నేషనల్ అల్యూమినియం కంపెనీ 1.05శాతం, జిందాల్ స్టీల్ అండ్ పవర్ 0.98శాతం, ఎన్ఎండిసి 0.98శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 0.24శాతం హిందూస్థాన్ జింక్ 0.1శాతం చొప్పున క్షీణించాయి. నిర్వహణ వ్యయాలు అంచనాల కు మించి పెరిగాయన్న సమాచారంతో హిందాల్కో ఇండస్ట్రీస్ 12.53 శాతం దిగజారాయి. ఆదిత్యబిర్లా గ్రూప్ కంపెనీ నికరలాభాలు 71.14శాతం పెరిగి 2331కోట్లకు చేరాయి. అంతకుముందు యేడాది ఇదేకాలంలో 13.62 కోట్లుగా ఉన్న కంపెనీ లాభాలు మూడో త్రైమాసికంలో మంచి వృద్ధిని సాధించాయి. కంపెనీ అల్యూమినియమ్, కాపర్ బిజినెస్‌లలో భారీ వృద్ధి కారణంగానే లాభాలు పెరిగాయి. రాబడులు మాత్రం 0.64శాతం క్షీణించి 52.808 కోట్లకు చేరాయి. ఇక స్టీల్ అథారిటీ నికరలాభాలు కూడా 28.50శాతం క్షీణించి 331.40 కోట్లకు చేరాయి. ఇక ప్రపంచ మార్కెట్లపరంగా చూస్తే యూరోపియన్ స్టాక్స్ ఆసియా షేర్లకంటే దిగజారాయి. ఆసియా కంపెనీ షేర్లు మంగళవారం కొంత మేర పెరిగాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలే ఇందుకు కీలకంగా నిలిచాయి. ఫెడ్‌రిజర్వు రేట్ల వివరాలపై ఇన్వెస్టర్లు ఎక్కువ ఆసక్తి చూపించారు. అమెరికా స్టాక్ మార్కెట్లసూచీలు మిశ్రమంగా ముగిసాయి.



## తొలి భారత కంపెనీగా రిలయన్స్ రికార్డు

**ముంబై, ఫిబ్రవరి 13:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. మార్కెట్ విలువపరంగా తొలిసారి రూ.20 లక్షల కోట్లను అధిగమించింది. ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి దేశీయ కంపెనీగా రికార్డు సృష్టించింది. 2024 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు కంపెనీ షేర్లు దాదాపు 14శాతం మేర రాణించడంతో ఈ ఘనత రిలయన్స్ సొంతమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు సోమవారం రూ.2,904 వద్ద ముగిసింది. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో 1.8 శాతం మేర లాభంతో రూ.2,953 వద్ద ట్రేడయింది. ఈ క్రమంలోనే కంపెనీ మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లు దాటింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో 1.26శాతం లాభంతో రూ.2,941 వద్ద స్టాక్ ట్రేడవుతోంది. మార్కెట్ విలువపరంగా రూ.15 లక్షల కోట్లతో టిసిఎస్ రెండో స్థానంలో ఉంది. హెచ్‌డిఎఫ్‌సి రూ.10.5 లక్షల కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.7 లక్షల కోట్లు, ఇన్ఫోసిస్ రూ.7 లక్షల కోట్ల మార్కెట్ విలువతో అత్యధిక విలువ కంపెనీలుగా కొనసాగుతున్నాయి. చమురు నుంచి టెలికం రంగం వరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ వివిధ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2005లో ఈ కంపెనీ తొలిసారి రూ.లక్ష కోట్ల మైలురాయిని అందుకుంది. 2007 ఏప్రిల్‌లో రూ.2 లక్షల కోట్లు, అదే యేడాది సెప్టెంబర్‌లో రూ.3 లక్షల కోట్లు, 2017 జులై నాటికి రూ.5 లక్షల కోట్ల మార్కును అందుకుంది. 2019 నవంబర్‌లో తొలిసారి రూ.10 లక్షల కోట్ల విలువను చేరుకున్న రిలయన్స్, 2021 సెప్టెంబర్ నాటికి ఆ విలువ రూ.15 లక్షల కోట్లు దాటింది. కేవలం 600 రోజుల్లో రూ.5 లక్షల కోట్లు విలువ కూడదీసుకుని తాజాగా కొత్త మైలురాయిని చేరుకుంది. ఈ యేడాది జనవరి 29న కంపెనీ మార్కెట్ విలువ రూ.19 లక్షల కోట్లుగా ఉంది.




## జెఎస్‌డబ్ల్యూస్టీల్‌తో జపాన్ కంపెనీ టైఅప్

**ముంబై, ఫిబ్రవరి 13:** భారత్‌లో ప్రముఖ స్టీల్ తయారీ కంపెనీ జెఎస్‌డబ్ల్యూ, జపాన్‌కు చెందిన జెఎఫ్‌సి స్టీల్ కార్పొరేషన్‌తో కలిసి సంయుక్తంగా దేశంలో పెట్టుబడి పెట్టనుంది. ఈ రెండు కంపెనీలు 50:50 ప్రాతిపదికన జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసి, కర్ణాటకలో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంగళవారం స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఈ పెట్టుబడి విలువ రూ.5,500కోట్లు. ఈ కొత్త ప్రాజెక్టు పేరు 'జెఎస్‌డబ్ల్యూ జెఎఫ్ఇ ఎలక్ట్రికల్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్'. బళ్లారిలో ఇది ఏర్పాటవుతుంది. దీనిలో ఉత్పత్తి ఆర్థిక సంవత్సరం 2017 నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. భారత్‌లో పెరుగుతున్న గ్రెయిన్ ఓరియెంటెడ్ ఎలక్ట్రికల్ స్టీల్ డిమాండ్‌ను తీర్చడానికి ఇది ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. దీనిలో ప్రధానంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, చిన్న ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉంటాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ తన మూడవ త్రైమాసిక ఫలితాలను జనవరిలో విడుదల చేసింది. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా నికర లాభం 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రూ.2,450 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే సమయంలో ఆర్జించిన రూ.474 కోట్ల నికర లాభంతో పోలిస్తే ఇది ఐదురెట్లుపెరిగింది. త్రైమాసిక ఆదాయం సంవత్సరానికి రూ.39,322కోట్ల నుంచి రూ.42,134 కోట్లకు పెరిగింది.

## వివిధ మోడళ్ల టాటా ఈవీల ధరలు తగ్గింపు..

**ముంబై, ఫిబ్రవరి 13:** టాటామోటార్స్ కంపెనీ నుంచి విడుదలవుతున్న వివిధ మోడళ్ల ధరలను తగ్గించింది. నెక్సాన్, టియాగో ఈవీల ధరలను సుమారు 1.2 లక్షల వరకూ తగ్గించినట్లు కంపెనీ ప్రకటించింది. బ్యాటరీల ధరలు తగ్గించడంతో ఆ తగ్గింపును కస్టమర్లకు అందిస్తున్నట్లు తెలిపింది. నెక్సాన్ ఈవీ 14.49 లక్షలుగా ఉంటే టియాగో ఈవీ 7.9 లక్షల నుంచి ప్రారంభం అవుతోంది. నెక్సాన్ ధరలు 1.2 లక్షలు, టియాగోకు 70వేలు ధరలు తగ్గించింది. ఇటీవలే విడుదల చేసిన పుంచ్ ఈవీ ధరలు మాత్రం యధాతథంగా ఉన్నాయి. కంపెనీ వినియోగించే బ్యాటరీ ధరలే ఎక్కువ ఉన్నాయి. ఇటీవలే వీటి ధరలు తగ్గించడంతో ఇతర కంపెనీలు కూడా టాటా దారిలోకి వస్తాయని అంచనా. భారత్‌లోని 70శాతం ఈవీ మార్కెట్‌లో బ్యాటరీలదే ఎక్కువ. కంపెనీ అంతకుముందు ఎంజి కోమెట్ ధరలను 90 వేల నుంచి 1.4 లక్షల వరకూ తగ్గించింది. ఎంజి కోమెట్ హ్యాచ్‌బ్యాక్ ఎలక్ట్రిక్ కారు ఇపుడు 6.99 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. మహీంద్రా ఎక్స్‌యువి నెక్సాన్‌కు పోటీగా ఉన్న ఎంఅండ్‌ఎం ధరలు కూడా తగ్గే అవకాశం ఉంది. ఈ మోడల్‌కు కొంతమేర ఫేస్‌లిఫ్ట్ ఇస్తోంది. టాటామోటార్స్ జనవరిలో నెక్సాన్ ఈవీ ధరలను 85 వేల రూపాయల వరకూ తగ్గించింది. దీనితో కస్టమర్లు ఎక్కువగా నెక్సాన్ ఈవీ కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ అధినేత వివేక్ శ్రీవత్స తెలిపారు. ఈ కేలండర్ సంవత్సరంలో ఈవీ సెగ్మెంట్ 90శాతం వరకూ పెరుగుతుందని, ప్యాసింజర్ వాహనాల రంగం 8శాతం వృద్ధిని సాధిస్తుంటే ఈవీ రంగంలో 90శాతం వృద్ధి కనిపిస్తున్నట్లు వెల్లడి అయింది. 2024 కేలండర్ సంవత్సరంలో ఈవీ విక్రయాలు 100శాతం వరకూ వార్షిక వృద్ధితో ఉంటాయని అంచనా వేసారు.




## బిట్‌కాయిన్ @ 50వేల డాలర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ప్రముఖ క్రిప్టోకరెన్సీ బిట్ కాయిన్ విలువ రెండేళ్ల తర్వాత తొలిసారి 50వేల డాలర్ల మార్క్‌కు చేరింది. ఈ యేడాది లో ఇప్పటి వరకు కాయిన్ విలువ 16.5 శాతానికిపైగా పుంజుకుంది. సోమవారం 50,334 డాలర్ల వద్ద గరిష్టానికి చేరింది. భారత కాలమానం ప్రకారం మంగళవారం కాయిన్ 49,936 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇటీవల అమెరికాలో బిట్‌కాయిన్ స్పాట్ ఇటిఎఫ్‌లకు అక్కడి సెక్యూరిటీ ఎక్ఛేంజ్ అను మతి ఇచ్చిన విషయం విదితమే. అప్పటి నుంచి ర్యాలీ ప్రారంభమైం ది. ట్రేడింగ్‌కు అందుబాటు లో ఉన్న బిట్‌కాయిన్ సర ఫరాలో దాదాపు ఐదుశాతం ఇటిఎఫ్‌ల రూపంలోఉన్నట్లు పోంప్ ఇన్వెస్ట్‌మెంట్స్ వ్యవస్థాపకుడు ఆంటోనీ పోంప్లియానో వెల్లడించారు. ప్రారంభమైన 30 రోజుల్లో ఈ స్థాయి ఆదరణ రావడం విశేషమన్నారు. మరోవైపు యుఎస్ కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతపై త్వరలో తమ ప్రణాళికను ప్రకటించే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇదే కారణంతో అక్కడి స్టాక్ మార్కెట్ సూచీలు ర్యాలీ అవుతున్నాయి. శుక్రవారం ఎస్ అండ్ పి 500 సూచి తొలిసారి 5వేల మైలురాయికి చేరింది. ఈ అంశాలు కూడా కాయిన్ పుంజుకోవడానికి దోహదం చేస్తున్నాయి. వడ్డీరేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. అయినప్పటికీ, ఈ యేడాది రేట్లను తగ్గించక తప్పదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీనిపై వచ్చే ఫెడ్ సమావేశంలో ప్రకటన ఉండొచ్చని ఆశిస్తున్నాయి.



## ఒక్కో షేరుకు రూ.200 డివిడెండ్..

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయంగా కార్పొరేట్ కంపెనీలు తమ మూడవ త్రైమాసిక ఆడిటెడ్ ఫైనాన్షియల్ రిపోర్టులను ఫిబ్రవరిలో వరుసగా ప్రకటించాయి. ఈ క్రమంలో అనేక కంపెనీలు తమ పెట్టుబడిదారులకు కళ్లు చెదిరే డివిడెండ్ ఆఫర్ చేస్తున్నాయి. తాజాగా ఇలాంటి డివిడెండ్ అందించే కంపెనీలపై చాలామంది బెట్టింగ్ వేస్తూ స్వల్ప కాలంలోనే మంచి రాబడులను పొందేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు వీరి కన్ను ఎఫ్ఎంసిజి రంగంలోని ప్రోక్టర్ అండ్ గాంబిల్ హెల్త్ లిమిటెడ్ (పిఅండ్‌జి) కంపెనీ షేర్లపై పడింది. ఇటీవల కంపెనీ అర్హులైన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.200 డివిడెండ్ చెల్లించనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. అయితే ఈ సొమ్మును పొందేందుకు ఇన్వెస్టర్లకు మంగళ వారం చివరి అవకాశం. ఎందుకంటే మంగళవారంతో కంపెనీషేర్లు స్టాక్ మార్కెట్లో ఎక్స్-డివిడెండ్‌గా మారిపోనున్నాయి. జనవరి 25, 2024న స్టాక్ ఎక్ఛేంజీలకు ఇచ్చిన సమాచారం ప్రకారం, పెట్టుబడిదారులకు ఒక్కో షేరుపై రూ.150 వన్-టైమ్ స్పెషల్ డివిడెండ్ ఇవ్వబడుతుందని కంపెనీ తెలి పింది. అదే సమయంలో రూ.10 ముఖ విలువ కలిగిన షేరుపై రూ.50 మధ్యంతర డివిడెండ్ ఇస్తోంది. ఈ డివిడెండ్ రికార్డు తేదీగా ఫిబ్రవరి14ని కంపెనీ నిర్ణయించింది. 2023లో కంపెనీ ఒకషేరుపై రూ.95 డివిడెండ్ ఇచ్చింది. పిఅండ్‌పి తన పెట్టుబడి దారులకు 2001 నుంచి డివిడెండ్లను పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకు కంపెనీ ఒక్కసారి కూడా బోనస్ షేర్లను ఇవ్వలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.